I పద్మపురాణము— మేరుపర్వతమాత్రోపి రాశిః పాపస్య కర్మణః । కాత్యాయనీం సమాసాద్య నశ్యతి క్షణమాత్రతః ॥ దుర్గార్చనరతో నిత్యం మహాపాతకసంభవైః । దోషైర్న లిప్యతే వీర పద్మపత్రమివాంభసేత్యాది ॥

తా॥ పరమేశ్వరిని నారాధించుటచే పాపరాశి మేరుపర్వతమంత గొప్పదయినను క్షణములో నశించును నీరు తామరాకునంటనట్లు పాతకములు దుర్గార్చనపరుని నంటవు.

II బ్ర॥ పురాణము— వర్ణాశ్రమవిహీనానాం పాపిష్ఠానాం నృణామపి । యద్ధ్యానమాత్రేణ నాశం ప్రాప్యం సుఖం జాయతే॥

తా॥ తమవర్ణాశ్రమములకు తగినకర్మములను జేయక పాపులగువారు నయిత మొకమారు దేవిని ధ్యానించిరేని వారిపాపములు పుణ్యములుగమారి సుఖమునిచ్చును.

ల॥ స॥ 214 మహాపాతకనాశనీ ॥

భా॥ వ్యా॥ మహాంతి బ్రహ్మహత్యాదీని పాతకాని నాశయతి

తా॥ పరమేశ్వరి తనను సేవించుటచే భక్తులయొక్క బ్రహ్మహత్యాది మహాపాపములనయినను నశింపజేయును.

I బ్ర॥ పు॥ కృతస్యాఖిలపాపస్య జ్ఞానతోఽజ్ఞానతోఽపివా । ప్రాయశ్చిత్తం పరం ప్రోక్తం పరాశక్తేః పదస్మృతిః ॥

తా॥ జ్ఞానముచేతగాని, యజ్ఞానముచేతగాని చేయబడిన సమస్తపాపములకు పరమేశ్వరియొక్క పాదస్మరణమే ప్రాయశ్చిత్తమని చెప్పబడినది.

॥ బ్రహ్మోత్తరఖండము — బహునాత్ర కిముక్తేన శ్లోకార్ధేన వదామ్యహం । బ్రహ్మహత్యాశతంవాపి శివపూజా వినాశయేత్ ॥

తా॥ విశేషముగా చెప్పనక్కరలేదు అర్ధశ్లోకముచేత చెప్పుచున్నాను. నూరుబ్రహ్మహత్యలుగూడ శివపూజవలన నశించును.

అ॥ స॥ 736 ముక్తిదా

భా॥ భా॥ శివపురాణము— నామాని యేమహేశస్య గృణంత్యజ్ఞానతోపివా । తేషామపి శివోముక్తిం దదాతి కిముతః పరం ॥

తా॥ శివనామములను తెలియకుండ నుచ్చరించినను మోక్షమునిచ్చునని దానిని సేవించినభక్తులకు ముక్తికలుగునని చెప్పవలెనా. ఎరిగిముట్టినను ఎరుగకముట్టినను అగ్ని కాల్పకమానదు.

అ॥ స॥ 286 వర్ణాశ్రమవిధాయినీ ॥

కూర్మపు॥ దేవ్యువాచ ॥ ధ్యానేన కర్మయోగేన భక్త్యా జ్ఞానేన వై వహ । ప్రాప్యాహం తే గిరిశ్రేష్ఠ నాన్యథా కర్మకోటిభి రిత్యుపాహ్యాత్య । కర్మయోగనిరూపణార్థం పునరప్యుక్తం । శ్రుతిస్మృత్యుదితం సమ్యక్కర్మవర్ణాశ్రమాత్మకం । అధ్యాత్మజ్ఞానసహితం ముక్తయే సతతంకురు । ధర్మాత్సంజాయతే భక్తిర్భక్త్యా సంజాయతే పరం । శ్రుతిస్మృతిభ్యాముదితో ధర్మోయజ్ఞాదికోమతః । నాన్యతోజ్ఞాయతే ధర్మో వేదాద్ధర్మోహినిర్బభౌ తస్మాన్ముముక్షుర్ధర్మార్థం మద్రూపం వేదమాశ్రయేత్ । మదాజ్ఞయైవ గుప్త్యర్థం వేదానాం భగవానజః । బ్రాహ్మణాదీన్ససర్జాథ స్వేస్వేకర్మణ్యయోజయదిత్యాది ॥

తా॥ ఓహిమవంతుడా ధ్యానముచేతను, వక్ష్యమాణకర్మయోగముచేతను, భక్తిజ్ఞానములచేతను నేను నీకులభింపగలదాననుగాని ఇతరమగుకోటి

కర్మములచేతనైన లభింపను. వర్ణాశ్రమములకు తగినట్టుగా శ్రుతిస్మృతులచే తి చెప్పబడిన కర్మములనెల్లప్పుడు నాత్మజ్ఞానముతో ముక్తికొఱకు బ్రహ్మార్పణముగా జేయుము. ధర్మమువలన భక్తియు, భక్తివలన జ్ఞానము గలుగును. శ్రుతిస్మృతులచేత విహితములగు యజ్ఞాదికములు ధర్మములనబడును. ఇది వేదములవలనే కాని యితరములగువానివలన తెలియబడదు. కనుక మోక్షేచ్ఛగలవారు నాస్వరూపమగు వేదము నాశ్రయింపవలయును నాయాజ్ఞచేతనే జీవకళ్యాణముకొఱకు బ్రహ్మ బ్రాహ్మణాదివర్ణములను సృజించి వారివారికి తగిన కర్మముల నియమించెను.

అ॥ స॥ 288 పుణ్యాపుణ్యఫలప్రా॥

శ్రు॥ భా॥ I శ్రుతి॥ ఏషఏవ సాధుకర్మ కారయతి। యము న్నినీషత్యేషఏవ హ్యసాధుకర్మకారయతి యమధోనినీషతి॥

తా॥ ఈశ్వరుడు ఉత్తమలోకములను పొందింపదలచినపుడు సత్కర్మములను, అధోలోకములను పొందింపదలచినపుడు దుష్కర్మములను చేయించును.

II శివరహస్యము — కర్తా సుప్తి హ్యగ్రే త్వమసి సర్వో యో గేశ్వరస్తుతామిత్యాద ॥

తా॥ ఉపాసకలోకమువారికి నీవు జాగరూకతతో ఫలమునిచ్చుచుందువు.

III కూర్మపురాణము — యే న కుర్వంతి తద్ధర్మం తదర్థం బ్రహ్మనిర్మితాః। నిరయాస్తేషు శమనః పాతయత్యాన్మదాజ్ఞయా। ధర్మం కుర్వంతి వేదోక్తం యే మద్భక్తిపరాయణాః। స్వర్గాదిషు శచీశాద్యా స్థాపయంతి మదాజ్ఞయా॥

తా॥ ధర్మములనాచరింపనివారికొరకు బ్రహ్మ నరకములను సృజించెను అట్టివారిని యముడు నాయాజ్ఞచేత నరకములందు గూల్చును నాయెడల భక్తిగలిగి వేదోక్తధర్మములాచరించువారిని ఇంద్రాదులు నాయాజ్ఞచేతనే స్వర్గాద్యుత్తమలోకములను బొందింతురు.

IV కూర్మపురాణము— ఈశ్వరప్రేరితో గచ్ఛేత్స్వర్గం వా శ్వభ్రమేవ వా ॥

తా॥ ఈశ్వర ప్రేరణవలననే స్వర్గమును గాని, నరకమును గాని పొందుదురు

V సౌరసంహిత— శ్రుత్యనుగ్రాహకేణాపి గ్రాహ్యస్తర్కేణ శంకరః । అతస్సర్వాత్మనా సాక్షాద్ధర్మాధర్మఫలప్రద ఇతి॥

తా॥ ఈశ్వరుడు శ్రుతి చేతను, యుక్తుల చేతను తెలిసికొనదగినవాడు. కనుక అన్నివిధముల చేతను ధర్మఫలమును, అధర్మఫలమును ఇచ్చువాడతడే.

లి॥ స॥ 354 పశుపాశవిమోచనీ॥

భా॥ భా॥ లింగపురాణము— బ్రహ్మాద్యాః స్థావరాంతాశ్చ దేవదేవస్య శూలినః। పశవః పరికీర్త్యంతే సమస్తాః పశువృత్తయ ఇతి॥ విషయాఅపి కీర్త్యంతే పాశాజీవస్య బంధనాత్ । తైర్బద్ధాః శివభక్త్యైవ ముచ్యంతే సర్వదేహినః ఇతి ॥

తా॥ బ్రహ్మ మొదలు స్థావరములు తుదిగాఁగల జీవులు ఈశ్వరునియొక్క పశువులని చెప్పఁబడుదురు. విషయములు జీవులను బంధించునవి కనుక పాశములని చెప్పఁబడుచున్నవి. అట్టి పాశముల చేత కట్టఁబడిన సమస్తజీవులు ఈశ్వరభక్తి చేత ముక్తిని బొందుదురు.

లి॥ స॥ 391 నిర్వాణసుఖదాయినీ ॥

భా॥ భా॥ కూర్మపు॥— హిమవంతునిగూర్చి దేవీవాక్యము— మామనాదృత్య పరమం నిర్వాణమమలంపదం । ప్రాప్యతే నహి శైలేంద్ర తతో మాం శరణం వ్రజ । ఏకత్వేన పృథక్త్వేన తథా చోభయతోఽపి వా । మాముపాస్య మహారాజ తతో యాస్యసి తత్పదం ॥

తా॥ ఓహిమవంతుఁడా, నన్ను సేవింపక దోషములేని ముక్తిపదవి పొందఁబడదు. కనుక నీవు పరమేశ్వరితో నేనభిన్నుఁడననే బుద్ధిచేతగాని, కాలాను

సారముగా నుభయవిధముగగాని, నాకటాక్షమునుబొంది యుపాసనచేసిన యెడల ముక్తినిపొందగలవని పరమేశ్వరిచెప్పెను.

ల॥ స॥ 623 కేవలా ॥

భా॥ భ॥ శ్రుతి॥ యదీగ్ శ్రుణోత్యలకగ్ శ్రుణోతి । నహి ప్రవేద సుకృతస్య పంథామ్ ॥

వ్యా॥ ఈకారమాత్రశ్రవణంతు లకారకకారరాహిత్యేనశ్రవణం । అతస్తద్వాన్ సుకృతస్య సత్కర్మణః సత్పంథానముత్తమలోకాన్ నయాతి । కింతు నిర్గుణజ్ఞానస్యైవలోకంప్రాప్నోతి కామబీజమాత్రేణ తు మోక్షఇతి పర్యవసితోర్థః ॥

తా॥ క్లీంకారమునందు కకార లకారములు తీసివేయగా మిగిలిన ఈంకారమాత్రశ్రవణముచేత నుత్తమములయినను క్షీణించెడిలోకములను పొందడు. నిర్గుణజ్ఞానమోక్షమును పొందును. క్లీంకారమాత్రముచేత ధర్మార్థకామములును, కామకలాబీజమగు ఈంకారమాత్రముచేత మోక్షమును కలుగునని అభిప్రాయము.

ల॥ స॥ 880 సంసారపంకనిర్మగ్నసముద్ధరణపండితా ॥

కూ॥ పు॥ యేమనాగపి శర్వాణి స్మరంతి శరణార్థినః । దుస్తారాపారసంసారసాగరే నపతంతి తే ॥

తా॥ ఓపార్వతీ యెవరునిన్ను శరణుపొంది స్వల్పముగానైనను స్మరించెదరో వారు దుస్తరమగు సంసారసముద్రమునందు పడరు.

ల॥ స॥ సర్వాపద్వినివారిణీ ॥

I కూ॥ పు॥ దేవీవాక్యము— యేతు సంగాన్పరిత్యజ్య మామేవ శరణంగతాః । ఉపాసతే సదాభక్త్యా యోగమైశ్వర్యమాశ్రితాః । సర్వభూతదయావంతశ్శాంతాదాంతా విమత్సరాః । అమానినో బుద్ధిమంతః తాపసాస్సంయతవ్రతాః । మచ్చిత్తామద్గతప్రాణా మజ్జ్ఞానకథనేరతాః । సన్యాసినో గృహస్థాశ్చ వన

స్థాబ్రహ్మచారిణః । యే దోషైర్ముక్తా స్త్రీనా అపిమన్నామజాప కాః । తేషాం నిత్యాభియుక్తానామాపదాం పర్వతానపి । నాశయామితరాంజ్ఞానదీపేన నచిరాద్ధిహేతి॥

II హరివంశము— దేవినిగూర్చి విష్ణువాక్యము— నృణాం బంధం వధం రోధం పుత్రనాశం ధనక్షయమిత్యాదినా ఆపత్సు నిఖిలాసు త్వాం రక్షస్యేవ నసంశయ ఇతి ॥

III వరాహపురాణము— శరణం త్వాం ప్రపద్యంతే యే దేవి పరమేశ్వరి। నతేషామాపదః కాశ్చిజ్జాయంతే క్వాపిసంకటే॥

IV ఆపదికిం కరణీయం స్మరణీయం చరణయుగళ మంబాయాః । తత్స్మరణం కింకురుతే బ్రహ్మాదీనపిచ కింకరీకురుతే ॥

తా॥ I ఎవరు విషయసుఖములను విడిచి నన్ను శరణుపొంది సర్వభూతములయందు దయగలిగి కోపమునువిడిచి ఇంద్రియనిగ్రహముకలిగి అసహనము మొదలగుదోషములు లేకుండగ జ్ఞానముకలిగి తపస్సుచేయుచునియమవ్రతముగలిగి చిత్తము, ప్రాణములు నాయందే యుంచి నాకథలయందాసక్తులయి నన్ను తెలియగోరుదురో వారికిని, సన్యాసికిగాని, గృహస్థునకుగాని వానప్రస్థునకుగాని, బ్రహ్మచారికిగాని చెప్పబడిన లక్షణములులేకున్నను నామంత్రమును, నానామమును జపించుచుపాసకులకును, పర్వతములతోసమానమగు ఆపదలను జ్ఞానముచేత శీఘ్రముగా నాశముజేసెదనని పరమేశ్వరి చెప్పెను

II భక్తులను సంసారదుఃఖము, మరణము, రాజబాధ, సంతాననాశము, ధననాశము మొదలగు సమస్తాపదలనుండి నీవు రక్షించెదవు. సందేహములేదని పరమేశ్వరితో విష్ణుమూర్తిచెప్పెను.

III ఓపరమేశ్వరీ యెవరునిన్ను శరణుపొంది సేవించుచున్నారో వారికి నేకాలమునందును ఏయాపదలునుకలుగవని బ్రహ్మాదులు పరమేశ్వరిని స్తోత్రముచేసిరి.

IV ఆపత్తులయందు పరమేశ్వరియొక్క పాదద్వంద్వమును స్మరిం

శవలయూననియూ, స్మరణాలన బ్రహ్మాదిదేవతలనుగూడ కింకరులనుగా చేయూననియూ పెద్దలు చెప్పిరి.

ల॥ స॥ అభ్యాసాతిశయజ్ఞాతా॥

భా॥ భా॥ I శ్రుతి॥ ఆసుప్తేరామృతేః కాలం నయేద్వేదాంతచింతయేతి విహితేన బ్రహ్మాత్మైక్యానుసంధానావృత్త్యతిశయేన జ్ఞాతా ॥

తా॥ ప్రతిదినము సుషుప్తివరకును, ఇట్లుమృతినొందునరకును వేదాంతవిమర్శముచేత కాలమును గడుపవలెనను శ్రుతిచేత బ్రహ్మమునకును తనకును అభేదానుసంధానవృత్తి అతిశయించుటవలన తెలిసికొనబడును.

II వ్యాససూత్రము—ఆవృత్తిరసకృదుపదేశాదితి ॥

తా॥ వినవలెను, విమర్శింపవలెను అని అనేకసారులు బోధించుటవలన దేవీసాక్షాత్కారపర్యంతము విమర్శింపవలెను.

III బ్ర॥ పు॥ ధ్యానైకదృశ్యా జ్ఞానాంగీ విద్యాత్మా హృదయాస్పదా। ఆత్మైక్యా న్ముక్తిమాయాతి చిరానుష్ఠానగౌరవాత్ ॥

తా॥ జ్ఞానస్వరూపురాలును, ధ్యానముచేతనే తెలియదగినదియు, విద్యామయమగు దేవిని ఆత్మతోనభేదముగ చిరకాలము ధ్యానించుటవలన ముక్తినిబొందుదురు.

ల॥ స॥ 3అ॥ 4శ్లోకభా॥ పద్మపురాణము— పుష్కరఖండము— అన్హికప్రకరణము॥ గణేశం పూజయేద్యస్తు విఘ్నస్తస్య నబాధతే। ఆరోగ్యార్థేర్చయేత్సూర్యం ధర్మమోక్షాయ మాధవం। శివం ధర్మార్థమోక్షాయ చతుర్వర్గాయచండికాం॥

తా॥ వినాయకుని పూజచేయువారిని విఘ్నములు బాధింపవు. ఆరోగ్యముకొరకు సూర్యుని, ధర్మమోక్షములకొరకు విష్ణుమూర్తిని, ధర్మార్థమోక్షములకొరకు ఈశ్వరుని, ధర్మార్థకామమోక్షములకొరకు పరాశక్తిని ఆరాధింపవలయును.

త్రిశతి 8 కల్మషఘ్నీ ॥

శం॥ వ్యా॥ కల్మషాని పాపాని హంతి నాశయతీతి కల్మషఘ్నీ I భగవద్వచనము— అహం త్వాం సర్వపాపేభ్యో మోక్ష యిష్యామి ॥ అథవా వేదాంతమహావాక్యజన్యసాక్షాత్కార రూపబ్రహ్మవిద్యా ॥

II స్మృతి॥ జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతేఽర్జున॥

III శ్రుతి॥ నస పాపగ్ం శ్లోకగ్ం శృణోతి ॥

తా॥ పరదేవత పాపములను నశింపచేయును.

I నిన్ను సర్వపాపములనుండి నేను విడిపింతునని భగవంతుడు చెప్పెను. లేక పరమేశ్వరి వేదాంతమహావాక్యములచే సాక్షాత్కారరూపమగు బ్రహ్మవిద్యగానున్నది.

II జ్ఞానమనెడు అగ్ని సర్వకర్మములను భస్మముచేయును

III జ్ఞాని పాపమును చేయడు. దుఃఖమును పొందడు.

త్రిశతి 9 కరుణామృతసాగరా ॥

శం॥ వ్యా॥ కరుణయా కృపయా జాతం యదమృతం మోక్షరూపం తస్య సాగరఇవ సాగరా। యథా అమృతసముద్రః స్వయమమృతస్వరూపః సన్ అన్యానపి లోకాన్ అమృతపాయి మేఘాద్విముక్తామృతేన సంజీవయతి తథా ॥ “బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి। బ్రహ్మవిదాప్నోతి పరం” ఇత్యాది శ్రుత్యా స్వయమమృతస్వరూపాసతీ ॥ “లభతేచ తతః కామాన్మయైవ విహితాన్ హితాన్” ॥ ఇతి భగవద్వచనేన తత్తదధికారికృత కర్మోపాసనాది ఫలస్య దేవతా ప్రాపణీయస్య సంప్రాప్తౌ తత్తదధికారిణాం తత్తత్ఫలం స్థితమితి సంభావ్యవ్యతఇతి సాగరోపమా ॥

తా॥ పరమేశ్వరికృపచేత మోక్షరూపామృతమునకు సముద్రము. అమృతసముద్రము తన యమృతమును తాగుమేఘములవలన అమృతమును వర్షింపించి లోకములను జీవింపజేయునట్లే అమృతరూపురాలగు పరమేశ్వరి ఆయాత్మకోపాసనలయొక్క ఫలమయిన అమృతమునిచ్చుచుండును.

త్రిశతి 153 కామ్యావిగ్రహా ॥

శం॥ వ్యా॥ సూత్రభాష్యే దేవతాధికరణే— "మంత్రప్రకాశితా దేవాః" "వజ్రహస్తః పురందరః" ఇత్యాది స్వతఃప్రమాణ వేదవాక్యవశాత్ బాధకాభావే విగ్రహవత్త్వం అంగీకర్తవ్యం ఇతి ప్రతిష్ఠాపితం। తథా బహుశోభమానాముమాం హైమవతీం। ఇతి కేనోపనిషద్భాష్యే॥ హైమాని హేమవికారాణి భూషణాని యస్యాః సా। హిమవతః అపత్యం స్త్రీ చ తథేతి పరదేవతాయాః దివ్యవిగ్రహవత్త్వం ప్రతిష్ఠాపితం। తథాచ మహానుభావానాం స్వప్రకాశచైతన్యరూపాణామేవం భూతానాం సర్వాత్మనా సర్వోత్తమానాం మూర్తిత్రయదేవానాం ధ్యానాద్యుపకారాయ తాదృశమూర్తిమత్త్వం అస్తీతి। నకించిదపీశ్వరవాదప్రసంగావకాశ ఇతి॥

తా॥ సూత్రభాష్యములో దేవతాధికరణమునందు— "దేవతలు మంత్రములచే ప్రకటనచేయబడువారు ఇంద్రుడు వజ్రాయుధము హస్తమునందు గలవాడు" ఈ మొదలగు స్వతస్సిద్ధప్రమాణమగు వేదవాక్యములవలన బాధకములేనందున విగ్రహవత్త్వము అనగా స్వరూపముకలుగుట అంగీకరింపబడినది. ఈప్రకారముగానే కేనోపనిషద్భాష్యమునందు సువర్ణవికారమగు భూషణములుగల పార్వతి అనియు, హిమవంతునికుమార్తె అనియు. పరదేవతకు దివ్యశరీరమంగీకరింపబడినది. మహానుభావులును, స్వప్రకాశచైతన్యరూపులును, సర్వవిధములచేతను సర్వోత్తములునగు బ్రహ్మ, విష్ణు, రుద్రులకును ధ్యానాదులకొరకు శరీరముకలదు. దీనిచే భగవంతుడు లేడనువాదమునకు లేశమయిన నవకాశము లేదు.

త్రిశతి 97 హ్రీంకార వేద్యా ॥

భగవద్గీత— బ్రహ్మణ్యజ్ఞాననాశాయ వృత్తిర్వ్యాప్తిరితీర్యతే మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే॥ ఇత్యాది

తా॥ అజ్ఞాననాశముకొరకు బ్రహ్మవిషయమగు వృత్తులనవలంబింపవలెను నన్ను శరణుపొందినవారు మహామాయను దాటగలరని భగవంతుడు చెప్పెను.

త్రిశతి 229 సద్గతిదాయినీ॥

శ॥ వ్యా॥ "సమీచీనా పునరావృత్తిరహితా సుఖమూర్తి రూపాగతిః" గమ్యతే జ్ఞాయతే ప్రాప్యతే ఇతివాగతిః। యత్ జ్ఞాయతే తదేవ గతిః। తదన్యస్యాజ్ఞాతత్వాత్ । గతిత్వానుపపత్తేః। జ్ఞాతే ఫలే ఇచ్ఛయా తత్సాధనేషు పురుషః ప్రవర్తతే। నత్వజ్ఞానఫలసాధనే। ఇత్యన్వయవ్యతిరేకాభ్యాం। (1) బ్రహ్మవిదాప్నోతి పరం। (2) బ్రహ్మవేద బ్రహ్మైవభవతి। (3) యే పూర్వం దేవాఋషయశ్చ తద్విదుః। తేతన్మయా అమృతావై బభూవుః। ఇత్యాది శ్రుత్యా పరదేవతాస్వరూపమేవ ముక్తిస్వరూపతయా సద్గతిః॥ ఇతి॥

తా॥ సద్గతియనగా తిరుగాజన్మములేని సుఖరూపమగు మోక్షము. గతియనగ తెలిసికొనబడునది లేక పొందబడునది. తెలిసికొనబడునదియేగతి ఫలము తెలిసినకాలమునందే ఇచ్ఛచేతను దానిని సాధించుటయందు పురుషుడు ప్రవర్తించును. ఫలము తెలియనికాలమునందు ప్రవర్తింపడు. శ్రుతి॥ (1) బ్రహ్మమును తెలిసికొనినవాడు శ్రేష్ఠపదమును బొందును (2) బ్రహ్మమును తెలిసికొనినవాడు బ్రహ్మమేయగును. (3) పూర్వమే దేవతలు, ఋషులు బ్రహ్మమును తెలిసికొనిరో వారు బ్రహ్మస్వరూపులై మోక్షమును బొందిరి. ఈ మొదలగు శ్రుతులవలన పరదేవతాస్వరూపమే ముక్తిరూపమగుటచేత సద్గతి యనబడును.

దత్తాత్రేయసంహిత 4అ॥ జ్ఞానం వేదాంతవాక్యానాంవిచా
రాదేవ యద్యపి। అనైకాగ్ర్యాత్సంశయాద్వా సామగ్ర్యావా
ప్యసంభవే। విచారాసంభవాద్బ్రహ్మవిద్యోక్తా జ్ఞానసిద్ధయే।
ఇత్థం విదితవిద్యస్య చిద్విద్యోపాసనక్రతుం। కుర్వతో ద్వారి
తిష్ఠంతి భూతయోష్టాణిమాదయః। ఆర్థికం ఫలమేతద్ధి మోక్ష
స్సాక్షాత్ఫలం లభేత్ ॥ **** ॥ మనుం భజేత సర్వార్థ ప్రదం
పంచదశాక్షరం ॥ ఇత్యాది॥

తా॥ వేదాంతవాక్యములయొక్క విమర్శనములవలనే జ్ఞానము కలుగుచున్నను, ఏకాగ్రతలేకపోవుటవలనగాని, సంశయమువలనగాని, సామగ్రిలేకపోవుటవలనగాని, జ్ఞానముసంభవింపనికాలమునందు బ్రహ్మయొక్కవిమర్శసంభవమగుటవలన జ్ఞానసిద్ధికొరకు ఈవిద్య చెప్పబడినది ఇట్లుచిద్విద్యయొక్క ఉపాసనక్రతువును తెలిసికొని యాచరించినవానియొక్క ద్వారమునందు అణిమాదిసిద్ధులుండును. ఇట్టి ఐహికఫలమేగాక సాక్షాత్ఫలమగు ముక్తియును లభించును. ఇట్టిఉపాసనాభిప్రాయమే జీవన్ముక్తివివేకమునందును, సూతసంహితయందును, త్రిశతినామభాష్యమునందును, శ్రీమద్భాగవతమునందును చెప్పబడెను.

జీవన్ముక్తివివేకము—వాసనాక్షయప్రకరణము॥

శ్లో॥ యం వినిద్రాజితశ్వాసాః సంతుష్టాః సంయతేంద్రి
యాః। జ్యోతిఃపశ్యంతి యుంజానాస్తస్మై విద్యాత్మనే నమః॥

వి। భా॥ విద్యాధికారీ ద్వివిధః। కృతోపాస్తిరకృతోపాస్తి
శ్చేతి। తత్రోపాస్య సాక్షాత్కారపర్యంతాముపాస్తింకృత్వా
యదిజ్ఞానే ప్రవర్తేత తదా వాసనాక్షయ మనోనాశయోర్దృఢ
తరత్వేన జ్ఞానాదూర్ధ్వం విద్వత్సంన్యాసజీవన్ముక్తీ స్వతఏవసిధ్య
తః। తాదృశఏవ శాస్త్రాభిమతో ముఖ్యో విద్యాధికారీ। తత
స్తంప్రతిశాస్త్రేషు మహోపన్యాసాత్। స్వరూపేణ వివిక్తా

వపి విద్వత్సంన్యాసవివిదిషాసంన్యాసౌ సంకీర్ణావివ ప్రతిభాసేతే। ఇదానీంతనాస్తు ప్రాయేణాకృతోపాస్తయ ఏవోత్సుక్యమాత్రాత్సహసా విద్యాయాం ప్రవర్తంతే। వాసనాక్షయ మనోనాశౌ చ తాత్కాలికౌ సంపాదయంతి। తావతా శ్రవణ మనన నిదిధ్యాసనాని నిష్పద్యంతే। తైశ్చ దృఢాభ్యస్తైరజ్ఞానసంశయవిపర్యయనిరాసాత్తత్త్వజ్ఞానం సమ్యగుదేతి। ఉదితస్య జ్ఞానస్య బాధకప్రమాణాభావాన్నివృత్తాయా అవిద్యాయాః పునరుత్పత్తికారణాభావాచ్చ నాస్తి తస్య శైథిల్యం। వాసనాక్షయమనోనాశౌ తు దృఢాభ్యాసాభావాద్భోగప్రదేన ప్రారబ్ధేన తదాతదా బాధ్యమానత్వాచ్చ వాతప్రదేశదీపవత్సహసా నివర్తేతే॥ తథాచ వసిష్ఠః॥ "పూర్వేభ్యస్తు ప్రయత్నేభ్యో విషమోఽయం హి సంమతః। దుస్సాధ్యో వాసనాత్యాగః సుమేరూన్మూలనాదపి" ఇతి॥ అర్జునోపి—"చంచలంహి మనః కృష్ణ ప్రమాథిబలవద్దృఢం। తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరం"

తా॥ అద్వైతజ్ఞానమునకు అధికారి ఉపాసనచేసినవాఁడు, చెయ్యనివాఁడు రెండువిధములుగనుండును. ఉపాసనచేయఁబడు దేవతయొక్క సాక్షాత్కారపర్యంతముపాసనచేసి జ్ఞానమునందు ప్రవేశించునెడల వాసనాక్షయమనోనాశములు దృఢములగును కనుక జ్ఞానానంతరమందు విద్వత్సంన్యాసజీవన్ముక్తులు వానంతటనవియే కలుగును. అట్టివాఁడే శాస్త్రమునందు చెప్పఁబడిన ముఖ్యమగు విద్యాధికారి. అట్టివానినిగురించియే శాస్త్రములు విశేషముగా చెప్పినవి. స్వరూపముచేత వేరుగానుండినను విద్వత్సంన్యాస వివిదిషాసంన్యాసములు రెండును భేదములేనివివలె తోఁచుచుండును. ఇప్పటికాలమువారైతే ఉపాసనచేయకపూర్వమే ఉత్సాహమాత్రముచేత జ్ఞానవిద్యయందు (అద్వైతవిద్యయందు) సాహసముచేత ప్రవేశించుచున్నారు. దానిచే శ్రవ

ణమునననిధిధ్యాసలు కలుగును. శ్రద్ధాభక్తులచేత దృఢమైన శ్రవణమువలన నజ్ఞానము నశించును. యుక్తులచేత దృఢమయిన మననమువలన చిదాత్మ కలదా లేదాయను సంశయము నశించును. విజాతీయజ్ఞానము కలుగకుండ సజాతీయములగు ధీవృత్తులచేత దృఢమగు నిదిధ్యాసమువలన దేహమె ఆత్మ యనెడి విపర్యాసము నశించును అప్పుడు అజ్ఞానసంశయవిపర్యయములనెడి ప్రతిబంధకములేని తత్వజ్ఞానము స్ఫురించును. నిస్సంశయముగపుట్టిన జ్ఞానమును బాధించెడి ప్రమాణాంతరములేనందువను, తిరుగ నజ్ఞానమునుపుట్టించెడి కారణమేదియులేనందునను, అజ్ఞానము క్షీణింపదు. వాసనాక్షయము నోనాశములనుగురించి దృఢముగు ప్రయత్నముచేయనంచువ నవి గాలిచేత దీపమువలెనే భోగప్రదమగు ప్రారబ్ధముచే బాధింపబడును. మేరుపర్వతమైనను పెకలింపవచ్చును. కాని తనపూర్వకర్మములవలన గలిగినవాసనలను విడుచుట అతికష్టమని వసిష్ఠుడుచెప్పెను వాయువునైనను అరికట్టవచ్చును గాని బలవంతమయి దృఢముగ బాధించెడి మనస్సును అరికట్టశక్యముకాదని అర్జునుడు శ్రీకృష్ణునితో చెప్పెను.

సూ॥ సం॥ యు॥ ఖం॥ 34అ॥

శ్లో॥ మహాదేవో మహానందో మహాకారుణికోత్తః। స్వాత్మభూతాం పరాశక్తిం ప్రేరయత్యేవసువ్రతాః। ప్రసన్నా సా మహాదేవీ మహాకారుణికోత్తమా। శిష్యస్యాత్మని చిద్రూపే స్వయం పతతి నిర్మలా। శక్తిపాతేతు సంజాతే శిష్యస్యాత్మని సంస్థితా। మాయాందగ్ధాభవేత్క్రించి న్నాత్రిసందేహకారణం॥ ***॥ యస్యప్రసాదస్సంజాతో దేహపాతావసానకః। కృతార్థ ఏవ విపేంద్రా నస భూయోపి జాయతే। తస్య ప్రసాదయుక్తస్య విద్యా వేదాంతవాక్యజా। దహత్యవిద్యామఖిలం తమసూస్రోద్యదయో యథా। శక్తిపాతవిహీనోపి సత్యవాగ్గురుభక్తిమాణ్। ఆచార్యాచ్ఛ్రుతవేదాంతః క్రమాన్ముచ్యేతబంధనాత్

శక్తిపాతనసంయుక్తో విద్యా వేదాంతవాక్యజా । యదా యస్య తదా తస్య విముక్తిర్నాత్రసంశయః । శక్తిపాతప్రకారశ్చరహస్యాంశశ్చ కశ్చన । మయానోక్తో రహస్యత్వాదాజ్ఞాభంగభయాదపి ॥ ఇత్యాది॥

తా॥ పరమానందరూపుడు దయాళుండగు నీశ్వరుడు తనయొక్క పరాశక్తిని ప్రేరణచేయును. మిగులదయగల అట్టిపరాశక్తి శిష్యునియొక్క చిద్రూపమగు ఆత్మయందు స్వయముగా ప్రవేశించును. అట్టిశక్తి ప్రవేశించినపిమ్మట శిష్యునియందుగల అవిద్య నశించును. ఇందుకుసందేహములేదు. ఈశ్వరానుగ్రహమువలన కృతార్థుడై తిరిగి జన్మమునుపొందడు. ఈశ్వరానుగ్రహముగా శక్తిపాతముకలిగినవానికి వేదాంతవాక్యములవలనకలిగిన జ్ఞానము, సూర్యుడు చీకటినివలెనే బోగొట్టును. అట్టిశక్తిపాతములేనివాడైనను సత్యవాక్య, గురుభక్తి గలవాడైనయెడల గురువులవలన వేదాంతవాక్యశ్రవణముచేసి క్రమముగా కొన్నిజన్మములకు ముక్తుడగును. శక్తిపాతముగలవాడైనయెడల వేదాంతశ్రవణముచేత నాజన్మమందే ముక్తినిబొందును. సంశయములేదు. అట్టి శక్తిపాతము గలుగువిధము రహస్యము గనుక గుర్వాజ్ఞను భంగముకలుగునను భయమువలన నేనీగ్రంథమందు చెప్పలేదని సూతుడు ఋషులతో చెప్పెను.

శ్రీమద్భాగవతము—దశమస్కంధము—బ్రహ్మస్తవము॥

శ్లో॥ శ్రేయస్సృతిం భక్తిముదస్య తే విభో క్లిశ్యంతి యే కేవలబోధలబ్ధయే । తేషామసౌ క్లేశలఏవశిష్యతే నాన్యద్యథా స్థూలతుషావఘాతినాం ॥ 4 ॥ పురేహ భూమన్ బహవోపి యోగినస్త్వదర్పితేహా నిజకర్మలబ్ధయా । విబుధ్య భక్త్యైవ కథోపనీతయా ప్రపేదిరేంజోఽచ్యుత తే గతిం పరాం ॥ 5 ॥ తథాపి భూమన్ మహిమాగుణస్య తే విబోద్ధుమర్హత్యమలాంతరాత్మభిః ।

క్రియాత్మానుభవాదరూపతో హ్యనన్యబోధాత్మతయా నచాన్యథా ॥ 6 ॥

వ్యాఖ్యానమునను సరించి తాత్పర్యము భక్తిలేకుండ జ్ఞానము సిద్ధించ దని చెప్పుచున్నారు. మోక్షశ్రేయస్సుకోరినవారికి నీయొక్క భక్తిని విడిచి యత్నించుటవలన క్లేశమే మిగిలియుండును. అన్యమేమియును లేదు. మంచి ధాన్యమును విడిచి బియ్యము లేని పొల్లు కాయలను దంచినవారికి ఫలము లేనట్లే భక్తిని విడిచి కేవలజ్ఞానముకొరకు ప్రయత్నించు వారికిని ఫలము లేదు. 4 జ్ఞానము భక్తిచేతనే గాని మఱియొకవిధమున కలుగదని చెప్పుచున్నారు. పూర్వము కొందరు యోగముచేత జ్ఞానమును పొందలేక అనంతరము నీయందర్పితమైన బుద్ధిగలవారై తాము చేసిన క్రియలను నీకర్పించి నిజకర్మములచేతను, భక్తిచేతను ఆత్మస్వరూపమును తెలిసికొని సుఖముచే మోక్షమును బొందిరి. ఈప్రకారముగానే సగుణ నిర్గుణజ్ఞానములు నీకథలను విననిదే పొందశక్యము కాదు. భక్తియే భగవత్ప్రాప్తిసాధనమని వృద్ధాచారము ప్రమాణమై యున్నది. 5 దేవా పరిపూర్ణుడవును, నిర్గుణుడవునగు నీయొక్క మహిమ నిర్మలులును, జితేంద్రియులు, నంతర్ముఖులు నగువారే తెలిసికొనగలరు 6.

శంకరులవారు వివర్తవాదమును అంగీకరించినను మంత్రశాస్త్రమును అంగీకరించి భాష్యము చేసినారు.

శ్రీ మేధాదక్షిణామూర్తిమంత్రము॥

ఓంనమోభగవతే దక్షిణామూర్తయే మహ్యం మేధాం ప్రజ్ఞాం ప్రయచ్ఛ స్వాహా ॥

శ్రీశంకరాచార్యకృతవ్యాఖ్యానము॥ ఎట్లనగా— ఓంకారేణ స్థూలసూక్ష్మకారణప్రపంచావధిభూతం ప్రత్యగభిన్నం తత్త్వమస్యాది మహావాక్యార్థభూతం బ్రహ్మాభిధీయతే। భగవచ్ఛబ్దేన ఉత్పత్తించ వినాశంచ భూతానామాగతింగతిం। వేత్తి

విద్యామవిద్యాంచ సమాచో భగవానితి శ్లోకోక్తేః సర్వజ్ఞస్స ర్వశక్తిమాంశ్చాభిధీయతే । దక్షిణామూర్తిశబ్దేన సమర్థా సృష్టిస్థితిసంహారేషు మూర్తిర్యస్య సః సత్వప్రధానమాయోపాధికో బింబభూతః పరమాత్మాఽభిధీయతే । చతుర్థస్యాంశస్యైక్యాద్యర్థక్రియతే । మోజీవః కర్తృత్వాది విశిష్టోంతఃకరణప్రతిబింబభూతః ప్రతిపాద్యతే । నేతిప్రేఽర్థః । తథాచాహం జీవోన । కింతు భగవాన్ దక్షిణామూర్తిరేవ । ఏతాదృశాయ మహ్యముపాధినా తిరస్కృతాయ మహిమ్నే । మేధాం స్థిరామసంభావనాది దోషరహితాం సవాసనా విద్యాద్వయనివర్తకాం ప్రజ్ఞా మఖండసాక్షాత్కారరూపాం । ప్రయచ్ఛ దేహి । తయా భ్రాంత్యాది నివృత్తిః । తామపి స్వాహా ఆత్మని సచ్చిదానంద స్వరూపే ప్రవిలాపయామీతి స్వాహాకారార్థః । మోజీవోన భవామి । కింతు కేవలో నిష్ప్రపంచశ్శివ ఇత్యుక్తశ్శివఏవాహం చతుర్థ్యైక్యస్యార్థేకారార్థా । జడాన్నతాహంకారేభ్యః ప్రాతిలోమ్యేన సత్యజ్ఞానానందాత్మకతయా అంచతి ప్రకాశయతీతి ప్రత్యక్ ॥ ఇతి

తా॥ ఓంకారమునకు స్థూల సూక్ష్మ కారణ ప్రపంచమునకభేదమును, పరిశ్యగాత్మకంబై భేదములేనిదియును, తత్త్వమస్యాది మహావాక్యములకు లక్ష్యార్థమనగు పరబ్రహ్మము అర్థము. భగవచ్ఛబ్దమునకు సర్వజ్ఞుడును, సర్వశక్తిమంతుడు నని అర్థము. దక్షిణామూర్తిపదములో దక్షిణశబ్దమునకు సకలజగత్సృష్టి స్థితి సంహారములను జేయదగిన సగుణబ్రహ్మమును, అమూర్తిశబ్దమునకు నిర్గుణబ్రహ్మము నర్థములు. చతుర్థీవిభక్తి కైక్యమర్థము. నమశ్శబ్దములోని మకారమునకు కర్తృత్వాదిధర్మములు గలిగి యంతఃకరణవిశిష్టుడగు

జీవుడర్థము. నిషేధార్థకమగు నకారముతోఁగలిసి జీవుడుకాడని యర్థము. ప్రయుచ్ఛయను క్రియను జీవసంజ్ఞను నవలి భగవద్రూపుడనగునాకు వాసనలతోఁగూడిన విద్యాఽవిద్యలను నివర్తింపుము అఖండబ్రహ్మసాక్షాత్కార రూపమును నిర్దుష్టమగు ప్రజ్ఞను దయచేయుము అని అర్థము. స్వాహాకారమునకు అటువంటిప్రజ్ఞను సచ్చిదానందపరబ్రహ్మమునందు లయము చేయుచున్నానని యర్థము. ప్రత్యగాత్మయనగా అన్నిజడాహంకారములకు విలక్షణమగు సత్యజ్ఞానానందస్వరూపమగు ఆత్మ యర్థమని చెప్పబడెను.

భగవద్గీత–12వ అధ్యాయము– భగవతావణితః॥

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణఏవచ । నిర్మమో
నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥ సంతుష్టః సతతం యోగీ
యతాత్మా దృఢనిశ్చయః । మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భ
క్తః సమే ప్రియః ॥

తా॥ సర్వభూతములకు హితుడును మిత్రత్వము, దయయుఁగలిగి మమత్వాహంకారములులేనివాడై సుఖదుఃఖములను సమముగాచూచుచు సర్వదా సంతుష్టుడై ఆత్మయందు దృఢనిశ్చయుడై నాయందర్పింపబడిన మనస్సు, బుద్ధి గలవాడే నాకు భక్తుడును, ఇష్టుడును అని భగవంతుడు చెప్పెను.

భగవద్గీత 14అ॥– మాంచ యోఽవ్యభిచారేణ భక్తి
యోగేన సేవతే। సగుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయా
యకల్పతే ॥

తా॥ నన్నెడతెగని భక్తియోగముచేత సేవించువాడు మంచిగుణములుగలిగి సమబుద్ధిగలవాడై సద్గతిని పొందును.

జీవన్ముక్తివివేకము– బృహస్పతిస్మృతి॥ ఆదరేణయథా
స్తౌతి ధనవంతం ధనేచ్ఛయా। తథాచేద్విశ్వకర్తారం కోనముచ్యేత బంధనాత్ ॥

తా॥ ధనమందు కోరిక చేత ధనవంతునిని యాదరముతో స్తుతించు నట్లే లోకకర్తయగు పరమేశ్వరునిస్తుతించు నెడల సంసారబంధమునువిడిచి ముక్తుడగును.

వివేకచూడామణి॥ శంకరాచార్యకృతము— 3 శ్లో॥ దుర్లభం త్రయమేవైతద్దైవానుగ్రహహేతుకం। మనుష్యత్వం ముముక్షుత్వం మహాపురుషసంశ్రయః॥

తా॥ దుర్లభములగు మనుష్యజన్మము, మోక్షేచ్ఛయు, పరమార్థజ్ఞానులసేవయు, నను నీమూడును దైవానుగ్రహమువలననే కలుగవలయును.

జీవన్ముక్తివివేకము— గవాంసర్పిః శరీరస్థం నకరోత్యంగపోషణం। తదేవకర్మరచితం పునస్తస్యైవ భేషజం। ఏవం సర్వశరీరస్థః సర్పిర్వత్పరమేశ్వరః। వినాచోపాసనాం దేవో నకరోతి హితం నృషు॥

తా॥ గోవులయందు గలనెయ్యి వానిగర్భములోనున్న కాలములో అంగపోషణచేయదు. కర్మములవలన పాలుపిదికి నేయితీసినయెడల నదియౌషధముగా అంగపోషకమగును. ఈరీతిగానే ఈశ్వరుడు సర్వశరీరములయందున్నను తన్నుపాసనచేయని వారికి హితముచేయడు. ఉపాసనచేసినవారికే హితముచేయును.

వివేకచూడామణి— 4 శ్లో॥ లబ్ధ్వా కథంచిన్నరజన్మదుర్లభం తత్రాపి పుంస్త్వం శ్రుతిపారదర్శనం। యస్త్వాత్మముక్తౌ నయతేతమూఢధీః సహ్యాత్మహాస్వంవినిహన్త్యసద్గ్రహాత్॥

తా॥ నిత్యనిరంతరోపాసనలవలన సంప్రీతుడగు భగవంతునిదయవలననే ప్రాప్తమయి వేదశాస్త్రజ్ఞానమునకర్హమయిన పురుషజన్మమెత్తినను ముక్తికొఱకు యత్నింపక అనిత్యములగు దేహములనే శాశ్వతముగ నమ్మువాడు ఆత్మజ్ఞానములేమిచే ఆత్మఘాతియనబడును.

మూడవప్రకరణము సమాప్తము.

నాల్గవప్రకరణము

శ్రీవిద్యావిశేషము॥

బ్రహ్మ, విష్ణు, శివాది దేవతోపాస్తికంటె శ్రీవిద్యోపాస్తి శ్రేష్ఠమనియు, అందువలన మాయయనెడి అవిద్య శీఘ్రముగా తొలగింపబడుననియు, బ్రహ్మ విష్ణు శివాదిదేవతలును, మహర్షులు మొదలగువారును శ్రీవిద్యోపాసన చేసినే సకలసిద్ధులను పొందినారనియు శ్రుతి స్మృతి పురాణాదులు తెలుపుచున్నవి.

త్రిశతి 63 లక్ష్మీవాణీ నిషేవితా ॥

శం॥ వ్యా॥ లక్ష్మీ రమా సర్వైశ్వర్యశక్తిః। వాణీ సరస్వతీ సర్వజ్ఞానశక్తిః। తాభ్యాం నితరాం ఆకృత్రిమభక్త్యా అనన్యభావతాసతీ సేవితా। సేవానామ ఉన్ముఖితాజ్ఞాప్రతీక్షా। తద్వత్త్వాదిత్యర్థః

తా॥ పరమేశ్వరి సర్వైశ్వర్యశక్తియగు లక్ష్మీదేవిచేతను, సర్వజ్ఞానశక్తియగు సరస్వతీదేవిచేతను సహజప్రేమతో ఏకాగ్రతతో సేవింపబడుచున్నది. సేవయనగా ఆజ్ఞను నిరీక్షించియుండుట.

త్రిశతి 149 కలానాధముఖీ ॥

శం॥ వ్యా॥ కలాః చతుఃషష్టికలాః నాథయతి ప్రేరయతీతి కలానాథః ॥

I శ్రుతి॥ నిశ్వసితమేతదృగ్వేదో యజుర్వేదః సామవేదః ఇత్యాది ॥

II వ్యాససూత్రము— "శాస్త్రయోనిత్వాత్" తాదృశ ముఖం వదనం యస్యాః సేతి తథా ॥

తా॥ I ఋగ్వేద, యజుర్వేద, సామవేదములు బ్రహ్మయొక్క నిట్టూర్పులు.

II బ్రహ్మము శాస్త్రములకు కారణము. పరమేశ్వరి యీవిధముగా వేదాది సర్వకళలను 64విద్యలను ప్రకాశింపజేయునట్టి ముఖముగలది.

త్రిశతి 182 లతాపూజ్యా ॥

శం॥ వ్యా॥ సమారాధ్య మహేశానీం భుక్తిం ముక్తించ విందః

తా॥ భక్తులు పరమేశ్వరిని ఆరాధనచేసి భుక్తిముక్తులనుపొందెదరు

త్రిశతి 186 లంఘ్యేతరాజ్ఞా ॥

శం॥ వ్యా॥ ఇతరేషాం జీవభ్రాంతికల్పితానాం గుణమూర్త్యాదీనాం ఉపాసనా విధిరూపా వా । కర్మవిధిరూపా వా । ఆజ్ఞాప్రేరణాలంఘ్యా అవిషయీకృతా యయా సా తథా । శుద్ధచైతన్యస్య విశిష్టక్రియాద్యాత్మకత్వాభావేన విధ్యవిషయత్వాదితి యావత్ । అథవా కింకరీత్వాభావేన ఇతరేషాంఆజ్ఞాప్రేరణాలంఘ్యా ఉపేక్షణీయా యయా సా తథా । శ్రుతిః॥ "సర్వస్యాధిపతిః సర్వస్యేశానః" ఇతి । ఈశ్వరస్య సర్వనియంతృత్వేన స్వేతరానియమ్యత్వాదితి జ్ఞాతవ్యం ॥

తా॥ బ్రహ్మవిష్ణ్వాది దేవతలు కల్పింపబడినవారు. జీవభ్రాంతికల వీరు ఈపరమేశ్వరియొక్క ఆజ్ఞను మీరక పాలించుచుందురు. శుద్ధచైతన్యరూపయగు నీలలిత ఇతరులఆజ్ఞకు లోబడునది కాదు.

త్రిశతి 212 హ్రీంకారోద్యానకేకినీ ॥

శం॥ వ్యా॥ హ్రీంకారరూపదేవతాధ్వనేః సచ్చిదానందరూపత్వాచ్చార్థస్య చ పరమపురుషార్థసాధకత్వేన అవశిష్టత్వేఽపి బ్రహ్మ, విష్ణు, రుద్రాది మూర్తిషు ఉద్యానతరువల్లికతుగుల్మాదివదుత్తమనీచ దేవతిర్యఙ్మనుష్యాదిషు చ, మయూరీవ స్వేచ్ఛయా సర్వవ్యాపకత్వేన తదాత్మరూపతయా శరీరేంద్రియప్రాణాద్యాధార పరమప్రేమాస్పద పరమానందరూప ప్రత్యగ్గోచరాహంస్ఫూర్తివ్యాపకతయైతద్బీజప్రకాశ్యా భవతీత్యర్థః ॥

తా॥ హ్రీంకారరూపదేవతాశబ్దమునకును, సచ్చిదానందస్వరూపమగు హ్రీంకారార్థమునకును భేదములేదు. పరమపురుషార్థమునకు సాధనమగుటచేతను బ్రహ్మ, విష్ణు, రుద్రాదిమూర్తులయందే కాక, ఉద్యానవనములైన వృక్షములు, తీగెలు, పొదలు మొదలగువానియందు నెమలివలెనే ఉత్తమ నీచ దేవ తిర్యఙ్మనుష్యాదులయందును స్వేచ్ఛగా వ్యాపించియుండుటచేతను శరీరేంద్రియప్రాణాదులకు ఆధారమై మిక్కిలి ప్రియస్వరూపమై పరమానందరూపమయిన అహమను వృత్తిని వ్యాపించుటచేతను పరదేవత హ్రీంకారబీజముగ ప్రకాశించుచున్నది.

ల॥ స॥ చతుష్షష్ట్యుపచారాఢ్యా ॥

భా॥ వ్యా॥ చతుష్షష్ట్యుపచారాః భగవతా పరశురామేణ కల్పసూత్రే గణితాః ॥

తా॥ పరశురామునిచేత కల్పసూత్రములయందు గణింపబడిన అరువదినాలుగు ఉపచారములచే పరమేశ్వరి పూజింపబడునది. వివరణము ఇట్టి అరువదినాలుగు ఉపచారములు పరమేశ్వరికే కలవు.

ల॥ స॥ 237 మహాచతుష్షష్టికోటియోగినీగణసేవితా ॥

భా॥ వ్యా॥ బ్రాహ్మ్యాదీనా మష్టానాం మధ్యే ఏకైకస్యాంశభూతాక్షోభ్యాది శక్త్యోష్టావష్టావితి చతుష్షష్టియోగిన్యః। తాసామపి ప్రాతిస్వికమంశభూతాః కోటిసంఖ్యాకాః గణాః తైర్మహద్భిస్సేవితా—వస్తుత స్తంత్రరాజోక్తాపవేహ గ్రాహ్యాః। యథా॥ శ్లో॥ లలితాచక్రనవకే ప్రత్యేకం శక్తయః ప్రియే। చతుష్షష్ట్యమితాకోట్య ఇతి ॥

తా॥ బ్రాహ్మీ మాహేశ్వరి మొదలగు యెనిమిది శక్తులలో నొక్కొక దాని కెనిమిదెనిమిదిగా నంశభూతములైన యక్షోభ్యాదియోగినులరువదినలుగురు వారి ప్రత్యేకాంశభూతములైన గణములు కోటిసంఖ్యాకములు ఆమహత్తులచేత సేవింపబడునది అయినను లలితాదేవియొక్క నవచక్రములందు ప్రి

శ్లోకము అరువదినాలుగుకోట్లసంఖ్యగల శక్తులుండిరని చెప్పిన తంత్రరాజ వాక్యమే యిచట గ్రహింపబడినది.

ఉ॥ స। 736 ముక్తిదా ॥

భా॥ వ్యా॥ I కూర్మపురాణము॥ తస్మాద్విముక్తిమన్విచ్ఛన్ పార్వతీం పరమేశ్వరీం। ఆశ్రయేత్సర్వభూతానా మాత్మభూతాం శివాత్మికాం ॥

II బ్రహ్మాండపురాణము—యేర్చయంతి పరాం శక్తిం విధినా౽విధినాపివా। నతే సంసారిణో నూనం ముక్తాఏవ నసంశయః। తస్మాదశేషవర్ణానాం త్రిపురారాధనంవినా। నస్తో భోగాః పవర్గౌతు యౌగపద్యేన కుత్రచిత్ ॥

తా॥ I మోక్షమును కోరువారు సర్వభూతములయొక్క ఆత్మస్వరూపమగు పరమేశ్వరి నాశ్రయింపవలయును

II శాస్త్రవిధిచేతగాని, శాస్త్రవిధినిమీరిగాని పరాశక్తినెవరు ఆరాధించెదరో వారు ముక్తులేకాని తప్పక సంసారమును పొందరు. సంశయములేదు. కనుక సర్వజాతులును త్రిపురసుందరి యారాధనలేకుండగ భోగమోక్షము లొక్కసారి మరియే దేవతను సేవించినను గలుగవు.

ఉ॥ స॥ భవదావసుధావృష్టిః ॥

రుద్రయామళము—యత్రాస్తి భోగో నతు తత్ర మోక్షః యత్రాస్తి మోక్షో నతు తత్ర భోగః। శ్రీసుందరీ సాధకపుంగవానాం భోగశ్చ మోక్షశ్చ కరస్థఏవ॥

తా॥ దేవతలలో భోగమునిచ్చువారు మోక్షమునియ్యలేరు మోక్షమునిచ్చువారు భోగమునియ్యలేరు. త్రిపురసుందరియొక్క భక్తులకు భోగమోక్షములు చేతిలోనివి.

ఉ॥ స॥ 743 పాపారణ్యదవానలా ॥

బ్ర॥ పు॥—ఇదంచ శ్రుణు దేవేంద్ర రహస్యం పరమం మ

హాత్ । సర్వేషామేవపాపానాం యుగపద్యేన నాశనం । భక్తి శ్రద్ధాసమాయుక్తః స్నాత్వాంతర్జలసంస్థితః । అష్టోత్తరసహస్రంతు జపేత్వంచదశాక్షరీం । ఆరాధ్యపరమాంశక్తిం ముచ్యతే సర్వకిల్బిషైరిత్యాది ॥

తా॥ ఓదేవేంద్రా గొప్పరహస్యమునువినుము. భక్తిశ్రద్ధలుకలిగి స్నానముచేసి జలమునందేయుండి 1008మారులు పంచదశీమంత్రమును జపముచేసినయెడల సమస్తపాపములు తొలగిపోవును.

౭॥ స॥ 785 మార్తాండభైరవారాధ్యా ॥

మార్కండేయపురాణము— దుర్గేస్మృతాహరసి భీతిమశేషజంతోః ॥

తా॥ ఓదేవినిన్ను స్మరించుటచేత సమస్తజంతువులను భయమును బోగొట్టుచున్నావు.

౮॥ స॥ 995 సర్వానుల్లంఘ్యశాసనా ॥

భా॥ వ్యా॥ I సర్వైః బ్రహ్మవిష్ణ్వాదిభిరప్యుల్లంఘయితుమతిక్రమితుమయోగ్యమశక్యంచ శాసనం యస్యాః ॥

II ఆచార్యభగవత్పాదైః॥ । సౌందర్యలహరి॥ 24 శ్లో॥ జగత్సూతేధాతా హరిరవతి రుద్రః క్షపయతే । తిరస్కుర్వన్నేతత్స్వమపి వపురీశస్తిరయతి । సదాపూర్వస్సర్వం తదిద మనుగృహ్ణాతిచ శివస్తవాజ్ఞామాలంబ్యక్షణచలితయో ర్భ్రూలతికయో రితి ॥

తా॥ I పరమేశ్వరియొక్క యాజ్ఞను బ్రహ్మవిష్ణ్వాది దేవతలుకూడ అతిక్రమింపలేరు.

II తల్లీ నీకటాక్షమునవలంబించియే బ్రహ్మ లోకములను సృజించును విష్ణువు రక్షించును. రుద్రుడు లయముచేయును. ఈముగ్గురను ఈశ్వరుడు తనశరీరముతోడ లయముపొందించును. సదాశివుడు ఈనలుగురను మరలనుద్ధ

రించు చున్నాడు. (అనగా ననేకకోటిబ్రహ్మాండములను సృజియించుట యందును, లయించుటయందును, నీకటాక్షమే సదాశివునకు సహాయమైన ద్దనని తాత్పర్యము.)

ల॥ స॥ 3 అ॥ 22 శ్లో॥

I పద్మపురాణము— అశ్వమేధసహస్రాణి వాజపేయశతాని చ। లలితాపూజనస్యైతే లక్షాంశేనాపి నోసమాః। సదాతా సమునిర్యష్టా సతపస్వీ సతీర్థగః। యస్సదా పూజయేద్దేవీం గంధపుష్పానులేపనైరితి॥

II చందనాగరుకర్పూరైః సూక్ష్మపిష్టైః సకుంకుమైః। ఆలిప్య లలితాం లోకే కల్పకోటీర్వసేన్నర ఇత్యాది॥

తా॥ I వెయ్యి అశ్వమేధములును, నూరు వాజపేయములును, లలితాపూజయొక్క ఫలములో లక్షాంశమునకయినను సమముకావు. గంధపుష్పాదులచేత సదా లలితాపూజఁజేసినవాడే దాతయు, మునియు, యజ్వయు తపస్వియు, తీర్థసేవియును కనుక నీపూజచేసినవాడు ఆయాకర్మమును బొందును. చందనము, అగరు, పచ్చకర్పూరము, కుంకుమ మొదలగు వానిచేత లలితాత్రిపురసుందరిని అర్చించినవారు కోటికల్పములు లలితాలోకమునందు వసించెదరు.

ల॥ స. 3 అ॥ 46 శ్లో॥

భా॥ వ్యా॥ I బ్ర॥ పు॥ నశిల్పాదిజ్ఞానయుక్తే విద్వచ్ఛబ్దః ప్రయుజ్యతే। మోక్షైకహేతువిద్యావాన్ యస్సవిద్వానితీర్యతే। మోక్షైకహేతువిద్యాచ శ్రీవిద్యా నాత్రిసంశయః॥

II దేవీపురాణము—అప్యేకం నామ యోవేత్తి ధాత్వర్థనిగమాదిభిః। సోపి శ్రీలలితాలోకే కల్పకోటీర్వసేన్నర ఇత్యాది॥

తా॥ I మోక్షమునకు కారణమయిన విద్యగలవాడే విద్వాంసుడు. కాని శిల్పాది జ్ఞానముగలవాడు విద్వచ్ఛబ్దమునకర్హుడుకాడు. మోక్షమునకు శ్రీవిద్యయే హేతువగనున్నది. సంశయములేదు.

11 ఒకనామమైనను దానియర్థజ్ఞానముతో నెఱుగువారు లలిత యొక్క శ్రీనగరమునందు కోటికల్పములు వసించెదరు.

ల॥ స॥ త్రి॥ 6 శ్లోక భాష్యము॥

తస్మాదశేషలోకానాం త్రిపురారాధనం వినా । నస్తో భోగాపవర్గౌ తు యౌగపద్యేన కుత్రచిత్ । తన్మనా స్తద్గతప్రాణ స్తద్యాజీ తద్గహస్తకః । తదాత్మైక్యేన కర్మాణి కుర్వన్ముక్తి మవాప్స్యసి ఏతద్రహస్యమాఖ్యాతం సర్వేషాం హితకామ్యయా ॥

తా॥ త్రిపురసుందర్యారాధనలేకుండగ భోగమోక్షములెవ్వరికి నొక్కసారి యొక్కడను గలుగవు త్రిపురసుందరియందే మనస్సు ప్రాణము లుంచి యామెను సేవించుట రహస్యముగనుంచి ఆమెను తనకును అభేదజ్ఞానముతో కర్మములు చేయువారు ముక్తిని బొందుదురు. ఇట్టిపరమ రహస్యము లోకులకందరికిని హితముకొరకు చెప్పబడెను

వామకేశ్వరతంత్రము ప్రథమపటలము 125 శ్లో॥

ఏవమేషా మహావిద్యా మహాత్రిపురసుందరీ । సంస్మృతైవ మహేశాని త్రైలోక్యవశకారిణీ ॥

తా॥ ఈప్రకారము మహాత్రిపురసుందరి తనయొక్క స్మరణచేత సేవకులకు మూడులోకములను వశముజేయును.

ఋగ్వేదము త్రిపురోపనిషత్తు మొదటిఋక్కు॥

ఓం తిస్రః పురస్త్రిపథా విశ్వచర్షణీ ర్యత్రాకథా అక్షరాస్సంనివిష్టాః । అధిష్ఠాయై నామజరా పురాణీ మహత్తరా మహిమా దేవతానాం ॥ ౧ ॥

భా॥ వ్యా॥ తత్ర ముక్తి స్తావత్పంచవిధా । సామీప్యమేకం, సాలోక్య, సారూప్య, సాయుజ్యత్రితయం, కైవల్యంచేతి । తాస్వాద్యాంత్యే ప్రత్యేకం ద్వౌమార్గౌ । మధ్యత్రయమేకోమార్గః । తథాచ తైత్తిరీయా ఆమనంతి ॥ “యఏవంవిద్వానుదగ

యనే ప్రమీయతే, దేవానామేవ మహిమానం గత్వాదిత్యస్య సాయుజ్యం గచ్ఛత్యథయో దక్షిణే ప్రమీయతే, పితౄణామేవ మహిమానం గత్వా చంద్రమసస్సాయుజ్యగ్ం సలోకతామాప్నోత్యేతౌ వై సూర్యాచంద్రమసోర్మహిమానౌ బ్రాహ్మణో విద్వానభిజయతి । తస్మాద్బ్రహ్మణో మహిమానమితి ” అయం భావః । ఊర్ధ్వరేతసాం స్వాశ్రమోచితకర్మానుష్ఠానవశాచ్చంద్రలోకప్రాప్తిస్సామీప్యరూపా ప్రతీకోపాసనయా, స్వస్వామిభావేన ఉపాసనయా అహంగ్రహోపాసనయాచ సాలోక్యాదిత్రితయరూపా ఆదిత్యలోకప్రాప్తిః । నిర్గుణోపాస్తిరూపబ్రహ్మజ్ఞానవశాత్తు కైవల్యరూపా బ్రహ్మపదప్రాప్తిరితి ॥ ఏతన్మార్గత్రియమేవ స్పష్టముపబృంహితం ॥ విష్ణుపురాణే తృతీయేంశే । ఉత్తరం యదగస్త్యస్య అజవీథ్యాశ్చ దక్షిణం । పితృయాణస్స వై పంథా వైశ్వానరపథాద్బహి రిత్యాదినా వివేకజ్ఞానస్పష్టంచ తద్విష్ణోః పరమంపదమిత్యంతేన మార్గత్రైవిధ్యాదేవ అవగంతవ్యాః ॥ పురోపి తిస్రః ఈదృశపురత్రయవ్యాపకత్వాత్త్రురూపత్వాదేవవా, పరదేవతా త్రిపురేత్యుచ్యతే ॥ “ ఆత్మబుద్ధ్యా ప్రతీకేన మాతృబుద్ధ్యాప్యహం ధియా । కర్మణాపి భజన్మర్త్యః కైవల్యం పదమశ్నుతే ” ఇత్యనేన పంచవిధాత్మకత్రివిధభజనేనాపి దేవీప్రాప్తేరుక్తత్వాత్ ॥ తస్మాత్సైవ తిస్రః పురః । సైవ త్రిపథా త్రయః పంథానో యస్యాస్సా । *** చర్షణీశబ్దో వైదికనిఘంటురీత్యా ప్రజావాచకః విశ్వాస్సమస్తాశ్చర్షణ్యః ప్రజా యస్యాః సా విశ్వచర్షణీ । దేవాపి సర్వప్రాణ్యాత్మాదికేతియావత్ విశ్వద్రష్ట్రీవా, ఇదమత్రబోధ్యం । తదైక్షత బహుస్యాంప్రజాయేయేతి శ్రుతిసిద్ధం । యస్య బ్రహ్మణః ప్రాక్సమీక్షణంతదేవ

సర్వప్రజాజనకం । తదేవచ ఇచ్ఛారూపం, కృతిరూపంచ ।
«సోఽకామయత తత్తపోఽకురుతేతి» శ్రుత్యంతరాత్ । «స్వాభా
వికీ జ్ఞానబలక్రియాచేతి» శ్రుత్యాచ । ఏకైవ బిందుర్భిన్నా ప్రా
థమికాన్యుత్పత్తిః జ్ఞానేచ్ఛాకృతిరూపేతి ప్రతిపాద్యతే । సావృత్తిరేవ
ఇచ్ఛాజ్ఞానక్రియాసమష్టిరూపత్వాచ్ఛాంతేత్యుచ్యతే । పశ్యంతీ
మధ్యమా, వైఖరీత్రయ సూక్ష్మరూపత్వాత్పరేత్యుచ్యతే ।
వామా, జ్యేష్ఠా, రౌద్రీ, సమష్టిరూపత్వాదంబికేత్యుచ్యతే ।
శాంతాంతాద్యాత్మికా, దేవతైవ, శ్రీచక్రస్థం బిందుచక్రం । తదు
క్తం నిత్యాహృదయే । పరబ్రహ్మ ప్రక్రమ్య, ప్రసృతం విశ్వల
హరీస్థానం మాతృత్రయాత్మకం బైందవం చక్రమితి । తదేవచ
త్రిస్రః పుర ఇత్యాదివిశేషణత్రయేణ నిర్దిష్టం ॥ విశేషణేషుబహు
వచనైకవచనాభ్యాం విశేష్యస్య త్రిత్రిరూపకత్వం, ఏకాత్మక
త్వంచ సూచితం । తాదృశమాతృణా భిన్నం బ్రహ్మప్రక్రమ్య,
కాళికాపురాణేప్యుక్తం । త్రికోణం మండలం చాస్యా భూపురం
చతురేఖకం । మంత్రోఽపి త్ర్యక్షరః ప్రోక్తస్తథారూపత్రయం
పురః । త్రివిధా కుండలీశక్తిస్త్రిర్దేవానాంచ సృష్టయే । సర్వం
త్రయంత్రయం యస్మాత్తస్మాత్తు త్రిపురామతేత్యాది । అర్థసృష్టి
జనకత్వేన తాం సర్దిశ్య, శబ్దసృష్టిజనకత్వేనాపి తాం నిర్దిశతి । య
త్రేతి । యత్ర యస్యాం శాంతాంబికాదిరూపాయాం త్రిపురా
యాం అకథాః అకారాద్యాః షోడశ, కకారాద్యాః షోడశ,
థకారాద్యాః షోడశాక్షరాస్సంనివిష్టాః । వటబీజే వృక్షవత్సమ్య
క్స్థితరాంచ వటవృక్షాకారోఽపి విమర్శస్వరూపవేతి, సవ్యష్టి
వేషేణ త్రిపురాయాం గణ్యతే । హకారోఽంత్యః కళారూపో
విమర్శాఖ్యః ప్రకీర్తితఇతి వచనాత్ ॥ ***

ఏవం పూర్వార్ధేన బిందుచక్రస్వరూపముపదిశ్య తదధి
ష్ఠాత్రీముపాస్యాం పరదేవతామాహ—

అధిష్ఠాత్రీతి । ఏనాం సాంప్రతముపదిష్టం బిందురూ
పం త్రిపురాధిష్ఠాయ కాచిదస్తి దేవతా । అస్తిర్భవంతి పరో
పయుజ్యమానోఽస్తీతి కాత్యాయనవచనాదస్తీత్యధ్యాహారః ।
ఉత్తరపంక్తిస్థక్రియాపదాన్వయః । సా దేవతా అజరా మరణ
రహితా । జ్వరయోహానావిత్యత్ర హానిపదేనాయుషో నాశ
స్యైవ కథనాత్ । పురాణీ అనాదిః జన్మరహితా । దేవతానాం
బ్రహ్మవిష్ణుశివాదినామ్నా ప్రసిద్ధానాం మధ్యే మహత్తరా
సర్వోత్కృష్టా । తాసాం దేవతానాం యో మహిమా తద్రూ
పా చ । దేవతాంతరాణాం మహత్త్వస్యాస్యైవ నిదానం । ఏత
దుపాసనయైవ తేషాం మహిమలాభ ఇతి భావః । త్రిపురోపని
షది । తదనుయాయి పురాణతంత్రాదిషు శివవిష్ణ్వాద్యుపాసితా
నాం విద్యానాం బహుశః ప్రతిపాదనాత్ ॥ “శంభుః పూజయతే
దేవీం మంత్రశక్తిమయీం శుభామి”త్యాదినా, దేవైః పూజనీ
యా చ, ప్రతిమాభేదానాం పద్మపురాణే విస్తరేణ కథనాచ్చ
తథా చ । నహి భిక్షుకో భిక్షుకాన్యాచితుమర్హతి సత్యన్యస్మి
న్నభిక్షుక ఇతి న్యాయేన దేవతాంతరోపాస్త్యపేక్షయా త్రిపురా
దేవతోపాస్తిరేవ జ్యాయసీతి తు ధ్వన్యర్థః । తదిదముక్తమస్మా
భిః పరశివస్తవే ॥ త్వదత్తైశ్వర్యభాజః పరమశివకథంకారమన్యా
నమర్త్యాన్యాచేదహీతి శక్రద్రుహిణహరిముఖాన్ భిక్షుకాన్
భిక్షుకోఽహం । ఇత్యాది ॥ అజరేత్యాదిభిః బ్రహ్మలింగైః బిందు
చక్రాధిష్ఠితా దేవతా పరబ్రహ్మైవేత్యుక్తం భవతి । తథా
చ శ్రుతిమూర్ధానం ఆమనంతి । అష్టాచక్రా నవద్వారా దేవా

నాంపూరయోధ్యా। తస్యాగ్ం హిరణ్మయః కోశః స్వర్గోలోకో
జ్యోతిరావృతః। తస్మిన్ హిరణ్మయే కోశే త్ర్యక్షరే త్రిప్రతి
ష్ఠితే। తస్మిన్యక్ష్యక్షర మాత్మన్వత్తద్వై బ్రహ్మవిదో విదురితి॥
భూపురాది త్రికోణాంత చక్రాష్టకోపరి, యఃకోశో గర్భీకృత
రూపత్రయో బిందురితియావత్। తస్మిన్యక్షరం మహాదద్భు
తమస్తి। బలిపూజాయోగ్యత్వాదక్షరపదేన నిర్దేశః। తత్సాన్వ
త్మన్యేవ బ్రహ్మవిదస్వ। నాన్యేతి। తదుక్తం సేతుబంధ
విస్తరాత్ ॥ ౧॥

తా॥ ముక్తులలో సామీప్యమొకటిగను, సాలోక్య, సారూప్య, సాయుజ్యములు మూడు నొకటిగను, కైవల్యమొకటిగను తైత్తిరీయశ్రుతియందు మూడుమార్గములుగ చెప్పబడినవి. ఉత్తరాయణమునందు మృతుడైన విద్వాంసుడు దేవతల మహిమనుబొంది సూర్యసాయుజ్యమును, దక్షిణాయనమున మృతిబొందినవాడు పితృదేవతలమహిమనుబొంది చంద్రసాయుజ్యమును, ఇట్లుసాలోక్యమునందు సూర్యచంద్రులయొక్కయు, బ్రహ్మముయొక్కయు మహిమను విద్వాంసుడగు బ్రాహ్మణుడు పొందగలడు. ఇందలిభావము— ఊర్ధ్వరేతస్కులకు తమయాశ్రమమునకుచితమయిన కర్మానుష్ఠానము వలన ప్రతిమోపాసన చేత సామీప్యరూపమగు చంద్రలోకప్రాప్తికలుగును. దేవతనుతాను సేవించుచున్నాననిగాని, దేవతతో తానభేదమనిగాని చేయు ఉపాసనచేత సాలోక్య సారూప్య సాయుజ్యములుగల సూర్యలోకమును బొందును. నిర్గుణోపాస్తిరూపమగు బ్రహ్మజ్ఞానమువలన కైవల్య (బ్రహ్మపద) ముక్తికలుగును. విష్ణుపురాణమునందీమూడుమార్గములే చెప్పబడినవి. అట్టి మూడుమార్గ

ములయొక్క రూపముగుటవలనగాని, వానిని వ్యాపకత్వముచే యుటవలనగాని పరదేవత త్రిపురయని చెప్పబడుచున్నది. ఇట్లే "ఆత్మబుద్ధ్యా=కైవల్యపదమశ్నుతే" అను స్మృతి చెప్పుచున్నది కనుక త్రిపథాశబ్దముచేత పరదేవత మూడుపురములు గలదనియు, విశ్వచర్షణీశబ్దముచేత దేవాదిసర్వప్రాణులుగల జగత్తు నుత్పత్తించునదనియు నర్థము. లేక "బహుస్యా" మనుశ్రుతి బ్రహ్మముయొక్క మొదటిరూపు సర్వవిశ్వమును పుట్టించునదనియు నదియే ఇచ్ఛాజ్ఞానక్రియారూపములైనదనియును చెప్పుచున్నది. "సోకామయత" "స్వాభావికీ=క్రియాచ" అను శ్రుతులు బ్రహ్మముయొక్క ప్రథమవృత్తియే బ్రహ్మముకంటె వేఱుకాని జ్ఞానేచ్ఛాకార్యరూపయని చెప్పుచున్నవి. ఆవృత్తియే యిచ్ఛాజ్ఞానక్రియలయొక్క సమష్టిరూపమయిన శాంతయనియు పశ్యంతి, మధ్యమ, వైఖరి యనుమూడింటికి సమష్టి సూక్ష్మరూపమయిన "పర" యనియు, వామ, జ్యేష్ఠ, రౌద్రి యను మూడింటికి సమష్టిరూపమయిన అంబికయనియును చెప్పబడుచున్నది. అట్టి శాంత, పర, అంబికలయొక్క సమష్టిదేవతయే శ్రీచక్రమందలి బిందుచక్రము. ఈబిందుచక్రమే బ్రహ్మాది పిపీలికాంతమగు జగత్తునకు మూలమని నిత్యాహృదయమునందు చెప్పబడినది. బిందుచక్రమే త్రిస్రః, పురః, త్రిపథా యను మూడువిశేషణములచేత నిర్దిష్టమయినది. విశేషణములయందు ఏకవచనములచేతను, బహువచనములచేతను విశేష్యములచేతను మూడుమూడురూపములనియు, వస్తువు ఒకటేయనియు సూచింపబడినది. అట్టిదృష్టి బ్రహ్మమునకు కలదనియు, పరదేవతయొక్క మనస్సులును, కోణములు, భూపురములు (శాంతా)

మునకక్షరములు) (బాలా త్రి.) మూడు మూడనియు, శాంత లనీశక్తి మూడునిధములనియు, సృష్టికి దేవతలు (బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుడు) ముగ్గురనియు, సర్వము మూడుమూడనే కారణమున త్రిపురయని కాళికాపురాణమందు చెప్పబడినది ఇట్లు అర్థసృష్టి చెప్పి శబ్దసృష్టి చెప్పబడుచున్నది. శాంతాంబికాది సమష్టియగు త్రిపురాపర దేవతయందు "అ. క. థాః" అకారాది 16 కకారాది 16 థకారాది 16 మొత్తము 48 అక్షరములు బీజరూపముగ "వటబీజమందు వృక్షాకారమున్నటుల" నున్నవి. కాని వేఱుగానుండ లేదు. ళకారము లకారముకంటె వేఱుకాదు. క్షకారము కకార షకారముల సంయోగము. శ్రుతిపూర్వార్థముచేత బిందుచక్రస్వరూపము నుపదేశించెను. "అధిష్ఠాయ" అనుశబ్దమునకు బిందురూపయగు త్రిపురనాశ్రయించిన అధిష్ఠాన దేవతకలదని అర్థము. ఆమె జరామరణములు లేనిది. అనాదియయినది. జన్మములేనిది. బ్రహ్మవిష్ణ్వాదిప్రసిద్ధ దేవతలలో సర్వోత్కృష్టతగలది. బ్రహ్మాది సమస్త దేవతలకు గల మహిమలకు నీమెయొక్క యుపాసనమే కారణము. ఈవిద్యను శివవిష్ణ్వాదిదేవతలనేకవిధములుగనుపాసన చేసినట్లు త్రిపురోపనిషత్తునందును, దానిననుసరించిన పురాణతంత్రములయందును చెప్పబడెను. "శంభుః పూజయతే దేవీం మంత్రశక్తిమయీం శుభా" మనియు, "దేవైః పూజనీయాంబా" అను వాక్యములచేత నీపర దేవతను దేవతలు పూజచేసినట్లు పద్మపురాణమునందు విశేషముగా చెప్పబడెను. భిక్షుకుడు ధనవంతుని యాచించుట యుక్తముకాని, భిక్షుకుని యాచించుటయుక్తము కాదను న్యాయముచేత నితరదేవతోపాస్తికంటె త్రిపురాదేవతో

హాస్త్రియే మంచిదని భావార్థము. ఓపరశివ నీవలన నియ్యబడిన ఐశ్వర్యముగల భిక్షుకులగు ఇంద్రాదిదేవతలను ఏకారణము చేత దేహియని భిక్షుకుడనైన నేను యాచింతునని పరశివ స్తవనమందు చెప్పబడినది. అజర మొదలగుపదములచేత బిందుచక్రస్థితమైన దేవతయే పరబ్రహ్మమనియు, భూపురాది త్రికోణాంతమువరకు గల యెనిమిదిచక్రములకు పైని (ఊర్ధ్వమందు) కోశరూపమయి త్రికోణగర్భమందున్నదియే బిందువనియు నిశ్చయార్థము. ఆబిందువును బలిపూజాదులకు యోగ్యమైన నిత్యచైతన్యమనియు, ఆత్మస్వరూపమనియు బ్రహ్మవేత్తలు తెలిసికొనుచున్నారు.

౬॥ త్రిపురసుందరియొక్క లోకము తక్కినలోకములకంటె పైనున్నదనియు, సర్వోత్తమమైనదనియును చెప్పబడుచున్నది.

త్రిపురాసిద్ధాంతము— అనుత్తమో బ్రహ్మలోకః సర్వేషాముపరిస్థితః । తస్యోపరిమహావిష్ణోర్లోకస్సర్వోత్తమోత్తమః। తస్యోపరిమహాలోకః స్కందస్యపరమేశ్వరి । తస్యోపరిమహాదేవి మమలోకో జగత్ప్రియః । మల్లోకోపరి విఘ్నేశలోకో భక్తేష్టదశ్శుభః । మహాగణపతేర్లోకాదుపరిస్థితఉత్తమః । మహాత్రిపురసుందర్యాలోకః కామసమన్వితః ॥ ఇతి దక్షిణామూర్తినా ॥

తా॥ ముందుగా ఉత్తమమగు బ్రహ్మలోకమును, దానికిపైని క్రమముగా సర్వోత్తమోత్తమగు విష్ణులోకమును, కుమారస్వామిలోకమును, జగత్తునకు ప్రియమగు నాలోకమును భక్తులకు ఇష్టమును, శుభమునిచ్చు గణపతిలోకమును, ఉత్తమమయి కామేశ్వరునితోకూడిన మహాత్రిపురసుందరీలోకమును ఈప్రకారము ఒకదానికంటె మఱియొకటి క్రమముగా పైని యున్నవని పార్వతితో దక్షిణామూర్తి చెప్పెను.

ఒకజన్మమునందే ముక్తిని బొందవలెనను వారికి శ్రీవిద్య ముఖ్యమనుటను గురించిన బ్రహ్మసంహిత వశిష్ఠాధ్యాయము.

దేవీంప్రతి ఈశ్వర ఉవాచ॥** సమస్తవిద్యా సామ్రాజ్ఞీ మహాసింహాసనేశ్వరీ। చిద్విద్యైవ పరాశక్తిః నాన్యా విద్ధి షడాంశిపే॥ ఏకేనజన్మనా ముక్తిం పుమానిచ్ఛేద్యది ప్రియే। చిద్బ్రహ్మవిద్యా దాతారం పరమాచార్యమాశ్రయేత్॥** అర్ధమాత్రార్ధపదపి విద్యేయం నామ సుందరి। ఏకోచ్చారణమాత్రేణవాజిమేధస్య కోటయః॥** భూప్రాదక్షిణ్యకోటిశ్చ సిద్ధమేతత్స్వభేచ్ఛవే। మహతీయం పరావిద్యా మహతీయం పరాగతిః। చిద్విద్యయా సమావిద్యా నాస్తి బ్రహ్మాండగోళకే। శపే ప్రాణైః సత్యమాత్రేణ త్వయాచైవ మమప్రియె॥** మనుం భజేత సర్వార్థప్రదం పంచదశాక్షరం॥ ఇత్యాది—

తా॥ చిద్విద్యయు సమస్తవిద్యలకు సమ్రాటుగాను, మహాసింహాసనేశ్వరిగాను తెలిసికొనుము. చిద్విద్య పరాస్వరూపమే యితరము కాదు. ఒకజన్మమునందే ముక్తినిగోరిన పురుషుడు చిద్బ్రహ్మవిద్యోపదేశకుడయిన పరమగురువు నాశ్రయించి విద్యనుగ్రహింపవలయును. ఈవిద్య మోక్షమునిచ్చునది. ఒకమారుచ్చరించుటచేత కోటియశ్వమేధములయొక్కయు, కోటిభూప్రాదక్షిణ్యములయొక్కయు ఫలములభించును. కనుకసర్వోత్కృష్టమైన యీచిద్విద్యయే భక్తులకు ప్రాప్యస్థానము. ఈ విద్యతోసమమగు విద్య బ్రహ్మాండగోళమునందు లేదు. దీనిని సత్యమని దృఢముగనమ్ముము సత్యముకాదేని నాకు ఘోరనరకము గలుగును. కావున నీపంచదశీమంత్రమును శ్రద్ధతో జపింపుమని ఈశ్వరుడు పార్వతితో చెప్పెను.

వసిష్ఠాదులకు దత్తాత్రేయులు ఉపదేశించిన రశ్మిమాల
యను నీ మంత్రములయొక్కయు, చిద్విద్యయొక్కయు జపఫల
వివరణము॥ ౭॥ సం' 14 అధ్యాయము.

** ఋషయ ఊచుః॥ భగవన్ కరుణాసింధో దత్తాత్రే
య జగద్గురో॥ ౧౨॥ పార్వత్యై త్రిపురభవతా శంకరేణాఖిలాత్మనా
యదీరితం మహద్గుహ్యం దేవ్యాః పృష్టం చ యద్రహః। తన్నో
స్మన్ శ్రద్దధానానాం వ్యాచక్ష్వ సర్వకమీశ్వర। యద్యనుగ్రా
హ్యతాస్మాసు యది కారుణ్యమస్తితే। అవాచ్యమపి తద్గుహ్యం
భగవన్న సమర్పయ॥ ఇత్థం తైః ప్రార్థితో విష్ణుః దత్తాత్రేయో
జగద్గురుః। మహతీం సంహితా మేతాం మహర్షిభ్యస్సమాది
శత్ ॥ దత్తాత్రేయ ఉవాచ। శృణుధ్వం బాలకాయామం వసి
ష్ఠాద్యాస్తపోధనాః। పురాయ ముదితం దివ్యై హరేణ పరమా
త్మనా। తతో వ్యాఖ్యాతుమిచ్ఛామి శ్రయతాః శ్రుణుతాద
రాత్। శేషీభూతాం పరాం దీక్షాం విషయీభూత్యాస్మకం।
సాంగక్రమం వక్ష్యామి శృణుధ్వం తు మునిసత్తమాః॥ ౧౪॥
పార్వతీవచనైః శంభుః పరితుష్టః పురాంతకః। వచనైస్సాంత్వ
యిత్వా తాం దేవీం వక్తుం ప్రచక్రమే॥ శ్రీమహాదేవ ఉవాచ॥
అయి ధన్యతరే దేవి భవత్యా పృష్టమంజసా। గుహ్యం లోకో
పకారాయ పవిత్రతమమద్భుతం। అవాచ్యమపి వక్ష్యామి స్వ
యోనిమివ గోపయ। మహతీయం పరాకాష్ఠా చిద్విద్యా భువ
నేశ్వరీ। అస్యామధ్యస్తమఖిలం వదవాచ్యాన్సలక్షణం। విశ్వం
సమస్తమీశాని ఆత్మరూపా స్వతంత్రతాహి సా। అస్యాస్తు సాక్ష
విశ్వస్య మహతీతి పురేశ్వరీ। అధిష్ఠానతయా భద్రే సంప్రోక్తో
ఖిలకామధుక్। అతఏవాఖిలానాత్మసద్మనో మంత్రసత్తమాత్

దేహిస్వరూపాత్మద్విత్వం స్పృశత్యస్మిన్నస్తీతి నిర్ణయః ॥౨౮॥ అస్యా
మేవాఖిలార్థాత్మరూపాయాం భువనేశ్వరి । విద్యాయామఖిలం
స్యాస్స్వం విద్యాజాలం కులాంబికే । అహం సమస్తవిద్యానాం
దేవానాం వచసామపి । పురాణసంహితాదీనాం సారం సంగృ
హ్యాత్తే శివే । జామదగ్న్యస్య రామస్య కుమారస్యాపి చాంతికే ।
సప్తకోటిమహామంత్రా నుద్ధృత్య నిజరూపకః । తత్రాపి త్వా
మ్నాయనగస్య క్రమముద్ధృత్య శాంభవం । సూత్రముద్ధృత్య
తత్సూత్రే గుహ్యం సర్వానువాదిపం । తత్ర యత్సంహితాసా
రం వేదతంత్రార్థగర్భితం । అధికృత్యోక్తసిద్ధాంతం సర్వసిద్ధాం
తసంగ్రహం । ఉద్ధృత్యాహం ప్రవక్ష్యామి మానసోల్లాసను
ద్భుతం । అస్మిన్ హి మానసోల్లాసే అజ్ఞాతార్థా అనేకశః ॥౩౦॥
జ్ఞాతవ్యా గురువక్త్రేణ నాన్యథా పాఠకీం చేత్ । తత్ర పఞ్చాశ
త్సంశోధితసారం సూక్ష్మం మహత్తరం । రశ్మిమాలాభిధం సూ
క్తం శ్రీశ్రియః పరమేశ్వరి । ఆనతః నాదస్య భవేదఖిలాఘౌఘసం
క్షయః । సమస్తవేదాధ్యయనఫలమస్య స్మృతేర్భవేత్ । స
ప్తకోటిమహామంత్రజపకోట్యుత్థసంఫలం । సకృత్పాఠస్య భవే
దితి శాస్త్రనిర్ణయః । కాశ్యాద్యఖిలయాత్రోత్థం వాజిమేధాది
యాగజం । తులాపురుషదానాది ఫలమస్య భవేజ్జపాత్ । దే
వ్యాః శ్రీలలితాంబాయాః కృత్స్నమంత్రైకనోశ్శివే ॥౩౧॥ యతో
రశ్మయ ఆఖ్యాతా మహామంత్రా ఇమే తతః, తతో రశ్మ్యభిధానేన
మహామంత్రా ఇమే స్మృతాః । చిద్విద్యాజపకర్త్రా ద్వా జప్త్వా
రశ్మిమాలికా । అజప్త్వా రశ్మిమాలా చేత్సదోషో భవిష్యతి చిన్మనుః
ఏకవారం ద్వివారం వా త్రివారం ప్రాతరంబికే , ఆచార్యచర
ణద్వంద్వం నత్వా పఠేద్రశ్మిమాలికాం । వ్రజపాదేవసంధానే

కానాం చ మయోదితః । సత్స్వప్యపర రశ్మిసూక్తం పాపాదిభయసంకటాత్ । విముక్తస్సకలాన్కామాన్ ప్రాప్య సాయుజ్యభాఙ్భవేత్ । రశ్మిసూక్తే మహాపుణ్యే వసేత్షణ్మతసంక్రమః ॥ మతాని షడ్విజానీహి పురాసిద్ధాని వల్లభే । ప్రమాణలక్షణాభ్యాంచ భిన్నాన్యేతాని వైదికాత్ । మంత్రదేవతయోర్భేదాదితి శాస్త్రార్థనిర్ణయః । ఆద్యం సౌరమతం తత్ర దేవతాలక్షణాన్వితం శివే । గాణాపత్యం ద్వితీయంతు దేవతాలక్షణాన్వితం । శైవం తృతీయం తద్వత్స్యాచ్చతుర్థం వైష్ణవం జగుః । యద్వా ద్వితీయం శ్రీనాథమతం, గణపతేర్మతం తృతీయం, శైవమిత్యుక్తం చతుర్థం, శాక్తమీశ్వరి పంచమం, భైరవాద్యాత్మకం మతం షష్ఠముదీరితం । మతషట్కమిదం దేవి రశ్మిసూక్తే వ్యవస్థితం తథా ॥ అతశ్ఛిద్రశ్మిసూక్తస్య మధ్యే షణ్మతసంభవాః । మంత్రాః సంతి యతస్తస్మాన్త్రిసామ్రాజ్యనాయికా ॥ చిద్విద్యైవమహామంత్ర రత్నరత్నేశ్వరీ స్మృతా । అతో మంత్రేశ్వరీమేనాం జపన్ సర్వమనుస్మృతేః ॥ లభేత్ఫలం తతో విద్యా జప్తవ్యా సాంగమన్వహం । మనుక్రమం ప్రయుజతా దేవతాశరణార్థినా । తతశ్ఛిద్రశ్మిసూక్తేస్మిన్ సర్వమంత్రసమన్వయః । యతః షణ్మతసంస్థానం తజ్జపేత్సూక్తమన్వహం ॥ ఇత్యాది ॥

తా॥ ఈశ్వరుడు పార్వతికి యుపదేశించిన విద్య గోప్యమైనను మేము తెలిసికొనందగినవారమై తమకు మాయందు కరుణయుండెనేని చెప్పవలయునని మహర్షులుకోరగా విష్ణ్వంశభూతుడు, జగద్గురుడునగు దత్తాత్రేయుడు ఈమహాసంహితను చెప్పెను. తపోధనులును, బాలకులనగు వసిష్ఠాది మహర్షులారా, పూర్వము పరమాత్మయగు శంకరుడు పార్వతికి చెప్పిన

విద్యను తరంగిణీతమను చెప్పెదను సాదరముగ వినుము; ఓపా
ర్వతీ నీవడిగినది బొత్తిగా వెల్లడింపరాని రహస్యము. అయినను
మిక్కిలిపవిత్రమును, అద్భుతమును కనుక లోకోపకారముకై
చెప్పుచున్నాను. దీనిని రహస్యాపయవమువలె గోప్యముచే
యుము. భువనేశ్వరియగు చిద్విద్య ఉత్కృష్టమయినది. ఆత్మ
రూపమగు నీచిద్విద్యయందే విశ్వమంతయును ఇమిడియున్నది.
సర్వాధారమగు త్రిపురసుందరియే భక్తులకు సమస్తకోరికలని
చ్చునది. కల్పితమగు జగత్తుకూడ ఆత్మయు, మంత్రరాజము
నగు దేవియొక్క స్వరూపమేకాని వేఱుకాదని నమ్ముము. జడ
ములగు సకలోపాధులయందు ఆత్మరూపముగనున్న యీచిద్వి
ద్యయందె సకలమంత్రములున్నవి. సమస్తవిద్యలలోను, దేవ
తావాక్యములలోను, పురాణసంహితాదులలోనున్న సారము
నుగ్రహించి పరశురామ, కుమారస్వాములయెదుట సప్తకోటి
మహామంత్రములను నిజరూపముతో నుద్ధరించి ఆమ్నాయవర్గ
ముయొక్క క్రమమును, శాంభవసూత్రమునుకూడ నుద్ధరించి
అట్టిసూత్రములయొక్క యావద్రహస్యమును పరశురామునికి
చెప్పితిని. వానిలో వేదతంత్రాగ్రగర్భితమగుసారమై, సర్వసిద్ధాంత
సంగ్రహస్వరూపమగు మానసోల్లాసమనెడి నీయద్భుతసంహిత
నునీకు చెప్పుచున్నాను. దీనియందు తెలియబడనివానిని గురు
ముఖమువలన తెలిసికొనవలెను. అట్లుకానియెడల పాతకముల
గును. అందులో షణ్మతములయొక్క మంత్రములసారమై,
సూక్ష్మమై, మహత్తరమైన రశ్మిమాల అనుపేరుగల సూక్తము
సమస్తకోరికలనిచ్చునది. దీనినుచ్చరించుటచేత సమస్తపాతక
ములునశించి సమస్తవేదపఠనఫలమును, ఒకవారముజపించుటచే

సప్తకోటిమహామంత్రములను కోటికోటిమారులజపించినఫలమును, కాశిమొదలగు సమస్తయాత్రలయు, అశ్వమేధము మొదలగు యాగములయు, తులాపురుషాది సమస్తదానములయు, ఫలమును కలుగును. సమస్తమంత్రస్వరూపురాలగు శ్రీలలితాంబకు ఈమహామంత్రములు రశ్ములు (కిరణములు) కనుక నీమహామంత్రములు రశ్మిమాలయని పేర్కొనబడినవి. విద్యాజపకర్త ముందుగా రశ్మిమాలామంత్రములను జపముచేయనియెడల చిద్విద్యామంత్రజపఫలము వెంటనే నశించును. ప్రాతఃకాలమునందు గురుపాదములకు నమస్కరించి ఒకమారు గాని, రెండు మూడుమారులుగాని రశ్మిమాల జపముచేయ తగినది. నీవును లోకులును ఆచరించుటకు నేను నియమించిన క్రమమిదియె. రశ్మిమాలనొకమారు జపముచేయుటచే పాపములు భయములు తొలగును. అన్నికోరికలనుపొందిపాపాత్ము శివుడేయగును. మహాపుణ్యస్వరూపమగు రశ్మిమాలయందు షణ్మతములయొక్క క్రమము ఉండును. పూర్వమునుండి సిద్ధమైన మతములు ఆఱు. ఇవి మంత్రదేవతల భేదమువలనను, ప్రమాణములవలనను, లక్షణములవలనను భిన్నములై యున్నవి వీనిలో మొదటిది సౌర (సూర్యుని) మతము. రెండవది గణపతిమతము. మూడవది శివమతము. నాలగవది విష్ణుమతము. (లేక రెండవది విష్ణుమతము, మూడవది గణపతిమతము. నాల్గవది శైవము అని మఱియొకసంప్రదాయము) అయిదవది శాక్తమతము, ఆరవది భైరవమతము. ఈమతములుచిద్రశ్మిమాలయందుండుటవలన నీవిద్య మంత్రసామ్రాజ్యనాయికయనియు మహామంత్రరత్నరత్నేశ్వరియనియు చెప్పబడుచున్నది. కనుక

నీమంత్రేశ్వరిని జపించినవారు సమస్త మంత్రజపఫలమును పొం
దుదురు. సర్వమంత్రసమన్వయముగల యీచిద్రశ్మిమాలా స్తోత్రమం
దు షణ్మతములును స్థాపింపబడియున్నందున మంత్రశ్రీమాను
ష్ఠానముచే దేవతను శరణుపొందువారు ప్రతిదినమును ఈరశ్మి
మాలను సాంగోపాంగముగా జపము చేయవలెను.

రశ్మిమాలాస్వరూపము.

ద॥ సం॥ 26 అధ్యాయము॥ మహాదేవఉవాచ॥ శ్రుణు
దేవి ప్రవక్ష్యామి నామతో రశ్మిమాలికాం ॥౨॥ మాతాసమ
స్తదేవానామాద్యాం గాయత్ర్యుదీరితా। అభయంకరవిద్యాథ
సావిత్ర్యష్టాక్షరీపరా। ప్రణవాఖ్యాథ గాయత్రీ తురీయాఖ్యా
కులాంబికే। మూలవ్యాహృత్యాలకబిలద్వాదశాంతేషు సువ్రతే॥౩॥
బీజభూతమిదం విద్యాపంచకం సర్వసిద్ధిదం। తతశ్చక్షుష్మతీ
విద్యా తతోగంధర్వనాయికా। పథిప్రద్రవిద్యాథ తారాజల
భయాపహా। నామత్రయమహావిద్యా స్థానేషూక్తేషు పంచసు॥
౬॥ ధ్యాయేత్పరికరత్వేన విద్యాపంచకమిష్టదం। మహాగణపతే
ర్విద్యా మహేశద్వాదశాక్షరీ। మృత్యుంజయ మహావిద్యా
విద్యాథాతురధఃపరం। పంచాశదక్షరావిద్యా మాతృకాప్యథ
పంచమీ॥౮॥ స్థానేషు పంచస్వేతేషు రక్షాకర్య ఇమాస్మృ
తాః। విద్యా పరశివస్యాథ విద్యా సంపత్కరీపరా। కాలసంక
ర్షణీవిద్యా మహాశాంభవ్యతఃపరం। తతఃపరం కళావిద్యా రశ్మి
విద్యా ఇమాశ్శుభాః। అధిష్ఠానతయాధ్యేయాః స్థానేష్వేతేషు
పంచసు। తతఃకుమారీ విద్యాఖ్యాచాన్నపూర్ణా తతఃపరం॥౧౧
అశ్వారూఢామహావిద్యా తతఃశ్రీగురుపాదుకా। విద్యాభిరాభి
స్సంయుక్తా చతుర్భిర్బ్రహ్మరూపిణీ॥౧౨॥ నిత్యా సింహాసనా

మ్నాయ విద్యాభిరపి సంయుతా। మూలాధారే చింతనీయా శ్రీ
దేవీ పరదేవతా ॥౧౩॥ లఘుశ్యామాభిధా విద్యా విద్యా వాగ్వా
దినీ శుభా। విద్యా నకులీశ్యామా తతో దేశికపాదుకా॥
చతుర్విద్యాభిరేతాభిర్యుక్తా శ్రీమంత్రిణీ శుభా। స్వయంవరా
ఖ్యయానయా సంయుక్తా శ్రీపరాంబికే॥ శ్రీశ్యామా బాహ్యాది
త్యయా మహాసిద్ధిప్రదాయినీ। లఘువార్తాళీవిద్యా స్వప్న
క్రోలముఖీ తథా ॥౧౬॥ తిరస్కరిణవార్తాళీ వారాహీ గురుపా
దుకా। చతుర్విద్యాభిరేతాభి ర్దండనాథాఖ్యవిద్యయా ॥౧౭॥ యు
క్తా బగళయా తదంగజాత వేదసవిద్యయా। మహాకోలముఖీ స్వ
యం పాలచక్రే సనాతనీ ॥౧౮॥ స్వర్ణాకర్షణవిద్యాచ ఆపదుద్ధార
కభైరవి। చింతామణిమహావిద్యా కామధేన్వభిధాతతః। చతు
ర్విద్యాభిరేతాభిర్యుక్తా శ్రీపరదేవతా। శ్రీపూర్ణాఖ్యా బ్రహ్మ
బిలే యష్టవ్యాన తతఃపరం ॥౨౦॥ గురోర్గురోః పరస్యాపి గురో
శ్చ పరమేష్ఠినః। పరాపరాఖ్యస్యగురో శ్చతుర్విద్యాభిరన్వితా।
మహాశ్రీపాదుకాఖ్యయా ద్వాదశాంతే తతఃపరం। శ్రీరశ్మి
మాలికాపూర్ణగాత్ర ఇష్టం శివో భవేత్। ఇతి త్రిపురభైరవ్యా
తథా సంహారభైరవః। రక్తాభిధానా యోగిన్య స్సారసశ్చ తతః
పరం। చాముండేతి చిదంబాయా విఘ్నదేవ్యః షడీరితాః।
హాసంతీశ్యామలా విఘ్నదేవ్యైకా సంప్రకీర్తితా ॥౨౧॥ స్తంభి
నీనామ వార్తాళీ విఘ్నదేవీప్రకీర్తితా। సమస్తవిఘ్నశమనీ
భూతవిద్యా ప్రకీర్తితా॥ సప్తకోటిమహామాత్రా అపి శ్రీరశ్మి
యుః స్మృతాః। తత్రావయవభూతాస్స్యుః శ్రీయోమిరశ్మయ
శ్చవే ॥౨౨॥ బ్రాహ్మేకాలే సముత్థాయ స్మృత్వాదౌ దేశికం
విభుం। బ్రాహ్మేసమయ ఉత్థాయ చింతయేదాదితఃశుచిః॥౨౩॥

*** వేదాస్సర్వే సేతిహాసాః సాగమాః శాస్త్రసంచయాః ।
భూతాద్యఖిలవిద్యాశ్చ మూర్తత్వేన వశ్చయే ॥ ౩౬ ॥ సప్తకోటి
మహామన్త్రా అపి సర్వేచరశ్మయః । సమస్తవిద్యా సామ్రాజ్ఞీ
శ్రీవిద్యాయాః ప్రకీర్తితా ॥౩౭॥ ఇత్యాది॥ బ్రాహ్మేసమయఉత్థాయ
స్మృత్వా పరిస్యుహమాదరాత్ । ఏకధా వాద్విధా త్రేధా చతు
ర్ధా పంచధాపివా ॥౭౬॥ సాక్షాద్బ్రహ్మమయో భూత్వా భవే
త్పరశివాత్మకః । పంచధా ప్రత్యహం రశ్మిమూర్తిం స్మరేత్వ్య
మాదరాత్ ॥౭౭॥ చతుర్ధావా త్రిధా ద్వేధా సకృద్వాపి నియతః
స్మరేత్ । దక్షిణామూర్తిమీశానం స్మృత్వా గురుతరం గురుం
ఆచార్యపాదుకామన్త్రం స్మరేత్పశ్చాదనుక్రమాత్ । ఓంకా
రాద్యస్మదాచార్యపదాంతే గురునాముచ ॥ ౭౮ ॥ ఉచ్చార్య శ్రీ
పదం పశ్చాచ్చరణారపదాన్వితం । బిందాభ్యాం వ్యాదయోపే
తం విద్యైషా చార్యపాదుకా ॥ ౮౦ ॥ శయనస్థితఏవాసౌ బ్ర
హ్మరంధ్రే కృతాంజలిః । అథావృత్త్యాథ దశధా పంచధా వా
స్మరేన్మనుం । మహాత్రిపురసుందర్యై నమఇత్యుచ్చరేత్తతః ॥
పంచవింశతిధా పంచదశధావా స్మరేచ్ఛివే ॥ ౮౧ ॥ విద్యామే
నాంచ మహతీం పాతకౌఘవిభేదినీం । ఏకవింశతిధా పశ్చాత్
శివాభ్యాం నమఉచ్చరేత్ ॥౮౩॥ శివాంశసంభవాన్పశ్చాదగ
స్త్యాదీన్ స్మరేన్మునీన్ । వసుంధరాం నమస్కృత్య పాదంనిక్షి
ప్య దక్షిణం ॥౮౪॥ ఆచార్యపాదుకాయుగ్మం సౌవర్ణం రాజతం
తువా । దృష్ట్వాథ తం నమస్కృత్వా ధృత్వామూర్ధ్ని తతఃపరం
తులసీం బిల్వవృక్షంవా నదీంవా మహతీమపి । అరుంధతీం
ధ్రువంపశ్యేత్సప్తబ్రహ్మమునీనపి ॥౮౬॥ తత ఆచమ్య మేధావీ
సమ్యగాసీనఆసనే । ప్రాణానాయమ్య సంకల్ప్య రశ్మిమాలామ

నుంసృరేత్ । భార్గవో భగవాన్ రామో ఋషిరస్యాం ఉదీరితః । గాయత్ర్యాదీని ఛందాంసి సర్వవిద్యామయీపరా ॥౮౯॥
శ్రీదేవీ దేవతా ప్రోక్తా మహాత్రిపురసుందరీ । సర్వశ్రేయప్రసిద్ధ్యర్థం వినియోగ ఉదాహృతః । అసంఖ్యాతమహాపుంజకిరణాకృతవిగ్రహాం । రశ్మిమాలామహం వందే మహాత్రిపురసుందరీం ॥౯౦॥ ధ్యాత్వైవం ప్రజపేద్దేవీం జపేచ్చ రశ్మిమాలికాం । ఏకవారమనుస్మృత్య శ్రీదేవీరశ్మిమాలికాం । అహోరాత్రి గతైః పాపైః తత్‌క్షణాదేవ ముచ్యతే । వారద్వయమనుస్మృత్య రశ్మిమాలాం దినేదినే ॥౯౧॥ ఆజన్మసంచితైః పాపైః ముక్తో బ్రహ్మమయో భవేత్ । వారత్రయమనుస్మృత్య ప్రత్యహం రశ్మిమాలికాం । సప్తజన్మకృతైర్ముక్తో మహాపాపోపపాతకైః । బ్రహానందమయం ధామ దేహాంతే ప్రవిశత్యసౌ ॥౯౨॥ చతుర్వారమనుస్మృత్య శ్రీదేవీరశ్మిమాలికాం । శ్రియమష్టగుణాం ప్రాప్య దేహాంతే ముక్తిమాప్నుయాత్ ॥౯౩॥ పంచవారమనుస్మృత్య ప్రత్యహం రశ్మిమాలికాం । సర్వవిద్యానిధీభూత్వా సకలైశ్వర్యసంయుతః । సపుత్రపౌత్రిసంపత్తి సహితస్సర్వభాగ్యవాన్ । చిరాయురిహ భోక్త్వాథ దివ్యాన్భోగాంశ్చ మానుషాన్ ॥౯౪॥ సాక్షాన్నారాయణోభూత్వా భవేత్పరశివః స్వయం । శ్రీదేవీరశ్మివిద్యాభిః పూర్ణగాత్రో దినేదినే ॥ పరబ్రహ్మమయోభూత్వా చిన్మయో నిత్యశుద్ధిభాక్ । పరమాచిన్మయో విద్యాతపస్తేజోమయః ప్రభుః ॥౯౫॥ జీవన్ముక్తో భవత్యేవ నాత్రకార్యా విచారణా ॥ ఇత్యాది॥

తా॥ 1 సమస్త దేవతామాతయగు గాయత్రీ మూలాధారముసంధును, 2 సంకటభయనాశినియును అభయంకరవిద్య

ను హృదయమునందును, 3 సావిత్ర్యాస్త్రాక్షరిని ఫాలమందును,
4 పరిణమైన ఓంకారమును బ్రహ్మరంధ్రమునందును, 5 తు
రీయగాయత్రిని (పరోరజసేసావదోం) ద్వాదశాంతమున
దును ధ్యానింపుము. నీకు భూతములైన యీ మంత్రములు సర్వ
సిద్ధులనిచ్చును. 1 చతుష్షష్టివిద్య, 2 గంధర్వరాయి విద్య,
3 మార్గసకలహారిణియగు పథిసముద్రవిద్య, 4 జలమందలిభ
యమును బోగొట్టుడి తారావిద్య, 5 మహావ్యాధులను శమిం
పజేయునట్టి నామాత్రియమహావిద్య, వీనిని పైనిచెప్పిన క్రమము
గానే హృదయము మొదలుకొని ద్వాదశాంతమువరకును ధ్యా
నింపవలయును. 1 మహాగణపతివిద్య 2 శివశక్త్యైక్యరూప
యగు ద్వాదశాక్షరీవిద్య, 3 మృత్యుంజయమహావిద్య, 4 శ్రీ
శైధారిణీవిద్య, 5 అకారము మొదలుకొని క్షకారమువరకునుగల
మాతృకావిద్య వీనిని పైనిచెప్పినవిధముననే ధ్యానింపవలయు
ను. హాది పంచదశాక్షరి (పరశివవిద్య) 2 సంపత్కరీవిద్య, 3
కాలసంకర్షణీవిద్య, 4 మహాశాంభవీవిద్య, 5 పరావిద్య వీనిని
పైవిధముగానే ధ్యానింపుము. ఇవిశుభములనిచ్చును. 1 బా
లాత్రిపురసుందరీనవార్ణవిద్య, 2 అన్నపూర్ణావిద్య, 3 అశ్వా
రూఢామహావిద్య, 4 శ్రీగురుపాదుకావిద్య, వీనితో కూడిన
మూలవిద్య (కాదిపంచదశాక్షరిని మూలాధారమునందును,)
1 లఘుశ్యామలావిద్య, 2 వాగ్వాదినీవిద్య. 3 శ్యామానకు
లీవిద్య, 4 శ్యామాంగగురుపాదుకావిద్య వీనితోకూడుకొని మ
హాసిద్ధులనిచ్చు రాజశ్యామలావిద్యను హృదయమునందును,
1 లఘువారాహివిద్య, 2 స్వప్నవారాహివిద్య, 3 వారాహ్యాం
గతిరస్కరిణీవిద్య, 4 వారాహ్యాంగగురుపాదుకావిద్య, ఈనాలు

గురువిద్యయును, వనదుర్గావిద్యయు, బగళా (బ్రహ్మాస్త్రి) విద్యయు, జాతవేదసమను దుర్గావిద్యయు, వీనితో కూడిన వారాహీవిద్యను ఫాలమునందును, 1 స్వర్ణాకర్షణభైరవవిద్య, 2 ఆపదుద్ధారకభైరవవిద్య, 3 చింతామణివిద్య, 4 కామధేన్వన్నపూర్ణవిద్య, 5 శ్రీత్రిపురావిద్యయనగ కాదిపంచదశీవిద్య వీనిని బ్రహ్మరంధ్రమునందును, 1 గురువు, 2 పరమగురువు, 3 పరమేష్ఠిగురువు, 4 పరమగురుని పరమగురువు, 5 శ్రీమహాపాదుకవిద్య, వీనిని ద్వాదశాంతమునందును ధ్యానింపవలయును. ఇట్లు రశ్మిమాలా ధ్యానమువలన శివుడగును. 1 మహాత్రిపురభైరవి, 2 సంహారభైరవి, 3-4 రక్తాభిధానా యోగినులు, 5 సారస్వతి, 6 చాముండ అనునవి లలితావిద్యకును, వాసంతీవిద్య శ్యామలకును, జృంభిణీవిద్య వారాహికిని విఘ్నదేవతలనియు, భూతవిద్య సమస్తవిఘ్నశమనియనియు చెప్పబడుచున్నది. సప్తకోటిమహామంత్రములు పరదేవతకు కిరణములనియు, అవయవములనియు చెప్పబడుచున్నది. బ్రాహ్మముహూర్తమునందు లేచి ముందుగా గురుస్మరణ చేయవలయును. సర్వవేదములు, ఇతిహాసములు, ఆగమములు, శాస్త్రములు, భూతాదిసమస్తవిద్యలు, రశ్మిసూక్తమంత్రములు, సప్తకోటిమహామంత్రములు మొదలగు సర్వమును రశ్మిమంత్రములలో చేరినది కనుక శ్రీవిద్య సమస్తవిద్యల సమ్రాట్టు అని చెప్పబడుచున్నది. 36. 37. ప్రతిదినమును బ్రాహ్మముహూర్తమందు నిద్రనుండి లేచి శ్రద్ధతో నొకమారుగాని, రెండు, మూడు, నాలుగు, అయిదు మారులుగాని రశ్మినామస్తవమును ఆదరణతో స్మరించినయెడల సాక్షాత్తు శుద్ధబ్రహ్మస్వరూపుడై పరశివుడు కాగలడు. మహాగురువగు దక్షిణా

మూర్తియొక్క మంత్రమును, గురుపాదుకామంత్రమును స్మరించి అనంతరము ఓంకారము మొదలుగా తనగురుపాదాంతము వరకు గురునామముచ్చరించి శ్రీచరణారవిందాభ్యాంనమః అని హృదయమునందున్న ఈఆచార్యపాదుకయనువిద్యను పఠించిన స్థలమునందే కూర్చుండి బ్రహ్మరంధ్రమునందు అంజలియుంచి (నమస్కరించి) 12 లేక 10 లేక 5 మారులు స్మరించి మహాత్రిపురసుందర్యైనమః అనిఉచ్చరించి 25 లేక 15మారులు మూల మంత్రమును స్మరింపవలెను. ఇట్లుజపించిన మహావిద్య పాపములన్నిటిని పోగొట్టును. అనంతరము 21 మారు శివాభ్యాం నమః అని ఉచ్చరించి శివాంశసంభవుడగు అగస్త్యమునిని స్మరించి భూమికినమస్కరించిదక్షిణపాదముంచవలెను. గురుపాదములనుగాని బంగారము లేక వెండినిగాని చూచి గురుపాదుకాబుద్ధితోనమస్కరించి తులసినిగాని, మారేడువృక్షమునుగాని, మహిపదినిగాని, అరుంధతినిగాని, ధ్రువునిగాని, సప్తమహర్షులనుగానిజూడవలసినది. పిమ్మట ఆచమనము చేసి ఆసనమునందుకూర్చుండి ప్రాణాయామసంకల్పముచేసి రశ్మిమాలామంత్రములను స్మరింపవలసినది. ఈరశ్మిమాలాసూక్తమునకు ఋషి పరశురాముడు. ఛందస్సులు గాయత్ర్యాదులు. దేవత సర్వవిద్యాస్వరూపిణి, పరాస్వరూపిణియునగు మహాత్రిపురసుందరి. సమస్త శ్రేయస్సులయొక్క సిద్ధియేఫలము. అపరిమితతేజస్సమూహము చేప్రకాశించు రశ్మిమాలాస్వరూపయగు మహాత్రిపురసుందరిని నమస్కరించి ధ్యానించి మూలదేవతను, రశ్మిమాలామంత్రములను జపింపవలసినది. శ్రీదేవీరశ్మిమాలను అనుదినము సాక మారు స్మరింపగా అనేకజన్మార్జితపాపములు తత్క్షణమే నశిం

ము. రెండుమారులు స్మరింపగా జన్మించినది మొదలుకొని చేయబడిన పాపములు నశించి బ్రహ్మస్వరూపుడగును. మూడు మారులు స్మరింపగా యేడువందల జన్మములందు జేసిన మహాపాతకముల ఉపపాతకములను నశించి బ్రహ్మానందస్వరూపుడై దేహాంతమునందు మోక్షమును పొందును. నాలుగుమారులు స్మరింపగా అష్టైశ్వర్యములను పొంది దేహాంతమందు ముక్తిని పొందును. అయిదుమారులు స్మరింపగా సర్వవిద్యలకు నిధియు, సకలైశ్వర్యపుత్రపౌత్రసంపన్నుడును, చిరంజీవియునై యిక్కడనే దివ్యమానుషభోగములనుభవించి సాక్షాత్తు నారాయణుడై పరశివుడగును. ప్రతిదినము నిట్లు శ్రీదేవిరశ్మిమాలా మంత్రములను జపము చేయుటవలన నిత్యశుద్ధచిన్మయబ్రహ్మస్వరూపుడగును. సంశయములేదు.

అగస్త్యమహామునికిని, చర్యానందనాథునికిని హాదివిద్యోపాసనవలన కలిగిన ఫలము.

ది॥ వం॥ 47 అ॥ ఈశ్వర ఉవాచ॥ అతఃపరమహం వక్ష్యే హాదివిద్యామనుత్తమాం। యస్యాః స్మరణమాత్రేణ భవితా శివతా శివే॥ ***॥ అనంతకోటిజన్మోత్థం పాతకంచోపపాతకం। మహాపాతకసంఘంచ భస్మీకుర్యాదియం స్మృతా॥ ౫॥ కామేశ్వరప్రధానేయం విద్యా హాదిపురస్సరా। అఖండశివతాదాత్మ్యం ప్రయచ్ఛతి మనుస్మృతేః। కామేశ్వరమహావిద్యా స్మృతా భువనసిద్ధిదా। పురేయం జగదీశాని జప్త్వా కుంభభువాపరా జప్త్వేమాం మహతీం విద్యాం హాదిపంచదశాక్షరీం। వర్ణలక్షమిమాం భద్రే మునిః కలశసంభవః। వారిధిం స్వప్తపీత్వాపి ఋషితామపృథగ్గమత్ ౯॥ ఏవా హేచావరోర్ధ్వదేశమస్త

జగదన్వయాత్ । ఉత్తరాదిగధోభాగమన్వగాత్కాంసుందరి ॥
దిగ్దక్షిణాచోర్ధ్వభాగం అగాద్విశ్వాసమన్వయాత్ । మనుచింత
యతఃపశ్చాత్ బ్రహ్మకలశసంభవం । నివేదయామాసమహ్యాం
యథారూపాదివర్ణనాత్ । తతస్సమస్తవిశ్వస్య హరిబ్రహ్మాది
సంయుతః ॥ ౧౧ ॥ కుంభోద్భవః ప్రతికృతిర్దక్షిణాయాందిశీశ్వరి ।
మయా సంస్థాపితస్సోపి మదాజ్ఞా మనుపాలయన్ । స్వకార్యం
కలశేనైవ కృత్వాగాన్నాం శుచివ్రతః । మహోత్సవం వివా
హోత్థం పశ్యన్నేనావయోఃస్థితః । ఈదృశో మహిమా భద్రే
విద్యాయాః శ్రీశ్రియఃపతేః । చర్యానందమహాభాగః సంసేవ్య
బహువత్సరం । విద్యామేనామవాప్యాథ లోపాముద్రే సుందరీ
శ్రీదేవీరూపతామాప తతస్సోప్యత్తమోమనుః । హాదిపంచద
శార్ణో సా కాదిపంచదశాక్షరః । వక్ష్యేతత్త్వంపిశ్వేశి భూమ
రూపం పరాత్పరం । హాదిపంచదశార్ణోయం కల్పితాం పుం
తనుం శ్రయన్ । ప్రవృత్తో మనురాడ్భద్రే కాదిపంచదశాక్షరః
స్వీకృత్య కల్పితం రూపం స్త్రీమయం జగదంబికే ॥ ఇత్యాది ।

తా॥ ఓపార్వతీ స్మరణమాత్రముచేత శివస్వరూపము కాగల హాదివిద్యను వినుము. బహుజన్మములందలి పాతకములును, ఉపపాతకములును, మహాపాతకసంఘములును కామేశ్వరప్రధానమైన ఈహాదిపంచదశాక్షరీవిద్యను స్మరించుటవలన భస్మమగును. ఈమంత్రమును స్మరించినవారు సమస్తసిద్ధులను పొంది శివతాదాత్మ్యమును పొందగలరు. అగస్త్యముని యీ విద్యను అక్షరలక్షలు జపముచేసి సప్తసముద్రములను బీల్చివేసి అనంతరము మహర్షి ఆయెను. మనయొక్క వివాహకాలమునందు సమస్తలోకములవారిరాకవలన ఉత్తరదిక్కు క్రిందకువాలి

దక్షిణదిక్కు పైకి తీసెను. అంతట నేను విచారింపగా అగస్త్య మునియొక్క మహిమను యథార్థముగా బ్రహ్మ నాకు చెప్పెను హరిబ్రహ్మాదులతోకూడిన సమస్తజగత్తుకు ప్రతినిధిగా దక్షిణదిక్కునందు అగస్త్యముని నాచేతనియమింపబడి నాయాజ్ఞ నుపరిపాలించుచు తనకార్యభారమును తనకుమంతులుచేతదీర్పించి మరలవచ్చి శుచియగు వ్రతముగలవాడై మనరియొక్క వివాహమహోత్సవమును చూచుచుండెను. ఇట్టి మహాత్మ్యముగల యీవిద్యను చర్యానందనాథుడనేకవత్సరములు జపించి లోపాముద్రియను స్త్రీరూపముగ దేవిరూపమును బొందెను. కనుక సిహాదికాదివిద్యలు సర్వోత్తమములనియు, ముఖ్యతత్త్వమనియు, మిక్కిలి ఉత్కృష్టమనియు చెప్పుచున్నారు. ఈహాది పంచదశాక్షరి పుంరూపమును, కాదిపంచదశాక్షరి స్త్రీరూపమునాశ్రయించెను. అని పార్వతితో ఈశ్వరుడు చెప్పెను.

అ॥ నరులకు చిద్విద్యోపాసనవలన సకలపురుషార్థములు సిద్ధించుననియు సర్వయుగములయందును దేవతలుకూడ అట్టియుపాసనకొరకు నరజన్మము కోరుచుండిరనియు చెప్పబడుచున్నది. దత్తాత్రేయసంహిత 62 అధ్యాయము॥

ఈశ్వరఉవాచ॥ అతఃపరం ప్రవక్ష్యామి శ్రీవిద్యాశంత్రివైభవం। శ్రవణాద్యస్య సుభగే సాక్షాత్పశుపతిర్భవేత్॥౧ సౌభాగ్యషట్కం విశ్వేశి మమయత్త్వద్భవేద్ధ్రువం। అణిమాద్యష్టకంచాపి ఘుటికాద్యాశ్చ సిద్ధయః। చిద్విద్యాయోగశీలస్య భవంతి భవినస్సదా। చిద్విద్యాయోగశీలస్య యత్ర యత్ర వసేత్ప్రభో॥౩॥ కాశీక్షేత్రం తదుద్దిష్టం సమంతాద్దశయోజనం। చిద్విద్యాయోగకర్తారం సాక్షాత్పశుపతిం యథా॥౪॥

దృష్ట్వైవ పాతకేర్ముక్తః పంచభిః పాతకైర్భవేత్ । విశేషాద్యా
యాగనిష్ఠానాం దృష్ట్వాగచ్ఛేన్నమస్కృతి ॥ ఇత్యాది ॥ నామరూ
పాత్మకం విశ్వం విద్ధి చిన్మయవిక్రియాం । అహం సదాశివో
విష్ణుర్బ్రహ్మాప్రజాపతిః । నసమర్థాః శ్రియోవక్తుం విద్యా
మాహాత్మ్యమంబికే । మహాతారకవిద్యేయం ప్రోక్తా పంచద
శాక్షరీ ॥ ౧౯ ॥ *** ॥ శ్రియఃపంచదశార్ణోయం కామేనోపా
సితాపురా । మయాచ భైరవేణాపి శశ్వజ్జప్తః కులాంబికే ॥
మహతీ కామవిద్యేయం భోగవిద్యేయముచ్యతే । మోక్షవిద్యా
ర్థవిద్యేయం ధర్మవిద్యామిమాం జగుః । తీర్థసర్వస్వభూతేయం
యాగసర్వస్వమారపి ॥ ౨౦ ॥ దానసర్వస్వభూరుక్తా తపస్సర్వస్వ
భూరపి । సర్వకళ్యాణభూశ్చేయం విద్యాసామ్రాజ్యనాయికా ।
అపరిచ్ఛిన్నసౌభాగ్యపదేయాసుభిసీయతే । తస్యాశ్రితయాసంపత్తిం
యది హాతుమిహేచ్ఛసి । శ్రీవిద్యాభజనం కార్యం శశ్వద్బంధ
ముముక్షుభిః । మనసా కర్మణా వాచా ప్రాప్తవ్యా సుకృతంన
యత్ ॥ ౨౧ ॥ శ్రీవిద్యాస్మరణం కృత్వా సర్వంప్రాప్నోతి సాధ
కః । కృతత్రేతాద్వాపరేషు తథా కలియుగే శివే । దేవా అపి
జనింభూమౌ వాంఛంత్యాత్మవిముక్తయే । దేవానామపి సర్వే
షాం విద్యేయం దుర్లభాపితా । శ్రియః పంచదశార్ణేయం పర
మేజన్మనీశ్వరి । లభ్యతే గురువక్త్రేణ తురీయస్యాధికారిణః ।
సాక్షాన్న శంకరోయస్తు పశ్చిమం జన్మయస్యనో । నలభ్యతే
తేనవిద్యా శ్రియఃపంచదశాక్షరీ ॥ ౨౨ ॥ ఇత్యాది ॥

తా॥ ఓపార్వతీ శ్రీవిద్యామంత్రమాహాత్మ్యమును వినిన
మాత్రముచేతనే సాక్షాత్తు ఈశ్వరుడుకాగలడు. వానికినాయొ
క్కవస్తునైశ్వర్యములును, అణిమాద్యష్టసిద్ధులుమొదలగునవి

యు, చిద్విద్యాయాగము చేయువానికి సిద్ధించును. ఇట్టివాడున్నస్థలము మొదలుకొని పదియామడవరకు కాశీక్షేత్రము. చిద్విద్యాయాగకర్తను చూచినంతమాత్రముచేత ఉగ్రాసిమాచినట్లే పంచమహాపాతకములు నశించును. నామరూపములుగల ప్రపంచమును చిత్స్వరూపముగనే తెలిసికొనును. సదాశివుడు విష్ణువు, బ్రహ్మ మొదలగువారుగాని నేనుగాని యీవిద్యా మాహాత్మ్యమును చెప్పజాలము. ఈపంచదశాక్షరీ బ్రహ్మవిద్య అని చెప్పబడినది. ఈవిద్యను నేను మన్మథుడు భైరవుడును జపము చేయుచున్నాము. ఇది ధర్మార్థకామమోక్షములనిచ్చునదియనియు, సమస్తతీర్థములు, యాగములు, దానములు, తపస్సులు మొదలగువానిఫలమును, సకలకళ్యాణములును, మితములేని సౌభాగ్యమును ఇచ్చునదియనియు చెప్పబడుచున్నది. మోక్షేచ్ఛగలవారు శ్రీవిద్యను సేవింపవలెను. మనోవాక్కాయకర్మములచేత పొందబడు సుకృతము శ్రీవిద్యాస్మరణఫలమున కలుగును. కృత, త్రేతా, ద్వాపరయుగములయందును, కలియుగమందును దేవతలుకూడ మోక్షము (ఆత్మస్వరూపము)ను బొందుకొరకు భూలోకమునందు జన్మమునుకోరుచున్నారు దేవతలకుకూడ ఈవిద్య దుర్లభము. మోక్షాధికారులకు గురుముఖమువలన పొందబడదగు ఈశ్రీవిద్య సాక్షాత్తు శంకరుడగువాడును, పునర్జన్మము లేనివాడునుగాని యితరులుపొందలేరని పార్వతితో నీశ్వరుడు చెప్పెను.

౭॥ మహిషాసురునియొక్క సంహారానంతరమందు దేవతలందరు పరమేశ్వరిని స్తుతిచేసినట్లును, కలియుగమునందు నరులు మాయచే మోహితులయి పరమేశ్వరియొక్క సేవచే

యుక్త శివవిష్ణ్వాద్యుపాసనలను చేయుచుండినను సర్వదైన భ్ర
ష్టమార్గి చేత శాపబద్ధులైన హరిహరులను సేవించుటచే నేమి
ఫలముకలుగునని యు చెప్పబడుచున్నది.

దేవీభాగవతము పంచమస్కంధము పందొమ్మిదవ

అధ్యాయము.

ఇంద్రాదికృతదేవీస్తుతిః॥

వ్యాసః॥ అథ ప్రముదితాస్సర్వే దేవాఇంద్రపురోగమాః మహిషం నిహతం దృష్ట్వా తుష్టువుర్జగదంబికాం ॥ ౧॥ దేవాః॥ బ్రహ్మాసృజత్యవతి విష్ణురిదం మహేశః శక్త్యా తవైవ హరతే నను చాంతకాలే। ఈశానతేపిచ భవంతి తయావిహీనా స్తస్మా త్త్వమేవ జగతః స్థితినాశకర్త్రీ ॥౨॥ కీర్తిర్మతిః స్మృతిగతీ కరుణాదయాత్వం శ్రద్ధాధృతిశ్చ వసుధా కమలాజయాచ। పుష్టిః కలాథ విజయా గిరిజాజయాత్వం తుష్టిః ప్రమాత్వమసి బుద్ధిరుమారమాచ ॥ ౩॥ విద్యాక్షమాజగతికాంతిరపీహ మేధాసర్వం త్వమేవ విదితా భువనత్రయేస్మిన్। ఆభిర్వినా తవతు శక్తిభిరాశుకర్తుం కోవాక్షమస్సకలలోకనివాసభూమే॥ ౪॥ త్వంధారణా నను న చేదసి కూర్మనాగౌ ధర్తుంక్షమౌ కథమిలామమితౌ భవేతాం। పృథ్వీనచేత్త్వమసివా గగనస్థలేస్మిన్ స్థాతుం క్షమా బహుభారయుక్తం॥* * *॥౧౧॥ ప్రాప్తే కలావహహా దుష్టతరేచకాలే నత్వాం భజంతి మనుజా నను వంచితాస్తే। ధూర్తైః పురాణచతురైర్హరిశంకరాణాం సేవాపరాశ్చ విహితాస్తవ నిర్మితానాం॥ ౧౨॥ జ్ఞాత్వా సురాంస్తవ వశానసురార్దితాంశ్చ యేవై భజంతి భువి భావయుతా విభగ్నాః। ధృత్వా కరే సువలయం ... సేవంతి మనుజాః ...

క్షే ॥౧౩॥ విద్యాత్వమేవ సుఖదాఽసుఖదాప్యవిద్యా మాత స్త్వమేవ జననార్తిహరా నరాణాం। మోక్షార్థిభిస్తు కలితా కిల మందభిక్షుభిర్నారాధితా జనని భోగపరై స్తథాన్యైః ॥౧౪॥ బ్రహ్మా హరశ్చ హరిరప్యనిశం శరణ్యాం పాదాంబుజం తవ భజంతి సురా స్తథాన్యే। తస్మైవ యేఽప్యమతయో మనసా భజంతి భ్రాంతాః పతంతి సతతం భవసాగరే తే॥౧౫॥ చండి త్వదంఘ్రిజలజోత్థరజఃప్రసాదా ద్బ్రహ్మాకరోతి సకలం భువనం భవాదౌ। శౌరిశ్చ పాతి ఖలు సంహరతే హరస్తు త్వాం సేవతే నమనుజ స్త్విహ దుర్భగోఽసౌ॥౧౬॥ వాగ్దేవతా త్వమసి దేవి సురాసురాణాం వక్తుం నతేఽమరవరాః ప్రభవంతి శక్తాః। త్వంచేన్ముఖే వససి నైవ యదైవ తేషాం యస్మాద్భవంతి మనుజా నహి తద్విహీనాః॥౧౭॥ శప్తో హరిస్తు భృగుణా కుపితేన కామం మీనో బభూవ కమఠః ఖలు సూకరస్తు। పశ్చాన్నృసింహ ఇతి యశ్ఛలకృద్ధరాయాం తాన్సేవతాం జనని మృత్యుభయం నకిం స్యాత్॥౧౮॥ శంభోః పపాత భువి లింగమిదం ప్రసిద్ధం శాపేన తేనచ భృగోర్విపినే గతస్య। తేయే నరా భువి భజంతి కపాలినస్తు తేషాం సుఖం కథమిహాపి పరత్ర మాతః॥౧౯॥ యోభూద్గజాననగణాధిపతిర్మహేశా త్తంయే భజంతి మనుజా వితథప్రపన్నాః। జానంతి తేన సకలార్థఫలప్రదాత్రీం త్వాం దేవి విశ్వజననీం సుఖసేవనీయాం॥౨౦॥ చిత్రం త్వయారిజనతాపి దయార్ద్రభావా ద్యత్తారణే శితశస్త్రగమితా ద్యులోకం। నో చేత్స్వకర్మనిచితే నిరయే నితాంతం దుఃఖాతిదుఃఖగతిమాపదమాపతేత్సా॥౨౧॥ బ్రహ్మా హరశ్చ హరిరప్యుత గర్వభావా జ్జానంతి తేఽపి విబుధా న తవప్రభావం। కేఽన్యే భవంతి మనుజా విదితుం సము

ర్ధాస్సంమోహితా స్తవగుణైరమితప్రభావైః ॥ ౨౨ ॥ క్లిశ్యంతి
తేపి మునయ స్తవ దుర్విభావ్యం పాదాంబుజం నహి భజంతి
విమూఢచిత్తాః । సూర్యాగ్నిసేవనపరాః పరమార్థతత్త్వం జ్ఞాతం
న తైః శ్రుతిశతైరపి వేదసారం ॥ ౨౩ ॥ మన్యే గుణా స్తవ భువి ప్రథిత
ప్రభావాః కుర్వంతి యే హి విముఖాన్ననుభక్తిభావాత్ ।
లోకాన్స్వబుద్ధిరచితై ర్వివిధాగమైశ్చ విష్ణ్వీశభాస్కరగణేశప
రాన్విధాయ ॥ ౨౪ ॥ కుర్వంతి యే తవ పదాద్విముఖాన్నరా గ్రా
న్స్వోక్తాగమై ర్వివిధహారార్చన భక్తియోగైః । తేషాం న కుప్యసి
దయాం కురుషేంబికే త్వం తాన్మోహమంత్రనిపుణా ప్రథయ
స్యలం చ ॥ ౨౫ ॥ తుర్యే యుగే భవతి చాతిబలం గుణస్య తుర్య
స్య తేన మథితా న్యసదాగమాని । త్వాం గోపయంతి నిపుణాః
కవయః కలౌ వై త్వత్కల్పితాన్సురగణానపి సంస్తువంతి ॥ ౨౬ ॥
ధ్యాయంతి ముక్తిఫలదాం భువి యోగసిద్ధాం విద్యాం పరాం చ
మునయోఽతివిశుద్ధసత్త్వాః । తే నాప్నువంతి జననీజఠరేతు
దుఃఖం ధన్యా స్త ఏవ మనుజా స్త్వయి యేవిలీనాః ॥ ౨౭ ॥ చిచ్ఛ
క్తిరస్తి పరమాత్మని తేన సోపి వ్యక్తో జగత్సు విదితో భవకృత్యక
ర్తా । కోన్య స్త్వయా విరహితః ప్రభవత్యముష్మిన్ కర్తుం విహ
ర్తు మపి సంచలితుం స్వశక్త్యా ॥ ౨౮ ॥ తత్త్వాని చిద్విరహితాని
జగద్విధాతుం కిం వా క్షమాని జగదంబ యతో జడాని । కిం చేం
ద్రియాణి గుణకర్మయుతాని సంతి దేవి త్వయా విరహితాని ఫలం
ప్రదాతుం ॥ ౨౯ ॥ దేవా మఖేష్వపి హుతం మునిభి స్స్వభాగం
గృహ్ణీయురంబ విధివత్ప్రతిపాదితం కిం । స్వాహా న చే త్త్వమసి
తత్ర నిమిత్తభూతా తస్మాత్త్వమేవ నను పాలయసీవ విశ్వం ॥ ౩౦
సర్వం త్వయోద్ధమఖిలం విహితం భవాదౌ త్వం పాసి వైహరిహర

ప్రముఖా౯ దిగీశా౯ । కాలేఽత్తి విశ్వమపి తేచరితంభవాద్యా
జానంతి నైవమనుజాః క్వనుమందభాగ్యాః ॥౩౧॥ హత్వాసురం
మహిషరూపధరం మహోగ్రం మాత స్త్వయా సురగణః కిల
రక్షితోఽయం । కాంతేస్తుతిం జనని మందధియో విదామో
వేదాగతిం తవయథార్థతయా నజగ్మః ॥౩౨॥ కార్యం కృతం
జగతి నోయదసౌ దురాత్మా వైరీహతో భువనకంటకదుర్విభా
వ్యః । కీర్తిః కృతా నను జగత్సుకృపా విధేయా హ్యస్మాంశ్చ
పాహి జనని ప్రథితప్రభావే ॥౩౩॥ వ్యాసః॥ ఏవంస్తుతా సురై ర్దేవీ
తానువాచ మృదుస్వరా । అన్యత్కార్యంచ దుఃసాధ్యం బ్రువంతు సురసత్తమాః ॥౩౪॥ యదాయదాహి దేవానాం కార్యం
స్యాదతిదుర్ఘటం । స్మర్తవ్యాహం తదాశీఘ్రం నాశయిష్యామి
చాపదం ॥౩౫॥ దేవాః॥ సర్వంకృతం త్వయాదేవి కార్యంనఃఖిలం
సాంప్రతం । యదయం నిహతశ్శత్రురస్మాకం మహిషాసురః ॥
౩౬॥ స్మరిష్యామో యదాతేంబ సదైవపదపంకజం । తథాకురు
జగన్మాతర్భక్తింత్వయ్యవ్యచంచలాం ॥౩౭॥ అపరాధసహస్రాణి
మాతైవ సహతేసదా । ఇతిజ్ఞాత్వా జగద్యోనిం నభజంతేకుతో
జనాః॥౩౮॥ ద్వౌసుపర్ణౌహి దేహేస్మింస్తయోస్సఖ్యంనిరంతరం।
మాన్యస్సఖాన్నతీయోస్తి యోపరాధం సహేంతహి॥౩౯॥ తస్మా
జ్జీవస్సఖాయం త్వాం హిత్వా కిన్నుకరిష్యతి । పాపాత్మా మం
దభాగ్యోసౌ సురమానుషయోనిషు ॥౪౦॥ ప్రాప్య దేహం సుదు
ష్ప్రాపం నస్మరేత్త్వాం నరాధమః । మనసా కర్మణా వాచా
బ్రూమిసత్యం పునఃపునః ॥౪౧॥ సుఖేవాప్యథవా దుఃఖే త్వన్న
శ్శరణమద్భుతం । పాహినస్సతతం దేవి సర్వైస్తవవరాయుధైః
౪౨॥ అన్యథా శరణం నాస్తి త్వత్పాదాంబుజరేణుతః । వ్యాసః॥

ఏవం స్తుతా సురైర్దేవీ తత్రైవాంతరధీయత ॥ ౪౨॥ విస్మయాత్పరమం జగ్ముర్దేవాస్తాం వీక్ష్య నిర్గతాం ॥ ఇతి ॥

తా॥ జనమేజయునితో వ్యాసులు చెప్పుచున్నారు. మహిషాసురసంహారానంతరము ఇంద్రాదిదేవతలు పరదేవతను స్తోత్రము చేయుచున్నారు. ఓతల్లీ నీశక్తి చేతనే బ్రహ్మ, విష్ణు, రుద్రులు సృష్టి స్థితి లయములు చేయుచున్నారు కాని నిన్ను విడిచినకాలమందు వారుసమర్థులుకారు. ఇట్లు సృష్టి స్థితి లయములు చేయుదానవు నీవే. కీర్తి, మతి, స్మృతి, గతి, కరుణ, దయ, శ్రద్ధ, ధృతి, వసుధ, కమల, జయ, పుష్టి, కల, విజయ గిరిజ, తుష్టి, ప్రమ, (సత్యము) సరస్వతి, ఉమ, రమ, లక్ష్మి విద్య, క్షమ, కాంతి, మేధ మొదలగురూపములు సర్వమునీవే. శక్తులులేక యెవడు నేమియు జేయజాలడు. నీసహాయములేక యీమహాభూమిని ఆదికూర్మము, ఆదిశేషుడు నెట్లుధరింపగలరు. ధరాస్వరూపము నీవుకానియెడల బహుభారయుక్తమయి నగగనమెట్లు నిలిచియుండగలదు. 5.

దుష్టతరమయిన కలియుగమున మనుష్యులు ధూర్తుల గుహారాణికులచే వంచితులై నిన్ను సేవింపలేక నివలన నిర్మింపబడిన హరిహరాదులను సేవించుచుందురు. రాక్షసులచేత దేవతలు పీడపెట్టబడి నిన్ను శరణుపొంది సుఖించిరని తెలిసియు, ఆదేవతలనే సేవింతురు. ఇది నిర్మలమయిన దీపమును చేతిలో నుంచుకొనియును పాడునూతిలోపడుటయేగద. సేవించుభక్తులకుసుఖమునిచ్చు విద్యాస్వరూపురాలవునీవె. నిన్ను సేవింపకుండ మోహపఱచి దుఃఖమునిచ్చు అవిద్యాస్వరూపురాలవు నీవె. నరులకు జననమరణాది దుఃఖములను హరించుదానవును నీవె.

మోక్షమునుగోరువారు నిన్ను ఆరాధింతురు గాని కేవలభోగాసక్తులగు అజ్ఞులు నిన్ను ఆరాధింపలేరు. హరిహరబ్రహ్మాది దేవతలే నీపాదపద్మమును సర్వదా సేవించుచుండగా అల్పబుద్ధిగల నరులు సుఖమునిచ్చు నీసేవను మానదగునా. ఈనరులు భ్రాంతిచేత నిన్ను సేవింపక సంసారసాగరమందె పడుచున్నారు. ఓపరమేశ్వరీ నీపాదపద్మరజోరేణుప్రసాదముచేత బ్రహ్మ సకలభువనమును సృష్టిని, విష్ణువు పరిపాలనమును, ఈశ్వరుడు సంహారమును చేయుచున్నారు. ఈలోకమునందు నిన్ను సేవింపనిమనుజుడు అదృష్టహీనుడు. దేవతలకును, రాక్షసులకును నీవు వాగ్రూపమయియున్నావు. వాగ్దేవతాకటాక్షములేని మనుజులవలె నీకటాక్షములేని దేవతలును పలుకలేరు. భృగుమహర్షి శపింపగా విష్ణుమూర్తి మత్స్యకూర్మాద్యవతారములను బొందెను. అట్టిఅవతారపురుషులను సేవించువారికి మృత్యుభయముతొలగునా. ఆభృగుమహర్షి శపింపగా ఈశ్వరునియొక్క లింగము భూలోకమున దారుకావనమందు తెగిపడెను. అట్టిఈశ్వరుని సేవించువారికి ఇహపరసుఖములుకలుగునా. భూలోకమునందు కొందఱు సకలార్థములనిచ్చు నిన్ను సేవింపలేక గణేశునిసేవించి తమకార్యమును వ్యర్థపర్చుకొనుచున్నారు. ఓతల్లీ నీవు శత్రువులనయినను సంహరించి వారి స్వకర్మములకు తగిన నరకమును పొందింపక దయతో స్వర్గమును పొందించెదవు. మఱియుహరిహరబ్రహ్మాది దేవతలయినను మోహితులై గర్వముచేత నీప్రభావమును దెలియజాలకయుండిరి. మహామహిమగల నీగుణములచేత మోహితులగు జనులు నీప్రభావమును తెలిసికొనలేరని వేఱచెప్పనక్కఱలేదు. అచింతనీయమగు నీపాదారవింద

భజనము సేయంగని మునులు కొందరు పరమార్థమును తెలిసికొనలేక సూర్యాగ్న్యాదులను సేవింపుచు క్లేశపడుదురు. జగత్ప్రసిద్ధములగు నీగుణములచేత మోహితులై నీయందు భక్తిలేక నానావిధములగు ఆగమముల ననుసరించి విష్ణు శంకర భాస్కరాది దేవార్చనపరులగుచున్నను వారియందు నీవు కోపము చేయక దయనే జూపుచు వారిని వశ్యాకర్షణాదిమంత్రములయందు నేర్పరులనుగ జేయుచున్నావు. సత్య (కృత) యుగమందు జన్మించినవారికి అతిశుద్ధసత్త్వగుణముతో బలముగానుండెను. అతిశుద్ధసత్త్వగుణము తుర్యగుణమనియు, కృతయుగము తుర్యయుగమనియు చెప్పబడినది. వారు ఆగుణములచేతనే ఆసదాగమములను మథించుచు సత్యమునను సరించి యుండిరి. 1 కలియుగము, 2 ద్వాపరయుగము, 3 త్రేతాయుగము, 4 కృతయుగము అని కలియుగము మొదలుకొని వెనుకకు క్రమముచేత కృతయుగము తుర్యయుగమని వ్యాఖ్యానమందు చెప్పబడినది. కలియుగమునందు నిపుణులైన కవులు నిన్నువిడిచి నీవల్లకల్పింపబడిన విష్ణ్వీశాది దేవతలనే స్తుతిచేయుచున్నారు. యోగసిద్ధులగు మునులు ముక్తిఫలమునిచ్చు పరావిద్యాస్వరూపమైన నిన్నే ధ్యానించుచు నీయందే మనస్సును లీనముచేసి ధన్యులై తిరిగి తల్లిగర్భమునందు పుట్టరు. పరమాత్ముడు తనచిచ్ఛక్తివలననే వ్యక్తుడై సంసారకృత్యములను చేయుచున్నాడు. నీసహాయము లేకుండగ సృష్టి స్థితి సంహారముల నెవడుచేయగలడు. జడములగు తత్త్వములు చిత్సహాయము లేక జగత్తును కల్పింపగలవా. ఓజననీ యజ్ఞములలో నీవు స్వాహాకారముగ సన్నిధినుండవేని దేవతలాహారములను స్వీకరింపలేరు.

కావున నీవే మునులద్వారా దేవతలకును, దేవతలద్వారా పితృలకును తృప్తి కలిగించుచున్నావు. హరిహరాదులను, దిక్పాలురను, సకలవిశ్వమును పుట్టించి రక్షించుచు సంహరించు నీమహిమను హరిహరాదులే తెలియలేనపుడు మందభాగ్యులగు మనుజులు తెలిసికొనగలరా; ఓతల్లీ మహిషాసురుని సంహరించి దేవగణమును రక్షించినావుగద. వేదములే నియథార్థగుణములను స్తుతిచేయలేకపోయినవి. అల్పబుద్ధిగలమేమెట్లు స్తుతింపగలము. మహాప్రభావముగల నీవు మమ్ము దయతో రక్షింపుము. అని స్తుతిచేయబడిన పరమేశ్వరి మృదుమధురస్వరముతో ఓ దేవతలారా! మీకసాధ్యమయిన కార్యముతటస్థించినపుడు నన్ను స్మరింపుడు. నేను వెంటనే మీయాపదలను నశింపచేయుచున్నానని పలుకగా దేవతలు మాకుశత్రువైన మహిషాసురుని సంహరించుటవలన మాసకలకార్యములు నీచేత చేయబడినవే. మఱియు నీపాదపద్మమునందు సర్వదామాకు చలింపని భక్తియుండునట్లు చేయుము. సహస్రాపరాధములు చేసినను జగన్మాత సర్వదా సహించునను జ్ఞానముకలిగిన యేజనులు జగత్కారణమయి ననిన్ను భజింపకయుందురు. ఈదేహరూపమైన వృక్షమునందు జీవుడు, పరమాత్మ అను రెండుపక్షులు కలవు. వీనికి సర్వదా సఖ్యముకలదు. అపరాధములను సహించుపరమమిత్రము, ఆత్మరూపమునగు నిన్ను సేవింపక జీవుడు సుఖించునా; ఉత్తమదేహములనుబొందినను పాపాత్ములు నిన్ను స్మరింపలేరని సత్యముగ చెప్పుచు పరాయుధధారిణివగు నిన్ను శరణుపొందితిమి. కావున మాకు సుఖముకలిగినపుడు గర్వింపని, దుఃఖముగలిగినపుడు విచారింపని సుబుద్ధినిచ్చి రక్షింపుమని దేవతలు ప్రార్థిం

పగా పరమేశ్వరి యక్కడనే అంతర్ధానమాయెను. దేవతలు పరమేశ్వరిని చూడక మిక్కిలి ఆశ్చర్యము పొందిరి.

దేవీవేదపాద స్తవము॥ శంకరాచార్యకృతము॥

88 శ్లో॥ త్రికలాఢ్యాం త్రిహృల్లేఖాం ద్విహంసస్వరభూషితాం। యోజయత్యంబ తేవిద్యాం సోఽకరః పరమేశ్వరాట్॥

తా॥ మూడుకకారములు మూడులకారములు మూడు హ్రీంకారములు రెండుసకారములు రెండుఅచ్చులు గలశ్రీవం త్రిమెవరు జపింతురో వారు ముక్తిని పొందుదురని పరమేశ్వరిని శంకరులు స్తుతిచేసిరి.

II. ఉపాసనచేసినవారు.

అ॥ బ్రహ్మ, విష్ణు, ఈశ్వరాది దేవతలును, రాక్షసాదులును పరమేశ్వరిని గొప్పగా పూజించిరని చెప్పబడుచున్నది.

ల॥ స॥ 213 మహాపూజ్యా॥

భా॥ వ్యా॥ పూజ్యానాం శివాదీనామపి పూజ్యేత్యర్థః। పద్మ॥ దేవీభాగవతములు॥ శివ, బ్రహ్మ, విష్ణు, కుబేర విశ్వేదేవ, వాయు, వసు, వరుణాగ్ని, శక్రి, సూర్య, సోమ, గ్రహ రాక్షస పిశాచ మాతృగణాది భేదేన తత్తత్పూజనీయ దేవీమూర్తి భేదో మంత్ర శైలేంద్రనీల, స్వర్ణ, రౌప్య, పిత్తళ కాంస్య, స్ఫాటిక, మాణిక్య, ముక్తాఫల, ప్రవాళ, వైడూర్య, త్రపు, సీస, వజ్ర, లోహ వికారరూపో విస్తరేణ దర్శితః। అత్రాగ్ని, శక్ర, సూర్యాః మాణిక్యమయీమేవ ప్రతిమాం పూజయంతి. ఇతరద్యథాసంఖ్యం యోజనీయం॥

తా॥ శివుడు మొదలు పిశాచులవరకు చెప్పినవారు మాతృగణాదిభేదము చేత మారి భేదమునుపొంది పరమేశ్వరిని శైల

(రోయు) ఇంద్రనీలము, బంగారు, వెండి, యిత్తడి, కంచు, స్ఫటికము, మాణిక్యము, ముత్యము, పగడము, వైడూర్యము, పుష్య. సీసము. వజ్రము, లోహము అనువానిపైని రచింపబడిన ప్రతిమలను శ్రీచక్రములయందు పూజించిరి.

౧౧ స॥ 231 మహాభైరవపూజితా॥

భా॥ వ్యా॥ పరశివో భైరవః॥

పద్మపు॥ శంభుః పూజయతే దేవీం మన్త్రశక్తిమయీం శుభాం। అక్షమాలాం కరేకృత్వా న్యాసేనైవ చ పూర్వకః॥ ఇతి॥

తా॥ ఈశ్వరుడు అక్షమాలను చేతధరించి శుభమగు మంత్రశక్తిరూపమయిన దేవిని న్యాసముచేత పూజించెను.

౧౧ స। 232 మనువిద్యా॥

జ్ఞానార్ణవము – మనుశ్చంద్రః కుబేరశ్చ లోపాముద్రా చ మన్మథః। అగస్తి రగ్ని స్సూర్యశ్చ ఇంద్ర స్స్కంద శ్శివ స్తథా। క్రోధభట్టారకో దేవ్యా ద్వాదశామీ ఉపాసకా ఇతి వచనే సంప్రదాయతో ద్వాదశప్రకారాః శ్రీవిద్యాప్రస్తారాః॥

తా॥ మనువు, చంద్రుడు, కుబేరుడు, లోపాముద్ర, మన్మథుడు, అగస్త్యమహర్షి, అగ్నిహోత్రుడు, సూర్యుడు, ఇంద్రుడు కుమారస్వామి, ఈశ్వరుడు, క్రోధభట్టారకుడు ఈపండ్రెండుగురును దేవి ఉపాసకులు. పండ్రెండువిధములగు శ్రీవిద్యాప్రస్తారము గలవారు.

౧౧ స॥ 280 పద్మనాభసహోదరీ॥

బ్ర॥ పు॥ కాంచీక్షేత్రే పురా ధాతా సర్వలోకపితామహః శ్రీదేవీదర్శనార్థాయ తపస్తేపే సుదారుణం॥ అత్రైకాగ్రధ్యాన

పగా పరమేశ్వరి యొక్కడనే అంతర్ధానమాయెను. దేవతలు పరమేశ్వరిని చూడక మిక్కిలి ఆశ్చర్యము పొందిరి.

దేవీవేదపాదస్తవము॥ శంకరాచార్యకృతము॥

88 శ్లో॥ త్రికలాఢ్యాం త్రిహృల్లేఖాం ద్విహంసస్వరభూషితాం। యోజపత్యాంబ తేవిద్యాం సోకరః పరమఃస్వరాట్॥

తా॥ మూడుకకారములు మూడులకారములు మూడు హ్రీంకారములు రెండుసకారములు రెండుఅచ్చులు గలసీమం త్రిమెవరు జపించుదురో వారు ముక్తినిపొందుదురని పరమేశ్వరిని శంకరులు స్తుతిచేసిరి.

II ఉపాసనచేసినవారు.

అ॥ బ్రహ్మ, విష్ణు, ఈశ్వరాదిదేవతలును, రాక్షసాదులును పరమేశ్వరిని గొప్పగా పూజించిరని చెప్పబడుచున్నది.

ల॥ స। 213 మహాపూజ్యా॥

భా॥ వ్యా॥ పూజ్యానాం శివాదీనామపి పూజ్యత్వాత్॥

పద్మ॥ దేవీభాగవతములు॥ శివ, బ్రహ్మ, విష్ణు, కుబేర విశ్వేదేవ, వాయు, వసు, వరుణాగ్ని, శక్ర, సూర్య, సోమ, గ్రహ రాక్షస పిశాచ మాతృగణాది భేదేన తత్తత్పూజనీయ దేవీమూర్తి భేదో మంత్ర శైలేంద్ర శిల, స్వర్ణ, రౌప్య, పిత్తళ కాంస్య, స్ఫాటిక, మాణిక్య, ముక్తాఫల, ప్రవాళ, వైడూర్య, త్రపు, సీస, వజ్ర, లోహ వికారరూపో విస్తరేణ దర్శితః। అత్రాగ్ని, శక్ర, సూర్యాః మాణిక్యమయీమేవ ప్రతిమాం పూజయంతి. ఇతరద్యథాసంఖ్యం యోజస్త్రీయం॥

తా॥ శివుడు మొదలు పిశాచులవరకు చెప్పినవారు మాతృగణాదిభేదము చేత మూర్తిభేదమునుపొంది పరమేశ్వరిని శైల

(రోయు) ఇంద్రనీలము, బంగారు, వెండి, యిత్తడి, కంచు, స్ఫాటికము, మాణిక్యము, ముత్యము, పగడము, వైడూర్యము, పుష్య. సీసము. వజ్రము, లోహము అనువానిపైని రచించబడిన వ్రాతములనగ శ్రీచక్రములయందు పూజించిరి.

ఠ॥ స॥ 231 మహాభైరవపూజితా॥

భా॥ వ్యా॥ పరశివు భైరవః॥

పద్మపు॥ శంభుః పూజయతే దేవీం మంత్రశక్తిమయీం శుభాం। అక్షమాలాం కరేకృత్వా న్యాసేనైవ భవప్రాద్భవ॥ ఇతి॥

తా॥ ఈశ్వరుడు అక్షమాలను చేతధరించి శుభమగు మంత్రశక్తిరూపమయిన దేవిని న్యాసముచేత పూజించెను.

ఠ॥ స। 238 మనువిద్యా॥

జ్ఞానార్ణవము – మనుశ్చంద్రః కుబేరశ్చ లోపాముద్రాచ మన్మథః। అగస్తి రగ్ని స్సూర్యశ్చ ఇంద్ర స్కంద శ్శివ స్తథా। క్రోధభట్టారకో దేవ్యా ద్వాదశామీ ఉపాసకా ఇతి వచనే సంగృహీతో ద్వాదశప్రకారః శ్రీవిద్యాప్రస్తారః॥

తా॥ మనువు, చంద్రుడు, కుబేరుడు, లోపాముద్ర, మన్మథుడు, అగస్తిమహర్షి, అగ్నిహోత్రుడు, సూర్యుడు, ఇంద్రుడు కుమారస్వామి, ఈశ్వరుడు, క్రోధభట్టారకుడు ఈపండ్రెండు గురును దేవి ఉపాసకులు. పండ్రెండువిధములగు శ్రీవిద్యాప్రస్తారము గలవారు.

ఠ॥ స॥ 280 పద్మనాభసహోదరీ॥

బ్ర॥ పు॥ కాంచీక్షేత్రే పురా ధాతా సర్వలోకపితామహః శ్రీదేవీదర్శనార్థాయ తపస్తేపే సుదారుణం॥ అత్రైకధ్యాన

యుక్తస్య తస్య ప్రతపతో మునేః। ప్రాదుర్బభూవ త్రిపురా పద్మహస్తా సహోదరా॥ పద్మాసనేచ తిష్ఠంతీ విష్ణునా జిష్ణునా సహేత్యాది -

తా॥ సర్వలోకములకు పితామహుడగు బ్రహ్మ పూర్వకాలమున కాంచీక్షేత్రమునందు శ్రీదేవియొక్క దర్శనముకొరకు అఖండతపస్సుచేసెను ఆత్మతో ఐక్యమగు ధ్యానముతో తపస్సు చేసిన బ్రహ్మకు త్రిపురసుందరి పద్మాసనాసీనయు, పద్మహస్తయునై సోదరుడగు విష్ణువుతోకూడ ప్రత్యక్షమయ్యెను.

ల॥ స॥ 297 హరిబ్రహ్మేంద్రసేవితా॥

లలితోపాఖ్యానము— శ్రీనగరే అష్టాదశ సప్తదశ ప్రాకారయోర్మధ్యే విష్ణోః। సప్తదశ షోడశయోర్మధ్యే బ్రహ్మణః। పంచదశ చతుర్దశయోర్మధ్యే ఇంద్రాదిలోకపాలానాం దేవీసేవార్థం నివాసస్మరణాత్ ॥

తా॥ శ్రీనగరమునందు 17-18 ప్రాకారములమధ్యను విష్ణువు, 16-17 ప్రాకారములమధ్యను బ్రహ్మయు, 14-15 ప్రాకారములమధ్యను ఇంద్రుడుమొదలగు లోకపాలకులును దేవిని సేవించుటకై వసించిరి.

ల॥ స॥ 406 శివారాధ్యా॥

భా॥ వ్యా॥ శివేనారాధ్యోపాసితా ॥

బ్ర॥ పు॥ శివోపి యాం సమారాధ్య ధ్యానయోగబలేనచ ఈశ్వరస్సర్వసిద్ధీనా మర్ధనారీశ్వరో భవదితి ॥

తా॥ శివుడును, ధ్యానయోగబలముచేతఁ బరమేశ్వరినారాధించి సర్వసిద్ధులకు ఈశ్వరుడేకాక అర్ధనారీశ్వరుడునునయ్యెను.

ల॥ స॥ 726 సనకాదిసమారాధ్యా ॥

భా॥ వ్యా॥ బ్ర॥ పు॥ త్వమేవానాదిరఖిలా కార్యకారణరూపిణీ। త్వామేవహి విచిన్వంతి యోగినస్సనకాదయ ఇతి॥

తా॥ ఓపరమేశ్వరి సమస్తకార్యకారణరూపమయి అనాదిస్వరూపురాలవుగనుక నిన్నే సనకాదిమునులుధ్యానించుచున్నారు.

ల॥ స॥ 817 సత్యవ్రతా ॥

భా॥ భా॥ దేవీభా॥ తృతీయస్కంధము॥ అనక్షరో మహామూర్ఖో నామ్నా సత్యవ్రతో ద్విజః। శ్రుత్వాక్షరం కోలముఖాత్ సముచ్చార్య స్వయంతతః। బిందుహీనం ప్రసంగేన జాతోऽసౌ విబుధోత్తమః। ఐకారోచ్చారణాదేవ తుష్టా భగవతీ తదా। చకార కవిరాజం తం దయార్ద్రా పరమేశ్వరీత్యాది॥

తా॥ అక్షరజ్ఞానములేని మహామూర్ఖుడయిన సత్యవ్రతుడను బ్రాహ్మణుడు అడివిపందిముఖమువలన అక్షరమునువిని ప్రసంగవశముచేత బిందుహీనమయినను ఐకారము నుచ్చరించుటవలన దయగల పరమేశ్వరి సంతసించి వానిని కవిరాజుగాచేసెను. అనగా కవీశ్వరుడయ్యెను.

త్రిశతి 68 లలాటనయనార్చితా ॥

శంకరభా॥ తృతీయనేత్రవతా శివేన తత్స్వరూపరుద్రైర్వా పూజితేత్యర్థః॥

తా॥ పరమేశ్వరి మూడవనేత్రముగల శివునిచేతను గాని, అట్టిస్వరూపులగు రుద్రులచేతగాని పూజింపబడెను.

త్రిశతి 230 సనకాది మునిధ్యేయా ॥

శం॥ వ్యా॥ మననశీలాః మునయః। మననశబ్దేన లక్షణయా తత్సాక్షాత్కారవంత ఇత్యర్థః। బ్రహ్మణః మానసికపుత్రాః

జ్ఞానవైరాగ్యాది బహులాః మోక్షమార్గప్రవర్తకాః । సకాః ఆశాః యేషాం తే మునయః సనందన, సనాతన, సనత్కుమార ప్రముఖాః । నిర్గుణాః నిశ్చింతాః । శ్రద్ధయా ఆత్మాదరేణ ప్యాత్మాఽభేదజ్ఞానేన సర్వదా విషయీకృతేత్యర్థః । “ I త్వం వా అహమస్మి భగవో దేవతే అహంవై త్వమసి ” “ II క్షేత్రజ్ఞంచాపి మాం విద్ధి ” “ III ఆత్మానం చేద్విజానీయాదయమస్మీతి పూరుషః ” “ IV అథయోఽన్యాం దేవతాముపాస్తేఽన్యోఽసావన్యోఽహమస్మీతి న సవేద యథాపశుః ” “మృత్యోస్సమృత్యుమాప్నోతి యఇహ నానేవ పశ్యతి ” ఇత్యాది శ్రుతిస్మృతిశతేభ్యః ॥ ఇతి॥

తా॥ బ్రహ్మయొక్క మానసికపుత్రులును, అధికజ్ఞానవైరాగ్యములుగలవారును, మోక్షమార్గప్రవర్తకులును, కోరికలేనివారును, నిశ్చింతులుగు సనకసనందనాదిమునులు త్రిపురసుందరిని ఆత్మస్వరూపముగ శ్రద్ధతో సర్వదా ధ్యానించుచుందురు. ఈయభేదమును ఈక్రిందజెప్పినరీతిననేకశ్రుతిస్మృతులుబోధించుచున్నవి. I ఓదేవా నీవే నేను నేనే నీవు. II నన్ను క్షేత్రజ్ఞునిగా తెలిసికొనుము. III ఆత్మస్వరూపము తానేయని తెలిసినవాడేమియుకోరక సుఖించును. IV ఎవడు దేవతవేఱని తానువేఱని భేదభావముచేత దేవతనుపాసించునో వాడు పశువువలె నేమియు నెఱుగనివాడు. ఈవిషయములో (అద్వైతభావనలేకుండ) నానాత్వము భావించువాడు జన్మమును మరల మరల బొందును. సౌందర్యలహరీ॥

భగవత్పాదకృతము—శ్లో॥ హరిస్త్వామారాధ్య ప్రణతజనసౌభాగ్యజననీ మిత్యాది ॥

తా॥ ఓ దేవీ! అన్నియుగంబుల జనులకు సుఖమునిచ్చునట్టి నిన్ను విష్ణుమూర్తి యారాధనజేసెనని శంకరులవారిచేత చెప్పబడెను.

జ్ఞానార్ణవము — శ్రీకామాంరాఖ్య దేవేశి కామః సౌభాగ్యసుందరః। హరిశ్చ పరమేశాని త్రిపురారాధనాత్ప్రియే। త్రైలోక్యమోహనో భూత్వా స్థితికర్తాభవత్సదా। తస్యాస్సమారాధనాత్తు బ్రహ్మా సృష్టికరోఽభవత్। చంద్రసూర్యౌ వరారోహే సృష్టిసంహారకారకౌ

తా॥ ఈ సుందరిని ఆరాధనచేసి మన్మథుడు సౌభాగ్యసుందరుడయ్యెను. త్రిపురసుందరి ఆరాధనవలన విష్ణువు మూడు లోకములకు మోహనరూపమును, పరిపాలకరూపమును పొందెను. సర్వదా ఈమెయొక్క ఆరాధనవలన బ్రహ్మ సృష్టికర్తయును, రవిచంద్రులు సృష్టిసంహారకారకులును అయిరి.

వ్యాసులవారు పుత్రునికొరకు వాగ్బీజమును జపించినట్లును శ్రీశుకులు పుట్టినట్లును చెప్పబడుచున్నది.

దేవీభా॥ ప్రథమస్కంధము పదియవ అధ్యాయము॥

శ్లో॥ మేరుశృంగే మహారమ్యే వ్యాసస్సత్యవతీసుతః। తపశ్చచార సోత్యుగ్రం పుత్రార్థం కృతనిశ్చయః। జపన్నేకాక్షరం మంత్రం వాగ్బీజం నారదాచ్ఛ్రుతం। ధ్యాయన్ పరాం మహామాయాం పుత్రకామస్తపోనిధిః॥ ౧॥ అగ్నేర్భూమేస్తథా వాయోరంతరిక్షస్య చాప్యయం। వీర్యేణ సమ్మితః పుత్రో మమ భూయాదితి స్మహా। అతిష్ఠత్స గతాహారః శతసంవత్సరం విభుః। ఆరాధయన్మహాదేవం తథైవ చ సదాశివాం॥ ౨॥ శక్తిస్సర్వత్ర పూజ్యేతి విచార్య చ పునః పునః। అశక్తో నింద్యతే లోకే శక్తస్తు పరిపూజ్యతే॥ ౩॥ ఇత్యాది॥

తా॥ సత్యవతీపుత్రులయిన వ్యాసులు మేరుపర్వతమున సంగు వాగ్బీజము (ఐం) ను నారదునివలన నుపదేశమునుపొంది నిశ్చలమనస్సుతో జపము చేయుచు మహామాయాస్వరూపయైన పరమేశ్వరిని ధ్యానించుచు, పంచమహాభూతసత్త్వకగు పుత్రుడుత్తమకు కలగవలెనని ఉగ్రమయిన తపస్సుతో లోకము లోశక్తిగలవానింబూజింతురు. శక్తిహీనునినిందింతురు గావున సంతెటను శక్తియే పురుషార్థాలనియెంచి పరమేశ్వరుని, పరమేశ్వరిని నిరాహారుడై నూరుసంవత్సరములు ఆరాధింపగా శ్రీశుకులుకలిగెను.

అ॥ శ్రీవిద్య ముఖ్యమయినదనియు, హరిహరులును, మన్మథుడును మూడుకాలములయందును జపించినట్లును చెప్పబడు చున్నది.

వామకేశ్వరతంత్రము। చతుర్థపటలము— అతఃప్రధాన విద్యేయం త్రిపురాపరమేశ్వరీ। నైతస్యాస్సదృశీకాచిద్విద్యా దేవేశి విద్యతే॥ 68॥ ఏతామేవ పురారాధ్య విద్యాం త్రైలోక్యమోహినీం। త్రైలోక్యమోహసంరూపమకార్షీద్భగవాన్ హరిః ॥69॥ కామదేవోఽపి దేవేశి మహాత్రిపురసుందరీం। సమారాధ్యాఽభవల్లోకే సర్వసౌభాగ్యసుందరః ॥70॥ మయాప్యేతద్వ్రతస్థేన క్రియతేద్యాపి సువ్రతే। జప్యం త్రిసంధ్య మేతస్యాస్తు దేవత్వద సిద్ధయే ॥ 71 ॥

తా॥ ఓపార్వతీ త్రిపురసుందరీవిద్య ప్రధానమయినది. దీనితో సమమగు విద్యయేదియును లేదు. ఈ త్రైలోక్యమోహన విద్యను ఆరాధనచేసి విష్ణువు మోహినీరూపమును, మన్మథుడు అతిసుందరరూపమును పొందిరి. నేనును ఇప్పటికిని మూడుకా

లములయందును నియమము చేత ఈవిద్యనుపాసనచేయు చుంటి నని ఈశ్వరుడుచెప్పెను

అ॥ బాలాత్రిపురసుందరీవిద్య అత్యుత్తమమనియు, బ్రహ్మ విష్ణువు, ఈశ్వరుడును, ఇంద్రాదులును జపించి సర్వోత్తమపద మును బొందిరనియు చెప్పబడుచున్నది.

దత్తాత్రేయసంహిత 54 అధ్యాయము ॥ శ్లో॥ శ్రుణుదేవి ప్రవ క్ష్యామి బాలావిద్యామనుత్తమాం । యస్యాః స్మరణమాత్రేణ సర్వవిద్యానిధిర్భవేత్ ॥౧॥***॥౯॥ అణిమాదిగుణైశ్వర్యప్రదా త్రిస్మృతితస్స్మృతా । శంఖపద్మాదినిధిదా సామ్రాజ్యశ్రీప్రదా యినీ ॥౧౧॥ బృహస్పతేరపి గుణశతకోటిప్రదాయినీ । కాలమృ త్యుహరీస్మర్తుః ర్జగద్వశ్యప్రదాయినీ ॥ ౧౨ ॥ మహామహత్తరా విద్యా మంత్రసింహాసనేశ్వరీ । ఇమామహం హరిర్బ్రహ్మజప్త్వా సర్వోత్తమంపదం ॥ ౧౩ ॥ అవాప్తాస్మ మహాభాగే తథాశక్రా దయస్సురాః ॥ ఇత్యాది ॥

తా॥ ఓపార్వతీ స్మరణమాత్రముచేతనే భక్తులకు సకలవిద్య లనిచ్చి రక్షించుచున్నట్టి మిక్కిలియుత్తమమయిన బాలాత్రిపుర సుందరీవిద్యను వినుము. ఈవిద్య ఒకమారు స్మరణచేతనే అణి మాద్యష్టైశ్వర్యములను, శంఖపద్మాది నిధులను, సామ్రాజ్య లక్ష్మిని యిచ్చును. బృహస్పతికికూడ బహుగుణములనిచ్చెడి మహత్తరమయిన యీమంత్రసింహాసనేశ్వరీవిద్యనునేను, విష్ణు వుబ్రహ్మయు ఇంద్రాదులును జపించి సర్వోత్తమపదమునుబొం దినాము.

అ॥ శ్రీకామమూర్తి పరమేశ్వరిని దేవీనవరాత్రములయందు పూజించి సిద్ధులను బొందినట్లు చెప్పబడుచున్నది.

దేవీభాగవతము—తృతీయస్కంధము 30 అధ్యాయము॥

నారదఉవాచ॥ శృణు రామ సదానిత్యా శక్తిరాద్యా సనాతనీ। సర్వకామప్రదా దేవీ పూజితా దుఃఖనాశినీ ॥౨౮॥ కారణం సర్వజంతూనాం బ్రహ్మాదీనాం రఘూద్వహ। తస్యాః శక్తిం వినా కోఽపి స్పందితుం న క్షమో భవేత్ ॥౨౯॥ విష్ణోః పాలనశక్తిః సా కర్తృశక్తిః పితుర్మమ। రుద్రస్య నాశశక్తిః సా త్వన్యా శక్తిః పరాశివా ॥ 3౦ ॥ యచ్చ కించిత్క్వచిద్వస్తు సదసద్భువనత్రయే। తస్య సర్వస్య యా శక్తిస్తదుత్పత్తిః కుతో భవేత్ ॥౩౧॥ న బ్రహ్మా న యదా విష్ణుర్న రుద్రో న దివాకరః। న చేంద్రాద్యాః సురాస్సర్వే న ధరా న ధరాధరాః ॥౩౨॥ తదా సా ప్రకృతిః పూర్ణా పురుషేణ పరేణ వై। సంయుతా విహరత్యేవ యుగాంతే నిర్గుణా శివా ॥33॥ సా భూత్వా సగుణా పశ్చాత్కరోతి భువనత్రయం। పూర్వం సంసృజ్య బ్రహ్మాదీన్ దత్వా శక్తీశ్చ సర్వశః ॥ ౩౪॥ తాం జ్ఞాత్వా ముచ్యతే జంతుర్జన్మసంసారబంధనాత్। సా విద్యా పరమా జ్ఞేయా వేదాద్యా వేదకారిణీ ॥౩౫॥ అసంఖ్యాతాని నామాని తస్యా బ్రహ్మాదిభిః కిల। గుణకర్మవిధానైస్తు కల్పితాని చ కిం బ్రువే ॥౩౬॥ అకారాది క్షకారాంతైః స్వరైః వర్ణైస్తు యోజితైః। అసంఖ్యేయాని నామాని భవంతి రఘునందన ॥౩౭॥

రామఉవాచ॥ విధిం మే బ్రూహి విప్రర్షే వ్రతస్యాస్య సమాసతః। కరోమ్యద్యైవ శ్రద్ధావాన్ శ్రీదేవ్యాః పూజనం తథా ॥ ౩౮ ॥

నారదఉవాచ॥ పీఠం కృత్వా సమే స్థానే సంస్థాప్య జగదంబికాం। ఉపవాసాన్నవైనత్వం కురు రామ విధానతః ॥౩౯॥ ఆచార్యోఽహం భవిష్యామి కర్మణ్యస్మిన్ మహీపతే। దేవకార్యవిధానార్థముత్సాహం ప్రకరోమ్యహం ॥ ౪౦ ॥ వ్యాసఉవాచ॥ తచ్ఛ్రుత్వా

వచనం సత్యం మత్వా రామః ప్రతాపవాన్ । కారయిత్వాథ
పీఠం స్థాపయిత్వాంబికాం శివాం ॥ ౪౦ ॥ విధివత్పూజనం తస్యా
శ్చకార వ్రతవాన్ హరిః । సంప్రాప్తే చాశ్వినే మాసి తస్మిన్
గిరివరే తదా ॥ ౪౧ ॥ ఉపవాసపరో రామః కృతవాన్ వ్రతము
త్తమం । హోమం చ విధివత్తత్ర బలిదానంచ పూజనం ॥ ౪౨ ॥
భ్రాతరౌ చక్రతుః ప్రీత్యా వ్రతం నారదసమ్మతం । అష్టమ్యాం
మధ్యరాత్రే తు దేవీ భగవతీ హి సా ॥ ౪౩ ॥ సింహారూఢా దదౌ
తత్ర దర్శనం ప్రతిపూజితా । గిరిశృంగే స్థితోవాచ రాఘవం
సానుజం గిరా ॥ ౪౪ ॥ మేఘగంభీరయా చేదం భక్తిభావేన తో
షితా । దేవ్యువాచ ॥ రామ రామ మహాబాహో తుష్టాస్మ్యద్య
వ్రతేన తే ॥ ౪౫ ॥ ప్రార్థయస్వ వరం కామం యత్తే మనసి వర్తతే
నారాయణాంశసంభూతస్త్వం వంశే మానవేఽనఘే ॥ ౪౬ ॥ రావణ
స్య వధార్థాయ ప్రార్థితస్త్వమరైరసి ॥ ౪౭ ॥ తతో దాసీంతు కాకుత్స్థ
[illegible] దశరథాత్మజః ॥ ౪౮ ॥ ప్రార్థితస్తు సురైః సర్వై రావణేనా
తిపీడితైః । కపయస్తే సహాయా వై దేవాంశా బలవత్తరాః ॥ ౪౯ ॥
భవిష్యంతి నరవ్యాఘ్ర మచ్ఛక్తిసంయుతా హ్యమీ । శేషాం
శోఽప్యనుజస్తేఽయం రావణాత్మజనాశకః ॥ ౫౦ ॥ భవిష్యతి న సం
దేహః కర్తవ్యోఽత్ర త్వయానఘ । వసంతే సేవనం కార్యం
త్వయా తత్రాతిశ్రద్ధయా ॥ ౫౧ ॥ హత్వాథ రావణం పాపం కురు
రాజ్యం యథాసుఖం । ఏకాదశసహస్రాణి వర్షాణి పృథివీతలే ॥
౫౨ ॥ కృత్వా రాజ్యం రఘుశ్రేష్ఠ గంతాసి త్రిదివం పునః ।
వ్యాస ఉవాచ ॥ ఇత్యుక్త్వాంతర్దధే దేవీ రామస్తు ప్రీతమానసః ॥
౫౩ ॥ సమాప్య తద్వ్రతం చక్రే ప్రయాణం దశమీదినే । విజ
యాపూజనం కృత్వా దత్వా దానాన్యనేకశః ॥ ౫౪ ॥ కపిపతిబల

యుక్తః సానుజః శ్రీపతిశ్చ ప్రకటపరమశక్త్యా ప్రేరితః పూర్ణకామః । ఉదధితటగతో సౌ సేతుబంధం విధాయాత్యహానదమరశత్రుం రావణం గీతకీర్తిః ॥ ౬౧ ॥ యః శృణోతి సరోభక్త్యా దేవ్యాశ్చరితముత్తమం । సభుంక్త్వా విపులాన్ భోగాన్ ప్రాప్నోతి పరమంపదం ॥ ౬౨ ॥ సంత్యన్యాని పురాణాని విస్తరాణి బహూనిచ । శ్రీమద్భాగవతస్యాస్య నతుల్యానీతి మేమతిః ॥ ౬౩ ॥

తా॥ ఓరామా! ఆదిశక్తి నిత్యమయినది. ఆదిమధ్యాంతములులేనిది. పూజించినభక్తులకు దుఃఖములనుబోగొట్టి అన్ని కోరికలనిచ్చునది. బ్రహ్మాది దేవతలకును కారణమయినది. ఆశక్తి లేకుండగ నెవరునేమిటకును సమర్థులుకారు. విష్ణువుయొక్క పాలనశక్తియు, నాలంద్రియయిన బ్రహ్మయొక్క సృష్టిశక్తియు, రుద్రునియొక్క సంహారశక్తియు నామెయే. స్వర్గమర్త్యపాతాళలోకములు మూడింటియందునుగల సమస్తజీవులకు త్పత్తికారణమామెయే. కాని యాశక్తికి కారణమేదియునులేదు. బ్రహ్మ, విష్ణు, రుద్రాలును, సూర్యేంద్రాదిదేవతలును, భూమి, పర్వతములును లేని యాదికాలమందు నామెయే పరశివునితోకలిసి నిర్గుణముగనుండెను. అనంతరము సగుణరూపమునుబొంది మూడులోకములను బుట్టించెను. ముందు బ్రహ్మదులనుసృజించి వారికి తనశక్తులనిచ్చెను. ఆదిశక్తిని తెలిసి సేవించినవారు జన్మసంసారబంధమునుండి విముక్తులగుదురు. ఆశక్తియే వేదములకు కారణముగానుండును. గుణకర్మతారతమ్యముచేత బ్రహ్మదులామెకనేకనామములుకల్పించిరి. పెక్కుమాటలేల? ఆపరమేశ్వరి అకారముమొదలుకొని క్షకారమువరకుగల అక్షరములచే ననేకనామములతో నున్నదని నారదుడుచె

ష్ఠగా రాముడా మెయొక్క వ్రతమును, విధిని తనకు పూర్ణముగ జెప్పమనియు, శ్రీ దేవియొక్క పూజ నిష్ఠచే శ్రద్ధతో జేసెదనని యుపలికెను. సమమునస్థలమందు పీఠమేర్పర్చి తొమ్మిదిదినములుపవాసములు చేసి శాస్త్రవిధిప్రకారము జగదంబికనుపూజచేయుము. ఈకర్మనందు దేవకార్యనిర్వాహమ్ముకై నేనాచార్యునిగా నుండెదనని చెప్పిన నారదునివాక్యమును సత్యమని రాముడు నిశ్చయించి శుభమయినపీఠము నేర్పర్చి జగదంబికను పీఠమందావాహన చేసి శరదృతువునందాశ్వయుజశుక్లపాడ్యమి మొదలుకొని నవమివరకు తొమ్మిదిదినములయందును ఋష్యమూకపర్వతముమీద నుపవాసపరుడై జగదంబికయొక్క పూజను, హోమమును, బలిదానమును నారదుడు చెప్పినట్లు తాను తమ్మునితో కూడ భక్తితో విధిప్రకారము పూజించెను. అష్టమిరోజు మధ్యరాత్రియందు వారిభక్తికి సంతసించిన పరమేశ్వరి సింహవాహనారూఢయై దర్శనమిచ్చి ఓరామా నీనవరాత్రివ్రతమునకు సంతోషించితిని. నీవుకోరిన వరము నిచ్చెదను. విష్ణువగునీవు దేవతలచేత ప్రార్థితుడవై రావణవధకొరకు రఘువంశమునందు దశరథమహారాజునకు పుత్రుడవయితివి. దేవతాంశగలవానరులు నాశక్తియుక్తులయి నీకు సహాయులు కాగలరు. ఇంద్రజిత్తును శేషాంశగల నీతమ్ముడు లక్ష్మణుడు తప్పక సంహరింపగలడు. వసంతఋతువున నన్నతిశ్రద్ధతో సేవించియుద్ధములో పాపాత్ముడైన రావణునిసంహరించి 11 వేల సంవత్సరములు భూలోకమునందు రాజ్యము జేసి తిరుగ స్వర్గమునకురాగలవని పరమేశ్వరి పలికి యంతర్ధానమాయెను. రాముడుసంతోషముతో నావ్రతమును సమాప్తము చేసి విజయదశమినం

దనేకదానములు చేసి పరమేశ్వరియొక్క ప్రేరణచేత సుగ్రీవునితోను సుగ్రీవాది వానరులతోను సేతువునుగట్టి రావణునిసంహరించి కీర్తిని, కోరికలను బొందెను. పరమేశ్వరియొక్క కరుణ భక్తిచేత వీరిన సకలసిద్ధిభోగములను, మోక్షమును బొందరు. పురాణములనేకములున్నవి. కాని యీభాగవతముతో సమానమయినది లేదని నానమ్మకము. ఇట్లు జనమేజయునికి వ్యాసులు చెప్పిరి.

క్లీంబీజోపాసనచే సుదర్శనమహారాజునకు కలిగిన ఫలము.

దేవీభాగవతము—తృతీయస్కంధము॥ 17వ అధ్యాయము॥

వ్యాసఉవాచ॥ మునిబాలగతఃక్రీడన్నిర్భయః సర్వతః శుభః॥ 33॥ ఏకస్మిన్సమయేతత్ర విక్లబం సముపాగతం। క్లీబేతి మునిపుత్రస్తమామంత్రయ తదంతికే॥ 34॥ సుదర్శనస్తుతచ్ఛ్రుత్వా దధారైకాక్షరం స్ఫుటం। అనుస్వారయుతం తచ్చ ప్రోవాచాతిపునఃపునః॥ 35॥ బీజంవై కామరాజాఖ్యం గృహీతం మనసాతదా। జజాప బాలకోత్యర్థం ధృత్వా చేతసి సాదరం॥ 36॥ భావియోగాన్మహారాజ కామరాజాఖ్యముద్భుతం। స్వభావేనైవ తేనేత్థం గృహీతం బాలకేనవై॥ 37॥ తదాసౌ పంచమే వర్షే ప్రాప్య మంత్రమనుత్తమం। ఋషిచ్ఛందో విహీనం చ ధ్యానన్యాసవివర్జితం॥ 38॥ ప్రజపన్మనసా నిత్యం క్రీడత్యపి స్వపిత్యపి। విసస్మార నతంమంత్రం జ్ఞాత్వా సారమితి స్వయం॥ 39॥ వర్షేచైకాదశే ప్రాప్తే కుమారోసౌ నృపాత్మజః। మునినాచోపనీతోథ వేదమధ్యాపితస్తథా॥ 40॥ ధనుర్వేదం తథా సాంగం నీతిశాస్త్రం విధానతః। అభ్యస్తా సకలా విద్యా తేన మంత్రబలాద్ధివ॥ 41॥ కదాచిత్సోపి ప్రత్యక్షం దేవీరూపం దదర్శహ।

రక్తాంబరం రక్తవర్ణాం రక్తసర్వాంగభూషణాం ॥ ౪౨ ॥ సగుణే
వాహనే స్య స్థానే సృష్టిం శక్తిమదృతాం । దృష్ట్వో ప్రసన్న
వదనః సవమాన స్వహాస్త్రః ॥ ౪౩ ॥ ఏనేతస్మిన్ స్థితః సాధ సర్వ
దా నా మూర్తిమన్ । ముదారం సేవమానస్తు విజహార న దుష్కృతి ॥
౪౪। శరాసనంచ సంప్రాప్తం విశిఖాశ్చ శిలాశితాః । ...కం
కవచం తస్మై దత్వాంచాంబికయానసే ॥ ౪౫ ॥ ఇత్యాది ॥

18 అ॥ రథాపూర్ణః సమేధాపి యాతి యానే సుదర్పసః ।
అక్షౌహిణీ సమాయుక్తస్తత్ర భాతి సతేజసా ॥ ౨౫ ॥ ప్రతాపో
మంత్రబీజస్య నాన్యః కశ్చన భూపతే । ఏవం వై జగత్యస్మిన్ప్రీతి
యుక్తస్య సర్వదా ॥ ౨౬ । సంప్రాప్య స్మరరోర్బీజం కామరా
జాఖ్యమనుత్తమం । జపేద్యస్తు శుచిః శాంతః సర్వాన్ కామానవా
ప్నుయాత్ ॥ ౨౭ । నతదస్తి పృథివ్యాం వా దివి వాపి సుదు
ర్లభం । ప్రసన్నాయాః శివాయాశ్చ యదప్రాప్యం నృపోత్తమ
౨౮ । తేమందాస్తే తిదురాత్మానో రోగసంస్థే సముపద్రుతాః ।
యేషాం చిత్తే న విశ్వాసో భవేదంబార్చనాదిషు ॥ ౨౯ ॥ యా
మాతా సర్వదేవానాం యుగాంతా పరికీర్తితా । ఆదిమాతేతి
విఖ్యాతా నామ్నా తేనకుమూద్వహ ॥ ౩౦ ॥ నజానంతి నరాయే
వై మోహితా మాయయాకిల । నభజంతి కుతర్కజ్ఞా దేవీం
విశ్వేశ్వరీం శివాం ॥ ౩౨ ॥ బ్రహ్మవిష్ణుస్తథాశంభుర్వాసవో వరు
ణో యమః । వాయురగ్నిః కుబేరశ్చ త్వష్టా పూషాశ్వినౌ భగః ॥
౩౩ । ఆదిత్యావసవో రుద్రా విశ్వేదేవామరుద్గణాః । సర్వే ధ్యా
యంతి తాం దేవీం సృష్టిస్థిత్యంతకారిణీం । ౩౪ । ఇత్యాది ॥

23 అ॥ జజాప్యైకాక్షరం మంత్రం కామరాజమనుత్తమం ।
నిర్భయో వీతశోకశ్చ వత్స్యత్సహనశోకయా ॥ ౧౧ ॥ ఇతస్సర్వే

మహీపాలాః కృత్వా కోలాహలం తదా। ఉత్థితాః సైన్యసంయు
క్తా హర్తుకామాస్తు కన్యకాం ॥౧౨॥ కాశీరాజస్తు తాన్ దృష్ట్వా
హంతుకామో బభూవహ। నివారిత స్తదాత్యర్థం రాఘవేణ
జిగీషితా ॥౧౩॥ తతోఽపి సేనః శంఖాశ్చ భేర్యశ్చానకదుందుభిః
సుబాహోశ్చ నృపాణాంచ పరస్పరజిఘాంసతాం ॥౧౪॥ శత్రుజి
త్తు సుసంవృత్తః స్థిత స్తత్ర జిఘాంసయా। యుధాజిత్తత్సహా
యార్థం సన్నద్ధః ప్రబభూవహ ॥౧౫॥ కేచిచ్చ కౌతుకా స్తస్య సహా
య్యైః స్థితా స్తదా। యుధాజిదగ్రతో గత్వా సుదర్శనముపస్థితః॥
౧౬॥ సశత్రుజిత్తేన సహితో హంతుంభ్రాతరమానుజః। పర
స్పరం బాణౌఘైః స్తతక్షుః క్రోధమూర్ఛితాః ॥౧౭॥ సంమర్దః సు
మహాం స్తత్ర సంప్రవృత్తః సుమార్గణైః। కాశీపతి స్తదాతూ
ర్ణం సైన్యేన బహునావృతః ॥౧౮॥ సాహాయ్యార్థం జగామాశు
జామాతరమనిందితా। ఏవం ప్రవృత్తే సంగ్రామే దారుణే లో
మహర్షణే ॥౧౯॥ ప్రాదుర్బభూవ సహసా దేవీసింహోపరిస్థితా।
నానాయుధధరా రమ్యా వరభూషణభూషితా ॥౨౦॥ దివ్యాంబ
రపరీధానా మందారస్రక్సుసంయుతా। తాం దృష్ట్వా తే భభూపా
లా విస్మయం పరమం గతాః ॥౨౧॥ కేయం సింహాసనారూఢా
కుతే వేతి సముత్థితా। సుదర్శనస్తు తాం వీక్ష్య సుబాహుమితి
చాబ్రవీత్ ॥౨౨॥ పశ్య రాజన్ మహాదేవీ మాగతాం దివ్యద
ర్శనాం। అనుగ్రహాయ మేనూనం ప్రాదుర్భూతా దయాన్వితా
॥౨౩॥ నిర్భయోఽహం మహారాజ జాతోఽస్మి నిర్భయాదపి। సుద
ర్శనః సుబాహుశ్చ తామాలోక్య వరాననాం ॥౨౪॥ ప్రణామం
చక్రతు స్తస్యా ముదితౌ దర్శనేనచ। ననాదచ తథాసింహో హూ
గజా స్త్రస్తాశ్చ కంపిరే ॥౨౫॥ వవుర్వాతా మహాఘోరా దిశ

శ్చైసర్వే సదారుష్టాః । సుదర్శనస్తదా ప్రాహ నిజం సేనాపతిం
ప్రతి ॥౨౬॥ మార్గే వ్రజత్వం తరసా భూపాల యత్ర సంస్థితాః ॥
కింకరిష్యంతి రాజానః కుపితా దుష్టచేతసః ॥౨౭॥ శరణార్థంచ
సంప్రాప్తా దేవీ భగవతీహినః । నిరాతంకైశ్చ గంతవ్యం మా
ర్గేస్మిన్ భూపసంకులే ॥ ౨౮ ॥ స్మృతా మయా మహాదేవీ రక్ష
ణార్థ ముపాగతా । తచ్ఛ్రుత్వా వచనం సేనాపతిస్తేనపథా ప్ర
జత్ ॥౨౯॥ యుధాజిత్తు సుసంక్రుద్ధ స్తానువాచ మహీపతీన్ ।
సంస్థితా భయసంత్రస్తా నిఘ్నంతు కన్యకాన్వితం ॥౩౦॥ అపము
ష్యచ నః సర్వాన్ బలహీనో బలాధికాన్ । కన్యాం గృహీత్వా
సంయాతి నిర్భయస్తరసా శిశుః ॥౩౧॥ కింభీతాః కామినీం వీక్ష్య
సింహోపరి సుసంస్థితాం । నోపేక్ష్యోయం మహాభాగా హంత
వ్యోత్రసమాహితైః ॥౩౨॥ హత్వైనం సంగృహీష్యామః కన్యాం
చారువిభూషణాం । నాయం కేసరిణాదత్తాం ఛేత్తు మర్హతి
జంబుకః ॥౩౩ ఇత్యుక్త్వా సైన్యసంయుక్తః శత్రుజిత్సహితస్తదా
యోద్ధుకామః సుసంప్రాప్తో యుధాజిత్క్రోధసంవృతః ॥ ౩౪ ॥
ముమోచ విశిఖాంస్తూర్ణం సమపుంఖాన్ శిలాశితాన్ । ధను
రాకృష్య కర్ణాంతం కర్మారపరిమార్జితాన్ ॥౩౫॥ హంతుకామః
సుదుర్మేధాః సుదర్శనమథోపరి । సుదర్శనస్తు తాన్ బాణైశ్చి
చ్ఛేదాపతతః క్షణాత్ ॥౩౬॥ ఏవం యుద్ధే ప్రవృత్తేథ చుకోప చం
డికా భృశం । దుర్గాదేవీ ముమోచాథ బాణాన్ యుధాజితంప్ర
తి ॥౩౭॥ నానారూపా తదా జాతా నానాశస్త్రధరా శివా । సం
ప్రాప్తా తుములం తత్ర చకార జగదంబికా ॥ ౩౮ ॥ శత్రుజిన్ని
హతస్తత్ర యుధాజిదపి పార్థివః । పతితౌ తౌ రథాభ్యాంతు
జయశబ్దస్తదాభవత్ ॥౩౯॥ విస్మయం పరమం ప్రాప్తాః భూపాః

సర్వే త్రిలోకీకృతాః । సినీసం మాతులపాపి భాగినేయస్య సం
యుగం ॥౪౦॥ సుబాహురపి తద్వృత్తే శత్రుసంయుగే తయోః ।
తుష్టావ పరమప్రీతో దుర్గాం దుర్గతినాశినీం ॥౪౧॥ సుబాహురు
వాచ॥ నమో దేవ్యై జగద్ధాత్ర్యై శివాయై సతతం నమః ॥
ఇత్యాది ॥

తా॥ సుదర్శనమహారాజును గూర్చి దేవీభాగవతము 14 అ
ధ్యాయము మొదలుకొని 24 అధ్యాయము వరకు శ్లోకముల
యొక్క మూలము ముద్రింపబడియున్నందున తాత్పర్యసంగ్ర
హము వ్రాయబడుచున్నది. కోసలదేశాధిపతియగు ధ్రువసంధి
మహారాజు వేటకుపోయి సింహముచేత చంపబడెను. ఆయనకు
ప్రథమభార్యయగు మనోరమయందు సుదర్శనుడు, ద్వితీయభా
ర్యయగు లీలావతియందు శత్రుజిత్తు ననుపుత్రులిద్దరు కలరు.
వారిమాతామహులు రాజ్యమును గూర్చి కలహించి సుదర్శనుని
యొక్క మాతామహుని సేనతో గూడ హతునిచేసెను. పిదప
తనపుత్రునితోను చెలికత్తెయగు మైత్రేయితో మనోరమ సతిని
తీసికొని భారద్వాజాశ్రమమునకు పోయెను. సుదర్శనుని చంపు
టకై శత్రుజిత్తుయొక్క మాతామహుడగు యుధాజిత్తు సేన
తో భారద్వాజాశ్రమమునకు వచ్చెను. సుదర్శనుడు తమ్ము శరణు
పొందినాడనియు, వానిని సంహరింపరాదనియు తమకుగల మ
హాప్రభావమును వసిష్ఠమహర్షి చెప్పగా శత్రుజిత్తు మొదలగు
వారు మరలిపోయిరి. సుదర్శనునితో నున్న నపుంసకుని క్లీబా
రమ్మనుచుని మునిపిల్లలు పిలువగా సుదర్శనుడు దానివిని క్లీబా
యను పదములోని "క్లీ" బీజముకు బిందువును చేర్చి భవిష్య
ద్యోగముచే స్వయముగా వచ్చిన మహిమగలవాడయ్యెను "క్లీం" బీజ

మును స్వయము నిగ్రహించి అత్యాదరముతో ఋషి ఛందస్సు ధ్యానము న్యాసము మొదలగునవి లేకయే తరచుగను, స్ఫుటముగను, క్రీడయందును, నిద్రయందునుగూడ నిదేపారమని మఱువక మనసా సర్వకాలము జపించుచుండెను. ఆబాలునికి 11వ వత్సరమందు మునులచేత నుపనయనము విద్యాభ్యాసము చేయఁబడెను. సకలవిద్యలు నామమాత్రబలముచే నలవింబొందెను కొంతకాలమునకు కామమంత్రాధిష్ఠానదేవతయగు బాలాత్రిపురసుందరి రక్తవర్ణముగలదై సర్వాంగభూషణములతో గరుడవాహనారూఢురాలై సుదర్శనునకు తనదివ్యరూపమును కనపఱచి ధనస్సు తీక్ష్ణమయిన బాణములు, అంబులపొది, కవచము మొదలగువానినిచ్చెను. అంత సుదర్శనుఁడు కాశీరాజకుమార్తె శశికలయొక్క స్వయంవరమునకు బోదలచి రథమునఁగూర్చుండినపుడితడామంత్రప్రభావమున నక్షౌహిణీసేనతో నున్నటులితరులకు కనపించెను. కనుక నద్భుతచరిత్రగల కామరాజబీజమైన 'క్లీం' కారమును సద్గురువువలనఁబొంది శుచికలిగి శాంతులై జపించువారికి సమస్తకోరికలు సిద్ధించుననుటకు సందియము లేదు. పరమేశ్వరి ప్రసన్నురాలైనపుడు భక్తులకు పొందఁబడని వస్తువేదియును భూలోకమునందుగాని, స్వర్గమందుగాని యుండదు. ఆమెయొక్క జపార్చనాదులయందు విశ్వాసములేని మూఢులు అదృష్టహీనులును, రోగపీడితులు నగుదురు. సర్గాదియందు సకలదేవతలకు తల్లి యామెయే. మాయామోహితులీపరమేశ్వరియొక్క తత్వమును తెలిసికొనలేరు. బ్రహ్మ, విష్ణువు, శివుడు, ఇంద్రుడు, వరుణుడు, యముడు, వాయువు, అగ్నిహోత్రుడు, కుబేరుడు, విశ్వకర్మ, సూర్యుడు, అశ్వినీదేవతలు, ద్వా

దశాదిత్యులు, అష్టవసువులు, ఏకాదశరుద్రులు, విశ్వేదేవతలు మొదలగువారు సృష్టిస్థితిలయకారిణియగు యాదేవినిధ్యానించుచుండిరి. శశికలాస్వయంవరమునకు అనేకదేశపు మహారాజులును, సుదర్శనుడును కాశికివచ్చిరి. శశికల తల్లిదండ్రులెన్ని చెప్పినను పతిస్థలికిరావనియు, సుదర్శనునికే వివాహముచేయుమనియు చెప్పగా మరునాడు స్వయంవరమని కాశిరాజు చెప్పినందున రాజులందరును తమతమబసలకేగిరి. ఆరాత్రియే సుదర్శనునకు వివాహముచేసిరి. సుదర్శనుడును, భార్యయును భరద్వాజాశ్రమమునకు పోవుచుండగా తక్కినరాజులందరు తమ్ము వంచించిరనేకోపముతో సుదర్శనుని సంహరించి అతనిభార్యను హరింపవలయునని తమతమసేనలతో అడ్డమువచ్చిరి. వారిలో ముఖ్యులయిన శత్రుజిత్తును అతనిమాతామహుడును ముందుగా సుదర్శనునితో యుద్ధము చేయుచు విడిచినబాణములను సుదర్శనుడు ఖండించెను. ఇతడు చేయుజపము చేత సర్వము భక్తవాత్సల్యముగలపరమేశ్వరి సింహమునందు కూర్చుని అనేకాయుధములను అనేకాలంకారములను ధరించి పీతాంబరధారిణియయి ప్రత్యక్షమాయెను. వధూవరులిద్దరు నామెకు నమస్కరించిరి. ఆమెవాహనమయిన సింహము చేసిన గొప్పధ్వనిచేత శత్రువుల యేనుగులుమొదలగునవి జడిసి వణకుచుండెను. నన్ను రక్షించుటకు పరమేశ్వరివచ్చినది భయములేదు. రథమునడుపుమనిసారథితో సుదర్శనుడు చెప్పెను. శత్రుజిత్తుయొక్క మాతామహుడు తక్కినరాజులతోను, సేనలతోను సింహమందున్న స్త్రీనిచూచి జడియవద్దని చెప్పి సుదర్శనునిపైని విడిచిన పదునైన బాణములను అతడు ఖండించెను. ఇట్టియుద్ధములో దుర్గాదేవి భక్తునియందు

గలదయుచేత సతీకోపములో ననేకరూపములు ధరించి యుద్ధా జిత్తుమీదను. శత్రుజిత్తుమీదను, వారిసేనమీదను అనేకబాణములనువిడువ వారుమృతులైరి. అప్పుడు పరమేశ్వరిని సుదర్శనమహారాజును అతనిమామగారగు సుబాహుమహారాజును ఇతరులును జయశబ్దములచేత స్తుతించిరి. సుబాహుమహారాజు ప్రార్థింపగా నామెయిచ్చిన వరముచేత తనరాజధానియగు కాశియందాలయముకట్టించి దుర్గాదేవిని స్థాపించి తానును తనజనులును పూజించుచుండిరి. సుదర్శనమహారాజు కోసలదేశమునకు రాజై తానును తనరాజ్యములోనివారును దేవ్యాలయములు కట్టించి పరమేశ్వరిని పూజించుచుండిరని జనమేజయునితో వ్యాసులు చెప్పిరి.

III భాగము— స్వల్పభక్తివిషయము.

ల॥ స॥ 353

శక్తిరహస్యము— అక్రమేణార్థభక్త్యావా భవాన్యాః కృతమర్చనం । జన్మాంతరే క్రమప్రాప్త్యై పూర్ణభక్త్యాచ కల్ప్యత ఇతి ।

తా॥ పరమేశ్వరియొక్క ఆరాధన క్రమహీనముగగాని, స్వల్పభక్తిచేతగాని చేసినను అందువల్లను జన్మాంతరమునందు క్రమమగు ఆరాధనయు పూర్ణభక్తియు కలుగును.

ల॥ స॥ 869 క్షిప్రప్రసాదినీ

భా॥ వ్యా॥ క్షిప్రం స్వల్పదినైరేవ ప్రసీదతి—

I శివపురాణము— అల్పకాలేపి యామర్త్యః పాతి జన్మత్రియాత్పరం । నయోనియంత్రపీడాయై భవిష్యతి నసంశయ ఇతి ।

II సౌరపురాణము— క్రమేణ లభ్యతే త్వేషాం ముక్తిరారాధనాద్ద్విజాః। ఆరాధనాదుమేశస్య తస్మిన్ జన్మని ముచ్యతే ఇతి। ఇదంతు తీవ్రతరభక్తిమత్పురుషశ్రేయఃపరం॥

III తంత్రరాజము— అన్యథా సంప్రదాయేన జపహోమార్చనాదికం। కృతం జన్మాంతరే సమ్యక్సంప్రదాయాయ కల్పత ఇతి॥

తా॥ I ఈశ్వరునియందు భక్తి అల్పమైనను మూడుజన్మములకు పైని తిరిగి జన్మింపడు. సంశయము లేదు.

II ఇతరదేవతల నారాధించుటచేత కొన్నిజన్మములకుగాని ముక్తి కలుగదు. ఈశ్వరారాధనచేత నాజన్మమునందే ముక్తి గలుగును. ఈముక్తి తీవ్రతరభక్తిగలపురుషశ్రేష్ఠులకులభ్యము.

III క్రమముకాని సంప్రదాయముచేత జపహోమార్చనాదులు చేసినను, జన్మాంతరమునందు క్రమమగు సంప్రదాయము సిద్ధించును.

అయిదవ ప్రకరణము

దీక్షాఫలకథనము.

అ॥ సమస్తమంత్రములకును దీక్ష ముఖ్యమనియు, దీక్ష లేకుండ చేసిన జపము ఫలింపదనియు, శ్రుతిస్మృతిపురాణాదులు చెప్పుచున్నవి.

త్రిశతి 207 హ్రీంకారభాస్కరరుచయే నమః॥

శం॥ వ్యా॥ గురుకృపాపాంగావలోకనరూపదీక్షావశేన ప్రతి

జంఘేనదురితాపగమే పరదేవతారూపం హ్రీంకారః పురశ్చర్య
యా సాక్షాద్వ్యాచార్ధా పరోక్షజ్ఞానహేతుర్భవతి॥

తా॥ దీక్ష చేత పాపములు నశింపగా స్వమంత్రపురశ్చరణ
ముచే సుప్రీతమైన హ్రీంకారరూపయగు పరదేవత భక్తులకు
అపరోక్షజ్ఞానమును గలిగించును.

అ॥ సమస్తమంత్రములకు దీక్ష ఆవశ్యకము॥

కులార్ణవము 14 ఉల్లాసము॥

అదీక్షితాయే కుర్వంతి జపపూజాదికాక్రియాః। నఫలంతి
ప్రియే తేషాం శిలాయాముప్తబీజవత్ ॥ దేవిదీక్షావిహీనస్య
నసిద్ధిర్నచ సద్గతిః। తస్మాత్సర్వప్రయత్నేన గురుణా దీక్షితో
భవేత్ ॥

తా॥ ఓపార్వతీ దీక్ష లేకుండ చేసిన జపపూజాది క్రియలు
“రాతియందు విత్తిన బీజమువలె” ఫలింపదు. దేవీదీక్ష లేనివా
నికి మంత్రసిద్ధి లేదు. సద్గతియును లేదు. కనుక సన్నియత్నముల
చేత గురువునుండి దీక్షితుడు కావలయును.

దీక్షాస్వరూపము॥

సూ॥ సం॥. య॥ వై॥ ఖం॥ 34 అ॥

*** విలిఖ్య మండలం సాక్షాద్గురూక్తేనైవ వర్త్మనా।
ఏవం మంత్రేణ సంపూజ్య కుసుమైః చందనాదిభిః। పారంపర్య
క్రమంబుద్ధ్వా సంచింత్య శ్రద్ధయాసహ। స్థాపయిత్వా గురు
శ్శిష్యం మండలస్యతుమధ్యమే॥ కృతాంజలిపుటంపూర్ణప్రకాశ
నిజాత్మకే। శివానందే సమాసీనమేవం భావనయాయుతం॥
దేశికస్స్వాత్మనాత్మానమవలోక్య సునిశ్చలః। శిష్యం చాత్మత
యాసాక్షాద్వ్యథం సంచిత్య సాక్షిణః॥ స్వాత్మతో న్యతయా

భూంతం స్వాత్మమాత్రతయాన్వగాం। చింతయేన్నిశ్చలోవం త్రిం జపిత్వా పూర్వమేవతు। గ్రంథిచ్ఛేదం పునఃకుర్యాన్మాయా శక్త్యైవ వహ్నినా। కృతే కాయశక్త్యైవ మాహాత్మ్యేన ద్విజోత్తమాః। మహాదేవో మహానందో మహాకారుణికోత్తమః॥ స్వాత్మభూతాం పరాంశక్తిం ప్రేరయత్యేవ సువ్రతాః॥ ఇత్యాది॥

తా॥ గురుపరంపరాక్రమము చేత మండలమును లిఖించి పుష్పచందనాదుల చేత మూలమంత్రముతో పూజించి పారంపర్య క్రమముగా శ్రద్ధతో మండలమధ్యమునందు శిష్యునిగూర్చుండబెట్టి పూర్ణమగు ప్రకాశానందస్వరూపమును భావనచేయుచు, ఆచార్యుడు లోకదృష్టిచే తనకంటె వేరుగాభాసించుచున్న శిష్యుని స్వాత్మరూపముగా నాలోచించి నిశ్చలుడై ముందుగా మంత్రమును జపించి గురుపరంపరాక్రమము చేత మరల శిష్యుని యొక్క- బ్రహ్మ, విష్ణు, రుద్ర, గ్రంథులను భావనామూలమున ఛేదింపవలెను. ఆచార్యుని చేత నిట్లుచేయబడగా ఆనందస్వరూపుడగు మహాదేవుడు దయతో ఆత్మస్వరూపమగు పరాశక్తిని ప్రేరణచేయును.

తా॥ అంతరదీక్ష బహిర్దీక్ష యను రెండువిధములనియు, బహిర్దీక్ష దక్షవామ మార్గములచే రెండువిధములనియు, అంతరదీక్ష యుత్కృష్టమనియు చెప్పబడుచున్నది.

దే॥ సం॥ 12॥ ఈశ్వర ఉవాచ। సర్వజ్ఞోసి మహేశాని శంభిత్వాగమోద్భవం। ప్రకాశయామి దీక్షాం సావధానమనాశ్శృణు॥ దీ॥ బాహ్యాంతర్భేదతో దీక్షా ద్వైవిధ్యముచ్యతే। బాహ్యద్రవ్యప్రయుక్తాతు బహిర్దీక్షా ఇతి స్మృతా॥ దీ॥ అంతరైరాంతరాఖ్యాతా దుర్లభా బాహ్యయోగినాం।

బహిర్దృష్టాపి చేవేత్ భిద్యతే క్రమయోగతః ॥ ౨౦ ॥ సన్యాసనిష్ఠ
యోగేన చిత్తాదాత్మ్యఫలార్థినా । శ్రుతిస్మృత్యుదితో మార్గః
కేవలస్సన్యుచ్యతే ॥ ౨౧ ॥ సంహితాతంత్రకాలేషు సర్వశాస్త్రాగ
మేష్వపి । ఉపదిష్టో హి యోమార్గ స్సోపసవ్యఉదీరితః ॥ ౨౨ ॥
దక్షవామాత్మనామార్గౌ ఖ్యాతౌ ద్వౌ మంత్రసిద్ధిదౌ । ఉభౌ
వప్యుదితౌ బాహ్యాభ్యాం బాహ్యదక్షవయోగజౌ ॥ ౨౩ ॥ అంతరః
పరమోమార్గో మానసదక్షసంభవః । యత్రాధికారీ పూర్వ
స్మిన్ సంస్థితిం సముపాశ్రయన్ । పాపీయాన్ జాయతే బాహ్యా
ద్భక్ష్యభక్ష్యవిలాభతః । అంతరేపరమేమార్గే స్థితః కః స్యాత్సు
చంచలః ॥ ౨౪ ॥ సంస్థితిం బిభ్రహ్మపరమాం దుర్లభామపి గచ్ఛతి ।
మార్గాయతా బాహ్యనామానా మందప్రజ్ఞస్సమాశ్రయేత్ ॥
౨౫ ॥ భావనా పరమోయోగీ సిద్ధః పూర్వోక్తసంశ్రయాత్ ।
శ్రయేద్బాహ్యేతరం మార్గం దీక్షాసందగ్ధకల్మషః ॥ వామోప
సవ్యదక్షిణేభ్యో మార్గోఽతిద్దుష్ట ఉచ్యతే । అపసవ్యంతు తత్ప్రో
క్తం మద్యం మాంసంచ మైథునం ॥ ౨౬ ॥ ఏతదభ్యర్చ్యవరం
వామాచారం జగుర్బుధాః । బిలస్థలోపనీతత్వాద్వామ్యాదిత్యా
హురాగమాః ॥ ౨౭ ॥ తథాత్మరాజ్యసుఖాని సర్వాణి త్యక్తవా
శివ । గీతాని శంభునా పూర్వం ఏతదభ్యర్చనక్రియాః ॥ ౨౮ ॥ ***
సర్వేషామపి మంత్రాణాం దీక్షామాదౌ ప్రయోజయేత్ ।
అదీక్షితస్య జననం వ్యర్థమాహుర్మనీషిణః ॥ జన్మైవ దీక్షిత
స్యోక్తమపునర్జననాస్పదం । తస్మాత్సకలమంత్రాదౌ దీక్షయా
దీక్షితోభవేత్ ॥ తత్రాపి విద్యా సామ్రాజ్ఞీ యేనయసార్వభ
[illegible] ౨౯ ॥ అనంత
వాజిమేధాఘటీకాయాం దీక్షితోఽసనః । యశ్చిద్విద్యాగమనసం

ధానదీక్షయా విముక్తో భవేత్ ॥ దీక్షితో రాజసూయే వా వాజపేయమతిరాత్రయోః । పౌండరీకే ద్వాదశాహే విశ్వజిత్స్వపి దీక్షితః ॥ అదీక్షితో బ్రహ్మవిద్యా దీక్షాయాం సనదీక్షితః । అదీక్షితో శ్వమేధాద్యా వాజపేయాదికేషుచ ॥ దీక్షితశ్చేద్బ్రహ్మవిద్యా దీక్షాయాం సహిదీక్షితః । అదీక్షితస్య విద్యాయాం వృథా జన్మకులం వయః ॥ అదీక్షితస్య విద్యాయాం వృథాదారసుహృత్సుతాః । దీక్షితో యవనేప్యత్ర వింధ్యదేశేపి కీటకే ॥ తం దేశం దేవతాక్షేత్రం ముక్తిదం ప్రాహురాగమాః । ఆచార్యానుగ్రహాద్దేవి దీక్షాం లబ్ధ్వా శివోభవేత్ ॥ ౫౧ ॥ తస్మాచ్ఛివత్వసంసిద్ధిదీక్షాం ప్రాప్య సుఖీభవేత్ ॥ ఇతి ॥

తా॥ శివాద్వైత సమస్తాగమములవలన బుట్టిన గుహ్యమగు జ్ఞానము వినుము. దీక్ష రెండువిధములు. బాహ్యద్రవ్యములతో గూడినది బాహ్యదీక్ష. అంతఃకల్పితద్రవ్యములతోఁ గూడినది అంతరదీక్ష. అంతరదీక్ష బాహ్యయోగులకు దుర్లభము. జ్ఞానయోగులకు సులభము. సవ్యమని అపసవ్యమని బహిర్దీక్ష రెండువిధములు. శ్రుతిస్మృతులలో చెప్పిన మార్గము కేవలముసవ్యమనియు, సంహితలయందును, తంత్ర, పురాణ, ఆగమముల యందును చెప్పిన మార్గము అపసవ్యమనియు చెప్పబడును. మంత్రసిద్ధికి దక్షవామమార్గములు రెండును సమర్థములు. ఇవి బాహ్యద్రవ్యములచే చేయబడును. మనఃకల్పితద్రవ్యములవలన సాధింపబడు అంతరమార్గము శ్రేయము. ముందు చెప్పిన బాహ్యమార్గములలో దేనియందున్నవాడైనను ముక్తినిబొందలేక మరలజన్మమును బొందును. కనుక ఉత్కృష్టమయిన యాంతర మార్గమందు చలనములేనివాడై దుర్లభము, ఉత్కృష్టమునగు

బ్రహ్మపదవిని బొందును. మండపస్థలకు బాహ్యమార్గముతో తెగినవి. భావన చేయుటకు శక్తిగల్గ యోగి, దీక్షచేత సకలపాపములను నిర్మూలించి సంసిద్ధుడగు బాహ్యమార్గమును విడిచి ముక్తికారణమగు అంతరమార్గమునే అవలంబించవలయును. పంచద్రవ్యములు (పంచమకారములు) తో చేయబడునర్చనా బాహ్యమార్గము. ద్రవ్యములు బీజములవల్ల కలిగినవిగనుక బాహ్యమని ఆగమములు చెప్పుచున్నవి. అక్షతీర్థాదులును సద్వ్యప్రోక్షితములనబడును. ఇట్లు అర్చనాగమము శంకరునిచే చెప్పబడినది. దీక్షయనునది మరల జన్మము లేకుండచేయునట్టిదన్నమని చెప్పబడినది. కనుక అన్ని మంత్రములకును ముందుగా దీక్షను పొందవలెను. దీక్షలేనివానిజన్మము జననమరణరూపసంసారమును తొలగింపలేకపోవుటచేత వ్యర్థమని పెద్దలు చెప్పుదురు. మంత్రరాజమగు శ్రీవిద్యనుపదేశించునప్పుడు మొదట సిద్ధిదాయకమగు దీక్ష పొందకతీరదు. అనేకాశ్వమేధములదీక్షయు నీదీక్షతో సమముకాదు. శ్రీవిద్యానుసంధానదీక్షను పొందనివాడు రాజసూయ, వాజపేయాతిరాత్ర, పౌండరీక, ద్వాదశాహ, విశ్వజిత్ క్రతువులతో దీక్షితుడైనను దీక్షితుడు కాజాలడు. అశ్వమేధము, వాజపేయము మొదలగు క్రతువులయందు దీక్షలేకపోయిన నీబ్రహ్మవిద్యయందు దీక్షితుడయినయెడల నన్నిటను దీక్షితుడే. దీక్షలేనివానియొక్క విద్యయు, జన్మము, కులము, వయస్సు, భార్య, బంధువులు, కుమారులును వ్యర్థములు. దీక్షితుడు నివసించినది వింధ్యదేశమయినను, కీటకదేశమయినను అది దేవతాక్షేత్రమనియు, ముక్తినిచ్చునదనియు సర్వాగమములు చెప్పుచున్నవి. సర్వపాపములవలన దీక్షను పొం

డివయొకల శివుడుకాగలడు కనుక శివజీవైక్యమును సంపాదించుటకై దీక్షనుబొంది సుఖకావలయును.

అ॥ దీక్ష మూడువిధములనియు, దీక్షకు మూడుకాలములనియు చెప్పబడుచున్నది.

దా॥ సం॥ 68 అ॥ పరమాత్మా పరానందః సర్వజ్ఞః పరమేశ్వరః। యస్య పంచముఖేభ్యశ్చ పంచామ్నాయా వినిర్గతాః॥ పూర్వశ్చ పశ్చిమశ్చైవ దక్షిణశ్చోత్తర స్తథా। ఊర్ధ్వామ్నాయశ్చ పంచైతే మోక్షహేతవ ఈరితాః॥ పూర్వామ్నాయ స్తథా ఋగ్వేదో యజుర్వేదస్తు దక్షిణః। పశ్చిమస్సామవేదశ్చ స్యాదథర్వణ ఉత్తరః॥ సర్వేషామపి వేదానా మూర్ధ్వామ్నాయః ప్రకీర్తితః॥ ఇత్యాది॥ పరంతు॥ అవశ్యం దీక్షితో భూత్వా పావకాద్యాజ్ఞాపురస్సరం। శ్రీవిద్యాం ప్రజపేద్ధీమాన్ జిహ్వానందరసాప్తయే। దీక్షాస్తిస్రః సమాఖ్యాతాః సర్వపాపవినాశనాః ఆద్యా పాశుపతీ దీక్షా వైష్ణవీచ తతః పరం। అపరా త్రైపురీ దీక్షా మహాసిద్ధికరీస్మృతా॥ ఏకత్ర దీక్షితో వాపి శుచిర్భవతి సంతతం॥ దీక్షాద్వితయసంయుక్తో భవేద్బ్రహ్మ సభాపతిః। దీక్షాత్రితయసంయుక్తో త్రిమూర్తిర్భవితా శివః॥ ఏకత్ర దీక్షితో వాపి సమస్తాఘవివర్జితః। జప్తుం సకలవిద్యానా మధికారీ భవేచ్ఛుచిః॥***॥ అనేన దీక్షావిధినా దీక్షితో యో భవేద్భువి అశ్వమేధసహస్రేషు దీక్షితస్స భవేన్నరః॥ త్రిధా దీక్షేయమాఖ్యాతా హ్యుత్తమా మధ్యమా ధమా। చూడామణి మహాయోగే నవరాత్రవ్రతేశివే॥ ఉత్తమా సా సమాఖ్యాతా దీక్షా సంపూర్ణదక్షిణా। అర్ధోదయాదౌ యా దీక్షా మధ్యమా సా ప్రకీర్తితా। శుభమాసే శుభదినే దీక్షా స్యా దధమా శివే॥

ఆచార్యానుగ్రహాదిష్టం దీక్షితస్సనరోత్తమః ॥ అవశ్యం మహా
తింసిద్ధిం ప్రాప్నోత్యత్ర నసంశయః ॥ జపేన్మహతీం విద్యాం
స్నానధ్యానాదిపూర్వకం ॥ ౩౧ ॥

తా॥ పరమాత్ముడును, పరాపరుడును, సర్వజ్ఞుడు నగు పరమే
శ్వరునయిదుముఖములవలన పూర్వము, పశ్చిమము దక్షిణము
ఉత్తరము, ఊర్ధ్వము ననెడి అయిదామ్నాయములు పుట్టెను.
అవి మోక్షకారణములు. పూర్వామ్నాయము ఋగ్వేదమని
యు, దక్షిణామ్నాయము యజుర్వేదమనియు, పశ్చిమామ్నా
యము సామవేదమనియు, ఉత్తరామ్నాయము అథర్వణవేద
మనియు, ఊర్ధ్వామ్నాయము ఉపనిషత్తులకొరకు సమూహ
మనియు చెప్పబడుచున్నది. ఋద్ధిమంతుడు బ్రహ్మవాదప్రాప్తి
కొరకు గుర్వాజ్ఞానుసారముగ దీక్షను ముఖ్యముగబొంది శ్రీవి
ద్యను విశేషముగా జపము చేయవలెను. సర్వపాపహరములగు
దీక్షలుమూడు. వానిలో మొదటిది పాశుపతదీక్ష. రెండవది
వైష్ణవదీక్ష. మూడవది మహాసిద్ధులనిచ్చు త్రిపురసుందరీదీక్ష.
ఒకదీక్షగలవాడయినను సర్వదా శుచిమంతుడగును రెండుదీక్ష
లుగలవాడు బ్రహ్మసభకధిపతియగును. మూడుదీక్షలుగలవాడు
బ్రహ్మ, విష్ణు, రుద్రరూపమయిన పరమేశ్వరుడు కాగలడు.
ప్రతదీక్షగలవాడైనను అన్నిపాపములు నశించుటవలన శుచియ
యిఅన్నివిద్యలను జపముచేయుటకర్హుడగును. ఇట్లు విధిచేత
దీక్షితుడగువాడు సహస్రవిధములదీక్షగలవాడగును. దీక్ష
ఉత్తమము మధ్యమము, అధమమని మూడువిధములుగనున్నది.
ఓపార్వతీ చూడామణిమహాయోగకాలమునందును, నవరాత్రి
వ్రతమునందును చేసినదీక్ష సంపూర్ణదక్షిణతో గూడిన ఉత్తి

మవిక్షయనియు, అర్ధోదయామావాస్యలయందు చేసిన దీక్ష మహోదయ దీక్షయనియు, శుభమాసమున శుభదినమునందు చేసిన దీక్ష అనఘదీక్షయనియు చెప్పబడును. సాధకోత్తముడగు శిష్యుడు ఈ ప్రకారము గురువరుని అనుగ్రహము వలన దీక్షనుబొంది గోప్యసిద్ధిని త్వరగ పొందగలడు. ఈయుత్కృష్టవిద్యను న్యాసములతోను, ధ్యానాదులతోను జపింపవలెను.

లి॥ స॥ 122 శాంభవీ యను నామభాష్యమునందు

కల్పసూత్రము—దీక్షా స్త్రిస్రః శాక్తీ, శాంభవీ మాంత్రీ చేతి

తా॥ శాక్తదీక్ష, శాంభవదీక్ష, మాంత్రికదీక్ష యని మూడు విధములు.

పరశురామకృత—కల్పసూత్రము నందు॥

"తత్రి ప్రథా మతిమాంశ్చ దీక్షేత" 31 సూత్రము॥

వ్యా॥ శ్రీవిద్యోపాసనాఽవ్యవహిత పూర్వప్రవృత్తి దీక్షయా ఇష్టం భావయేదితి॥ సర్వథా అవశ్యం మతిమాంశ్చ పూర్వోక్త భూమికామారురుక్షుః తత్పదప్రాప్త్యా దేవాయమధికారీ విశ్రపి తాదృశభూమికారురుక్షో రేవాధికారో నాన్యస్యేతి సిద్ధః॥ *** దీక్షిత ఉపాసీతేతి ఉపాసనాధికారి స్త్రావ తాస్త్ర। తత్త్వం దీక్షాయాః ఫలం కిమితి చేదుచ్యతే। అనంతకోటిజన్మసంచితం పాపరూపం మలం తన్నాశః। తదుక్తం। నిశాటనామవ్యాఖ్యానే తంత్రాలోకే॥ "దీక్షయా గళితేప్యంతరజ్ఞానే పౌరుషాత్మని ధీగ తస్యానివృత్తత్వాద్వికల్పోపి హి సంభవేత్। దేహాంతఏవ మోక్షస్యాత్పౌరుషజ్ఞానహానితః। బౌద్ధజ్ఞాననివృత్తౌతు వికల్పోన్మూలనాద్ధ్రువం। తదైవ మోక్ష ఇత్యుక్తం ధాత్రా శ్రీమన్నిశాటనః॥ అస్యార్థః॥ పౌరుషం బౌద్ధంచేతి ద్వివిధం జ్ఞానం।

తత్ర పౌరుషం జ్ఞానం స్వస్వరూపాత్మకం బౌద్ధంచ యన్మ
హావాక్యజన్యం చరమవృత్తిరూపం తద్విజ్ఞాన మిత్యుచ్యతే।
ఏతదావరణరూపం అజ్ఞానమపి ద్వివిధం। పౌరుషం పురు
షనిష్ఠపాతకం, బౌద్ధం భేదబుద్ధిః, తత్ర దీక్షయా పౌరుషాజ్ఞాన
నాశేపి బౌద్ధమలస్య శాస్త్రజ్ఞానేనైవ నాశ్యత్వాత్। దీక్షా
నంతరమాగమసిద్ధాంతజ్ఞానసంపాదనే తదైవ మోక్షః। యది
శాస్త్రజ్ఞానం నసంపాదితం। కేవలదీక్షైవ జ్ఞాతా। తస్య దేహాం
తేముక్తిరితి॥ నచ బౌద్ధమలసత్వే కథం దేహాంతేవా ముక్తిరితి
శంకనీయం। త్రిపురారహస్యే॥ దీక్షావంతస్తు దేహాంతే ప్రాప్య
లోకం పరాత్పరం। సదాశివేన తే సమ్యక్ ప్రబుద్ధాశ్శివరూ
పిణః॥ ఇతి। తాదృశశంకాయా నిరస్తత్వాత్॥ ఏవం శ్రౌతా
గ్నిష్టోమాది దీక్షావాదేపి పాప్మనోపహతిరితి శ్రూయతే। ఏవం
పూర్వమీమాంసాయామపి దీక్షాయాః యాగాంగత్వాత్ అపూర్వో
త్పత్తౌ సహాద్యుత్పత్తౌ కర్మణామివ ఫలసాధ్యాత్మనః శోధకమిత్యేవ
సిద్ధాంతితం। బ్రహ్మోత్తరఖండే॥ ప్రథమాధ్యాయే॥ రాజ్ఞః
పంచాక్షరమంత్రస్య కర్ణప్రవేశమాత్రేణ తచ్ఛరీరాదనేకాః
కాకాః నిర్గతా ఇతి లింగంచ। ఏవం పరమానందతంత్రే। దీక్షా
నామనిరుక్తౌ॥ దీయతే శివసాయుజ్యం క్షీయతే పాశబంధనం।
అతో దీక్షేతి కథితేతిచ। నిత్యోత్సవనిబంధే। శ్రేయస్కా
మోహ మముకవిద్యాగ్రహణార్థమముకగురోర్దీక్షాం గృహీష్యా
మీతి తవత్యంతానవధానలిఖితం। ఇత్యాది॥ తద్భాష్యే విశే
షః ద్రష్టవ్యః॥

తా॥ శ్రీవిద్యోపాసనపూర్వము వ్యవధిలేకుండ పొందిన
దీక్షచేత కోరినఫలములు లభించును. త్రిపురరహస్యమందునుక్త భా

దీక్షనుపొందగోరినవారికినూ గ్రమునుబట్టి యుపాసనాధికారము గల దీక్ష విధియును చెప్పబడినది. అట్టిభూమిగల్గియున్నవారే శివద్యాగాధికారముగలవారు. గాని ఇతరులు కారు. దీక్షచేత అనేకకోటిజన్మములందలి పాపరూపముల మలము నశించును. తంత్రాలోకనిశాటనామవ్యాఖ్యానమునందు నిట్లు చెప్పబడెను. దీక్షచేత పురుషనిష్ఠమగు పాతకమును, భేదబుద్ధిచేతగలుగుపాపమును నశించును. పౌరుషము, బౌద్ధము, అని జ్ఞానము ద్వివిధము. అందులో స్వస్వరూపజ్ఞానము పౌరుషమనబడును. మహావాక్యవిమర్శనమువలన కలిగిన పరమశివవ్యాప్తి బౌద్ధము. (తత్త్వజ్ఞానము) అనబడును. ఈజ్ఞానమును అవలంబించి అజ్ఞానము గూడ ద్వివిధమే. (పౌరుషము, పురుషనియందలి పాతకము. (బౌద్ధము) భేదబుద్ధివలనకలిగిన పాతకము, అని అందులో పౌరుషమగు అజ్ఞానముదీక్షచేత నశించును. బౌద్ధమగు అజ్ఞానమును శాస్త్రజ్ఞానమే పోగొట్టును. కావున దీక్షానంతరము ఆగమసిద్ధాంతజ్ఞానముచే ముక్తికలుగును. బౌద్ధమలముండగా దేహాంతమందెట్లు ముక్తికలుగునని శంకింపరాదు. దీక్షావంతులు దేహాంతమందు సర్వోత్కృష్టలోకమునుబొంది శివునితోనైక్యమునుపొందుదురని త్రిపురారహస్యమందు చెప్పబడినది. ఇట్లు పూర్వమీమాంసయందు శ్రౌతమందును చెప్పబడినది. బ్రహ్మోత్తరఖండము ప్రశ్నమాధ్యాయమునందు రాజకు పంచాక్షరియంత్రము కర్ణమునందు ప్రవేశించినమాత్రముచేతనే మలములను పాపము కాకరూపముగా పోయినదని చెప్పబడినది. పరమానందతంత్రమునందు। దీక్షయను శబ్దములో దీవర్ణము శివసాయుజ్యప్రాప్తియు, క్షవర్ణమునకు పాపక్షయమనియు అర్థ

ము చెప్పబడెను. నిత్యోత్సవనిబంధనమునందు శ్రేయస్సునకో రవసేను ఆముష్మికవిద్యను గ్రహించుకొరకు గురువువలన దీక్షను గ్రహించుచున్నారని చెప్పబడెను.

దీక్షాకాలనిర్ణయము.

వైశాఖే శ్రావణేవాపి ఆశ్వినే కార్తికే తథా। ఫాల్గునే మార్గశీర్షేవా కుర్యాన్మంత్రస్య దీక్షణం॥ ఇతి సిద్ధాంతశేఖరే॥

తా॥ వైశాఖ, శ్రావణాశ్వయుజ, కార్తిక, ఫాల్గుణ, మార్గశిరమాసములయందు మంత్రముయొక్క దీక్షను చేయవలయును.

శరత్కాలేచ వైశాఖే దీక్షా శ్రేష్ఠఫలప్రదా। ఫాల్గునేమార్గశీర్షేచ జ్యేష్ఠే దీక్షాతు మధ్యమా॥ ఆషాఢే శ్రావణే మాఘే కనిష్ఠా సద్భిరాహృతా। నిందితాశ్చాపి మాసాస్తు పౌషభాద్రపదాస్తథా॥ నిందితేష్వపి మాసేషు దీక్షోక్తా గ్రహణే శుభా। ఇతి మాసనిర్ణయః॥

తా॥ ఆశ్వయుజ, కార్తిక, వైశాఖమాసములయందు చేయుదీక్ష శ్రేష్ఠఫలమునిచ్చును. ఫాల్గున, మార్గశీర్ష, జ్యేష్ఠమాసములయందు చేయుదీక్ష మధ్యమము, ఆషాఢ, శ్రావణ, మాఘమాసములయందు కనిష్ఠము అని చెప్పబడెను. పౌష, భాద్రపదమాసములు కేవలనిందితములు. ఆనిందితమాసములయందైనను సూర్యచంద్రగ్రహణములయందు పొందినదీక్ష శుభముసిచ్చును.

తిథులు.

పూర్ణిమా పంచమీచైవ ద్వితీయా సప్తమీ తథా। త్రయోదశీచ దశమీ ప్రశస్తా సర్వకర్మదాః॥ ద్వితీయాపంచమీ వాపి షష్ఠీచాపి విశేషతః। ద్వాదశ్యామపి కర్తవ్యం [illegible]

దశ్యా మథాపివా॥ శుక్లేచిన్నిషిద్ధస్స్యాం। షష్ఠీత్రయోదశోర్మధ్యమాత్స్వా॥

తా॥ పూర్ణిమ, పంచమి, ద్వితీయ, సప్తమి, త్రయోదశి, దశమి యను తిథులు ప్రశస్తము. ద్వితీయ, పంచమి, షష్ఠి, ద్వాదశి, త్రయోదశి తిథులయందు విశేషముగలదు. ఒకానొకస్థలమునందు షష్ఠి, త్రయోదశితిథులు మధ్యమమని చెప్పబడినవి.

షష్ఠీ భాద్రపదేమాసి ఇషే కృష్ణత్రయోదశీ। కార్తికే నవమీశుక్లా శ్రావణే కృష్ణపంచమీ॥ ఏతాని దేవపర్వాణితీర్థకోటిఫలానచ। కృష్ణాష్టమ్యాం చతుర్దశ్యాం పంచపర్వదినే తథా। గ్రహణాదౌ వ్యతీపాతే పరివేషేందుసూర్యయోః। సవారమాసదోషోస్తి గ్రహణే సూర్యచంద్రయోః। గ్రహణే దేవదేవేశ కాలస్సుప్రదివాపథిః॥ ఇతి॥

తా॥ భాద్రపదశుక్లషష్ఠి, ఆశ్వయుజబహుళ త్రయోదశి, కార్తికశుక్లనవమి, శ్రావణబహుళపంచమి యనునవి దేవపర్వములు. కోటితీర్థఫలము నిచ్చునవి. అట్లు కృష్ణాష్టమి. కృష్ణచతుర్దశి, పంచపర్వదినములు, గ్రహణములు, వ్యతీపాతము, సూర్యచంద్రులపరివేషములు ఫలప్రదములు. సూర్యచంద్రులగ్రహణములయందేను దినములవరకును వార మాసదోషములు లేవు.

నక్షత్రములు.

అశ్వినీ, రోహిణీ, స్వాతీ, విశాఖా, హస్తభేషుచ। జ్యేష్ఠోత్తరాత్రియేష్వేవ కుర్యాన్మంత్రాభిషేచనం। శ్రవణార్ద్రాధనిష్ఠాచ పుష్యః శతభిషస్తథా। దీక్షానక్షత్రజాతాని ప్యాహుస్తంత్రార్థకోవిదాః॥ ఇతి॥

తా॥ అశ్విని, రోహిణి, స్వాతి, విశాఖ, హస్త, జ్యేష్ఠ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర ఈనక్షత్రములయందు దీక్ష చేయవలయును. శ్రవణము, ఆర్ద్ర, ధనిష్ఠ, పుష్యమి, శతభిష నక్షత్రములయందైన దీక్ష జన్మనక్షత్రమైనను మంచిదని తంత్రవేత్తలు చెప్పిరి.

వారములు.

రవౌ గురౌ విధౌ దీక్షా కర్తవ్యా బుధశుక్రయోః। మంత్రారంభే రవౌ శుక్రే బుధే జీవే విశేషతః। శనౌ మృత్యుః క్షయం భౌమే సోమే సర్వంచ నిష్ఫలం॥ ఇతివచనాత్సోమస్య మధ్యమత్వం॥

తా॥ ఆదివారమందును, గురు, బుధ, శుక్రవారములయందును దీక్ష చేయవలెను. ఆది, శుక్ర, బుధ, గురు వారములయందు మంత్రారంభము మంచిది. శనివారమందు మృత్యువు మంగళవారమందు క్షయము, సోమవారమందు సర్వమునిష్ఫలమనియు చెప్పబడెను.

ఇతరపర్వములు.

గురుశుక్రోదయే శుద్ధే లగ్నే సద్వాంశశోభితే। చంద్రతారానుకూల్యే చ గ్రహణే చంద్రసూర్యయోః। దీక్షావిధేయా మంత్రజ్ఞైః పురుషార్థప్రసిద్ధయే। నమాసతిథివారాది శోధనం సూర్యపర్వణి। దదాతీష్టంచ గృహ్ణీయాత్తస్మిన్ కాలే గురోర్నరః సిద్ధిర్భవతి మంత్రస్య వినాభ్యాసేన కేవలం। ప్రబుద్ధే బలసంయుక్తే శుక్రే దేవగురౌ తథా। శుక్లపక్షేచ కృష్ణే వా దీక్షా సర్వశుభావహా॥ కాలోత్తరే॥ ముక్తికామైః కృష్ణపక్షే భుక్తికామైస్సితే సదా॥ ఇతి॥ సూతసంహితాయాం॥ మేషకర్కట

కన్యాసు తులాయాం వృశ్చికే తథా। కుంభేచ మకరే చైవ దీక్షా సర్వశుభావహా॥ రుద్రయామళే॥ సత్కర్మా విధుగ్రాసే (చమఇతి) సుదమనపర్వణి। మంత్రదీక్షాం ప్రకుర్వాణో మాస ర్క్షాదీన్నశోధయేత్। చైత్రే దమనకీ పూజాం కృత్వా దీక్షాం సమాచరేత్। అష్టమీ ద్వాదశీ భూతా చతుర్థీ రవిసప్తమీ। శ్రావణే తంతుపూజాయాం కృత్వా సంస్కారమాచరేత్॥ ఇత్యాగమేచ॥ సత్కర్మ విధుగ్రాసే పుణ్యారణ్యే వనేషుచ। పుణ్యక్షేత్రే కురుక్షేత్రే దేవీపీఠచతుష్టయే। ప్రయాగే శ్రీగిరౌ కాశ్యాం కాలాకాలౌ నశోధయేత్॥

తా॥ గురు, శుక్రులయుదయమందును, తారాబలచంద్రబలములుగల శుద్ధమగులగ్నమందును, చంద్రసూర్యులగ్రహణము లయందును, చతుర్విధపురుషార్థసిద్ధికొరకు మంత్రవేత్తలు దీక్షనాచరింపదగును. సూర్యపర్వమునందు మాస, తిథి, వారశోధనమునవసరము. అట్టికాలమందు కోరికగలమంత్రముగ్రహింపవచ్చును. అట్టిమంత్రము పురశ్చరణలేకయె సిద్ధించును. గురుశుక్రులు బలసంయుక్తులయియుండగా శుక్లకృష్ణపక్షములలో దేనియందైనను దీక్ష సర్వశుభములనిచ్చును. ముక్తినికోరినవారు కృష్ణపక్షమందును, భుక్తిని కోరినవారు శుక్లపక్షమునందును దీక్షను పొందవలయును.

తత్వసారసంహితాయాం॥ తిథింవినాపి దీక్షాయాం విశిష్టావసరం శృణు। దుర్లభే సద్గురూణాంచ సకృత్సంగఉపస్థితే। తదనుజ్ఞా యథాలబ్ధా సదీక్షావసరో మహాన్। గ్రామేవాయదివారణ్యే క్షేత్రేవా యదివా నిశి। ఆగచ్ఛతి గురుర్దైవాత్ యదా దీక్షా తదా భవేత్॥ ఇతి॥

తా॥ సకలవిషయములయి చెప్పబడిన తిథి కాకున్నను విశేష కాలము వినుము. సద్గురువులయొక్క సమాగమము దొరకుట దుర్లభము. అదిదొరికి వారనుజ్ఞ యిచ్చినయెడల నట్టిసమయమే మంచిది. గ్రామమందుగాని, అరణ్యమందుగాని, క్షేత్రమందుగాని, రాత్రియందుగాని, దైవవశమువలన గురువునచ్చిన కాలమందే దీక్షను పొందవలయును.

ముముక్షుంప్రతి నకాలనియమః ॥ నింద్యాన్యపిచ పర్వాణి ప్రశస్తాని విముక్తయే॥ వైశంపాయనసంహితా॥ సంధ్యాగర్జిత నిర్ఘోష భూకంపోల్కానిపాతనే। ఏతానన్యాంశ్చ దివసాన్ స్మృత్యుక్తాంశ్చ పరిత్యజేత్॥ ఇతి కామివిషయః॥ తదేవలగ్నమితి సామాన్యదీక్షాకాలః॥

తా॥ ముక్తినికోరినవారిని గురించి కాలనియమము లేదు. నిషిద్ధమయిన పర్వములును మోక్షమునకు శ్రేష్ఠమయినవే. సంధ్యాకాలమందును, గాలివాన, భూకంపము, కొరువులు పడుట వీనితోగూడినకాలమందును, స్మృతులలో కూడదని చెప్పిన అన్యదివసములయందును దీక్ష చేయకూడదని చెప్పిననిషేధము కామివిషయములో వర్జించును. సంకల్పముకలిగినసమయమందే లగ్నమని సామాన్యదీక్షాకాలము చెప్పబడినది.

గరుడపురాణము॥ 13 అధ్యాయము॥

వ్రతినో మంత్రపూతస్య సాగ్నికస్య ద్విజస్యచ। బ్రహ్మనిష్ఠస్య యతినో నహి రాజ్ఞాం చ సూతకం॥

వ్యా॥ వ్రతినః బ్రహ్మచారిణః తేన గురుశుశ్రూషా నత్యాజ్యా ఇతి। యద్వా చాంద్రాయణాది మహావ్రతయుక్తస్య తేనాపి వ్రతభంగో నకర్తవ్యశ్చేతి భావః। మంత్రపూతస్య

మహామంత్రజప్తైః సదాపవిత్రస్య జపత్యాగో నోచితఇతి। సా
గ్నికస్య హవనస్యావశ్యకత్వాత్ । బ్రహ్మనిష్ఠస్య గృహస్థస్యాపి
తస్యాత్రివర్ణాశ్రమిత్యాద్వర్ణాశ్రమోచితం నూతనం నాస్త్యేవ।
జన్మమరణయోరవాస్తవత్వాచ్చేతి। యతినః సంన్యాసినః త
స్యాపి లోకేషణాయాప్యుత్థితత్వాత్ । రాజ్ఞాం మూర్ధాభిషిక్తా
నాం దానం గ్రాహ్యమేవేతి భావః ॥ 23 ॥

తా॥ వ్రతముగలవానికిని, మహామంత్రజపముచేయువానికిని నిత్యాగ్నిహోత్రునకును, బ్రహ్మనిష్ఠగలవానికిని, యతికిని, చక్రవర్తికిని ఆశౌచములేదు. ఏమనగా, వీరిజ్ఞాతులకు ఆశౌచమువచ్చినప్పటికి నియతమైన బ్రహ్మచర్యవ్రతముగలవాడుగురుశుశ్రూషను మానరాదు. ఏకనియతముగ చాంద్రాయణవ్రతముచేయువాడావ్రతమును మానరాదు. సదా మహామంత్రమును జపించుచు పవిత్రుడయినవాడు జపమును మాననవసరములేదు. నిత్యాగ్నిహోత్రి అగ్నిహోత్రమును మాననక్కరలేదు. వర్ణాశ్రమధర్మములను దేహాభిమానముతోగూడ వదిలినవాడగుటవలనను, జననమరణములు మాయాకల్పితములుకాని వాస్తవముకానందునను గృహస్థాశ్రమములో నున్నను బ్రహ్మజ్ఞానిని దారేషణ, ధనేషణ, పుత్రేషణలను వదలుటచేత యతిని పూజింపకపోరాదు. నిత్యదాతయగుటవలన చక్రవర్తినుండి దానమును పట్టకపోరాదు. కనుక నీకారణములచే వీరికి ఆశౌచములేదు.

ఆరవ ప్రకరణము

చిచ్ఛక్తి బహురూపకధనము.

అ॥ చిచ్ఛక్తి సమస్తతత్వస్వరూపిణియు, ప్రపంచస్వరూపిణియు, సమస్త మంత్రదేవతా స్వరూపిణియు అని చెప్పబడుచున్నది. హంసవాహనా—త్రిశతి 110 నామము

శం॥ వ్యా॥ బ్రాహ్మీరూపేణేత్యర్థః॥

తా॥ పరమేశ్వరి బ్రాహ్మీశక్తిరూపము చేత హంసవాహనముగలది.

త్రిశతి 23 ఏకానేకాక్షరాకృతిః।

శం॥ వ్యా॥ ఏకం ఈశ్వరప్రతిబింబోపాధితయా శుద్ధసత్వప్రధానం అక్షరమజ్ఞానం। అనేకాని మలినసత్వప్రధానతయా జీవోపాధిభూతాన్యక్షరాణి అజ్ఞానాని। "మాయాచావిద్యాచ స్వయమేవ భవతి" ఇతి శ్రుతేః। ఏకంచానేకానిచ। ఏకానేకానిచ। తానిచ అక్షరాణిచ తాని తథా— "మాయాంతు ప్రకృతిం వింద్యాన్మాయినం తు మహేశ్వర" మితి శ్రుతేః। తేషామాకృతయః ప్రతిబింబాన్యవచ్ఛిన్నానివా। చైతన్యాని ఘటస్థోదకావచ్ఛిన్నప్రతిబింబితాకాశవద్యస్యాః సా తథా। అథవా ఏకానిచ ప్రణవాద్యాని, అనేకానిచ అకారాది క్షకారాంతాని అక్షరాణి వర్ణాః ఆకృతిః స్వరూపం యస్యాః సా। మాతృకా స్వరూపత్వేనవా। అకారాది క్షకారాంతా మాతృకేత్యభిధీయతే। ఇతివచనాత్। అథవా ఏశ్చకశ్చ ఏకారకకారౌ తౌచ ఇతరాణ్యనేకాక్షరాణిచ సర్వంమిళిత్వా పంచదశవర్ణాత్మికా। మూలవిద్యా, ఆకృతిః స్వరూపం శోధితతత్త్వం పదార్థసామరస్యాత్మకం యస్యాః సా తథా॥

తా॥ "మాయాచావిద్యాచ స్వయమేవ భవతి" అనుశ్రుతివలన మాయయని అవిద్యయని రెండువిధములగ చిచ్ఛక్తియే యగుచున్నది. అజ్ఞానరూపమయి శుద్ధసత్త్వప్రధానమగు మాయయందేకరూపముగ ప్రతిబింబించి యీశ్వరసంజ్ఞను బొందెను. అజ్ఞానరూపమయి మలినసత్త్వప్రధానమగు అవిద్యయందు అనేకరూపములుగ ప్రతిబింబించి అనేకజీవసంజ్ఞను బొందెను. లేక "మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినంతు మహేశ్వరం" అనుశ్రుతివలన నీచిచ్ఛక్తి మహాకాశమువలె మాయయందుండి ప్రతిబింబించి వశీకృతమాయుఁడైన మహేశ్వరరూపముగను బహువిధములగు దేహస్థాంతఃకరణోపాధులందు అనేకఘటములందున్న జలములలో మహాకాశమువలె ప్రతిబింబించి మాయకధీనములగుచున్న అనేకజీవరూపములుగనున్నది. లేక ఈచిచ్ఛక్తి ఓంకారరూపమగు ఏకాక్షరముగను, అకారము మొదలగుచు క్షకారమంతమందుగల పంచాశద్వర్ణరూపముగనున్నది. "అకారాది క్షకారాంతా మాతృకేత్యభిధీయతే" అనువచనమువలన బహువిధములుగ విస్తరించిన భాషకు తానొకమాతృకగనున్నది. లేక ఈచిచ్ఛక్తి ఏకార కకారములును వీనికంటె భిన్నములగు ఈకార లకారాదులును గలిసి పదునేను వర్ణములుగల పంచదశీమంత్రరూపముగనున్నది. లేక అనేకాంతఃకరణోపాధులందు ప్రతిబింబించిన జీవులు "తత్త్వమసి" యనుమహావాక్యమును విమర్శించునపుడు మాయాప్రతిబింబుడై సర్వజ్ఞుడగుచు నొకడగు నీశ్వరుడనే వాచ్యార్థమును, అవిద్యాప్రతిబింబుడై కించిజ్ఞులగుచు ననేకజీవులనే వాచ్యార్థమును జహదజహల్లక్షణచేత కొంతభాగమగు నుపాధులనుమాత్రము

కడకుత్రోసి కొంతభాగమగు చైతన్యమనే లక్ష్యార్థమును గ్రహింపగా మాయావిద్యల రెంటింటియందు నున్న నిత్యచైతన్యమొకటియే యగుచున్నది. కొంతభాగమును వదలుట జహత్తని కొంతభాగమును వదలకుండుట అజహత్తని యీ రెంటింటి మేళనముగల లక్షణ జహదజహల్లక్షణయని అలంకారికసిద్ధాంతము. ఈజహదజహల్లక్షణచేత వాచ్యార్థములగు కించిజ్జ్ఞ సర్వజ్ఞత్వధర్మములుగల జీవేశ్వరులకు సంభవింపని యేకత్వము సకలోపాధులందు సాక్షియై, యేధర్మములు లేని లక్ష్యార్థమగు నిత్యచైతన్యమొకటిగ జూచుటయే అద్వైతబ్రహ్మజ్ఞానమని వేదాంతిమతము. చిచ్ఛక్తి యీప్రకారము ఏకాకారముగను, అనేకాకారముగ నున్నది.

త్రిశతి 46 ఈశానాది బ్రహ్మమయీ ॥

శం॥ వ్యా॥ ఈశాన తత్పురుషాఘోర వామదేవ సద్యోజాతాఖ్యాని పంచబ్రహ్మాణి। తన్మయం స్వరూపమస్యా అస్తీతి తథా। అథవా ఈశానః ఆదిరేషాం తే తథా। అధికారిపురుషాః విష్ణు బ్రహ్మేంద్రాదయః తేషామపి తత్తన్నామరూపవిశిష్టానాం అహంబుద్ధిమతాం అంతర్యామిస్వరూపేణ బుద్ధిప్రేరక సచ్చిదానందస్వరూపబ్రహ్మానందప్రకాశాత్మనాస్ఫురతీతి తథా॥

తా॥ ఈశాన తత్పురుషాఘోర వామదేవ సద్యోజాతములను ఐదుబ్రహ్మములును చిచ్ఛక్తిస్వరూపములే. అధికారిపురుషులగు ఈశ్వర, బ్రహ్మ, విష్ణు, శక్రాదులు అహంబుద్ధిగలవారు. అంతర్యామియగు చిచ్ఛక్తి వీరిబుద్ధిని ప్రేరేపించుచు సచ్చిదానందప్రకాశబ్రహ్మస్వరూపముగ స్ఫురించును.

త్రిశతి 154 కాంతా ॥

శం॥ వ్యా॥ అత్యంతమనోహరతమేత్యర్థః । మదనగోపాల విగ్రహా వా । “కదాచిదాద్యా లలితా పుంరూపా కృష్ణవిగ్రహా । వంశనాదవినోదేన కరోతి వివశం జగదితి త్రిపురాతాపిని శ్రుతిః ॥

తా॥ ఆదిశక్తియగు లలితాత్రిపురసుందరి భక్తులత్పత్తికై మిగుల మనోహరమైన రూపముగలది. లేక ఒకానొకప్పుడు పురుషరూపకృష్ణవిగ్రహయయి వేణునాదముచేత జగత్తును వివశము చేసెను. అను త్రిపురాతాపిన్యుపనిషత్తువలన గోపాలస్వరూపముగలది.

ల॥ స॥ 199 సర్వశక్తిమయీ ॥

భా॥ వ్యా॥ బాలాబగళాది నిఖిలశక్త్యభేదాత్, సర్వశక్తిమయీ । బ్రహ్మమయం జగదిత్యాదావివ మయడభేదార్థకోపి సర్వదేవశక్తిసమూహరూపత్వాదపి సర్వశక్తిమయీ । తదుక్తం పాంచరాత్రేలక్ష్మీతంత్రేతయోరింద్రంప్రతి దేవ్యైవ । శ్లో॥ మహాలక్ష్మీరహం శక్ర పునస్స్వయంభువేన్తరే । హితాయసర్వదేవానాం జాతా మహిషమర్దినీ । మదీయాశ్శక్తిలేశాయే తత్తదేవ శరీరగాః । సంభూయ తే మహాభూవన్ రూపం పరమశోభనం । ఆయుధానిచ దేవానాం యానియాని సురేశ్వర । మచ్ఛక్తయస్తదాకారా ఆయుధాని తథాభవన్నితి । మార్కండేయపురాణే త్వయమర్థో విస్తరేణ ద్రష్టవ్యః ॥

తా॥ బాలా, బగళ మొదలగు శక్తులన్నియు లలితాత్రిపురసుందరియే. “కనకమయం కటకం” అనువాక్యమునందు బంగారము మురుగుగమారినదని మయట్ ప్రత్యయమునకర్థము

ఉన్నట్లు సర్వశక్తిమయీ అనుపదములోనున్న మయట్ప్రత్యయమునకు లలితాత్రిపురసుందరి బాలా బగళా మొదలగురూపములుగ మారినది అని యర్థము చెప్పరాదు. ఏలయనగా— బ్రహ్మమయం జగత్తను వాక్యములోనున్న మయట్ప్రత్యయమునకు అభేదము అర్థము చెప్పి జగత్తుయొక్క సత్తబ్రహ్మసత్తకంటె వేరుకాక బ్రహ్మసత్తయేయగుటవలన జగత్తు బ్రహ్మమేయని జగద్బ్రహ్మములకు అభేదము చెప్పినట్లు సర్వశక్తిమయీ అనుపదములోనున్న మయట్ప్రత్యయమునకు అభేదము అర్థము చెప్పగా సకలదేవతలయందున్న శక్తి యీచిచ్ఛక్తికంటె వేరుకాక చిచ్ఛక్తియే యగును. పాంచరాత్ర లక్ష్మీతంత్రములందు పార్వతి యింద్రునితో చెప్పినదేమనగా— నేనే మహాలక్ష్మిని. స్వాయంభువమన్వంతరమందు దేవతలక్షేమముకొఱకు పొందిన మహిషమర్దినీరూపమును నేనే. సకలదేవతలయందున్న నాశక్తిలేశములన్నియు గలిసి మనోహరమగు నాయీరూపమయినది. దేవాలకేయే ఆయుధములుగలవో అవియన్నియు నాయొక్క శక్తులే. మార్కండేయపురాణమందు ఈయర్థము సవిస్తరముగ చెప్పబడినది.

ల॥ స॥ 267 గోవిందరూపిణీ॥

భా॥ వ్యా॥ గోవిందస్త్వద్భిశ ఈశ్వరోవిష్ణుః। సవవరూపమస్యాః॥

తా॥ గోవిందుడనగా విష్ణువు. అతడే రూపముగాగలది. లలితకు గోవిందునకు భేదము లేదు.

ల॥ స॥ 757 క్షరాక్షరాత్మికా॥

క్షరాణి- అనియతసంఖ్యాకాన్యక్షరాణి వర్ణాని, ఆత్మస్వభావా యస్యాః సా॥

వరాహపురాణము— ఏకాక్షరేతి విఖ్యాతా సర్వాక్షరమయీశుభా। సైవ విశ్వేశ్వరీదేవీ సైవ హ్యనేకాక్షరేతి। యద్వా— క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షరఉచ్యతే। తదుభయాత్మకస్వరూపం యస్యాః। సదసత్, క్షరమక్షరమితి। మహాభారతే,॥ విష్ణుభాగవతేపి॥ విష్ణోస్తు త్రీణిరూపాణి పురుషాఖ్యాని యేవిదుః। ప్రథమం మహతస్స్రష్టా ద్వితీయ స్త్వండసంస్థితం। తృతీయం సర్వభూతస్థం తాని జ్ఞాత్వా విముచ్యత ఇతి॥

తా॥ ఈ లలితా మహాదేవి అనేకసంఖ్యగల అకారాదివర్ణములు స్వరూపముగలది. పరమేశ్వరి ఏకాక్షరరూప. అనేకాక్షరరూప అని వరాహపురాణమునందు చెప్పబడెను. లేక సకలభూతస్వరూపురాలు, కూటస్థస్వరూపురాలు అనియర్థము. క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షరఉచ్యతే అని గీతావచనము. సత్ అనునది అక్షరమనియు, అసత్ అనునది క్షరమనియు, మహాభారతమునందు చెప్పబడినది. విష్ణువునకు మూడు రూపములు. మొదటిది సృష్టిచేయురూపము. రెండవది అండరూపము. మూడవది సమస్తభూతరూపము. ఇట్లు తెలిసికొనినవారు ముక్తులు.

ల॥ స॥ 824 బహురూపా॥

భా॥ వ్యా॥ బహూని రూపాణి యస్యాః సా।

I దేవీపురాణము— అరూపాపరభావత్వాద్బహురూపా క్రియాత్మికేతి॥ [నేకేతి॥

II గౌడపాదసూత్రము— భండాసురహననార్థమేకైవా

III దేవీపురాణఏవ ప్రఘుష్టకాంతరే—బహూని యస్యారూపాణి స్థిరాణిచ చరాణిచ। దేవమానుషతిర్యంచ బహురూపా తతస్స్మృతేతి।

IV సూ॥ సంహిత॥ ఏకధాచ ద్విధాచైవ తథా షోడశధా స్థితా। ద్వాత్రింశద్భేదభిన్నా యా తాం వందే పరాత్పరామితి॥ ద్విధా స్వరవ్యంజనరూపావా। అకారాది స్వరభేదాత్ షోడశధా। కకారాది భేదేన ద్వాత్రింశద్విధా ఇత్యాది॥

తా॥ I రూపములేనిది బ్రహ్మము. బహురూపములైనది జగత్తు.

II భండాసురుని సంహారముకొరకు ఒకేశక్తి అనేక రూపములుబొందెను.

III స్థిరములు, చరములు, దేవతలు, మనుష్యులు, తిర్యగ్జంతువులు ఇవియన్నియు చిచ్ఛక్తిరూపములే గనుక బహురూపయని చెప్పబడినది.

IV ఒకటిఅనగ చిచ్ఛక్తి. రెండనగ అచ్చులు, హల్లులు. పదునారనగ అచ్చులు. ముప్పదిరెండనగ హల్లులు. ఇటువంటి పరాత్పరురాలగు పరమేశ్వరిని నమస్కరించుచున్నాను.

ల॥ న॥ 838 ముకుందా ॥

భా॥ వ్యా॥ ముక్తిం దదాతీతి ముకుందా। విష్ణురూపత్వాద్వా। తదుక్తం॥ తంత్రరాజే గోపాలమంత్రభేదారంభే-కదాచిదాద్యా లలితా పుంరూపా కృష్ణవిగ్రహా। సంవేశనాదనారంభా ఽకరోద్వశగం జగత్। తతస్సగోపీసంజ్ఞాభిరావృతో భూత్స్వశక్తిభిః। తదా తేన వినోదాయ స్వం షోఢాకల్పయద్వపు రిత్యాది॥

తా॥ ముక్తినిచ్చునది గనుక ముకుంద, లేక విష్ణురూపిణి. ఒకానొకప్పుడు లలితాత్రిపురసుందరి పురుషరూపముగ కృష్ణుడై వేణుగానముచేత జగత్తును పరవశముగజేసెను. అనంతర

ము గోపికలనెసి తనశక్తులచేత నావరింపబడి వినోదముకొరకు తనదేహము నానావిధములుగా గల్పించెను.

ల॥ స॥ 893 విష్ణురూపిణీ॥

భా॥ వ్యా॥ విష్ణురేవరూపమస్యాః। తదుక్తం॥

I లలితోపాఖ్యానము— మత్తైవం పౌరుషం రూపం గోపికాజనమోహనమితి దేవీవచనాత్ ॥

II వీరభద్రం ప్రతి విష్ణువచనం— ఆద్యాశక్తిర్మహేశస్య చతుర్ధా భిన్నవిగ్రహా। భోగే భవానీరూపా సా దుర్గారూపా చ సంగరే। కోపేచ కాళికారూపా పుంరూపాచ మదాత్మికేతి॥

III కూర్మపు॥ హిమవత్కృతదేవీస్తవము— సహస్రమూర్ధానమనంతశక్తిం సహస్రబాహుం పురుషం పురాణం। శయానమబ్ధౌ లలితే తవైవ నారాయణాఖ్యం ప్రణతోస్మిరూపమితి॥

IV సనత్కుమారసంహిత—ప్రభాకరాఖ్యస్య రాజ్ఞో విష్ణుభక్తిం తన్మహిష్యాః పద్మిన్యాఖ్యాయాశ్చ పార్వతీభక్తిం వర్ణయిత్వోక్తం। ఏవం దేవ్యాత్మనా స్వేనరూపేణచ జనార్దనః। దంపత్యోరేకకార్యత్వాదేకఏవ ద్విధార్చితఇతి ॥

V బృహత్పరాశరస్మృతి—దుర్గాం కాత్యాయనీం చైవ యజన్వాద్దేవతామపి। చేతసా సుప్రసన్నేన విష్ణులోకమవాప్నుయాత్ ॥

VI పద్మపురాణము—చండికాం స్నపయేద్యస్తు ఇక్షువేణ రసేనచ। సాపత్నేన సయానేన విష్ణునాసహ మోదతఇతి ॥

VII ఆదిత్యశివపురాణములు— యాతస్య పార్శ్వగా బాలా సా పార్వత్యంశజో హరిరితి ॥ [అని పరమేశ్వరి చెప్పెను.

తా॥ I గోపికలను మోహింపచేసిన పురుషరూపము తానే

II ఈశ్వరునియొక్క ఆదిశక్తి నాలుగువిధములయ్యెను. భోగకాలమునందు పార్వతిగాను, యుద్ధకాలమునందు దుర్గగాను, కోపకాలమునందు కాళిగాను, తనస్వరూపము నిపురుషుడుగాను నుండెనని విష్ణువు వీరభద్రునితో చెప్పెను.

III సహస్రశిరస్సులు, సహస్రబాహువులు, అపరిమితశక్తులుగలిగి సముద్రమునందు శయనించియున్న నారాయణుడను పేరుగల నీస్వరూపమును నమస్కరించుచున్నానని హిమవంతుడు పార్వతిని స్తుతించెను.

IV సత్రిభాకరమహారాజుయొక్క విష్ణుభక్తిని, ఆయన భార్య పద్మినియొక్క పార్వతీభక్తిని వర్ణించి పార్వతీరూపము గాను, స్వకీయరూపముచేతి విష్ణువుగాను దంపతులను ఏకకార్యమగుటవలన విష్ణువు రెండువిధములుగ బూజింపబడెనని చెప్పబడినది.

V దుర్గను, కాత్యాయనిని, సరస్వతిని వీరిలో నెవరినిగానినిర్మలచిత్తముతో నారాధించినవారు విష్ణులోకమును పొందుదురు.

VI చెరుకురసముతో చండికకు అభిషేకముఁ జేయువారు గరుడవాహనారూఢులై విష్ణువుతో కలిసి సంతోషించెదరు.

VII శివునియొక్క పార్శ్వమునుపొందిన బాలిక పార్వత్యంశసంభూతయగు విష్ణుమూర్తియే.

త్రిపురోపనిషత్తు— మదంతికామాని సమంగళాచ సుభగా చ సా సుందరీ సిద్ధిమత్తా। లజ్జామతిస్తుష్టిరిష్టా చ పుష్టా లక్ష్మీరుమా లలితా లాలపంతి ॥ 6 ॥

భా॥ వ్యా॥ క్షేత్రేషు వివిధేషు నామభేదేన యా వివిధరూపే పురాణేషు తంత్రేషు చోపలభ్యంతే। తాని సర్వాణ్యస్యా

ఏవేత్యుపదేష్టుం షష్ఠీవృత్తమాహ। మదంతికేతి। పద్మపురాణే దేవీతీర్థపరిగణనావసరే కతిపయాని రూపాణ్యుక్తాని। ప్రయాగే లలితాదేవీ గయాయాం మంగళగౌరికా। లంకాయాం శాంకరీదేవీ త్రికూటే భద్రసుందరీ। కరవీరే మహాలక్ష్మీ రుమాదేవీ వినాయకే। దేవదారువనే పుష్టి ర్మేధా కాశ్మీరమండలే। తుష్టిర్వజ్రేశ్వరీ తథేత్యాదీని। అన్యాన్యపిరూపాణి తత్ర తత్రాప్యూహ్యాని। మదంతికేత్యాది చతుర్దశ। వారాణస్యాంవిశాలాక్షీత్యాదీనాముపలక్షణం। యద్దేవీ తద్దేవీరూపం తత్త్వేనలాల్యమానాది నైవేత్యర్థః॥ లాలయంతిపదం లాల్యమానాపదం ప్రాతిపదికాదుచ్చరంతివిభక్తిః। ప్రాతిపదికార్థవిశేషక ఇత్యాసేంతి శాబరభాష్యే ప్రయోగదర్శనాత్। అథవా, పంచదశాక్షరాణాం పంచదశైవా దేవతాః। క్షేత్రభేదేన దేవతానామభేదాః॥ 6 ॥

తా॥ పురాణ, తంత్రములలో ననేకక్షేత్రములయందునామభేదము చేత ననేకరూపములుగా చెప్పబడినది. అవియన్నియు పరదేవతాస్వరూపమేయని 6వ బుర్కను చెప్పుచున్నారు.

ప్రయాగయందు లలిత, గయయందు మంగళగౌరి, లంకయందు శాంకరి, త్రికూటమందు భద్రసుందరి, కరవీరమందు మహాలక్ష్మి, వినాయకక్షేత్రమందు ఉమ, దేవదారువనమందు పుష్టి, కాశ్మీరమునందు మేధ, వజ్రమునందు తుష్టి యనుపేరులతో పరదేవతయే యుండెనని పద్మపురాణమునందు చెప్పబడినది. అన్యమయిన రూపములు అక్కడక్కడ చెప్పబడినవి. మదంతిక మొదలగునవి పదునాలుగు. కాశియందు విశాలాక్షి మొదలగురూపములు గలవు.

ఏడవ ప్రకరణము

తంత్రి వైదికమార్గకథనము.

వర్ణనము—

శ్రీదేవి నర్చించుటకు తంత్ర వైదికములను మార్గములు రెండు కలవు. వేదబాహ్యులకు తంత్రమార్గము మాత్రమే, కాని వేదవేత్తలకు తంత్ర వైదికమార్గములు రెండును చెప్పబడి నవి. ఈగ్రంథమునందు చెప్పబడినవిద్యలు శ్రుతిసమ్మతమయి నవి. శ్రుతిసమ్మతమయిన విద్యలకు తంత్రమార్గము నిషిద్ధము కాదని దత్తాత్రేయసంహిత మొదలగువానివలన స్పష్టముగాతో చును. " ఇట్లుండగా నివి వైదికములు కావనియు, తాంత్రిక ములనియు, సౌందర్యలహరీవ్యాఖ్యానకర్త మొదలగువారు చె ప్పిరి. కాని ప్రమాణము లేదనియు, శ్రుతిసమ్మతమయినవని ప్రమాణములు చూపించుచు సేతుబంధము ప్రథమపటలము 22శ్లోకభాష్యమునందు వైదికములుకావని చెప్పినవారి యభిప్రా యము ఖండించి వైదికములేయని చెప్పిరి. "

త్రిశతి 223 సకలాగమసంస్తుతా॥

శ॥ వ్యా॥ ఆసమంతాత్ గమయంతీతి ఆగమాః। సకల పదార్థగోచరసవికల్పకప్రమాజనకవేదాఇత్యర్థః। సకలైరన్యా నానతిరేకేణేతిహాసపురాణసహిత యావదంగోపాంగ రహస్యాది యోగిత్వేన సకలశబ్దార్థః। తైః సంస్తుతాః॥

తా॥ లలితాదేవి సకలపదార్థములను గోచరింపజేయుజ్ఞాన మును గలిగించు ఇతిహాసపురాణాది యావదంగోపాంగసహిత ములగు వేదములచేత లెస్సగా స్తోత్రము చేయబడునది.

శ్రీమద్భాగవతము- ఏకాదశస్కంధము॥ కరభాజనోపదేశే। ద్వాపరపూజావిధానే। కలిపూజాయాం చ వచనాని యథా—యజంతి వేదతంత్రాభ్యాం పరం జిజ్ఞాసవో నృప। నానాతంత్రవిధానేన కలావపి యథాశృణ్వితి। కలౌ తంత్రమార్గస్య ప్రాధాన్యం దర్శయతి॥ అని శ్రీధరవ్యాఖ్య॥

ఏవం ఉద్ధవోపదేశే। వైదికైః తాంత్రికాద్యైశ్చ ఇతి మే ద్వివిధో మఖః। ఉభాభ్యాం వేదతంత్రాభ్యాం మహ్యంతూభయసిద్ధయ ఇతి। వైదికతాంత్రికభేదేన ద్విప్రకారపూజా శ్రీభగవతోపదిష్టా। సర్వత్రైవముపలభ్యతే—

తా॥ వేదము చేతను, తంత్రము చేతను, బ్రహ్మజ్ఞానేచ్ఛగలవారు నానామంత్రవిధుల చేతను, కలియుగమునందు దేవతారాధన చేసెదరని కరభాజనుడు యదుమహారాజునకిట్లు కలియుగమునందు తంత్రమార్గప్రాధాన్యమును చెప్పెను. ఈప్రకారమే ఆస్కంధమునందే శ్రీకృష్ణుడు తనపూజ వైదిక తాంత్రిక భేదముచే ద్వివిధముగనున్నదని ఉద్ధవునకి ఉపదేశించెను.

శ్రీమద్భాగవతము—బ్రహ్మస్తుతి॥ రూపం తే ఋత్విక్పురుషప్రభేజ్యం శ్రేయోర్థిభిర్వైదికతాంత్రికేణేతి॥

తా॥ ఓకృష్ణా, నీస్వరూపము శ్రేయస్సుగోరెడివారిచేత వైదిక తాంత్రికమార్గములతో ఆరాధింపతగినది.

బ్రహ్మోత్తరఖండము—ప్రదోషమాహాత్మ్యము॥ ప్రదోషపూజా తాంత్రికసరణ్యా బ్రాహ్మణరాజపుత్రయోరుపదిష్టా॥

తా॥ ప్రదోషకాలపూజ బ్రాహ్మణక్షత్రియులకు తాంత్రికక్రమము చేత నుపదేశింపబడినది.

శ్రీమహాభారతము- అర్జునస్తుతి॥ ఆమ్నాయాగమవేద్యాయ శుద్ధబుద్ధాయ తే నమః ఇతి॥

తా॥ ఆమ్నాయముల చేతను, ఆగమముల చేతను తెలియఁబడు శుద్ధజ్ఞానస్వరూపుఁడవయిన నీకొఱకు నమస్కారమని అర్జునుఁడు కృష్ణుని స్తుతిచేసెను.

శ్రీమదధ్యాత్మరామాయణము- లక్ష్మణప్రశ్న॥ బ్రాహ్మణక్షత్రాది వర్ణానామాశ్రమాణాంచ మోక్షదం। స్త్రీశూద్రాణాంచ రాజేంద్ర సులభం ముక్తిసాధనం। తవభక్తాయ మే భ్రాత్రే బ్రూహి లోకోపకారకమితి। తదుక్తం శ్రీరామఃఉవాచేత్యారభ్య। దశావరణపూజాం వై హ్యాగమోక్తాం ప్రకారయేత్। హోమం కుర్యాత్ప్రయత్నేన విధినా తంత్రకోవిదః। అగస్త్యోక్తేన మార్గేణ కుండేనాగమవిత్తమ ఇతి॥ ఏవం బ్రాహ్మణాదీనాం వైదికానాం బ్రహ్మచర్యాద్యాశ్రమిణాంచ మోక్షోపాయప్రశ్నే ఆగమోక్తపూజా కర్తవ్యేతి॥

తా॥ బ్రాహ్మణాదివర్ణములకును, బ్రహ్మచర్యాద్యాశ్రమములకును, స్త్రీశూద్రులకును, సులభమయిన ముక్తిసాధనమును భక్తుఁడైన నాకు ఉపదేశింపుమని లక్ష్మణుఁడు కోరఁగా తంత్రముచేత, దశావరణపూజను, హోమమును జేసి అగస్త్యమహర్షిచే చెప్పఁబడిన మార్గముచేత తత్పూజను చేయవలయునని తంత్రప్రాధాన్యమును శ్రీరామమూర్తి తమ్మునకు చెప్పెను.

సూతసంహిత॥ పూజాశక్తేః పరాయాస్తు ద్వివిధాపరికీర్తితా। బాహ్యాభ్యంతరభేదేన బాహ్యాచ ద్వివిధామతా। వైదికీ తాంత్రికీచేతి ద్విజేంద్రాః తాంత్రికీతు సా। తాంత్రికస్యైవ

వాన్యస్య వైదికీ వైదికస్యహి। ఇత్థం సమస్తదేవానాం పూజా విప్రావ్యవస్థితా॥ ఇతి॥

తా॥ పరాశక్తియొక్క పూజ అంతర్యాగ, బహిర్యాగక్రియలచేత రెండువిధములనియు, బాహ్యపూజ వైదికతాంత్రికభేదముచేత రెండువిధములనియు, తాంత్రికపూజ ఆగమవేత్తలకును, వైదికపూజ వైదికులకును ఇట్టివ్యవస్థతో పూజ సర్వదేవతలకుండెననియు సూతుడు మహర్షులతో చెప్పెను.

ద॥ సం॥ 26 అ॥ ఉపాసనాచ ద్వివిధా వేదబాహ్యాచ వైదికీ 101॥ వేదాంతగతవిద్యానా ముపాస్తిర్వైదికీ స్మృతా। ఉపాస్తిః వైదికీవర్ణ్యవిప్రాణా మేవ కధ్యతే॥ 102॥ ఉపాస్తిర్వేదబాహ్యాతు శూద్రాదీనాముదాహృతా। శ్రుతితంత్రవిమిశ్రాశ్చ విద్యా యూప్పముదాహృతాః॥ 103॥ ఏతాసామపి విద్యానాముపాస్తిర్వైదికీపరా। శుద్ధతంత్రోదీరితానాం విద్యానాం తుము వల్లభే॥104॥ శ్రుతిబాహ్యేన మార్గేణ శూద్రాదీనా ముపాసనా। వేదబాహ్యోపాసకానామైహికం విద్యతే సుఖం॥ 105॥ నాముష్మికీతి సంప్రోక్తా జన్మకోటిశతేష్వపి। శ్రౌతమార్గేణ విద్యానాముపాస్తినిరతాత్మనాం॥ 106॥ బ్రహ్మతాదాత్మ్యతా ముక్తిర్భవేదేకేన జన్మనా। ఏతన్మయోక్తం నచ్ఛాస్త్రం సర్వవేదాంతభూషణం॥107॥ మహాసారస్వతంతంత్రం తద్వద్వేదాంతభూషణం। సంహితా సనకస్యాపి సనందనమునేరపి॥ 108॥ సనత్కుమారస్య మునేస్సనాతనమునేస్తథా। సంహితాః స్సర్వపుణ్యార్థసిద్ధిదా శ్రుతిసమ్మతాః॥109॥ సంహితా భగవద్దత్తాత్రేయస్యోదితం మహత్తరా। సమస్తపుణ్యఫలదా ప్రఖ్యాతా సా మతిశ్శివే॥ 110॥ మునిశ్రేష్ఠేశ్శ్రాన్తేః కలం సర్వం కృతవాన్మదనుగ్ర

హాత్ । సంహితాం పరమాం పుణ్యాం మానసోల్లాసగర్భితాం ।
నానయా సదృశీ పుణ్యా విద్యతే సంహితా భువి । ఉద్ధారమా-
త్రం విద్యానామతి యద్యదుదీరితం ॥ 113 ॥ విద్యాజాలం తదఖి-
లం శ్రౌతమేవ నసంశయః । నవేదబాహ్యావిద్యానా ముద్ధార
శ్చాత్ర దృశ్యతే । తస్మాద్వేదేషు వేదాంతపురాణేష్వాగమేష్వపి
సారభూతమిదం శాస్త్రముక్తం వేదాంతభూషణం ॥ అథ దాశ-
రథీయాచ సంహితా హనుమత్కృతా । బ్రిహ్మవిద్యాభిధా-
ఖ్యం తంత్రం పాశుపతం మహత్ ॥ 115 ॥ దధీచిసంహితా పుణ్యా
వామదేవస్య సంహితా । వాసిష్ఠసంహితా వేదవ్యాసప్రోక్తస్య
సంహితా ॥ వైనతేయకృతం శాస్త్రమేతత్సర్వం తు వైదికం ।
శాస్త్రం నారాయణీయాఖ్యం నారదీయం తథైవచ ॥ తంత్రం
చైదంబరమపి నందికేశ్వరకల్పితం । రహస్యభూతం తదపి
విశుద్ధం వైదికం మహత్ ॥ 118 ॥ జ్ఞానార్ణవం మహాశాస్త్రం
లలితా సంహితాభిధం । మహాత్రైపుర సిద్ధాంతం లలితా
జ్ఞానమవ్యయ ॥ 119 ॥ లలితాసంహితాఖ్యం చ తంత్రం దామే-
శ్వరాభిధం । లలితాపరిశిష్టంచ కల్పసూత్రమతఃపరం ॥ 120 ॥
ఏతాని శుద్ధతంత్రాణి వైదికాని నసంశయః । రుద్రయామళ
ముఖ్యాని మత్కృతాన్యపి కానిచిత్ । వామవైదికమిశ్రాణి
తంత్రాణి కులసుందరి । మత్స్యసూక్తాది తంత్రాణి వామాన్యే-
వ నసంశయః ॥ 122 ॥ మిశ్రకం శుద్ధవామంచ తంత్రం త్యాజ్యం
బుధోత్తమైః । ఛిన్నమస్తాది విద్యానాం వామమార్గేణసంశ్రితే
యత్రోపాస్తిర్నిగదితా తత్తంత్రం వామముచ్యతే । తదేవ
శాక్తం సుమహాతంత్రం వేదైర్నిషిధ్యతే ॥ తత్తంత్రం వేదబా-
హ్యంస్యాత్తచ్ఛస్త్రం సూక్తదస్సకం । గణేశోచ్ఛిష్టవిద్యానాం

యత్ర మాహాత్మ్యముచ్యతే ॥125॥ గాణాపత్యం మహాతంత్రం వేదబాహ్యం తదుచ్యతే। భైరవాది మహావిద్యోపాస్తిశ్శ్రుతి బహిష్కృతా॥ తత్కాపాలిక ఇత్యుక్తం వేదబాహ్యం మమ ప్రియే। ఇత్యాది॥

తా॥ ఉపాసన వేదబాహ్యమని, వైదికమనియు రెండువిధములు. ఉపనిషత్తులలో చెప్పబడిన మంత్రోపాసన వైదికము. ఆయుపాసన బ్రాహ్మణులకు చెప్పబడినది. వేదబాహ్యోపాసన శూద్రులు మొదలగువారికి చెప్పబడినది. శ్రుతితంత్రములు రెంటియందు చెప్పబడిన విద్యోపాసన వైదికము. కేవల తంత్రములయందు చెప్పబడినవిద్యోపాసన వేదబాహ్యులకు చెప్ప బడినది. వేదబాహ్యోపాసకులకు ఇహలోకఫలమేగాని వారు కోటిజన్మములకైనను పరలోకఫలము లేదు. శ్రుతిమార్గము చేతనుపాసనచేయువారికి బ్రహ్మజ్ఞానము చేత నొకజన్మమందే ముక్తి కలుగును.

మహాసారస్వతతంత్రము వేదాంతభూషణము. సనక, సనందన, సనత్కుమార, సనాతనసంహితలును, ఇవి సమస్తపుణ్యా గసిద్ధులనిచ్చునవి, శ్రుతిసమ్మతమయినవి.

మహత్తరమయిన ఈదత్తాత్రేయసంహిత । నామముచేత గూడ ప్రసిద్ధమయి సమస్తపుణ్యఫలము నిచ్చునదియును, నా వలన సమస్తవిద్యలను చదివి నాఅనుగ్రహమువలన దత్తాత్రే యునిచేత చేయబడినదియు, ఉత్కృష్టమయిన పుణ్యమునిచ్చు నదియు, మనస్సుకు ఆనందమునిచ్చునదియు నగు ఈదత్తాత్రేయ సంహితతో సమానమయిన పుణ్యసంహిత భూలోకమునందు లేదని పరమేశ్వరుడు పార్వతికి చెప్పి మరలనిట్లనియె, ఈదత్తా

త్రేయసంహితయందు చెప్పబడిన విద్యోద్ధారమంతయు వేదసమ్మతమే। సంశయములేదు. వేదబాహ్యములయిన విద్యలు యీ దత్తాత్రేయసంహితయందు చెప్పబడలేదు. కనుక నిది వేద, వేదాంతపురాణాగమములందును సారభూతమయి వేదాంతేమసకలంకారముగనున్నది. ఇవియే కాక ఆంజనేయులచేత చెప్పబడిన దాశరథిసంహిత, బ్రహ్మవిద్యావిలాసయను పాశుపతసంహిత, దధీచిసంహిత, పుణ్యమయిన వామదేవసంహిత, వసిష్ఠసంహిత, శుకసంహిత, జైనతేయసంహిత, ఇవి యన్నియు వైదికములు. నారాయణసంహిత, నారదతంత్రము, చిదంబరతంత్రము, నందికేశ్వరతంత్రము నను నివియు రహస్యమును, శుద్ధమునయి వేదసమ్మతమయినవి.

లలితాసంహితయను జ్ఞానార్ణవము, త్రిపురాసిద్ధాంతము, వామకేశ్వరతంత్రమును లలితాసంహిత, లలితావరిశిష్టము, కల్పసూత్రములు (పరశురామసూత్రములు) ఇవి యన్నియు శుద్ధములు వైదికములు. సంశయములేదు. నాచేత చెప్పబడిన రుద్రయామళము మొదలగు కొన్నితంత్రములు వామవైదికములతోకలిసి మిశ్రమముగానున్నవి. వామమనగ వేదబాహ్యము. మత్స్యసూక్తము మొదలగు తంత్రములు కేవలవామములు. సంశయములేదు. మిశ్రమము, కేవలవామమునయునట్టి తంత్రములు వైదికులచేత విడిచిపెట్టతగియున్నవి. ఛిన్నమస్త మొదలగు దేవతోపాస్తిని చెప్పు తంత్రములు కేవలవామములు. ఆతంత్రములే శాక్తమనునవి. అవి వేదబాహ్యములు. కనుక వైదికులచేత విడువతగినవి. రశ్మిసూక్తములయందు చెప్పిన విద్యలుమాత్రము శుద్ధమయినవి. ఉచ్ఛిష్టగణపతిమాహాత్మ్య

క్షునువర్ణించుతంత్రములు వేదబాహ్యము. భైరవాదిమహాతంత్రోపాసన వేదబాహ్యము. అదే కాపాలికమని చెప్పబడుచున్నది.

ద॥ సం॥ 12-26 అధ్యాయములు ఏవ ప్రకరణమునకు సంబద్ధము. 12 అధ్యాయము 5వ ప్రకరణమునందును, 26 అధ్యాయము 15 ప్రకరణమునందును వ్రాయబడినవి.

దేవీభాగవతము- 3 స్కంధము 25 అధ్యాయము॥

సుబాహురపి కాశ్యాంతు దుర్గాయాః ప్రతిమాం శుభాం। కారయిత్వాచ ప్రాసాదం స్థాపయామాస భక్తితః ॥41॥ తత్ర తస్యాజనాస్సర్వే ప్రేమభక్తిపరాయణాః। పూజాం చక్రుర్విధానేన యథా విశ్వేశ్వరస్యహ ॥42॥ విఖ్యాతా సాబభూవాథ దుర్గాదేవీ ధరాతలే। దేశేదేశే మహారాజ తస్యా భక్తిస్త్వవర్ధత ॥43॥ సర్వత్ర భారతేలోకే సర్వవర్ణేషు సర్వథా। భవానీయాం భవానీతు సర్వేషామభవత్తదా ॥44॥ శక్తిభక్తిరతాః సర్వే మానవాశ్చాభవన్నృప। ఆగమోక్తరథస్తోత్రైర్జపధ్యానపరాయణాః ॥ 45 ॥

తా॥ సుబాహుమహారాజు కాశియందు దుర్గాలయముకట్టించి దుర్గాదేవియొక్క ప్రతిమనుంచి భక్తితో తానును కాశియందుగలయితరులును విధిచేత విశ్వేశ్వరునివలెనే పూజించిరి అనంతరము భూతలమున దుర్గాదేవి ప్రసిద్ధిగాంచెను. ప్రతిదేశమందును ఆమెయందు భక్తి వృద్ధిబొందెను. ఆకాలమున భరతఖండములోని జనులందరు ఆగమోక్తములగు జపధ్యానస్తోత్రపూజలచే దుర్గామహాదేవిని భక్తితో పూజించి దుర్గాప్రసాదమును పొందియుండిరి.

ఎనిమిదవ ప్రకరణము

కలియుగోపాసనకథనము.

అ॥ కలియుగమునందు జనించిన మనుజులకు జన్మమాత్రముచేతకలుగు నింద్యములగు పాపములు పరాశక్తియొక్క ధ్యానాదులవలన నశించునని చెప్పబడుచున్నది.

కలిదోషహరా॥ త్రిశతి 15 నామము॥

శం॥ వ్యా॥ కలేః నింద్యాః జాయమానానాం పురుషాణాం జన్మమాత్రేణ యే దోషాః పాపాని ఆయాంతి, తాన్ దృష్టా శ్రుతా, కీర్తితా, సంస్తుతా, పూజితా, ధ్యాతాసతీ హరతీతి తథా- కలేః అన్యోన్యవాదినాం కలహాత్ తత్తన్మతాభినివేశవశాజ్జాయమానా యే దోషాః పరబ్రహ్మవిషయే అస్తిత్వదేహాదివ్యతిరిక్తత్వ భిన్నత్వాభిన్నత్వగుణిత్వాది సాధకయుక్త్యాభాస తదనుగుణవాక్యార్థాన శ్రుతితాత్పర్యవిఘటనాన్యథాకరణదురాగ్రహజన్య కామక్రోధపరుష పరవశక్రియమాణ నిందాపహావాదిరూపా- బహువిధాః దోషాః। తాన్సద్వైతబ్రహ్మజ్ఞానసాధనముక్తిరూపేణ హరతీతి—

తా॥ కలియుగమునందు జనించినపురుషులకు జన్మమాత్రముచేతనే కలిగెడి నింద్యములగు పాపములన్నిటిని పరమేశ్వరి తనను చూచుట, వినుట, కీర్తించుట, స్తోత్రముచేయుట, పూజించుట, ధ్యానించుట మొదలగు భక్తిమార్గములచే హరింపచేసును. అట్లు కలియందు అన్యోన్యవాదులయొక్క కలహమువలన వారివారి మతాభిమానమువలనపుట్టిన దోషములును పరబ్రహ్మము (ఆత్మవస్తువు) ఉన్నదని, లేదని, దేహరూపమని

దేహముకంటె విలక్షణమని, ఈవిధముగా అనేకవిధములయిన యుక్తులచేతను సిద్ధాంతింపబడిన అభాసజ్ఞానమువలనను, వేదములకు విరుద్ధతాత్పర్యకల్పనవలనను, పానింప మొదలగువాని వలనను, పుట్టిన అనేకవిధపాపములను పోగొట్టునదియుతాత్పర్యము.

త్రి॥ సి॥ కలౌశక్తింగినా స్వానాం పరదానహి విద్యతే।

తా॥ కలియుగమునందు మనుష్యులకు శక్తికంటె నితరులు పరములనిచ్చువారు లేరు.

లిం॥ పు॥ కలౌవాశాంకనం శంభో రాగమేనైవ నాన్యథేతి॥

తా॥ కలియుగమునందు ఈశ్వరోపాసన ఆగమములచేతనే చేయవలయును. మరియొకవిధముగా చేయకూడదు.

రహస్యాస్త్రపము— కలౌయుగే మహాదేవి బ్రాహ్మణాద్యైస్సుపూజితా॥ తా॥ కలియుగమునందు పరదేవత బ్రాహ్మణాదులచేత చక్కగా పూజింపబడుచున్నది.

శ్రీమద్భాగవతము— యజంతి వేదతంత్రాభ్యాం పరం జిజ్ఞాస్వవో నృప। నానాతంత్రవిధానేన కలావపి యథా శృణు ఇతి

తా॥ కలియుగమునందు ఆత్మజ్ఞానేచ్ఛగలవారు వేద, తంత్రమార్గములచేత దేవతోపాసనచేయుచున్నారని శుకులవారు పరీక్షిన్మహారాజునకు చెప్పిరి.

॥ స॥ లేఖన కలికల్మషనాశినీ

భా॥ న్యా॥ కలియుగే కల్మషపాపక్షయస్యాపక్షేక త్వం త్రిన్నాశమనస్యసాధ్యమేనైవ కరోతి॥ తదుక్తం॥

I కూ॥ పు॥ శమాయాలం జలం వహ్నేస్తమసో భాస్కరోదయః। శాన్త్యై కలేరఘౌఘస్య దేవనామానుకీర్తనమితి॥

II బ్ర॥ పు॥ కృతస్యాఖిలపాపస్య జ్ఞానతోఽజ్ఞానతోపివా ।
ప్రాయశ్చిత్తం పరంప్రోక్తం పరాశక్తేః పదస్మృతిః ॥

తా॥ కలియుగమునందు కలుగు మహాపాపములన్నిటిని పర దేవతకంటె నితరదేవతలు నశింపచేయలేరు.

I ఉదకమువలన అగ్నియు, సూర్యునివలన చీకటియు నశించునటుల కలియందలి పాపసంఘములు నశించుటకు పర దేవతయొక్క నామకీర్తనము సమర్థము.

II జ్ఞానమువలనగాని, అజ్ఞానమువలనగాని చేయబడిన సమస్త పాపములకు పరదేవతయొక్క నామోచ్చారణమే ప్రాయశ్చిత్తము.

త్రొమ్మిదవ ప్రకరణము

పంచదశీమంత్రజపాదివివరణము.

అ॥ హాది కాదివిద్యలలో త్రిపురోపనిషత్తు, త్రిశతినామ ములు, బ్రహ్మాండపురాణము, దత్తాత్రేయసంహిత, సాంఖ్యా యనసూత్రము, వామకేశ్వరతంత్రము, ఆంతరవరివస్య మొద లగు గ్రంథములవలన కాదివిద్య ప్రధానమని కనబడును. వరి వస్యారహస్యముయొక్క వ్యాఖ్యానము పూర్ణమైన పాండిత్య ములేనివారికి గురుసంప్రదాయమువలనను, పరదేవతయొక్క కటాక్షమువలనను, దెలియదగినదై యున్నది. అధికమస్తివయ స్కుడను, అల్పప్రజ్ఞుడనైనను. అసల్పకాలసేవితయగు పరదేవ తయొక్క కటాక్షప్రేరణావశము చేత వరివస్యాయొక్క మూల మును, వ్యాఖ్యానమునందలి కొంత తాత్పర్యమును వ్రాసితిని.

జపాదికములు అర్థము తెలిసి చేయుటముఖ్యము–
రెండవఅంశము–

శ్లో॥ నార్థజ్ఞానవిహీనం శబ్దస్యోచ్చారణం ఫలతి। భస్మని వహ్నివిహీనే న ప్రక్షిప్తం హవిర్జ్వలతి ॥ 1 ॥

అర్థమజానానానాం, నానావిధశబ్దమాత్రపాఠవతాం, ఉపమేయశ్చక్రీవాన్ మలయజభారస్య వోఢేవ ॥ 2 ॥

పురుషార్థానిచ్ఛద్భిః పురుషైరర్థాః పరిజ్ఞేయాః। అర్థానాదరభాజాం నైవార్థాః ప్రత్యుతానర్థాః ॥ 3 ॥

తా॥ అగ్నిలేనిభస్మమందుంచబడిన హవిస్సు హుతముకానట్లు అర్థము తెలియక శబ్దమునుచ్చరించుటచేత ఫలములేదు. అర్థము తెలిసికొనక అనేకశబ్దములను పఠించువారికి చందనపు కర్రలబరువును మోయుచు దానిపరిమళమును గ్రహించనిగాడిదకువలెనే ఫలములేదు. పురుషార్థములు కోరెడివారు అర్థమును తెలిసికొనవలెను. అర్థమునందనాదరణకలవారికి పురుషార్థములునులేవు. అనర్థములుగూడకలుగును. మొదటిఅంశము.

కామో యోనిః కమలేత్యేవం సంకేతితైః శబ్దైః వ్యవహరతి సప్రకాశం యాం విద్యాం వేదపురుషోపి ॥ 4 ॥

శ్రుతి॥ కామో యోనిః కమలా వజ్రపాణిర్గుహాహసా మాతరిశ్వాభ్రమింద్రః పునర్గుహా సకలా మాయయా చ పురూచ్యేషా విశ్వమాతాదివిద్యా ।

తా॥ వేదపురుషుడు కాదివిద్యను కామః, మొదలగు సంకేతశబ్దములచేతనే చెప్పెను. కాని స్పష్టముగా చెప్పలేదు. 4। కామః కకారము। యోనిః ఏకారము। కమలా ఈకారము।

వజ్రపాణిః లకారము। గుహా హ్రీంకారము। హసా- హవి।
మాతరిశ్వా కకారము। అభ్రం హకారము। ఇంద్రః లకార
ము। పునర్గుహా హ్రీంకారము। సకలావకల। మాయా హ్రీం
కారము। జగన్మాతయగు ఈ ఆదివిద్య విశేషముగా పూజింప
తగినది. కనుకనే అతిరహస్యమని సమర్థింపబడినది.

హృల్లేఖాయాః స్వరూపంతు వ్యోమాగ్ని ర్వామలోచనా।
బింద్వర్ధచంద్రరోధిన్యో నాదనాదాంతశక్తయః ॥12॥ వ్యాపికా
సమనోన్మన్య ఇతి ద్వాదశవంహతిః। బింద్వాదీనాం నవానాం
తు సమష్టిర్నాదఉచ్యతే ॥ 13 ॥

తా॥ హ్రీంకారము హ్, ర్, ఈ, బిందువు అర్ధచంద్రుడు
రోధిని, నాదము, నాదాంతము, శక్తి, వ్యాపిక, సమన, ఉన్మని
యను పండ్రెండుస్వరూపములుగలిగియున్నది. బిందువు మొద
లుకొని ఉన్మన్యంతమువరకుగల తొమ్మిదింటికి నాదమని పేరు.
ఈతొమ్మిది సూక్ష్మ, సూక్ష్మతర, సూక్ష్మతమ, కాలములచే
నుచ్చరింపబడు ధ్వనివిశేషములని, లేక అక్షరవిశేషములని
చెప్పబడుచున్నవి.

ప్రథమేऽష్టాదశవర్ణా ద్వావింశతిరక్షరాణి మధ్యే స్యుః।
ప్రథమేన తుల్యమంత్యా సంఘాతేనాష్టపంచాశత్ ॥ 14 ॥

తా॥ అచ్చుతోకూడిన హల్లు రెండువర్ణములును, అచ్చు
ఒకవర్ణమును, గనుక మొదటికూటమునందు "క" వర్ణముకు 3
"ల" వర్ణమునకు 2 "ఏ" వర్ణముకు 1 "ఈ" వర్ణముకు 1 హ్రీం
కారమునకు 12ను కలిసి మొత్తము పదునెనిమిది. రెండవకూ
టమునందు "హ,స,క,హ,ల వర్ణములకు ఒక్కొక్కదానికి రెం
డుచొ॥ పది. హ్రీంకారమునకు 12 మొత్తము 22। మూడవ

స్ఫాటమునందు "స,క,ల" అను వర్ణములను 6 । హ్రీంకారమున
కు 12 మొత్తము 18.

వర్ణములనుచ్చరించవలసిన కాలము॥

మాత్రాద్వితయోచ్చార్యా కామకలాచ త్రికోణాచ। బిం
దురహిత హృల్లేఖా మాత్రాకాల త్రయోచ్చార్యాః॥ ౧౫॥
అన్యేషాంవర్ణానాం మాత్రా కాలోర్ధమాత్రయాసహితః। బిం
దోరర్ధం మాత్రా పరేపరేచాపి పూర్వపూర్వార్ధా॥ ౧౬॥
సంహాత్యైకలవో నోమాత్రాకాలస్య నాదస్య॥

తా॥ లఘుఅక్షరమునకు ఒకమాత్రకాలమును, గుర్వక్షర
ములకు రెండుమాత్రలకాలమును, కేవలహల్లులకు అర్ధమా
త్రకాలమును కనుక "ఏ, ఈ" లకు రెండేసిమాత్రల కాలము—
బిందువులేని "హ్రీ" కారమునకు మూడుమాత్రలకాలము.
("హ్రీ"లోని "హ్, ర్" అనువానికి ఒకమాత్రకాలము। ఈకా
రమునకు రెండుమాత్రల కాలము") అకారముతో కలిసినతక్కిన
పదియక్షరములకు ఒక్కొకదానికి ఒకటిన్నరమాత్రలకాలము
బిందువు వ్యంజనమగుటచేత మాత్రలో అర్ధకాలము। అనం
తరము క్రమముగా అర్ధచంద్రుడు, రోధిని, మొదలగునవి
వెనుకనున్న వానికాలములో సగముసగముకలవి అనగా బిందువు
యొక్క కాలములో సగము అర్ధచంద్రునికి, అర్ధచంద్రుని
కాలములో సగము రోధినికి। ఈక్రమముగానే కాలముకలదు।
రెండువందలయేబదియారు (256) లవములు ఒకమాత్రకాల
ము। లవమనగా తామరాకును సన్నసూదిచేత గుచ్చుటకు
పట్టినకాలము। కనుక అర్ధమాత్రముగల బిందువుకు 128
లవములు। అర్ధచంద్రునికి 64, రోధినికి 32, నాదముకు 16,

నాదాంతమునకు 8, శక్తికి 4, వ్యాపికకు 2 లవములు। సమనకు
ఒకలవము। ఉన్మనికి కాలను లేదు॥

ఏకాదశవాక్కూటే సార్ధా ఏకాదశోదితా మధ్యే॥ 17॥
సార్ధా అష్టాశక్త్యావేకైకలవ్యూనితా మాత్రాః। సంహత్యైక
త్రింశన్మాత్రా మంత్రే లవత్రియన్యూనాః॥ 18॥

తా॥ మొదటిది వాగ్భవకూటము। రెండవది కామరాజకూటము। మూడవది శక్తికూటము। మొదటికూటములోని "క" వర్ణమునకు 1½ లవర్ణమునకు 1½ "ఏ, ఈ" లకు ఒక్కొకదానికి రెండున్నర॥ 4 హ్రీంకి 3. బిందువు మొదలుకొని ఉన్మన్యంతమువరకు ఒకలవము తక్కువ ఒకమాత్ర। మొత్తము ఒకలవముతక్కువ పదునొకండుమాత్రలు। రెండవకూటమునందు హ్రీంకారమునకు ఒకలవముతక్కువ నాలుగు। తక్కిన అయిదువర్ణములకు ఒక్కొకదానికి పకటిన్నరచొ॥ యేడున్నర। మొత్తము ఒకలవముతక్కువ 11½ మాత్రలు। మూడవకూటమునందు పైవిధముననే ఒకలవముతక్కువ యెనిమిదిన్నర। మొత్తము మూడులవములుతక్కువ ముప్పదియొకమాత్రలకాలములో మంత్రము ఒకమారుచ్చరింపవలెను॥ 18॥

అక్షరములయొక్క ఉత్పత్తిస్థానమును,
యత్నములను చెప్పుచున్నారు॥

కంఠేచ కంఠతాలుని తాలుని దంతేషు మూర్ధ్ని నాసాయాం
స్పృష్టవివారాద్యాంతరబాహ్యైర్యత్నైస్స్వదక్షరోత్పత్తిః॥ 19

తా॥ కకారములు మూడును, హ్రీంకారములలోని హకారములు మూడును, రెండవకూటములోని హకారములు రెండును, హల్లులమీదనుండిన అకారములు పదియును, కంఠస్థాన

మునంమును, ఎకారము కంఠతాలువునందును, హ్రీంకారము లలోని మూర్ధను ఈకారములును, మొదటికూటములోని ఈకారమును తాలువునందును, లకార సకారములు దంతములయందును, హ్రీంకారములలోని రేఫలు శిరస్సునందును, బింద్వాదినవకములు మూడును నాసికయందును ఉత్పన్నమగును॥

కకారములు స్పృష్టమనెడియు, ఈకారములు, ఎకారము వివృతమనెడియు, రేఫ, లకారములు ఈషత్స్పృష్టమనెడియు, హకార, సకారములు ఈషద్వివృతమనెడియు, బిందువుమొదలగు తొమ్మిది, విశేషముగా సంవృతమనెడియు, ప్రయత్నములుకలవి। ఈక్రమముగా నీవర్ణములకు లోపలప్రయత్నము॥

కకారములు– వివార, శ్వాస, అఘోష, అనెడి బాహ్యాయత్నముకలవి। సకారములు–మహాప్రాణమనెడు బాహ్యాయత్నముకలవియు, వివారమనెడు ప్రయత్నముకలవియును, అన్ని అచ్చులు ఉదాత్తమనే బాహ్యాయత్నముకలవి। రేఫ, లకారములు– సంవార, నాద, ఘోష, అల్పప్రాణమనెడు బాహ్యాయత్నముకలవి। హకారములు–సంవార, నాద, ఘోషమనెడు బాహ్యాయత్నములు। మహాప్రాణమనెడు బాహ్యాయత్నమును కలవి। బిందువుమొదలగునవి అత్యంతమునుండెడి సంవార, నాద, ఘోష, మహాప్రాణమనెడు నాలుగు బాహ్యాయత్నములు కలవి। ఈవర్ణములకు ఇవి వెలపలయత్నములు॥19॥

మంత్రవర్ణములయొక్క స్థితిని, స్థానమును,
రూపమును, ఆకారమును చెప్పుచున్నారు॥

ప్రళయాగ్నినిభం ప్రథమం మూలాధారాదనాహతంస్పృశతి
తస్మాదాజ్ఞాచక్రం ద్వితీయకూటంతు కోటిసూర్యాభం ॥ 20॥

తస్మాల్లలాటమధ్యం తార్తీయం కోటిచంద్రాభం । మాలా మణివద్వర్ణాః క్రమేణ భావ్యా ఉపర్యుపరి ॥ 21 ॥

తా॥ మొదటికూటము ప్రళయకాలమందైన అగ్నివలెనే కాంతిగలిగి మూలాధారము మొదలుకొని అనాహతము (హృదయము) వరకును, రెండవకూటము కోటిసూర్యులకాంతికలిగి అనాహతము మొదలుకొని ఆజ్ఞాచక్రము (భ్రూమధ్యము) వరకును, మూడవకూటము కోటిచంద్రులకాంతికలిగి ఆజ్ఞాచక్రము మొదలుకొని లలాటమధ్యమువరకును స్పృశించుచున్నది ॥ మాలికలోనుండు మాణిక్యములువలెనే మూడుకూటములలోనుండు వర్ణములు వరుసగా ఒకఅక్షరముమీద మఱియొకఅక్షరమున్నట్టుల భావనచేయవలయును । బింద్వాదినవకమునకుముందు చెప్పబడును. సహస్రారమందున్న సుషుమ్నయను నాడి తన స్థానమునుండి మూలాధారమువరకును, మూలాధారమునుండి సహస్రారమువరకును తిరుగుచుండును. మూలాధార సహస్రారములమధ్యను ఎనిమిది, ఆరు, మొదలగుదళములుగల ముప్పది పద్మములున్నవని సవిస్తరముగా స్వచ్ఛందసంగ్రహాది గ్రంథములయందు చెప్పబడినది।

మూలాధారమనెడు నాలుగుదళములపద్మము గుదస్థానముకంటె రెండుఅంగుళములమీదను, స్వాధిష్ఠానమనెడు ఆరుదళములపద్మము లింగమందును, మణిపూరమనే పదిదళముల పద్మము నాభియందును, అనాహతమనే పండ్రెండుదళముల పద్మము హృదయమందును, విశుద్ధమనే 16 దళములపద్మము కంఠమందును, ఆజ్ఞాచక్రమనే రెండుదళముల పద్మము భ్రూమధ్యమందును ఉండును.

రెండు రెండు గ్రంథుల చేతను మధ్యయందు వ్యాపింపబడిన చక్రములనే పేరుగలిగిన ఆఱుపద్మములున్నవని అస్యార్థ సవిస్తరముగా చెప్పబడెను॥ 21 ॥

శ్లో॥ ఆధారోత్థితనాదో ఘుణఇవ పరిభాతి వర్ణమధ్యగతః।

తా॥ మూలాధారమునుండి బయలుదేరిన నాదము ఈఅక్షరములమధ్యను (మణులమధ్యనున్న సూత్రమువలెనే) ప్రకాశించును. శబ్దసృష్టియొక్క ప్రక్రియ ఎట్లనగా— మర్రివిత్తనములో నున్న మర్రిచెట్టుయొక్క సూక్ష్మరూపముతో సమానమయి వట్టి శబ్దసృష్టియొక్క సూక్ష్మరూపశాలియగు త్రిపురసుందరియె అట్టిసూక్ష్మముగల ప్రవృత్తి, నిమిత్తక, మగు, పరా శబ్దముచేత చెప్పబడుచున్నది. తెలిసికొనునది, తరింపచేయునది, ప్రకాశింపచేయునది అను అర్థముల చేత ఆమెయే మాతృకయని చెప్పబడును.

ఘుటమునందు మృత్తువలెనే అక్షరములయందు నాదమును అనుసరించియున్నది. అట్టినాదము ప్రతిరెండక్షరములయొక్క మధ్యభాగమందును, ప్రతిఅక్షరముయొక్క లోపలిభాగమందును, (రెండుమణులయొక్క మధ్యయందున్న పరిశుద్ధదారము వలెనే) ప్రకాశించును. మిగిలిన బిందువుమొదలుకొని ఉన్మన్యంతమువరకుగల తొమ్మిదింటియొక్క స్థితిని, స్థానమును, రూపమును, ఆకారమును చెప్పుచున్నారు.

శ్లో॥ మధ్యే ఫాలం బిందుర్దీపఇవాభాతి వర్తులాకారః॥22॥ తదుపరి మతోర్ధచంద్రోస్యార్థః కాంత్యా తథాకృత్యా। అధరో ధిని తదూర్ధ్వం త్రికోణరూపాచ చంద్రికాకాంతిః ॥23॥ నాదస్తు పద్మరాగపదం పద్మోయు మధ్యవర్తి సివసితా। నాదాంతస్తటిదా

భః సవ్యస్థితబిందుయుక్తలాంగలవత్ ॥24॥ తిర్యక్బిందుద్వితయే వామోర్ధ్వచ్ఛత్రిసరాకృతిశ్శక్తిః । బిందూర్ధ్వచ్ఛత్ర్యశ్రాకారాధ వ్యాపికా ప్రోక్తా ॥25॥ ఊర్ధ్వాధోబిందుద్వయరేఖాకృతిస్సమనా । సైవోర్ధ్వబిందుహీనోన్మనా తదూర్ధ్వం మహాబిందుః ॥ 26॥ శక్త్యాదీనాం తు వపుర్ద్వాదశరవికాంతిపుంజాభం ॥ 26½ ॥

తాత్పర్యము.

బిందువు—ఫాలమధ్యమందు దీపమువలె కాంతికలిగి గుండ్రముగానున్నది.

అర్ధచంద్రుడు—బిందువుపైని కాంతిచేతను, ఆకారముచేతను, అర్ధచంద్రునివలెనున్నది.

రోధిని—అర్ధచంద్రునిపైని వెన్నెలవలెకాంతికలిగి త్రికోణరూపముగానున్నది.

నాదము—పద్మరాగకాంతికలిగి బిందుద్వయమధ్యవర్తిగానున్న సిర (లింగము) వలెనున్నది.

నాదాంతము—మెరుపువలె కాంతియు, యెడమభాగమునందు బిందువునుకలిగి నాగలివలెనున్నది. నాగలిమీదయగ్రము వక్రముగాయుండుగలది.

శక్తి—అడ్డముగానుండు రెండుబిందువులలో యెడమభాగబిందువుపైని ఊర్ధ్వముగా బయలుదేరు సిరయొక్క ఆకారముగలది.

వ్యాపిక—బిందువుతో కలిపికొనిన త్రికోణముయొక్క ఆకారము కలది. 25॥

సమన—మీదను క్రిందను బిందువులతోకూడిన రేఖయొక్క ఆకారముకలది.

ఉన్మని—మీఁదను బిందువు లేకుండ క్రిందబిందువుతోకూడిన రేఖ
యొక్క ఆకారముగల సమనయే ఉన్మని యనబడును. అనగా రూపాంతరమునుపొందిన మనస్సును నిలుపునదే। ఉన్మనియనబడును. ఉన్మనికి పైని మహాబిందువు కలదు. 26॥

శక్తి, వ్యాపిక, సమన అనునవి చంద్రసూర్యులయొక్క కాంతికలవి.

బింద్వాదిస్వరూపములు స్వచ్ఛంద సంగ్రహమునందు సవిస్తరముగా చెప్పబడినవి.

శ్లో॥ ఇత్యేవం వర్ణానాం స్థానం జ్ఞాత్వోచ్చరేద్యత్నాత్ ॥27

తా॥ ఇట్లు ప్రతిఅక్షరమునకును, ఉత్పత్తిస్థానమును, స్థితిస్థానమును తెలిసికొని అంతరబాహ్యప్రయత్నములతో నుచ్చరింపవలయును.

మానసికజపమునందు ఉచ్చారణలేనందున నీనియమము లేదు. గాని అపుడును వర్ణములయొక్క స్థానములను, యత్నములను భావనమాత్రము చేయవలయును.

నాదః ప్రాథమికస్తు ద్వితీయకూటేన సాకముచ్చార్యః।
ద్వైతీయీకం నాదం తార్తీయేనోచ్చరేన్న పృథక్ ॥ 28॥

తా॥ మొదటికూటమందైన బింద్వాదినవకముయొక్క నాదము రెండవకూటముతోను, రెండవకూటముయొక్క అనాదమును మూడవకూటముతోను కలిపి ఉచ్చరింపవలయును. కాని వేరుగానుచ్చరింపరాదు.

బింద్వాది నవకయోస్తు ప్రాక్తనకూటస్థయో రసయోః।
సమ్మేలనేన శబలం తార్తీయీకం విభావయేత్కూటం ॥ 29॥

తా॥ బింద్వాది నవకనాదము మొదటిరెండుకూటములయం దంతర్భూతముగను, మూడవకూటమునందు స్పష్టముగాను భావింపవలెను.

బింద్వాదికసమనాంతం క్రమేణ తార్తీయముచ్చరేన్నాదం ఉన్మన్యంతర్లీనం విభావయేదేతదుచ్చరణం ॥ 30 ॥

తా॥ మూడవకూటమునందు బిందువుమొదలుకొని సమన వరకు క్రమముగా నాదమునుచ్చరించుచు దీనిని ఉన్మనియందు లీనమయినటుల భావింపవలెను.

ఇదివరకు విద్యయొక్క స్వరూపకాలము చెప్పబడినది।

ఇప్పుడుచ్చారణకాలమును చెప్పుచున్నారు॥

ఆద్యే దశ మధ్యే తాః సార్ధాస్తార్తీయకూటేఽన్త్యే।
ఏకలవన్యూనా ఊనత్రింశన్మాత్రా మనోర్జపేకాలః ॥ 31 ॥

మొదటికూటమునందు పది। రెండవకూటమునందు పదున్నర మూడవకూటమునందు ఒకలవముతక్కువ యెనిమిదిన్నర మాత్రలకాలము। కనుక ఒకమారు మంత్రముజపించుటకు ఒకలవ ముతక్కువ యిరువదితొమ్మిదిమాత్రలకాలము పట్టును. ఈ కాలాదులు వాచికజపమునకేగాని మానసికజపమునకు కాదు. జపకాలమునందుగాక, సంధ్యావందనాదులయందును, న్యాసా దులయందును, ప్రత్యేకకూటము నుచ్చరించునపుడు మొదటి రెండుకూటములయందుకూడ బింద్వాదులనుచ్చరింపవలెను॥

అ॥ ఈకూటములకు వ్యష్టి సమష్టి భేదములచే నాలుగువిధ ములుగానున్న స్వరూపవిశేషమును చెప్పుచున్నారు॥

వ్యష్టిసమష్టివిభేదాదస్యాం చత్వారి బీజాని।
సృష్టిస్థితి సంహారానాఖ్యా రూపాణి భావనీయాని ॥ 32 ॥

తా॥ ఈకూటములందు వ్యష్టి సమష్టిభేదములవలన నాలుగుబీజములు. సృష్టి, స్థితి, సంహార, అనాఖ్య యను నాలుగు రూపములుగా భావింపతగినవి. అనాఖ్య అనగా తిరోధాన, అనుగ్రహములయొక్క సమష్టి. లేక ఉదాసీనావస్థతో కలసిన సృష్టి, స్థితి, లయము, లయినను నాలుగు॥ మూడుకూటములను వ్యష్టిచేత మూడుబీజములు। సమష్టిచేత ఒకేబీజము। మొత్తమునాలుగు॥

పుట ధామ తత్త్వపీఠాన్వయ లింగక మాతృతత్సమష్టీనాం।
రూపాంతరాణి బీజాన్యమూని చత్వారి చింతనీయాని ॥33॥

తా॥ పుట, ధామ, తత్త్వ, పీఠ, అన్వయ, లింగ, మాతృ, అనువానికిని, వీనియొక్కసమష్టికిని, రూపాంతరములుగా నాలుగుబీజముల నాలోచింపతగినవి.

(1) పుటములు, జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయరూపములు, తత్సమష్టి ఒకటియు,

ధామనస్తకమనగా— చక్ర, నాథ, దశా, శక్తిత్రియు, ఆత్మరూపములు. అనగా— [చక్రమును,

(2) 1 చక్రాణి—అగ్ని, సూర్య, సోమ చక్రములు, బ్రహ్మ

2 నాథాః—మిత్రేశనాథ, షష్ఠీశనాథ, ఉడ్డీశ నాథులు, చర్యానందనాథునును, [మును,

3 దశాః—జాగ్రదవస్థ, స్వప్నము, సుషుప్తియు, తురీయ

4 శక్తయః—వామా, జ్యేష్ఠా, రౌద్రియు, శాంతయును,

5 2 ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులును, అంబికయును, [మహాత్రిపురసుందరియును,

6 3 కామేశ్వరీ, వజ్రేశ్వరీ, భగమాలినీ శక్తులును

7 ఆత్మానః—ఆత్మ, అంతరాత్మ, పరమాత్మయు, జ్ఞా
నాత్మయును ఇవి ధామసప్తకము॥

(3) తత్త్వములు—ఆత్మతత్త్వము, విద్యాతత్త్వము, శివతత్త్వము,
సర్వతత్త్వమును, [ఓఢ్యాణపీఠమును,

(4) పీఠములు— కామగిరి, పూర్ణగిరి, జాలంధరపీఠములు,

(5) అన్వయములు అనగా ఆమ్నాయములు. } పూర్వామ్నాయ, దక్షిణామ్నాయ, పశ్చిమామ్నాయములు, ఉత్తరామ్నాయమును,

(6) లింగములు—స్వయంభులింగము, బాణలింగము, ఇతరలిం
లింగము, పరలింగమును,

(7) మాతృకలు—పశ్యంతి, మధ్యమ, వైఖరియు, పరయును,
ధామపదార్థముగా చెప్పబడిన మూడుశక్తులుకూడా మా
తృకాశబ్దమునకు అర్థము.
ఇవి పుటాదిషట్కము॥ 33 ॥

ఏకైకస్మిన్కర్మణి సృష్ట్యాది విభేదతస్త్రివిధే । బ్రహ్మాద్యా
అధిపతయో భారత్యాది స్వశక్తిభిస్సహితాః ॥ 34॥

బ్రహ్మాదయస్త్రయోమీ భారత్యాద్యాశ్చ శక్తయస్తిస్రః
ప్రత్యక్షరస్వరూపాః శాక్తాఖ్యే వక్ష్యమాణయాకీర్త్యా ॥ 35 ॥

తా॥ సృష్టి, స్థితి, లయములనెడు మూడువిధములగు కర్మ
ములందు సరస్వతి మొదలగు శక్తులతోకూడిన బ్రహ్మాదులు
ప్రభువులు.

సృష్టికర్మము మూడువిధములు—సృష్టిలో సృష్టి, సృష్టిలో స్థితి,
సృష్టిలో సంహారము అని ; [ము.

ఇట్లేస్థితికర్మము—స్థితిలో సృష్టి, స్థితిలో స్థితి, స్థితిలో సంహార

ఇట్లు సంహారకర్తయును—సంహారములో సృష్టి, సంహారములో స్థితి, సంహారములో సంహారము.

ఇచ్చట ప్రతిమూడింటియందును బ్రహ్మ, విష్ణు, రుద్రులు ముగ్గురు, భారతి, పృథివి, రుద్రాణి సయితముగా అధిపతులు.

ఇట్లయితే "క" బ్రహ్మ, "ఏ" సరస్వతి, "ఈ" విష్ణువు, "ల" లక్ష్మి, హ్రీంకారములోని "హ" రుద్రుడు, "ర్" రుద్రాణి, "ఈ" శాంతాంబికలమిథునమునని బీజస్వరూపములు। ఇవి ప్రథమకూటము। ద్వితీయకూటములోని రెండవహకారమును తీసివేయగా మిగిలినఅక్షరములకు పైవిధముగానే అర్థము. అనగా, "హ" బ్రహ్మ, "స" సరస్వతి, "క" విష్ణువు, "ల" లక్ష్మి, హ్రీం పైవిధముగానే బీజస్వరూపములు। ఇవి ద్వితీయకూటము। రెండవకూటములోతీసివేసిన రెండవహకారము మూడవకూటములో మొదటచేర్చినయెడల పైప్రకారమే బీజస్వరూపములు। తృతీయకూటము శక్తికూటప్రాధాన్యముచేత ముందుగాసరస్వతీరూపమగుసకారముచేత ప్రారంభించబడెను.

మిగిలిన బిందువుమొదలగు వాని రూపమేమనగా—

శ్లో॥ వ్యాప్తేఖా కామకలా సపరార్థకలాతు కుండలినీ।
నాదాశ్చక్రత్రితయత్రితయమాత్మానో విభావ్యాస్స్యుః॥

తా॥ సపరార్థకల అనగా సకారమునకు పరమందున్న అక్షరము "హ" కారము. ఆహకారము విసర్గఅని, రెండుబిందువుల స్వరూపమని చెప్పబడెను. కనుక అందులో అర్థకల ఒకబిందువు. అదియే సపరార్థకలయనబడును. అట్టిబిందుకలమూడుహ్రీంకారములలోని ఈకారములయందుండి "కుండలి" యనబడును ఆమూడుఈకారములయందుగల మూడునాదములకు నాదమొ

కటిక మూడుచక్రముల నా॥ తొమ్మిదిచక్రములు. ఆబిందుకల ఒకటి, రెండు, మూడు, కూటములయందు క్రమముగా వహ్ని కుండలి, సూర్యకుండలి, చంద్రకుండలి, అని చెప్పబడును. వహ్నికుండలియొక్క స్వరూపము గురుముఖమువలననే తెలిసి కొనతగినది. ఆనాదము బిందువుమొదలుకొని ఉన్మనివరకుగల తొమ్మిదింటికి సమష్టిరూపముగానుండి దీపముయొక్క శిఖాగ్ర మందు కాటుకరేఖపుట్టువిధమున నపరార్ధకలవలననే పుట్టును. అనాహతచక్రమునుండి ఆజ్ఞాచక్రమువరకును బయలుదేరిన ప్రథమకూటమందలి నాదము, త్రైలోక్యమోహనము, సర్వాశాపరిపూరకము, సర్వసంక్షోభణము, అను చక్రనామములు గలదై సృష్టిచక్రముయొక్క నామాంతరముగనున్నది. ఆజ్ఞాచక్రమునుండి బిందుస్థానమువరకును బయలుదేరిన రెండవకూటమందలి నాదము, సర్వసౌభాగ్యదాయకము, సర్వార్థసాధకము, సర్వరక్షాకరము, అను చక్రనామములుగలదై స్థితిచక్రముయొక్క నామాంతరముగ నున్నది. బిందుస్థానమునుండి ద్వాదశాంతమువరకు బయలుదేరిననాదము, సర్వరోగహరము, సర్వసిద్ధిప్రదము, సర్వానందమయము, అను చక్రనామములు గలదై సంహారచక్రముయొక్క నామాంతరముగనున్నది. ఇట్లు భావనచేయవలయును.

అవస్థాపంచకమును, శూన్యషట్కమును, విషువత్సప్తకమును, జపకాలమునందు భావనచేయవలయునని చెప్పుచున్నారు.

శ్లో॥ ఇంద్రియదశక వ్యవహృతిరూపా యా జాగరావస్థా ।
తత్ప్రకాశరూపా హేతుత్వాద్భవ్యస్త్రితీయగే రేఫే ॥ 37 ॥

తా॥ వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థలనెడి కర్మేం

పంచయాఃములచేతను, ఘ్రాణము, రసనము, చక్షువు, త్వక్కు, శ్రోత్రములనెడి జ్ఞానేంద్రియములచేతను వ్యవహరించబడు కాలము జాగరావస్థ. అచ్చట కారణమయిన జ్ఞానమునకు రూపము లేనందున ప్రకాశస్వరూపముగా మూడవకూట రేఫస్థానమునందు భావన చేయతగినది. ఇదియే మొదటిఅవస్థ ॥ 37 ॥

శ్లో॥ అంతఃకరణమాత్రస్య వ్యవహారః స్వాప్నికావస్థా ।
తాం తార్తీయకానాత్ బోధ్యాపి గలస్థలే చింత్యా ॥38

తా॥ అంతఃకరణరూపమగు మనస్సు, బుద్ధి అహంకారము, చిత్తము అనెడు నాలుగింటిచేతను వ్యవహరింపబడు కాలము స్వప్నావస్థ। దానినిపుట్టించు ప్రకాశరూపము మూడవకూటహ్రీంకారములోని ఈకారమునందు భావన చేయతగినప్పటికి ద్వితీయకూటలకారమునందే భావన చేయవలయును॥38॥

శ్లో॥ అంతరవృత్తేర్లయతో లీనప్రాయస్య జీవస్య ।
వేదనమేవ సుషుప్తిః చింత్యా తార్తీయబిందౌ సా॥39

తా॥ చిత్తవృత్తినాశమువలన నశించినవానితో సమానమగు జీవునియొక్క అవస్థయే సుషుప్తియనబడును। దానిని మూడవకూటబిందువునందు అనగా లలాటస్థానమునందు భావింపతగినది॥

వివరణమతమందు ఆత్మ, సుఖాజ్ఞానములు విషయముగాగల అవిద్యావృత్తులు మూడును స్వీకరింపబడినవి. వృత్తియనగ అంతఃకరణపరిణామము. వార్తికమతమందు వృత్తిశూన్యమే సుషుప్తి ॥ 39 ॥

శ్లో॥ తుర్యావస్థా చిదభివ్యంజకనాదస్య వేదనం ప్రోక్తం ।
తద్భావనార్ధచంద్రాదికం వ్యాప్య కర్తవ్యా ॥ 40 ॥

తా॥ జ్ఞానమును ప్రకటనచేయు నాదమును తెలిసికొనుట తుర్యావస్థ అనబడును. అట్టిప్రకాశరూపము అర్ధచంద్ర, రోధిని నాదము అను మూడింటియందు వ్యాపించినదిగా భావనచేయ వలయును.

శ్లో॥ ఆనందైకఘనత్వం యద్వాచామపి నగోచరోస్త్యాణాం।
తుర్యాతీతావస్థా సా నాదాంతాదిపంచకే విభావ్యా ॥41॥

తా॥ పూర్ణమగు ఆనందావస్థ నరులకు చెప్పనలవికాదు. అట్టి తుర్యాతీతావస్థను నెడు ప్రకాశస్వరూపమును నాదాంతము, శక్తి, వ్యాపిని, సమన, ఉన్మని యను నయిదుస్థానముల యందును భావనచేయవలయును ॥41॥

శూన్యషట్కమును చెప్పుచున్నారు॥

శ్లో॥ తార్తీయీకే రేఫస్థానే బిందౌచ రోధిన్యాం నాదాం
తవ్యాపికయోః సంప్రకీర్తితాన్యాని పంచశూన్యాని ॥ 42 ॥
ఉన్మన్యాంగీరూపం షష్ఠం చింత్యం మహాశూన్యం।

తా॥ మూడవకూటమందలి హ్రీంకారములోని రేఫస్థానము బిందువు, రోధిని, నాదాంతము, వ్యాపిక, అను అయిదింటియందు గాను నెమలిపింఛమందుండు కన్నులతో సమానమగు అయిదు శూన్యములును, ఉన్మనియందు స్వరూపములేని ఆరవశూన్యమును భావనచేయవలయును. నెమలిపింఛముయొక్క అగ్రమునుపొందిన చంద్రునివలె ఆకారముగలది శూన్యము. అదే స్వచ్ఛందసంగ్రహమునందు నెమలిపింఛమువలెనే చమత్కారమగు మండలముతోకూడుకొనిన శూన్యపంచకమును ధ్యానము చేయువానికి పరమందు ఆకాశస్వరూపమువలె సర్వోత్కృష్టగల గొప్పశూన్యము భాసించుచున్నదని చెప్పబడినది ॥ 42॥

విషువత్సప్తకమాహ ॥

ప్రాణాత్మమానసానాం సంయోగః ప్రాణవిషువాఖ్యః ॥43॥

తా॥ ప్రాణములకు, ఆత్మకు, మనస్సుకు, ఐక్యము చేయుటయే ప్రాణవిషువము. అకారాది అక్షరరూపమగు వాయువే ప్రాణవిషువమని కొందరిమతము. మంత్రవిషువము॥

ప్రాథమికకూటనాదే త్వనాహతాద్బ్రహ్మరంధ్రాంతే ।
వ్యష్టిసమష్టివిభేదాత్ బీజచతుష్కస్యచ స్వస్య ॥ 44 ॥
ఐక్యేన నాదమయతా విభావనం మంత్రవిషువాఖ్యం ।

తా॥ తనయొక్క మూలాధారమునుండి బయలుదేరిన నాదమును, ప్రథమకూటసంబంధమగు నాలుగుబీజములతోను, ప్రథమకూటనాదముతోను ఐక్యముచేసి అనాహతము మొదలు బ్రహ్మరంధ్రమువరకు వ్యష్టి, సమష్టి, అనుభేదమువలన నాదమును భావనచేయుట మంత్రవిషువము ॥

నాడీవిషువము॥

ఆధారోత్థితనాదస్యోచ్చారాత్ బ్రహ్మరంధ్రాంతం ॥45॥
షట్చక్రాణాం గ్రంథీన్ ద్వాదశభిందన్ సుషుమ్నయైవ
యథా నాడినాదార్ణానాం సంయోగో నాడికావిషువం ॥ 46॥

తా॥ మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరకము, అనాహతము, విశుద్ధము, ఆజ్ఞా, అనెడు ఆరుచక్రములకు ఒక్కొక్క చక్రమునకు క్రిందను, మీదను, రెండురెండు చొప్పున పండ్రెండు గ్రంథులు। వానిని భేదించుచు సుషుమ్నానాడి మూలాధారమునుండి బ్రహ్మరంధ్రమును పొందుచున్నది। అట్టిమార్గముచేతనే సుషుమ్నానాడి నాదములను, వర్ణములను కలసియున్నటుల భావనచేయుచు ఉచ్చరించుట నాడీవిషువము ॥45-46॥

ప్రశాంతవిషువము॥

రేఫకామకలాస్థే హార్ధకలాయాంచ బిన్ద్వాదౌ ।
నాదాంతావధినాదః సూక్ష్మతరో జాయతే తత్ర ॥47॥
శక్తేర్మధ్యే తల్లయచింతనముదితం ప్రశాంతవిషువాఖ్యా ।

తా॥ మూలాధారమునుండి బయలుదేరిన నాదము మూడవకూటమందలి రేఫ, ఈకార, హార్ధకల, బిందు, అర్ధచంద్ర, రోధిని, నాదమనెడు స్థానములయందును, నాదాంతపర్యంతమును, మిక్కిలిసూక్ష్మముగనుండును. ఆనాదము శక్తియొక్క మధ్యమున లీనమయినట్లుల భావనచేయుట ప్రశాంతవిషువము అట్టినాదముయొక్క ధ్వని కంచుతాళము కొట్టినతరువాత క్రమముగా ఆఖరుకాలముయొక్క ధ్వనివలెనుండును.

శక్తి, కాల, విషువములు॥

శక్త్యంతర్గతనాదం సమనాయాం భావయేల్లీనం ॥ 48 ॥
శక్తిస్థానాదూర్ధ్వం పునరప్యుజ్జీవితస్య నాదస్య ।
సమనాగతమున్మన్యామేతే ద్వే శక్తి కాలవిషువాఖ్యే ॥ 49॥

తా॥ శక్తియొక్క లోపలనున్న నాదము మిక్కిలిసూక్ష్మముగా వ్యాపికను అతిక్రమించి, సమనయందు లీనమగుట శక్తివిషువము. సమనకు పరమందు మిక్కిలిసూక్ష్మముగా ఉన్మనియందు లీనమగునాదము కాలవిషువము ॥

తత్వవిషువము॥

శ్రీవిద్యాకూటావయవేషు కకారాదిషూన్మనాంతేషు ।
అకులాదికోన్మనాంతప్రదేశసంస్థేషు కమలేషు ॥ 50 ॥
అధ్యుష్టనిమేషోత్తరసప్తదశాధికశతత్రయత్రుటిభిః ।
ఉచ్చరితే నాదేసతి తస్యాంతే తత్వవేదనం భవతి ॥ 51 ॥

తదిదం చైతన్యాధిష్ఠితం విద్యాశాంతౌ తత్త్వవిషువాఖ్యం ॥51॥

తా॥ కకారాదులు మూలాధారము మొదలుకొని ఉన్మన్యంతమువరకుగల కూటములయొక్క అవయవములయందును, అకులాదికములు, ఉన్మనియుగల ఆయాప్రదేశికములయందును, 10817 త్రుటులపర్యంతము నాదమునుచ్చరింపగా తత్త్వజ్ఞానముగుచున్నది. బ్రహ్మసాక్షాత్కారమునకు కారణమగు ఈఉచ్చారణ తత్త్వవిషువమనబడును. చెప్పబడిన 32 పద్మములలో క్రిందనున్న రెండును, అన్నిటికంటె పైనున్నదియు అకులపద్మములు. మిగిలినవి కులపద్మములు. ఆలోచింపగా మూలాధారమనెడు అకులపద్మమువలననే మంత్రముయొక్క అక్షరములకు ప్రారంభమగును. కాని చక్రరాజముయొక్క సకలాఖ్యభావన క్రింది సహస్రదలకమలము మొదలుకొని ఆరంభమని (అకులే విషుసంజ్ఞేచ) ఇత్యాదినా। చతుశ్శతి (సేతుబంధము) యందు చెప్పుటచేతను, చక్రమునకును, మంత్రమునకును, అభేదముచేత మంత్రమునకుకూడా క్రిందిసహస్రారమువలనే ఆరంభమని తంత్రములయందు చెప్పబడినది.

అధ్యుష్టమనగా మూడున్నర। నిమేషమనగా నేత్రముయొక్క రెప్పపాటుకాలము। మూడువేలత్రుటులు ఒకనిమేషము। "స్వస్థే నరే సమాసీనే యావత్స్పందతి లోచనం। తస్య త్రింశత్తమోభాగః తత్పరః పరికీర్తితః॥ తత్పరస్య శతాంశస్తు త్రుటిరిత్యభిధీయతే" ఈవచనమునందు మనుష్యుడు స్వస్థచిత్తుడై కూర్చుండియుండగా నేత్రముయొక్క రెప్ప యెంతకాలములో వాల్చబడునో అదినిమేషమనియు, ఆనిమేషములో ముప్పదియవభాగము తత్పరమనియు, దానిలో నూరవభాగము త్రుటి

యనియు చెప్పబడెను. ఇట్లు 10817 త్రుటులపర్యంతము మంత్రముయొక్క అవయవములను, స్థానములను, కలిపి నాదమునుచ్చారణచేయగా తనకును, బ్రహ్మమునకును, అభేదమనే బోధయగుచున్నది. ఇట్లుచ్చరించుట తత్త్వవిషువము ॥ 51॥

ఏవమవస్థాశూన్యే విషువచ్చక్రాణి పంచషట్సప్తనవచ ।
మనోరర్థాంశ్చ స్మరతోర్ణోచ్చారణంతు జపః ॥ 52 ॥

తా॥ ఈవిధముగా 5 అవస్థలను, 6 శూన్యములను, 7 విషువములను, 9 చక్రములను, మంత్రముయొక్క 15 అర్థములను స్మరించుచు అక్షరములను ఉచ్చరించుటయే జపము ॥

మూడునాదములును, మూడుచక్రములుగా భావింపుమని పూర్వమందే చెప్పబడెను. చక్రసంకేతమనెడు గ్రంథమునందు సకల, నిష్కల, సకలనిష్కల మని చక్రభావన మూడువిధములుగాఁగూడ చెప్పబడినది.

అకులసహస్రారము, మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరకము, అనాహతము, విశుద్ధము. అనెడు ఆరుచక్రములయందును, సూక్ష్మజిహ్వ, భ్రూమధ్యము, బిందుస్థానములయందును, మొత్తము 9 స్థానములయందును, 1 త్రైలోక్యమోహనము, 2 సర్వాశాపరిపూరకము, 3 సర్వసంక్షోభణము, 4 సర్వసౌభాగ్యదాయకము, 5 సర్వార్థసాధకము. 6 సర్వరక్షాకరము 7 సర్వరోగహరము, 8 సర్వసిద్ధిప్రదము, 9 సర్వానందమయము అను 9 చక్రములను భావించుట సకలభావనయనబడును.

బిందువు, అర్ధచంద్రము, రోధిని, నాదము, నాదాంతము, శక్తి, వ్యాపిక, సమన, ఉన్మనులయందు తొమ్మిదిచక్రములను భావించుట నిష్కలభావన.

ఉన్మన్యంతముసంగాగల మహాబిందువునందే 9 చక్రములను భావించుట సకలనిష్కళభావన.

ఇట్లు మంత్రము యొక్క అర్థములను భావించువారికి మంత్రమందైన 58 అక్షరములలో మొదటి రెండు కూటములయందున్న బిందువుమొదలుగు 18ని విడిచి మిగిలిన 40 అక్షరములనుచ్చరించుటయే జపమనబడును.

అంతరపరివస్య—రెండవఅంశము॥

అ॥ పంచదశికి అక్షరములవలెనే యర్థములును పదునయిదుగలవు॥

మొదటిది పూర్ణగాయత్రి యొక్క అర్థము । 2 భావార్థము, 3 సంప్రదాయార్థము, 4 నిగర్భార్థము, 5 కౌలికార్థము, 6 రహస్యార్థము, 7 మహాతత్త్వార్థము. 8 నామార్థము, 9 శబ్దరూపార్థము, 10 నామైకదేశార్థము, 11 శాక్తార్థము, 12 సామరస్యార్థము, 13 సమస్తార్థము, 14 సగుణార్థము, 15 మహావాక్యార్థము. వీనిలో మొదటిఅర్థము 13వ ప్రకరణమునందును, 7-15 అర్థములు పదునయిదవప్రకరణమునందును వ్రాయబడును.

భావార్థము మొదలగు ఆరు అర్థములు యోగినీహృదయోక్త ప్రకారము చెప్పబడుచున్నవి.

2 భావార్థము॥

వామేచ్ఛే బ్రహ్మభారత్యౌ జ్యేష్ఠాజ్ఞానే హరిక్షితీ ।
రౌద్రీ క్రియా శివాపర్ణే ఇత్యేతన్మిథునత్రయం॥ 11 ॥
త్రిభిఃకూటైః క్రమాద్వాచ్యా మీంకారత్రితయే నతు ।
ఏతత్త్రయసమష్ట్యాత్మ వాచ్యం శాంతాంబికాత్మకం ॥ 12 ॥

తా॥ ప్రకాశయొక్క అంశభూతములగు వామ, జ్యేష్ఠ, రౌద్రి

యను శక్తులుమూడును, బ్రహ్మ, విష్ణు, రుద్రులు అను పురుష రూపములుగనున్నవి. వీనిసమష్టి శక్తి శాంతయనబడును.

విమర్శయొక్క అంశభూతములగు ఇచ్ఛ, జ్ఞాన, క్రియ, శక్తులుమూడును, బ్రహ్మాదులభార్యలగు సరస్వతి, పృథివి, పార్వతి, అను ప్రసిద్ధమగు స్త్రీరూపములుగనున్నవి. వీనియొక్క సమష్టి శక్తి అంబికయనబడును. వీనిలో మొదటిమూడు మిథునములు క్రమముగ ఈంకారముగాక మిగిలిన మూడుకూటములకు అనగా ఒక్కొకకూటమునకు ఒక్కొకమిథునము అర్థము. ఈంకారములకు నాలగవమిథునమగు శాంతాంబికలు అర్థము. ముందు చెప్పబోవు శాక్తార్థమందైతే ప్రతికూటములోను లేకాంత మువరకుగల ఆరువర్ణములకును, మొదటిమూడుమిథునములు ను అర్థము. ఈభావార్థమునకును, శాక్తార్థమునకును, ఇట్టిఅర్థభేదముకలదు. ఇందుకు యోగినీహృదయమునందు— "అక్షరార్థోహి భావార్థః కేవలః పరమేశ్వరి। యోగినీభిః తథావీరైర్వీరేంద్రైః సర్వదాప్రియే। శివశక్తిసమాయోగాజ్జనితో మంత్రరాజకః" అను శ్లోకమునందు సరస్వతిమొదలగు యోగినులతోను, వీరేంద్రులయి ఉపాసనశ్రేష్ఠులగు బ్రహ్మాదులతోను, వీరులైన ఉపాసకులతోను, శివశక్తులయొక్క సమష్టితోను, మంత్రరాజము పుట్టెను. ఉపాసకులు మూడువిధములు సకలులు, ప్రళయకలులు, విజ్ఞానకేవలులు, అని "అహమిప్రళయంకుర్వన్నిదమః ప్రతియోగినః। పరాక్రమపరో భుంక్తే స్వాత్మానమశివాపహం" అను శ్లోకమునందు ఇదంశబ్దార్థమగు సకలవస్తువులను తనయందు లయముచేయు వీరుడు పరాక్రమముగలవాడై సమస్తఅమంగళములను పోగొట్టునట్టి ఆత్మరూప

మును అనుభవించుచున్నాడని చెప్పబడినది. ఈమొదలగు శ్లోక
ములందును, పరాపంచాశిక యనుగ్రంథమునందును, ఇతరస్థ
లములయందును, వీరశబ్దమునకు ఉపాసకులని అర్థము చెప్పబడి
నది. కనుక బ్రహ్మమొదలగు వీరేంద్రులు ముగ్గురు, సరస్వతి
మొదలగు యోగినులు ముగ్గురు, సకలులు మొదలగుఉపాసకులు
ముగ్గురు, హ్రీంకారముగాక మిగిలినమూడుకూటములందలిబీజ
ములచేతను క్రమముగా చెప్పబడుచున్నారు. "హ్రీంకారఉభ
యాత్మకః" అనువచనమువలన హ్రీంకారమునకు శివశక్తుల
యొక్క సమష్టిరూపమగు నాలగవమిథునము అర్థము. ఈ
మంత్రరాజము ఇట్లు యోగినులు మొదలగువారితో కూడికొని
యున్నదని అర్థము. పై అర్థమే చెప్పబడుచున్నది.

యద్వా గీస్సకలబ్రహ్మప్రభృతీనాం త్రయం త్రయం ।
త్రికూటవాచ్యం మాయాయాస్తురీయం మిథునం మతం॥13

తా॥ లేక, పైనిచెప్పిన వీరపదము భారతీమొదలగు యోగి
నులకే విశేషణము. కాని స్త్రీలింగముమాత్రముకాదు. అందు
వలననే బ్రహ్మమొదలగువారికి వీరులయొక్క భర్తలను చెప్పి
నట్టి వీరేంద్రశబ్దముచేత వ్యవహారముకలిగెను.

శాస్త్రార్థమునందు భారతీ మొదలగువారిని చెప్పినట్టి ఆరు
అక్షరములు, యోగినీ, వీరేంద్ర, పదములచేత గ్రహింపవల
యును. శివశక్తిసమాయోగమనేపదముచేత కామకల (ఈకా
రము) చెప్పబడినది. కామకలయందు శివశక్తులయొక్క సంబం
ధము సవిస్తరముగా ముందు చెప్పబడును. ఒక్కొకఆవృత్తికి
ఏడుఅక్షరములచేతను మూడుఆవృత్తులుగల మంత్రరాజముపుట్టి
నది. ఈయేడుగురుదేవతలయొక్క రూపాంతరమగుటచే ఈమం

త్రము దేవతాస్వరూపమే. మంత్రమునకు పుట్టుకను అంగీకరించినను అనాదిత్వమునకు భంగము లేదు. నిర్గుణబ్రహ్మముకంటె వ్యతిరిక్తమగు సమస్తమును శాస్త్రప్రామాణ్యమువలన పుట్టుక కలదే. పుట్టుకలేదయ్యు, అనాదియునగు చిచ్ఛక్తివలె మంత్రము పుట్టుకలేని అనాది అనరాదు. పుట్టుకగల అనాది కావచ్చును. పుట్టుకనంగీకరించినను పరంపరా అనాదియనుటకు బాధలేదు. స్థూలసూక్ష్మరూపములుగల సర్వకార్యములు పుట్టుకకు పూర్వముగూడ కారణములోపల సూక్ష్మరూపముగ నుండుటచేత కార్యము నిత్యమని అంగీకరించుటవలన ప్రవాహానాదిత్వమును చెప్పువాక్యములకు భంగములేదు. కాని ఈ రెండుపక్షములయందును చెప్పిన పుట్టుకయొక్క అర్థము సమంజసము కాదు. ఉత్పత్తిగ్రంథమునందు గల ధారణాదులకు నేనుగురియొక్క సమాప్తిరూపమున చరణేనామ మంత్రమునకంటె వేఱుకాదని చెప్పుట శబ్దార్థములకు భేదములేదని చెప్పుమాయొక్క మతమునకు విరుద్ధముకాదు.

శ్లో॥ తన్మయీం పరమానందనందితాం స్పందరూపిణీం।
మన్త్రస్వాత్మికాం దేవీం జ్ఞాత్వా స్వైరముపాసతే॥

తా॥ నిత్యానందస్వరూపమై షట్త్రింశత్తత్త్వములుగ పరిణమించినను తత్త్వములకంటె భిన్నముకాని త్రిపురసుందరిని మంత్రముకంటెను, జగత్తుకంటెను భిన్నముకాదని తెలిసి పూజింపవలయును. ఇట్లు దేవతయే మంత్రము, మంత్రమే దేవతయని రెండింటికి అభేదమును చెప్పి వాక్యములను వ్యుత్పత్తి చెప్పబడుచున్నది.

శ్లో॥ శివశక్త్యాత్మసంఘట్టరూపే బ్రహ్మణి శాశ్వతే।
తత్పృథక్ప్రసరాశ్లేషశాలిన్యం ద్యోతలక్షితే॥
జ్ఞాతుర్జ్ఞానమయాకారకరణాన్మంత్రరూపిణీం।
తేషాం సమష్టిరూపేణ పరాశక్తిస్సు మాతృకాం॥

తా॥ ఆద్యంతములు లేని చిచ్ఛక్తి కాకాక్షిన్యాయమున సగుణరూపముతో భక్తులకు అభీష్టములిచ్చునట్టి యాకారమును ధరించి గురూక్తజ్ఞానస్వరూపమును మననము చేయు వారిని జ్ఞానాకారమును బోధించి నిర్భయులను జేయుచు రక్షించుటవలన మంత్రమని వ్యుత్పత్త్యర్థము. శారదమొదలగు సమస్తదేవతా సమష్టిరూపమగు పరాశక్తియే మంత్రరాజమనబడును.

తత్త్వరూపురాలు, తత్త్వములకంటె భేదము లేనిది యని చెప్పుటచేత దేవతారూపమగు ప్రపంచమునకును, మంత్రమునకును భేదము లేదని సూచన చేయబడినది. ఇట్లు మంత్రమునకు, దేవతకు, జగత్తునకు, భేదము లేదని ధ్యానము చేయుచు మంత్రమును జపము చేయవలసినదని విధించుచున్నది.

ఇట్లు పరదేవతకును, మంత్రమునకును అభేదమును జెప్పి మంత్రపదమునకు అవయవశక్తి కూడ గలదని చెప్పుచున్నారు.

కలిసియున్న శివశక్తులయొక్క సామరస్యరూపమయినదియు, ఆద్యంతములు లేనిదియు, బ్రహ్మముయొక్క విస్తారమగు జగద్రూపము బ్రహ్మముయొక్క సంబంధముచేత ప్రకాశించుచున్నను, జగత్తులయొక్క ఐశ్వర్యములతో బ్రహ్మము కలిసియుండలేదు. సత్యము, జ్ఞానము, మొదలగు ధర్మములతో కలిసిన శుద్ధబ్రహ్మము ఒకటియే విషయముగాగల నిర్వికల్పకజ్ఞానముగల భక్తశ్రేష్ఠునకు జ్ఞానమగు నా బ్రహ్మాకారము కలదో

అట్టి ఉకారమును చేయుటవలన, అట్టిజ్ఞానరూపముగా మననము చేయువానిని భయమునుపుట్టించునట్టి సమస్తరిపుసమూహము లను అనగా ద్వైతమునుతొలగించి రక్షించుచున్నది.

పైనిచెప్పిన ఆఖరుఅర్థమును సిద్ధాంతముగా శ్లోకరూపము చేత చెప్పుచున్నారు.

శ్లో॥ వామేచ్ఛాద్యాంకుశాంతా ఇతి సప్తభిరక్షరైః ।
త్రిరావృత్తిరియం విద్యా సంజాతా తేనతన్మయీ ॥14॥
వామాది సప్తశక్తీనాం సమష్టిః పరదేవతా ।
షట్త్రింశత్తత్త్వరూపాస్మాన్మంత్రాన్నాపి న భిద్యతే ॥15॥

తా॥ వామ, ఇచ్ఛ, మొదలగుశక్తులను చెప్పునట్టి ఆరుఅక్షరములును, ఈకారమును కలిసి యేడుఅక్షరములచేత మూడు ఆవృత్తులుగల ఈపంచదశీవిద్య దేవతాస్వరూపమయినది. అట్టి యేడుశక్తులయొక్క సమష్టిస్వరూపమును, షట్త్రింశ (36) త్తత్త్వస్వరూపమునగు పరదేవతకును ఈమంత్రమునకును భేదము కొంచెమైనను లేదు. మంత్రమందుగల మూడవదిగా ఉంచబడు ఈకారము జ్యేష్ఠాశక్తి యనబడుటచేతను, వామ మొదలగు ఆరుశక్తు లలో కలిసియుండుటచేతను హ్రీంకారములలోని ఈకారము లనే చెప్పబడినందున మూడుఆవృత్తులు అనుటకు విరోధములేదు. వామ మొదలగు ఆరుశక్తులకును, ఈకారమునకును భేద ము లేదని శాస్త్రమందు చెప్పబడెను. ఈకారాంతమువరకుగల యేడుఅక్షరములతో భేదములేని మంత్రమునకును, షట్త్రింశ (36) త్తత్త్వరూపమగు పరదేవతకును, భేదము లేదని భావార్థ మందు చెప్పబడెను. కనుక శాస్త్రభావార్థములకు చాలాభేద ముకలదు. లేక మంత్రరాజమనెడి శివశక్తులసమావేశమువల

నసే సకలమంత్రములు, సకలచరాచరములును గలిగినందున శివశక్తులయొక్క వ్యష్టిరూపములగు జగత్తునకు, మంత్రములకు, పరదేవతకును నామభేదమే గాని వాస్తవభేదము లేదని తెలిసికొనుటయే భావార్థము. శివుడు శక్తితోఁ గూడి జగత్తును పుట్టించును. శక్తితోఁ గూడని కాలమందు ఏమియు చేయలేడని శ్రీశంకరాచార్యులవారివలన సౌందర్యలహరి ప్రథమశ్లోకమునందు చెప్పబడుటచేత సంసారచక్రరూపమగు సృష్టికి శక్తియే మహాకారణము.

బ్రహ్మపరిణామమగు సృష్టి అర్థమయము, శబ్దమయము, అని ద్వివిధము. చక్రములును, దేహములును, అని మరిరెండు సృష్టులున్నవి, బాలురు ఆటకై పెద్దయిండ్లవలె కట్టిన చిన్న యిండ్లను పోలియున్నందున నీ అర్థసృష్టిలో చేరినవేగాని యర్థసృష్టికంటె వేరుకాదు. శబ్దమేదియు నర్థమును విడిచియుండదు కనుక అర్థమును బోధించుచు పార్వతీపరమేశ్వరులవలె కలిసియుండెడి యీ శబ్దార్థములకు భేదము లేదు. ఈ చతుర్విధసృష్టికి బిందువే మూలము. దీనికంటె పూర్వము మిగుల సూక్ష్మమగు నిర్గుణపరబ్రహ్మమే యున్నది. శక్తిసహితమయిన యీ బ్రహ్మము సృష్టికాలమున బ్రహ్మవిష్ణ్వాకాశవాయ్వాది నామములచే వ్యవహరింపబడినను శబ్దార్థములకు భేదము లేనందున శబ్దబ్రహ్మమని నిర్దేశింపబడును. ఈ శబ్దబ్రహ్మము పర, పశ్యంతి, మధ్యమ, వైఖరి, యని నాలుగువిధములు. ఇట్లు శబ్దబ్రహ్మమయమగుచు బహునామములచే నిర్దేశింపబడినను కల్పితపదములు మిథ్యయగుటవలనను, ప్రకాశాకారం మొకటియే యగుటవలనను, 'ఏకశ్శబ్దస్సర్వం' అను శ్రుతి బ్రహ్మము అనిర్దేశ్యమని చె

స్యమున్నది శబ్దసృష్టికి అర్థసృష్టి మూలముగుటచేత శబ్దబ్రహ్మ
ము అని చెప్పబడినను నిది ప్రకాశైకరూపమగు నిర్గుణపరబ్ర
హ్మముకంటె నన్యము కాదు. కేవలప్రకాశము సృష్టికారణము
కానేరదు. కేవలశివుడు గాని, కేవలశక్తి గాని సృష్టికర్తలు కాజా
లరనియు. శివశక్త్యులసమష్టియే సృష్టిహేతువనియు, కామకలా
విలాసవ్యాఖ్యయందు చెప్పబడెను. అకారము శివస్వరూపము
శివవాచకము. హకారము శక్తిస్వరూపము శక్తివాచకము.
ఈఅకారహకారములసమష్టి పరమేశ్వరరూపమని అతిసూక్ష్మ
మనియు చెప్పబడినది. పరామేశ్వరులగువారియొక్క సృష్టికార
ణమగు బీజమయిన బిందువు వ్యక్తము, అవ్యక్తము, విలక్షణ
మని చెప్పబడుచున్నది. బిందువునుపుట్టించు పరబ్రహ్మ అవ్య
క్తమగు (స్పష్టముకాని) అవయవములుగల శూన్యరూపమని
చెప్పబడును. "యతో వాచో నివర్తంతే" ఇత్యాది శ్రుతుల
యందు యేబ్రహ్మమును వాక్కులు కూడా చెప్పలేక మళ్లిపో
వుచున్నవో అని చెప్పుటచేత నిర్గుణస్వరూపమని యర్థము. ఈ
శ్రుతిలో వాచః అనెడు బహువచనముచేత పరమాదులుగాని
వైఖరీవరకుగల నాలుగు గ్రహింపబడినవి. అస్తు అహమిత్యేక
మద్వైతం యత్ప్రకాశాత్మవిగ్రహమః। అకారః సర్వవర్ణాగ్ర్యః
ప్రకాశః పరమః శివః। హకారోంత్యః కలారూపో విమర్శాఖ్యః
ప్రకీర్తితః। అనయోస్సామరస్యం యత్ పరస్మిన్నహమితిస్ఫురం
అనెడు స్మృతియందు అహం అనునది ఒకటే అద్వితీయవస్తువనియు
అన్ని అక్షరములలో మొదటిదగు అకారమే ప్రకాశరూపమగు
పరశివుడనియు, ఆఖరుఅక్షరమగు హకారము కల, విమర్శము
అను నామములుగల శక్తియనియు, ఈ రెంటియొక్క సా

స్థితిరూపమే - ఉత్కృష్టమగు అహం అనియు స్పష్టపర్చబడినది. భగవద్గీతలలో "అక్షరాణాం అకారోస్మి 10-33" అక్షరములలో అకారరూపుడనని చెప్పబడినది. యోగినీహృదయమునందు "శూన్యాకారాద్విసర్గాంతాత్ బిందుప్రస్పందసంపద" అనెడు శ్లోకమువలన అచ్చులలో 16 అక్షరముయొక్క అంత్యమునున్న శూన్యస్వరూపముగల విసర్గవలననే బిందువిశేషము పుట్టినదని అర్థము. విసర్గలు ఉచ్చారణయందు స్ఫుటముకాని హకారముతో తుల్యములగుటచేతను అకారము అక్కడనుండుటచేతను 16వ అచ్చును చెప్పుట ప్రసక్తమయినది. అకారహకారములు రెండును బిందు (నిర్గుణ) రూపములుగా తెలిసికొనవలెను.

సృష్టిక్రమము.

సూర్యునకెదురనున్న అద్దమునందు ప్రవేశించిన సూర్యకిరణములు గోడ మొదలగువానియందు స్ఫురించునట్లు, ప్రకాశరూపుడగు బ్రహ్మము సృష్టిని జేయతలచి తనశక్తికి అభిముఖుడైనపుడు ఆబ్రహ్మమే శుక్లబిందురూపముగను, తచ్ఛక్తి రక్తబిందురూపముగనై మిశ్రబిందువయ్యెను. అక్కడ "హ" యొక్క అర్థకలారూపమగు పదార్థమొకటి పుట్టును. వాచ్యము (చెప్పదగినది) కాని యాపదార్థమును సద్గురుకృపవలననే గ్రహింపవలెనుగాని వ్రాయనలవికాదు. అట్టిబిందువు సమష్టిస్వరూపముచేతనొకటిగానుండి శివశక్తిసామరస్యమును స్ఫుటమయిన పేరుకలదై "కామోరవిరగ్నిసోమాత్మక" అనువాక్యమువలన అగ్నిచంద్రులయొక్క సమష్టిరూపమగు కాముడనియు, సూర్యుడనియు వ్యవహరింపబడును. ఆసమష్టిబిందువే వ్యష్టిరూపముచేత రెండుగా నుండినప్పుడు శుక్లబిందువు చంద్రుడనియు, రక్తబిందువు అగ్ని,

యనియు, ఆరెండుబిందువులయొక్క స్వరూపము విసర్గయనియు వ్యవహరింపబడుచున్నది. కనుకనే సూర్యుడు, రాత్రి అగ్నియం దును, అమావాస్యరోజున చంద్రునియందును, ప్రవేశించునని చెప్పిన శ్రుతివాక్యమువలన సమష్టిబిందువుకు సూర్యుడనేనామము సిద్ధించినది. ఈప్రకారముగా కాముడనేపేరుగల మిశ్రబిందు వు విసర్గలతోకలిసి "హ" యొక్క అర్థకలయనెడు మూడుఅవ యవములుగల ఒకపదార్థము (అణుమొదలగు త్రిత్వ్యాహారముల వలెనే) కామకలయని చెప్పబడుచున్నది. ఇదియే సమస్తప్ర పంచమునకును సృష్టిబీజము.

ఈబిందువుకుమూలభూతమగుబ్రహ్మము నాలగవబిందువని చెప్పబడును. అకారహకారములవలన చెప్పబడుచు రూపరహి తమయిన బ్రహ్మమగు కామకల వ్యష్టివ్యక్తవిలక్షణమును అహం శబ్దముచే చెప్పబడును. అహంశబ్దమునకు అకారహకారసమష్టి యు, శివశక్తిసమష్టియు, ముఖ్యమగుఅర్థము. కనుకనే సమస్త సృష్టులు అహంశబ్దముచేత చెప్పబడుచున్నది. ఉదుంబరబీజము వలనపుట్టిన పత్రములు, పుష్పములు, ఫలములు, కీటకములు, మొదలగునవి అన్యోన్యము భేదముకలవైనను వానికి ఉదుంబర పత్రములు, ఉదుంబరకీటకములు, మొదలగు వ్యవహారమొట్లుకలి గెనో ఆప్రకారమే "బ్రహ్మవాఇదమగ్ర ఆసీత్ తదాత్మానమే వావేదహం బ్రహ్మాస్మి" 3-4-10 ఇతి బృహదారణ్యకే॥ "త్వం వా అహమహం వై త్వమి" త్యైతరేయకే। "కస్త్వమిత్యహ మితిహోవాచ త్వమేవేదం సర్వం తస్మాదహమితి సర్వాభిధా నం" ఇతి తాపనీయే। అనుశ్రుతులయందును ప్రపంచముఅహం శబ్దముచేత చెప్పబడినది. పాణినిచేతను సర్వనామమగు అస్మ

ఛ్ఛబ్దమునకు సర్వము అని అర్థము చెప్పబడినది. ఉపనిషత్తుల యందే మరియొకస్థలమునందు "తద్వా ఏతద్బ్రహ్మద్వయం" మొదలగు శ్రుతులచేతను అహంశబ్దమునకు బ్రహ్మమును చెప్పబడి బ్రహ్మముయొక్క యుపాసన పూర్ణమగు అహంభావనారూపమయినదని "హంసస్సోఽహం" మొదలగువానిచేత చెప్పచున్నారు. ఆ ఉపాసనపద్ధతి అనుగ్రహయోగ్యమగుటవలన గురుచరణము చేతనే లభింపవలసినది. ఛాందోగ్యమునందు "అహమేవాధస్తాదహముపరిష్టాదహం పశ్చాదహం పురస్తాదహం దక్షిణతోఽహముత్తరతోఽహమేవేదం సర్వం" ఈ శ్రుతియందు అహంచేతనే శుద్ధబ్రహ్మస్వరూపము చెప్పబడినది. మహావాక్యపంచాశికయందు "స్వపరానవభాసనమును ఆత్మా విమర్శ యః ప్రకాశోఽస్య! అహమితి సప్రకాశోఽహంతా స్ఫురతి శ్రీ తస్య" శుద్ధబ్రహ్మాస్తిత్వము గోచరించుటకు సమర్థమయి ప్రపంచమును ప్రకాశింపజేయునట్టి యీ ఆత్మను ప్రకటించేది అదే అహమని ప్రసిద్ధముగా చెప్పబడినది. ఆత్మాస్తిత్వ "అహం" రూపముచేతనున్నదని అనేకవేళల వచనములు చెప్పబడినవి. "అన్యాయోఽనేకశబ్దత్వం" అనేన్యాయములవలన అకారమునకు అనేకశబ్దములర్థములగుట న్యాయమే. బిందువునందు దాని అవయవములయిన అకార హకారములు కనుపించకపోయినను శాస్త్రనిదర్శనములవలన సూక్ష్మరూపముతోనున్నవని స్వీకరింపవలసినది. ఇకారమునకు హార్ధకలాసంబంధము కలిగిన యెడల దీర్ఘము వచ్చుచున్నది. కనుక ఈకారము కామకలారూపమనబడుచున్నది. ** అకార హకారములస్వరూపమే కామకల. ఈ కామకలవలన పుట్టిన మంత్రములో నిత్యమైన అక్షరములన్ని వైఖరీరూపముగ (స్పష్టముగ)

లేకున్నను మఱ్ఱివృక్షమునందును దీనికొమ్మలయందును, ఆకులయందును, ఉన్నవటబీజమువలె సూక్ష్మమైన పరారూపముగ నున్నది. రహస్యమగుటచే నీయర్థమును మిగుల స్పష్టపఱ్చలేదు.

శ్లో॥ అహాకారౌ శివశక్తిస్వరూపావ్యాకారౌ పరస్పరాశ్లిష్టౌ ।
స్ఫురణప్రకాశరూపావుపనిషదుక్తం పరబ్రహ్మ ॥ 16 ॥

తా॥ అకారహకారస్వరూపులును, స్ఫురణ ప్రకాశస్వరూపులును, బిందుస్వరూపులునయి అన్యోన్యముకలిసియున్న శివశక్తులే. ఉపనిషత్తులయందు చెప్పబడిన పరబ్రహ్మము. 16

2వ॥ ధ్యానార్థము॥

విశ్వసిసృక్షావశతః స్వార్థాం శక్తిం విలోకయన్ప్రహ్మ ।
బిందూభవతి తస్మిన్ ప్రవిశతి శక్తిస్తు రక్తబిందుతయా ॥

తా॥ ప్రపంచమును సృష్టిచేయు కోరికవలన తనయొక్క అర్థభాగమైన శక్తిని చూచుచున్న శివుడు శుక్లబిందురూపుడగుచున్నాడు. శక్తి రక్తబిందువై ఆశుక్లబిందువునందు ప్రవేశించుచున్నది. శివబిందువు తెల్లనిదై చంద్రస్వరూపమును, బిందుమును, చెప్పనదియగుటవలన బకారరహితమగు ఇందుశబ్దమువలన చంద్రుడని యర్థముకలిగినది. 17॥

ఏతత్పిండద్వితయం విసర్గసంజ్ఞం హకారచైతన్యం ।
మిశ్రస్తు తత్సమష్టిః కామాఖ్యో రవిరకారచైతన్యం ॥ 18॥

తా॥ రక్త, శుక్లబిందువులు రెండును విసర్గయనబడును. ఆ విసర్గ హకారమునకు రూపాంతరము. మిశ్రబిందువు కాముడనియు, రవియనియు అనబడును. అది అకారమునకు రూపాంతరము కనుక అకార హకారములు ఉపశ్లిష్టమైన బిందురూపములు. 18॥

ఏషాహం పదతుర్యస్వరకామకలాది శబ్దనిర్దేశ్యా ।
వాగర్థసృష్టిబీజం తేనాహంతామయం విశ్వం ॥19॥

తా॥ "అహం" అనుపదముచేతను, ఈకారముచేతను చెప్పబడు బ్రహ్మము శబ్దార్థములసృష్టికి బీజము. కనుక ప్రపంచము అహంతాస్వరూపముగనున్నది. 19॥

అంత్యప్రథమే మధ్యచతుర్థే మంత్రేపి తౌ వ్యక్తౌ ।
తేనాంబామనుజగతామభేదవవాత్ర భావార్థః ॥ 20 ॥

తా॥ ఆఖరుకూటములోని మొదటిసకారములోగల అచ్చు అయిన అకారమునందును, మధ్యమకూటముయొక్క నాలగవ వర్ణమగు హకారమునందును, శివశక్తులు స్పష్టపరుపబడినారు కనుక దేవికిన్ని, మంత్రమునకును, జగత్తుకును అభేదమే. భావార్థము భావః అనుదానికి పుట్టుక అర్థము. "భావస్సత్తాస్వభావాభిప్రాయచేష్టాత్మజన్మసు" ఇత్యమరః । పుట్టుకను తెలిసికొన తగినది భావార్థము. భావార్థము ముగిసెను.

3 సంప్రదాయార్థము.

శ్లో॥ వ్యోమాది జనక హాకరసలాఖ్యైర్ఘటనేన పంచభూత మయీ । పంచచతుస్త్రిద్వ్యేకగ శబ్దాది గుణాత్మ పంచదశ వర్ణాః ॥ 21 ॥

తా॥ పంచదశిమంత్రము హ,క,ర,స,ల అనుఅక్షరములతో కలిసియుండుటచేత పంచమహాభూతస్వరూపమయి పంచమహాభూతములతో భేదములేనిదిగానున్నది. ప్రకాశవిమర్శలయొక్క విశ్వస్వరూపమువలననే శబ్దార్థములయొక్క సృష్టి చెప్పబడెను. ప్రకాశాంశవలన అర్థసృష్టియు, విమర్శాంశవలన శబ్దసృష్టియు పుట్టును. వానికి అన్యోన్యము ఒకదానిఅపేక్ష మరియొకదానికి

కలిగియుండుటచేతనే తమతమకార్యములు పుట్టించుటయందు శ్రుతిస్మృతులలో చెప్పినప్రకారము ఒకటితనకార్యము చేయునెడల రెండవది ఆకార్యమునకు కారణముగానుండును. కనుక కారణమునకును, విశేషణవిశేష్యభావములకును, నియమము లేకపోవుటచేత ప్రకాశ విమర్శలు రెండును పరస్పరకారణమగుచున్నది, అట్టితాత్పర్యముచేతనే తంత్రములయందు ఒకదానికి కారణము తెలియచేయు వాక్యములున్నవి. "శబ్దఇతి చేన్నాతః ప్రభవాత్ప్రత్యక్షానుమానాభ్యాం" అనువ్యాససూత్రమునందు జగత్తు శబ్దమువలన పుట్టినట్టు శ్రుతిస్మృతులలోనున్నదని చెప్పబడినది కాని సూత్రభాష్యమునందు యుక్తిగా చెప్పబడినది. ముందుగా విమర్శశక్తివలన హకార, కకార, రేఫ, సకార, లకారములుపుట్టినవి. అనంతరము ప్రకాశచేత హకారమువలన ఆకాశమును, కకారమువలన వాయువును, రేఫవలన అగ్నియును, సకారమువలన జలమును, లకారమువలన పృథివియునుపుట్టినవి. ఇట్లుపంచమహాభూతములుపుట్టినను విమర్శముతోకలిసిన ప్రకాశము ఆకాశమునుగురించి కారణమగుటచేత ఆకాశబీజమయిన హకారమునకు ప్రకాశమునయితము కారణమగును. ఇట్లే కకారాదులయందును తెలిసికొనవలయును.

గుణములు—ఆకాశమందు శబ్దమొకటి. వాయువునందుశబ్దస్పర్శములు రెండు. వహ్నియందు శబ్దస్పర్శరూపములు మూడు జలమందు శబ్దస్పర్శరూపరసములు నాలుగు. పృథివియందు శబ్దస్పర్శ రూప రస గంధములయిదు. మొత్తము 15 గుణములు. మంత్రమునందలి పదునయిదక్షరములచేతను చెప్పబడుచున్నవి.

శ్లో॥ తత్తజ్జనకైర్వర్ణైస్తత్తత్త్వంబోధ్యస్తు తద్గుణా [illegible]

తా॥ ఆయాభూతములను పుట్టించు హకార, కకార, రేఫ, వకార, లకారములవలన పంచమహాభూతములందున్న శబ్దాదులగు 15 గుణములు పుట్టినవి. హ్రీంకారములయందలి హకారములు మూడును, రెండవకూటమందలి హకారములు రెండును, మొత్తము అయిదింటిచేతను పంచభూతములందునున్న నయిదుశబ్దములుపుట్టినవి. కనుక హకారములకు శబ్దములేఅర్థము. ఏయేఅక్షరములు ఏయేగుణములను పుట్టించునో ఆయా అక్షరములకు ఆయాగుణములే అర్థమని చెప్పబడుచున్నవి.

స్వభావమువలన శివశక్తులస్వరూపమునకు మూలబీజములయిన అకార హకారములు రెండును మిక్కిలి సూక్ష్మరూపములని చెప్పబడినవి. కాని వైఖరీరూపస్థూలహకారములే శబ్దములను చెప్పుచున్నవి.

మధ్యమకూటమందైన మధ్యహకారమునందుగల ధ్వన్యంశపరబ్రహ్మమును, అక్షరాంశశబ్దమును చెప్పునని తెలిసికొనవలెను. వాయువునుపుట్టించు కకారములు నాలుగువిధములై స్పర్శలను పుట్టించుట ముఖ్యము. కాని విద్యయందు నాలుగు కకారములు లేనందున నెట్లుసందర్భమందువేని

శ్లో॥ కామకలాభిస్పర్శాస్త్రి యుకారతశ్చత్వారః ॥ 32 ॥

తా॥ హ్రీంకారములలోని మూడు ఈకారములచేతను విద్యయందుగల మూడవఅక్షరమైన ఈకారముచేతను మొత్తము నాలుగింటిచేతను నాలుగుస్పర్శలుపుట్టినవి. కాని కకారములచే తిపుట్టలేదు. "మహామాయాత్రయేణాపి కారసేనచ బిందునా। వాయ్వగ్నిజలభూమీనాం స్పర్శానాంచ చతుష్టయం। ఉత్పన్నం భావమేకైవి స్థూలసూక్ష్మవిభేదతః॥" అనునీశ్లోకమువలన

పైనిర్వాసిన అర్థమే చెప్పబడినది. ఈకారములు బింబరూపము లు. బిందునా అనేకార్థము నాలుగు ఈకారములకు విశేషణము; ఈకారములు నాలగవబిందువుచేత పుట్టింపబడునవి. దీనిచేత వాయుమండలమునకు బిందువుచేత చిహ్నకలదని తెలియదగినది. వాయువుయందుగలస్పర్శ స్థూలమయినది. అగ్ని జల భూముల యందుగల స్పర్శ సూక్ష్మమయినది. హ్రీంకారములలోనిమూడు రేఫలచేత మూడువిధములగు రూపములు పుట్టింపబడుచున్నవి. "రూపాణాం త్రితయంతద్వత్ త్రిభిరేఫై ర్వభావితం" అను వచనము ప్రమాణము। "విద్యాస్థైశ్చంద్రబీజైస్తు స్థూలసూక్ష్మ రసస్మృతః" అనువాక్యమువలన విద్యయందలి చంద్రబీజములైన సకారములచేత స్థూలసూక్ష్మరూపములగు రెండురసములు పుట్టినవని చెప్పబడినది. భూమియందుగల రసము సూక్ష్మమయినది. ఉదకమందుగల రసము స్థూలమయినది. "వసుంధరాగతో గంధః తల్లిపిర్గంధవాచికేతి" అను వాక్యమువలన లకారముచేత భూమియు, గంధమును చెప్పబడుచున్నవి.

ఒకలకారముచేతనే గంధము సిద్ధించినపుడు తక్కినరెండు లకారములకు ఫలమేమనిన చెప్పుచున్నారు.

శ్లో॥ భువనత్రయసంబంధాదాసీత్త్రిధా లకారోపి ।
యేయే యద్బీజకాః తేషాం తేషాం తే యేవార్థకః ॥28॥

తా॥ మూడుభువనములతోసంబంధమువలన మూడులకారములున్నవి. ఏయేఅక్షరములు ఏయేభూతములను పుట్టించునో ఆయాఅక్షరములకు ఆయాభూతగుణములే అర్థము. ఇచట "భువనత్రియసంబంధాత్ త్రిధా త్వంతు మహేశ్వరి" అను వచనము ప్రమాణము. 28॥

కకారములకు వాయువును పుట్టించు అర్థముగాక మరియొక అర్థమున్నదని చెప్పుచున్నారు॥

శ్లో॥ కకారత్రయవాచ్యాస్తు సకలాః ప్రలయాకలాః।
విజ్ఞానకేవలాశ్చేతి త్రిప్రకారా ఉపాసకాః ॥ 24 ॥

టీ॥ మూడుకకారముల చేత సకలులు, ప్రళయాకలలు, విజ్ఞానకేవలులు నని మూడువిధములగు ఉపాసకులు చెప్పబడుచున్నారు॥

సకలః-సాధకాః-ప్రమాతారః అనియును, లేక అధమా-మధ్యమా-ఉత్తమా అనియును, లేక అశుద్ధులు-మిశ్రులు-శుద్ధులు-అనియును, లేక సకలులు, ప్రళయాకలులు, విజ్ఞానకేవలులు, అనియును ఉపాసకులు మూడువిధములుగ చెప్పబడుచున్నారు. వీరిలో శివోహం అను భావన లేకుండగ భేదదృష్టితో కర్మము నాసక్తి గలవారు అధములు. పాపకర్మములందు పరిపాకమును బొంది "చితిశ్చైత్యంచ చైతన్యం చేతనద్వయకర్మచ। జీవః కలాశరీరంచ సూక్ష్మం పుర్యష్టకంభ వేత్" అనువాక్యమందు చెప్పిన సూక్ష్మపుర్యష్టకసంబంధము చేత ప్రకాశించుచున్నవారై కర్మమార్గమందును, జ్ఞానమార్గమందును సమదృష్టిగలవారు మధ్యములు. భేదబుద్ధిలేకుండ అంతట శివభావముకలిగిన పూర్ణజ్ఞానులు ఉత్తములు. వీరిసంగతి స్వచ్ఛందసంగ్రహము నందు విశేషముగా చెప్పబడినది. "అశుద్ధశుద్ధమిశ్రాణాం ప్రమాతౄణాం పరంవపుః। క్రోధీశత్రితయేనాస్య విద్యాస్థేన ప్రకాశితం" అనువచనము పై అర్థమునే బోధించెను. అచ్చులైన అకారములకు ముందు వేరుగా అర్థము చెప్పబడును. హాకారము కకారము మొదలగువానిలో హల్లుస్వరూపమునకే పైనివ్రాసిన అర్థము చెప్పబడినది.

శ్లో॥ అకారైర్దశసంఖ్యాకై రుచ్యంతే జీవరాశయః ।
విద్యాయాః ప్రాణభూతస్సం స్తద్వాచ్యేకాదశస్వరః ॥ 25

తా॥ పది అకారముల చేతను జీవరాసులు చెప్పబడినవి. ఎట్లనగ వటబీజమునుండి పుట్టినవృక్షము వటవృక్షమే యనబడును గద. ఈవటబీజము ఆమూలబీజమునుండి కలిగినదే కనుక అకారరూపమూలబీజమగు బ్రహ్మమునుండి కలిగినజీవులను అకారవాచ్యమనుటకు సంశయము లేదు. అచ్చులలో పదునొకండవది యయిన "ఏ" అనునది విద్యకుప్రాణమై పరబ్రహ్మమును చెప్పును । "ఏ, ఈ" అనుఅక్షరములు రెండింటిని, హ్రీంకారములు మూడింటిని విడిచిపెట్టగా మిగిలినఅక్షరములయందు పదిఅకారములున్నవి। వానికి జీవరాసులర్థము। జీవులనేక అకారముచే చెప్పదగియున్నను జీవులనంతమనే సూచనకొరకు పదిఅకారములచేత చెప్పబడినవి। మూడవకూటములోని సకారమందలి అకారము మూలబీజమని భావార్థప్రకరణమునందు ధ్వన్యర్థముగ చెప్పుటచేత నిక్కడ దానితో విరోధము లేదు ॥ "ఏ" విద్యాస్వరూపమనేమూలబీజమువలన పుట్టినవృక్షమునకు లోపలనున్న ముఖ్యమయినప్రాణముకూడ వృక్షమునే చెప్పును ॥

శ్లో॥ బిందుభిస్త్రిభిరుచ్యంతే రుద్రేశ్వరసదాశివాః ।
శాంతిః శక్తిశ్చ శంభుశ్చ నాదత్రితయబోధకాః ॥ 26

తా॥ మూడుబిందువులచేతను రుద్ర, ఈశ్వర, సదాశివులును, మూడునాదములచేతను శాంతి, శక్తి, శంభు అను ముగ్గురును చెప్పబడుచున్నారు. రుద్రుడు తేజస్తత్త్వము. అందువలన పురుష, నియతి, కాల, రాగ, విద్యా, మాయలు అను ఆరును తేజస్తత్త్వమని గ్రహింపబడును। స్వచ్ఛందసంగ్రహమునందు

"పురుషాదిక్షమాయాంతం తేజస్తత్వం మహేశ్వరి" అనువాక్యమును, "రుద్రోవాపవయదగ్నిః" అనుశ్రుతియు, రుద్రుని అగ్నిహోత్రునిగ జెప్పినవి. శాంతి, ప్రకృతి, శుద్ధవిద్య యనునవియు, అర్ధచంద్రుడు మొదలు ఉన్మనాంతమువరకుగల యొనిమిదియును నాదపదముచేత చెప్పబడును.

శ్లో॥ ఏవం సప్తత్రింశత్సంఖ్యాకపదైర్మహావిద్యా ।
షట్త్రింశత్తత్వానాం తత్వాతీతస్య చాభిధాత్రీయం ॥

టీ॥ వెనుకటి ఆరుశ్లోకములచేతను విద్యయందు ఆకాశబీజములైన హకారములు 5 కామకలలు 4 చంద్రబీజములైన సకారములు 2 రేఫలు 3 లకారములు 3 కకారములు 3 బిందువులు 3 నాదములు 3 అకారములు 10 ఏకారము ఒకటి మొత్తము 37 ఉన్నవని చెప్పబడెను. వానికి 36 తత్వములును, తత్వములనతిక్రమించిన అద్వితీయబ్రహ్మమును, అర్ధము.

శివ, శక్తి, సదాశివ, ఈశ్వర, శుద్ధవిద్య, మాయా, కలా విద్యా, రాగ, కాల, నియతి, పురుష, ప్రకృతి, అహంకారము బుద్ధి, మనస్సు, శ్రోత్రము, త్వక్కు, నేత్రము, జిహ్వ, ఘ్రాణము, వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థ, శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము, ఆకాశము, వాయువు అగ్ని, జలము, భూమి, యను ముప్పదియారు తత్వములు । వీని యొక్క స్వరూపవివరణము, ఉత్పత్తిక్రమము, సౌభాగ్యసుధోదయమను గ్రంథమునందు సవిస్తరముగ కనబడును । వీనిలో శివ, శక్తి, శుద్ధవిద్య, ప్రకృతి అను తత్వములునాలుగును ప్రతిబిందువునకును అర్ధము। సదాశివతత్వము మొదలుకొని పురుషాంతతత్వమువరకుగల పదితత్వములలో శుద్ధవిద్య తప్పగా

ములో చేరినందున తక్కిన 9 తత్వములు నాదమునకు అర్థము। శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములయిదును, ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూములయిదును, శ్రోత్ర, త్వక్కు, నేత్ర, జిహ్వా ఘ్రాణములయిదును, వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థ అను అయిదును, మొత్తము ఇరువదితత్వములును, హకారము మొదలగువానికి అర్థము। అహంకారము బుద్ధి, మనస్సుఅను తత్వములం మూడును, మూడుకకారములకును, పదిఅకారములకును అర్థము. ఏకారమునకు తత్వాతీతమైన బ్రహ్మము అర్థమని తెలిసికొనవలెను. హకారాదులకు శబ్దాదులు అర్థమని చెప్పినట్టుల ఇంద్రియములు మొదలగునవి ఈయూఅక్షరములకర్థమని చెప్పలేదు. కాని అచ్చులు హల్లులుయొక్క విభాగము చేత 36 తత్వములును, తత్వములనతిక్రమించిన బ్రహ్మమును చెప్పునట్టి ఈమహావిద్య నాచేత నుపాసన చేయబడుచున్నదని “స్వరవ్యంజనభేదేన సప్తత్రింశత్ప్రబోధినీ। సప్తత్రింశత్ప్రభేదేన షట్త్రింశత్తత్వరూపిణీ। తత్వాతీతస్వభావాచ విద్యైషా భావ్యతే మయా” అనుశ్లోకముచేత చెప్పబడుచున్నది.

ఇక్కడఫలితార్థమేమనగా— మంత్రమందైన మిగిలినఅక్షరములకు వాచ్యార్థముచేతను, లక్ష్యార్థముచేతను చెప్పబడిన 36 తత్వములును, ఏకారముచేత చెప్పబడిన తత్వాతీతబ్రహ్మమేకాని వేఱుకాదు. మంత్రావయవములచే చెప్పబడు విశ్వము విద్యారూపమగు మంత్రముకంటె వేఱుకాదు. జన్యము (పుట్టించబడిన) ఘటము. జనక (పుట్టించెడి) మృత్తుకంటె వేఱుకాదు. వాచ్యమగు నర్థము వాచకమగు శబ్దముకంటె వేఱుకాదు. కలము అను శబ్దము కలము అనే అర్థమును చెప్పువస్తువును

విడిచియుండదు. ఇట్లు బ్రహ్మమునుండిపుట్టిన ఏకారవాచ్యమగు జగత్తు ఏకారేతరబీజవాచ్యమయినను బ్రహ్మ జగత్తులకు అభేదమనియు, నీజగత్తునకు విద్యతో అభేదమనియు, గురు శిష్యపరంపరవలన నీయర్థమును తెలియవలయుననియు నని గురుసంప్రదాయము.

జన్యజనకయోః భేదాభావాత్ వాచ్యస్య వాచకేనాపి।
బ్రహ్మణి జగతో జగతిచ విద్యాఽభేదస్తు సంప్రదాయార్థః॥

తా॥ శబ్దార్థములవలెనే పుట్టినదానికిని పుట్టించుదానికిని భేదములేనందున బ్రహ్మమందు జగత్తుకును, జగత్తుయందు విద్యకును, అభేదమే సంప్రదాయార్థము. యోగ్యమైనగురు పారంపర్యక్రమముచేత నివ్వబడినది కనుక సంప్రదాయార్థము.

4 నిగర్భార్థము॥

పరమశివే నిష్కలతా తదభిన్నత్వం స్వదేశికేంద్రస్య।
తత్కారుణ్యాత్స్వస్మిన్నపి తదభేదో నిగర్భార్థః ॥ 29 ॥

తా॥ పరశివుడైన బ్రహ్మమందు నిర్గుణత్వమును, అట్టిబ్రహ్మముతో తనగురువరునకు అభేదమును, అట్టి గురుకృపవలన శివగర్భమువందు ప్రవేశముగల తనకు వారితో నభేదమే నిగర్భార్థము. 29 ॥

5 కౌలికార్థము॥

పరదేవతకును, మంత్రమునకును, శ్రీచక్రమునకును, గురువునకును, తనకును, అభేదమే కౌలికార్థము.

ఈ అయిదింటిధర్మము సమానముగుటచేత భేదములేదు. తంత్రరాజమునందు "గణేశగ్రహనక్షత్రయోగినీరాశిరూపిణీ" అను శ్లోకమువలన పరదేవత గణేశులు మొదలగు ఆఱుగురియొక్క స్వరూపమని చెప్పబడినది కనుక సమానధర్మము॥

ముందుగాపరదేవతయందు గణేశత్వముచెప్పుచున్నారు:

మాతా నిరుపమతేజోమయ్యాస్త్వస్యానురీచిరూపాణాం।
ఆవరణదేవతానా మీశత్వాదుచ్యతే గణేశీతి॥ 30॥

తా॥ సాటిలేని తేజస్సుగల పరదేవత తనకిరణములగు 111 రు ఆవరణదేవతలను, తంత్రభేదముచేత నితరదేవతలను నియమించుటచేత గణేశి అని చెప్పబడుచున్నది.

ఇచ్ఛాది త్రిసమష్టిః గుణత్రయాధ్యాఽనలేందురవినేత్రా।
ఏవం నవభిర్యోగాత్ గ్రహరూపేత్యుచ్యతే మాతా॥ 31॥

తా॥ సూర్య చంద్రాగ్నులనెడి నేత్రములు మూడును సత్త్వరజస్తమోగుణములు మూడును, ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తులుమూడును మొత్తము 9 చే పరదేవత గ్రహరూపురాలనబడును.

శ్లో॥ ఇంద్రియపదశకే నాంతఃకరణచతుష్కేణ విషయదశకేన। ప్రతిపురుషం గుణతత్త్వైః (ప్రకృతిగుణపురుషతత్త్వైః) జాతా నక్షత్రరూపిణీ మాతా॥ 32॥

తా॥ శ్రోత్రము, త్వక్కు, నేత్రము, జిహ్వ, ఘ్రాణములను జ్ఞానేంద్రియములు 5, వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థలను కర్మేంద్రియములు 5, ప్రకృతి, అహంకారము, బుద్ధి, మనస్సులు 4, శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము మాట్లాడుట, గ్రహించుట, నడుచుట, విడిచిపెట్టుట, ఆనందించుట అనువిషయములు 10 సత్త్వరజస్తమోగుణములు 3 (లేక ప్రకృతి, గుణ, పురుష, తత్త్వములు 3) మొత్తము 27ను ప్రతిపురుషునియందును గలవు గనుక జగద్రూపయగు పరదేవత నక్షత్రరూపురాలు.

శ్లో॥ నరపతి రవికాష్టా వట్సముద్రద్విసంఖ్యై రకడబవహ
పూర్వై రక్షరై శ్చాప్తితాభిః। డరలకసహవర్ణా ద్యాకినీభిస్త్రి
వడ్భిః ఘటితతనురితీయం కథ్యతే యోగినీతి ॥ 33 ॥

తా॥ అకారాది అచ్చులు 16 కకారాది ఠకారాంతమువరకు 12 డకారాది ఫకారాంతమువరకు 10 బకారాది లకారాంతమువరకు 6 వకారాది సకారాంతమువరకు 4 హక్షఅనునవి2 మొత్తము 50 అక్షరములతోను. డాకినీ, రాకినీ, లాకినీ, కాకినీ, సాకినీ, హాకినీ అను ఆరుశక్తులతోను కలిసియున్న శరీరము గలది గనుక పరదేవత యోగిని అని చెప్పబడుచున్నది.

I 16 దళములుగల విశుద్ధిచక్రమునందు చర్మమునకు ప్రభువగు డాకినీశక్తి అకారాది అచ్చులు 16 ను చెప్పు అమృతా మొదలగు దేవతలతోను.

II 12 దళములుగల అనాహతచక్రమునందు రక్తమునకు ప్రభువగు రాకినీశక్తి కకారాది 12 అక్షరములను చెప్పు కాలరాత్రి మొదలగు శక్తులతోను,

III 10 దళములుగల మణిపూరకచక్రమునందు మాంసమునకు ప్రభువగు లాకినీశక్తి డకారము మొదలుగాగల 10 అక్షరములను చెప్పు డామర్యాదిశక్తులతోను,

IV 6 దళములుగల స్వాధిష్ఠానచక్రమునందు మెదడునకు ప్రభువగు కాకినీశక్తి బకారాది ఆరక్షరములను చెప్పు బందిన్యాది శక్తులతోను,

V 4 దళములుగల మూలాధారచక్రమునందు ఎముకలకు ప్రభువగు సాకినీశక్తి వకారాది నాలుగక్షరములను చెప్పు వరదా మొదలగు శక్తులతోను,

VI 2 దళములుగల ఆజ్ఞాచక్రమునందు కొప్పునకు ప్రభువగు హాకినీశక్తి "హం,క్షం" అను రెండక్షరములను చెప్పు హంసవతి, క్షమావతి యను శక్తులతోను ఆవరింపబడియున్నవి. అట్టి డాకిని మొదలగు శక్తులతోను, ఆవరణదేవతలతోను కూడియున్న శరీరముగలది గనుక పరదేవత యోగిని అని చెప్పబడును. ధాతువులేడని ప్రసిద్ధము. అట్టిధాతువులకు ప్రభువగు యాకినీశక్తి, అమృతా మొదలగు సమస్తశక్తులతో సహస్రమునందు ఆయాసంఖ్యలుగల దళములయందు ఉండునని తంత్రములయందు ప్రసిద్ధము. అట్లే షోఢాన్యాసమందును ఒక్కొక స్థలమందు చూడబడును. గాని యోగినీహృదయమునందు చెప్పిన ట్లే ఆరున్యాసములుమాత్రమిక్కడ చెప్పబడెను.

పంచభిర్నాగకూర్మాద్యైః ప్రాణాపానాది పంచభిః ।
జీవాత్మపరమాత్మాభ్యాం చైవా రాశిస్వరూపిణీ ॥ 34 ॥

తా॥ నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనంజయ మనునయిదు నుపవాయువులు. ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన అను నయిదువాయువులు. జీవాత్మ, పరమాత్మ అనునవి రెండు మొత్తము 12 యొక్క స్వరూపమగుటవలన పరదేవత రాశిస్వరూపిణి.

గణేశాదులకువలెనే పీఠములకును సంఖ్య సమానము కనుక వేరుగా చెప్పలేదు.

విద్యయందు గణేశాదిత్వమును చెప్పుచున్నారు.

అకథాదిక షోడశాక్షరాత్మక తార్తీయక కామవాగ్భవైః ।
ఘటితాచ పరాది వాగ్గణైరితి విద్యాపి గణేశరూపిణీ ॥ 35 ॥

తా॥ అకారాది 16 అచ్చులును శక్తికూటము. కకారాది

16ను కామరాజకూటము. శకారాది 16 ను వాగ్భవకూటము. పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీరూపములుకూడా వ్యష్టిస ముష్టిభేదములచేత సిమూనకూటములే. అందువలన శబ్దస మూహమునకు అధిష్ఠానమగు సీవిద్య గణేశరూపమని చెప్ప బడెను.

శ్లో॥ బిందుత్రయ నాదత్రయ తదన్యకూటైర్గ్రహత్వమిహ ।
నక్షత్రత్వంచ దశాకారాణాం వ్యంజనైరపార్థక్యాత్ ॥

తా॥ మూడుకూటములలోని బిందువులుమూడును, నాద ములు మూడును, బిందునాదములకంటె నన్యమయిన బీజకూ టములు మూడును కలిసిన మొత్తము 9 కనుక "బీజబిందుధ్వ నీనాంచ త్రికూటేషు గ్రహాత్మికా" అనువచనమువలన విద్య గ్రహరూపము.

సంప్రదాయార్థప్రకరణమునందు విద్యకు హల్లులమీదనుం డు అచ్చులను పదింటిని వేరుగా లెక్కచేసి 37 అక్షరములు చెప్పబడినవి. అట్లువేరుచేయనియెడల 27 అక్షరములు. కనుక నక్షత్రరూపమయినది. "హృల్లేఖాత్రయసంభూతైః తిథిసంఖ్యై స్తథాక్షరైః। అన్యైర్ద్వాదశభిర్వ్యక్తా రేఖా నక్షత్రరూపిణీ" అను వచనము ప్రమాణము.

హృల్లేఖాభిస్తిసృభిః తదన్యకూటైశ్చ యోగినీయోగాత్ ।
రాశీభూతాప్యేషా తిసృణాం పూర్వాక్షరైకైక్యాత్ ॥ 37 ॥

తా॥ హ్రీంకారములు 3 వీనికంటె అన్యమైనకూటములు3 మొత్తము 6 గనుక సీవిద్య యోగిని యనబడును. విద్యయందు గల15 అక్షరములలో లకారములు మూడును హ్రీంకారముల తో నైక్యము చేసినపుడు 12అక్షరములు గనుక రాశిరూపము.

శ్లో॥ దేవ్యా రూపాంతరత్వేన విద్యాయా స్తదభేదతః।
గణేశగ్రహనక్షత్రయోగినీరాశిపీఠతా ॥ 38 ॥

తా॥ విద్య దేవియొక్క రూపాంతరము. కనుక గణేశగ్రహనక్షత్రయోగినీరాశిపీఠములు దేవికివలె విద్యకును గలవు.

చక్రరాజమందు గణేశాదిత్వమును చెప్పుచున్నారు.

శ్లో॥ రేఖాదలకోణగణైః ఘటనాచ్చక్రే గణేశత్వం।
త్రైలోక్యమోహనాద్యైః నవభిః చక్రైః గ్రహత్వంచ ॥

తా॥ చక్రమునందు చతురశ్రములు 3 వర్తులములు 3 దళములు 24 కోణములు 43 ఉండుటవలన చక్రమునకు గణేశరూపము. త్రైలోక్యమోహనచక్రము మొదలుకొని సర్వానందమయచక్రమువరకు 9 చక్రములు కనుక నవగ్రహస్వరూపము.

వృత్తత్రయ ధరణీత్రయ మన్వశ్రాణాం విభజ్య గణనేన।
సప్తభిరితరై శ్చక్రైః చక్రే నక్షత్రరూపత్వం ॥ 40 ॥

తా॥ చక్రమునందు వృత్తములు 3 భూపురములు 3 మన్వశ్రములు 14 ఇతరమగుచక్రములు 7 మొత్తము 27 ఉండుటవలన నది నక్షత్రరూపము. ॥ 40 ॥

శ్లో॥ పంచచతుశ్శక్త్యనలాబిందుర్వృత్తంచ భూబింబం।
ఏవం ద్వాదశసంఖ్యై ర్ఘటనాచ్చక్రస్య రాశిత్వం ॥41॥

తా॥ చక్రమునందు శక్తిచక్రములు 5 (తనకు అభిముఖముగా అగ్రకోణములు గలవి) శివచక్రములు 4 బిందువు 1 వృత్తము 1 భూపురము 1 మొత్తము 12 ఉండుటవలన రాశిరూపము. వృత్తమనగా రెండుపద్మములతో కలిసినది.

శ్లో॥ చక్రం విద్యాత్మకంతై రేవ జననాత్తదభేదవత్ ।

దేవ్యా రూపాంతరత్వాచ్చ తేనయుక్తోక్త రూపతా ॥ 42

తా॥ చక్రము విద్యాక్షరములచేత పుట్టుటవలనను, దేవి యొక్క రూపాంతరమై మంత్రముతో అభేదమగుటవలనను, చక్రమునకు దేవీస్వరూపముకలుగుట యుక్తమే.

శ్లో॥ యావన్మాతృకముద్రితాన్యేకనమేతాని పంచాశత్ ।
పీఠాని పునర్గణితాన్యోజాపూర్ణాని చత్వారి ॥ 43 ॥

తా॥ మాతృకాక్షరములవలెనే పీఠములును ఏబదియొకటి। అవిగాక ఓఢ్యాణ, జాలంధర, పూర్ణగిరి, కామగిరి అనెడు నాలుగుపీఠములు కూడాకలవు.

శ్లో॥ గణపగ్రహాభాదీనాంశశినిధితారర్తు సూర్యసంఖ్యానాం
మేలనతః పీఠాని జ్ఞేయాన్యేతేషు పంచపంచాశత్ ॥ 44

తా॥ గణపతి 1 గ్రహములు 9 నక్షత్రములు 27 యోగినులు 6 రాసులు 12 మొత్తము 55 పీఠములుగా తెలిసికొనవలెను.

చక్రరాజము మంత్రముయొక్క అక్షరములచేత పుట్టినదని రెండుశ్లోకములచేత చెప్పుచున్నారు.

శ్లో॥ కత్రితయాదీకారాత్ బిందుర్జాతః తదగ్రిమేచక్రే।
హృల్లేఖాభి స్తత్పరచక్రత్రితయం హకారాభ్యాం ॥
ఏకారేణచ తత్పరచక్రం జాతే సకారాభ్యాంచతు
రశ్రాణి లకారై రేవం విద్యాక్షరేణ చక్రజనిః ॥ 46 ॥

తా॥ శ్రీచక్రమందలి బిందువు ఈకారముచేతను, మూడు కకారములచేతను, త్రికోణ, వసుకోణములు రెండును, మూడు హ్రీంకారములచేతను, అంతర్దశార, బహిర్దశార, చతుర్దశారములు తిను, రెండు హకారములచేతను, ఏకారముచేతను, నాగదళ, షోడశారములు 2ను, సకారములచేతను, చతురశ్రము,

లకారములు మూడింటిచేతను పుట్టినవి. కనుక విద్యాక్షరము
లచేత శ్రీచక్రోత్పత్తియయినది.

శ్లో॥ ఏతత్త్రితయాభిన్న స్వగురుస్తదభేదభావనాదార్ఢ్యాత్ ।
తేన గణేశాదిమయస్తద్వయయాచ స్వయంతథారూపః॥

తా॥ మంత్రము, దేవత, చక్రము, అనునీమూడింటికి దృఢ
మైన అభేదధ్యానమువలన తనగురువు ఆమూడింటితో భేదము
లేనివాడును, గణేశ గ్రహనక్షత్ర యోగినీరాశిపీఠములయొక్క
స్వరూపుడును, గురుకృపచేత తానును (సాధకుడు) అట్టిరూప
ముగలవాడే. ॥ 47 ॥

శ్లో॥ ఇత్థం మాతా విద్యా చక్రం స్వగురు స్స్వయంచేతి ।
పంచానామపి భేదాభావో మంత్రస్య కౌలికార్థోయం॥

తా॥ ఇట్లు పరదేవతకు, మంత్రమునకు, చక్రమునకు, తన
గురువునకు, తనకును భేదములేకపోవుటయే కౌలికార్థము. ॥48

కౌలికార్థము సమాప్తము.

6 సర్వరహస్యార్థము॥

శ్లో॥ ద్వాదశ షోడశ దశభి స్తపన శశి దహన కలాభిరాకీ
ర్ణైః । పంచాశద్భిర్వర్ణైః రభిన్నదేహాకులీనకుండలినీ ॥ 49 ॥
బిసతన్వీ తటిదాభా మూలాధారస్థ పద్మశృంగాటాత్ । భిత్వా
మూలహృదాజ్ఞాగతవహ్నిరవీందుమండలత్రితయం ॥ 50 ॥

తా॥ సూర్యకళలైన తపిన్యాదులు 12ను కకారము మొదలు
కొని క్రమముగా ముందుకు పండ్రెండక్షరములతోను, భకా
రము మొదలుకొని క్రమముగా వెనుకకు 12 అక్షరములతోను,
చంద్రకళలైన అమృతాదులు 16ను అకారాది 16 అచ్చులతో

ను, అగ్నికళలయిన ధూమ్రార్చి మొదలగునవి పదియును య కారము మొదలుకొని పదియక్షరములతోను, కూడికొనియు న్నవి. ఇట్లు ఏబదియక్షరములతో ఐక్యముకలది కులకుండలియ నబడును. ఆకుండలి త్రికోణమునకు పైని మూడున్నరచుట్లు వలయాకారముకలిగి అధోముఖముగకూర్చుండినదై యోగమ ర్యాద తెలిసిన యోగులచేత ఊర్ధ్వముఖముగా లేపబడుచున్నది ఆకుండలి తామరకాడలోని ధారమువలె సూక్ష్మముగనుండి మెరుపుతీగవంటికాంతితో మూలాధారపద్మమునుండి బయలు దేరి మూలాధార, అనాహత, ఆజ్ఞాచక్రములందలి అగ్ని,సూర్య చంద్రమండలములు మూడింటిని భేదించుచున్నది.

శ్లో॥ సా వ్యోమ్ని చిచ్ఛరీరక మండలమధ్యేఽకులేన (వ్యో మని చిచ్ఛశిమండలమధ్యేత్వకులేన) సంగమ్య । ఉభయాంగ సంగజన్యం ప్రవాహయంతీ సుధాపూరం ॥ 51 ॥

తా॥ మూలాధారమునుండి బయలుదేరిన కులకుండలి పర మవ్యోమయందు జ్ఞాన, చంద్రమండలమందలి అధోముఖసహ స్రదళకమలములమధ్యనున్న అకులకుండలితోకలిసికొని రెండిం టియొక్క సంబంధమువలన పుట్టిన అమృతధారను ప్రవహింప చేయుచు డాకిన్యాదులయొక్క మండలములను తడుపుచున్నది. పరమవ్యోమ యనగ లలాటమునకు పైని కపాలోర్ధ్వభాగమున కంతమున రెండుఅంగుళములకు పైనున్న ద్వాదశాంతమనెడి శిరస్సుయొక్క ప్రదేశము ॥ 51 ॥

శ్లో॥ స్వయమపి తత్పానవశాత్ మత్తాభూత్వా పునశ్చ తేనైవ । (సుషుమ్నా) మార్గేణ పరావృత్య స్వస్మిన్ స్థానే సుఖం స్వపితి ॥ 52 ॥

తా॥ అమృతపానసంబంధమువలన కుండలియును మదించి తిరిగి ఆసుషుమ్నామార్గముచేతనే వెనుకకువచ్చి తనస్థానము నందు సుఖముగా నిద్రించుచున్నది. ఇవి యోగులకు అనుభవసిద్ధము శాస్త్రము తెలిసి అనుభవములేనపుడు గురుముఖము వలననే విచారణచేసి తెలిసికొనతగినది.

సాతూద్విదైవ్యపా నతతో భిన్నా (శివా) జగన్మాతా।
అస్యాస్స్వాభిన్నత్వం శ్రీవిద్యాయా రహస్యార్థః॥ 55॥

తా॥ ఈకుండలినియు శ్రీవిద్యయే కాని యన్యముకాదు. కనుక ఈకుండలి, శ్రీవిద్య, పరదేవత, తాను సకరూపులే కాని వీరికి భేదమేమియులేదు.

8 నామార్థము—9 శబ్దరూపార్థము॥

శ్లో॥ తత్తద్వర్ణార్థేయం తత్తద్వర్ణస్వరూపేయం।
ఇతితు శ్రీవిద్యాయాః నామార్థః శబ్దరూపార్థః॥ 56॥

తా॥ ఈపరదేవత విద్యయందుగల ఆయావర్ణములకు అర్థమయినది గనుక నామార్థము. ఆయావర్ణశబ్దములచేత అకారము మొదలగు ఏబదియెనిమిది వర్ణములు గ్రహింపబడుచున్నవి కనుక శబ్దరూపార్థము. నామార్థము మూడు విధములు. 58 వర్ణములుగలది అని 37 వర్ణములు గలదని లేక 15 వర్ణములు గలదని॥

10 నాక్షైకదేశార్థము॥

శ్లో॥ కల్యాణ్యేకాక్షర్యా వీశతీచాపి లలితాచ। ఇత్థం నామ త్రిశతీ వాచ్యోర్థః తత్తదక్షరస్యాపి॥ 57॥ తిథిమిత బిందుగణోత్తరగజరసగిరిదస్రనామసంఖ్యాకాః। అర్థాభవంతి యోగాత్ నామ్నో నాక్షైకదేశస్య॥ 58॥

తా॥ కల్యాణి, ఏకాక్షరి, ఈశిత్రి, లలిత, అని ఆయా అక్షరములకు అర్థము త్రిశతినామములలో చెప్పబడినది. నామమునకును, నామములో కొంతభాగమునకును సంబంధమువలన 15 బిందువులు అంతమునందుగల 8-6.7-2-3 సంఖ్యగల అర్థములగును. నామార్థ, శబ్దరూపార్థ, నామైకదేశార్థముల లో మూడవదైన నామైకదేశార్థమందు నామములో కొంత భాగమయిన ఒక్కొక అక్షరమునకు 19 విధములయిన అర్థము చెప్పుటవలన ఇన్ని అర్థములగును. "అంకానాం వామతో గతిః" అను శాస్త్రమువలన ముందుగా 15 బిందువులను వ్రాసి వానికి వామభాగమునందు 8 మొదలగు సంఖ్యలను క్రమముగా వ్రాయవలయును. ఈప్రకారము అంకెలను వ్రాయగా 327 పరార్థములు 68 అంత్యములుగల అర్థభేదములు త్రిశతికి కలుగుచున్నవి. (327 68 000000000000000) ఒకటి, పది, నూరు, వెయ్యి, పదివేలు, లక్ష, పదిలక్షలు, కోటి అనియు, అర్బుదం, అబ్జం, ఖర్వం, నిఖర్వం, మహాపద్మం, శంఖం, అనియు, తరువాత జలధి, అంత్యం, పరార్థం అనియు క్రమముగా పదిరెట్లు ఎక్కువకలిగిన పేర్లు లీలావతియందున్నవి.

11 శాక్తార్థము॥

శాక్తార్థము రెండువిధములు। అవయవార్థము, శక్తి సమూహార్థము అని॥ అవయవార్థమనగా పరదేవతయొక్క అవయవములను వర్ణించుట॥

శ్లో॥ వాక్కామశక్తికూటై రవయవశో విగ్రహోమాతుః।
ప్రతిపాద్యోత్రాకంఠా దామధ్యాదాచ పాదాగ్రాత్ ॥

తా॥ ఈఅవయవార్థమునందు కంఠపర్యంతమును, కంఠము

మొదలు మధ్యమమువరకును, మధ్యమము మొదలు పాదాగ్రమువరకును, వాగ్భవ, కామరాజ, శక్తికూటములను భేదముచేత పరదేవతకు అవయవవిభాగము చెప్పబడినది.

శక్తిసమూహార్థము॥

శ్లో॥ వేధో భారత్యౌ మాధవలక్ష్మ్యౌ రుద్రపార్వత్యౌ।
రేఫాంతవర్ణషట్కస్యార్థాః క్రమశో విజానీయాత్॥

తా॥ రేఫవరకుగల ఆరక్షరములకు క్రమముగా బ్రహ్మయు సరస్వతి, విష్ణువు, లక్ష్మీదేవి, శివుడు, పార్వతి అనువారర్థము.

శ్లో॥ తావతాస్సకలాఅపి కామకలావేవ నతతోన్యాః।
సామానాధికరణ్యాదీకారేణాయమర్థోస్య ॥ 61 ॥

తా॥ వాణీబ్రహ్మాదులనుచెప్పు రేఫాంతవర్ణషట్కముతో కామకలారూపమగు ఈకారము సమానమంత్రమందు చెప్పబడి నందున వీరుఆరుగురును కామకలారూపులేకానియితరులుకారు.

శ్లో॥ అయమేవ కూటయోరపి పరయోరర్థః పరంతుతా తీయే। ద్వైతీయీక ద్వైతీయీక హకారస్సకారతఃపూర్వః॥ 62॥ అన్వయితిర్యోక్షరశక్త్యక్తే శ్శక్తైః నిభావ్యతాత్వాత్ । వామేచ్ఛాదికశక్తిమయత్వోక్తే రేవశాక్తార్థః ॥ 63 ॥

తా॥ ఇట్లే తక్కినరెండుకూటములకును అర్థము. కానిరెండవకూటమందున్న రెండవహకారము మూడవకూటమునందు సకారముకంటె పూర్వమునందు (మొదటనున్నదిగా) అక్షరక్రమమువలన అన్వయము చెప్పవలయును. దీనివలన మూడుకూటములు సమానవర్ణములగును. వాణీ బ్రహ్మాదులను చెప్పెడి యీయారక్షరములే వామేచ్ఛాది శక్తిరూపములగుటవలన మంత్రమునకు శక్తిసమూహము అర్థము.

12 సామరస్యార్థము॥

శ్లో॥ కహయోర్లసయోరర్థా శివశక్తీశుద్ధయోరచోశ్శక్తిః॥
ఉభయోస్సమరవభావా హ్రల్లేఖాయాః పరంబ్రహ్మ॥

తా॥ కకార హకారములకు శివుడును, లకార సకారములకు శక్తియు అర్థము. కేవలముఅచ్చులగు ఎ,ఈలకు శక్తి అర్థము. హ్రీంకారములకు శివశక్తులిద్దరియొక్క సామరస్యమే అర్థము. అదే పరబ్రహ్మము.

బ్రహ్మైవ శివశ్శక్తిశ్చేతి ప్రత్యేకకూటార్థః।
శివశక్తిసామరస్యాద్విద్యాయావష సామరస్యార్థః॥

తా॥ శివుడును, శక్తియు శుద్ధబ్రహ్మస్వరూపమని ప్రతికూటమునకు అర్థము. శివశక్తులసామరస్యమువలననే విద్యకును ఈసామరస్యార్థము కలిగెను. "కత్రియం హాద్వయం చైవ శైవో భాగః ప్రకీర్తితః। శక్త్యక్షరాణి శేషాణి హ్రీంకార ఉభయాత్మకః" ఈవచనముచేత కకారములు మూడు హకారములు రెండును శివబీజములు. హ్రీంకారములు మూడును ఉభయస్వరూపబీజములు. మిగిలినవి శక్తిబీజములు అని చెప్పబడెను.

13 సమస్తార్థము॥

కనదీప్తావితిధాతోః ప్రకాశకత్వం కకారార్థః।
అధ్యయనార్థకతేజస్యాదేకారస్తదీయకరణార్థః॥ 66॥

తా॥ కనధాతువు ప్రకాశను చెప్పును. దీనివలన కకారమునకు ప్రకాశింపచేసుట అర్థము. ఎకారమునకు ప్రకాశకలుగ చేయుటని అర్థము.

శ్లో॥ వర్ణాద్వయమేలనతః ప్రకాశికాబుద్ధిరిత్యర్థః।
ఈవ్యాప్తావితి ధాతోస్తస్యావ్యాప్తిస్తృతీయవర్ణార్థః॥

తా॥ ఈ రెండు అక్షరముల సమష్టివలన ప్రకాశింపచేయు బుద్ధి అని అర్థము. ఈఙ్ అనే ధాతువునకు వ్యాపించుట అని అర్థమగుట వలన ఈకారమునకు బుద్ధి వ్యాపించుట అర్థము.

శ్లో॥ తస్యాలహార్యాధిక్యం తన్నిర్మాణం లకారార్థః । హన హింసాయామితి వై శౌర్యం ప్రత్యర్థి హననకరణత్వాత్ ॥ 68 ॥

తా॥ అట్టిబుద్ధిని అధికముగా వ్యాపింపచేయుట లకారమునకు అర్థము. హనధాతువు హింసను చెప్పును. గనుక హకారమునకు అంతశ్శత్రువులయొక్క నాశమునకు కారణమగు పరాక్రమము అర్థము.

శ్లో॥ సంభోగసాధనం ధనముపభోగార్థాత్ । స్యతేః సునోతేర్వా । కముకాంతావితి ధాతోరిచ్ఛావిషయోంగనాదిః కం ॥

తా॥ విశేషభోగములకు సాధనమగు ధనము సోధాతువువలనగాని, సుధాతువువలనగాని పుట్టినసకారమునకు ఉపభోగము అర్థము. కముధాతువునకు ఇచ్ఛ యర్థము. కనుక కవర్ణమునకు ఇచ్ఛలోవిషయమగు స్త్రీ మొదలగునవి అర్థము.

శ్లో॥ ఏషాం గమనం ప్రాపణమోహాఙ్ గత్యర్థధాతుజస్యం హం । తస్యాతిశయోలహరీ తత్రశ్లిష్టస్స్వవర్ణదీర్ఘేణ ॥ 70 ॥ ఈకార స్తస్యార్థః కీర్తిస్సర్వాసు దిక్షు దీప్తత్వాత్ । ఈ వ్యాప్తావితి ధాతోర్నిర్మితిరనయోర్మకారార్థః ॥ 71 ॥

తా॥ పరాక్రమమును, ధనమును, స్త్రీ మొదలగు వానిని పొందించుటయే గత్యర్థముగల హకారమునకు అర్థము. అట్లు విశేషముగా పొందించుటయే లహరీ అను మూడు అక్షరములకు మిళితార్థము. ఈకారమునందు సవర్ణదీర్ఘము చేత రెండు ఈకారములు కలిసియున్నవి. ఒక ఈకారమునకు

కీర్తియు, రెండవ ఈకారమునకు వ్యాప్తియు, మకారమునకు వీనిని వ్యాపింపచేసుటయు అర్థము.

శ్లో॥ వాగ్భవకూటస్యార్థః సూక్ష్మమతివ్యాపనాధిక్యం ।
శౌర్యధన స్త్రీ (శ్రీ) యశసామాధిక్యం కామరాజార్థః ॥72॥

తా॥ సూక్ష్మబుద్ధిని అధికముగా వ్యాపింపచేసుట వాగ్భవకూటమునకు అర్థము. పరాక్రమము, ధనము, స్త్రీ, కీర్తి, వీనియొక్క ఆధిక్యము కామరాజకూటమునకు అర్థము.

ఏతే సమ్యక్కలయతి సకలవాత్ తేహాకారస్యాత్ ।
నిఖిలజగత్సంహర్త్రీత్యర్థ స్తస్యాపి వర్ణస్య ॥ 73 ॥

తా॥ ఈరెండుకూటములఅర్థమును లెస్సగా గలిగించుట సకలశబ్దమునకర్థము. హృధాతువునకు హరించుట అర్థముండుటవలన సమస్తలోకములను సంహరించునదియని హ్రాకారమునకర్థము.

ఈకారః ప్రశ్లిష్ట స్సృష్టిస్థితిరూపదీప్తికర్త్ర్యర్థః ।
యద్వా హృదిఖే దహరే ప్రకాశతే తేన మాతాహ్రీః ।

తా॥ మిగిలిన ఈకారమునకు సృష్టి, స్థితి, రూపమగు కాంతిని చేయునదని అర్థము. లేక హృదయాకాశమునందు ప్రకాశించుచున్నది గనుక పరదేవత హ్రీః అని చెప్పబడుచున్నది.

సకలాంతేన పదేన హ్రీకారే కర్మధారయః కార్యః ।
తస్య విశేష్యమస్యాన్నాదార్థ స్సంవిదర్థోవా ॥ 75 ॥

తా॥ సకలశబ్దము అంతమందుగల పదమునకును, హ్రీశబ్దమునకును కర్మధారయసమాసము చేయతగినది. దానికి విశేష్యమగు మకారమునకు నాదముగాని, జ్ఞానముగాని అర్థము గనుక బుద్ధి, శౌర్యము, ధనము, స్త్రీ, కీర్తి యనువానిని విశే

వముగా చేయునదియు, సమస్తజగత్సృష్టి స్థితి సంహారముల ను చేయునదియు, హృదయాకాశమునందు న్నదియు, నాద, జ్ఞాన స్వరూపమయినదయు నగు బ్రహ్మమే. మంత్రమునకు అర్థము.

శ్లో॥ ధాతోర్బహ్వర్థత్వాత్ బహులగ్రహణాత్ పృషోదరాదిత్వాత్ । ఆకృతిగణపాఠేన స్వేచ్ఛానుగుణాదుణాది కల్పనతః॥ 76 ॥ ఛందసి సర్వవిధీనాం వైకల్పికతావశా దముష్యమనోః । సిద్ధైః కథితేఽర్థేస్మిన్ వైయాకరణానుశాసనానుమతిః ॥ 77 ॥

తా॥ ధాతువు అనేకర్థములుకలదగుటవలన బహులశబ్దము యొక్క గ్రహించుటవలనను, పృషోదరాది ఆకృతిగణమందు పఠించుటవలనను తనఇచ్ఛకు అనుగుణముగా ఉణాదిప్రత్యయములను చేయుటవలనను ఛందస్సునందు సమస్తశాస్త్రములకు వికల్పముండుటవలనను, మంత్రమునకు ఈఅర్థము చెప్పుట వ్యాకరణశాస్త్రసమ్మతమయియున్నది. ॥ 76_77 ॥

శ్లో॥ బహుతరసమాసయోగాత్సమస్తపురుషార్థసాధనతోక్తేః । సంక్షేపాత్సారోక్తేః శ్రీవిద్యాయాస్సమస్తార్థః ॥ 78 ॥

తా॥ అనేకసమాసములయొక్క సంబంధమువలనను, అనేక పురుషార్థములకు సాధనముగా చెప్పుటవలనను, స్వల్పశబ్దమువలననే ముఖ్యార్థము చెప్పుటవలనను శ్రీవిద్యకు ఇదిసమస్తార్థము.

14 సగుణార్థము.

కోవిధిరేకారో హరిరకార ఈశస్తవార్థమీడపదం ।
ద్విస్వరమధ్యగతస్య డకారస్య లకారాదేశః ॥ 79 ॥

తా॥ క కారము బ్రహ్మను, ఏకారము విష్ణువును, అకారము శివుని చెప్పును. ఆలకారము ఏకారమునందు పూర్వరూపము

చేత కలిసియున్నది. ఈడశబ్దమునకు స్తోత్రము అర్థము. రెండు అచ్చులైన ఈకారమునకును, డకారముమీదనున్న అకారమునకును మధ్యనున్న డకారమునకు లకారమాదేశమగును.

తేన ఋగ్వేదాత్మత్వం సూచితమాద్యస్య కూటస్య।
క్రమశోఽగ్రిమకూటయుగే తేనయజుస్సామతా సిద్ధా ॥ 80॥

తా॥ కనుక మొదటికూటమునకు ఋగ్వేదరూపత్వము సూచింపబడినది. క్రమముచేత తక్కిన రెండుకూటములకు యజుర్వేద సామవేదరూపములని సిద్ధించినది.

హ్రీమితి నామవిశేష్యం నపుంసకం బ్రహ్మలక్షకత్వేన।
విధిహరిగిరిశైరీడ్యం బ్రహ్మేతి ప్రథమకూటార్థః ॥ 81 ॥

తా॥ హ్రీం అనునది విశేష్యము. బ్రహ్మను చెప్పుటచేత నపుంసకలింగము. బ్రహ్మ విష్ణు శివులచేత స్తోత్రముచేయబడు బ్రహ్మమని మొదటికూటమునకు అర్థము.

శ్లో॥ హసకంతు హసద్వదనం మతం కకారస్య వదనవాచిత్వాత్ । యద్వా హస ఆనందః కస్సూర్యో హస్తు చంద్రస్స్యాత్ ॥ 82 ॥ ఏతౌ లౌ నయనే యస్యైశక్త్యా హాలం రవీందునేత్రమితి। తేన ప్రకాశకత్వాత్ చిద్రూపత్వంచ నిగదితంభవతి॥

తా॥ "హస" శబ్దమునకు ప్రకాశించుటయు, "క" శబ్దమునకు ముఖమును అర్థము. కనుక "హసక" శబ్దమునకు ప్రకాశించుచున్న ముఖముకలదని అర్థము. లేక "హస" శబ్దమునకు ఆనందము అర్థము. కకారమునకు సూర్యుడును, హాకారమునకు చంద్రుడును, లకారమునకు నేత్రములును అర్థము. కనుక "హసకహల" అనుశబ్దముచేత పరమేశ్వరి సూర్యచంద్రులు నేత్రములుగల్లదై ఆనందరూపయగుటవలన చిద్రూపయని సిద్ధించినది.

విధిహరిగిరీశేడ్యత్వే హేతూపతే హసత్వ కహలత్వే।
తేనాత్మమితానందం చిద్బ్రహ్మేతి ద్వితీయకూటార్థః॥84॥

తా॥ రెండవకూటముచేత పరమేశ్వరి సూర్య చంద్రులు నేత్రములుగలదై ఆనందరూపయగుటవలన బ్రహ్మవిష్ణుశివులచేత స్తోత్రముచేయబడు పరమానందమయిన చిద్బ్రహ్మమని చెప్పబడుచున్నది.

సకలాభిన్నహితం సకలం బ్రహ్మేతు తృతీయకూటార్థః।
ఇత్థం గుణగణకథనాత్. విద్యాయా ఏవ సగుణార్థః॥85॥

తా॥ మూడవకూటమందలి సకలశబ్దము చేతపరమేశ్వరిసమస్తకళల (విద్యల) తోకూడిన పరబ్రహ్మమని చెప్పబడుచున్నది. ఇట్లు గుణసమూహమును చెప్పుటచే విద్యకు ఇది సగుణార్థము.

10 వ ప్రకరణము

గురుశిష్యలక్షణకథనము.

గురూపదేశములేని విద్య నిష్ప్రయోజనము. సద్గురువువలన సచ్ఛిష్యునకుపదేశింపబడు నెడల పురుషార్థములు సిద్ధించును. కనుక గురుశిష్యలక్షణములు ముఖ్యముగ దెలియవలయును.

త్రిశతి 71 లక్ష్యార్థా॥

శం॥ వ్యా॥ మనోవిలయరూప హఠ రాజయోగాది సాధనపరిపాకవశేన సాక్షాత్కృతం చైతన్యం లక్ష్యమిత్యుచ్యతే। అర్థ్యతే యాచ్యతే గురుంప్రతి ఇతి అర్థః। లక్ష్యోయోఽర్థః। చిత్స్వరూపపరమానందరూపః। సోపి సైవేతి తథా॥

తా॥ మనోలయరూపములగు హఠయోగము, రాజయోగముమొదలగు దృఢసాధనములచేత సాక్షాత్కరింపబడిన చైతన్యము లక్ష్యమనబడును. గురువులనాశ్రయించి తెలియదగిన చిదానందస్వరూపమే చిచ్ఛక్తి. వాచ్యార్థమును విడిచి యీ లక్ష్యార్థమును గ్రహించుటకు గురుశిష్యలక్షణము చెప్పతగినది.

వరివస్యారహస్యము— శ్లో॥ సద్గురుకులతఃకృపయా లబ్ధాకామానియం సూతే। నిజబుద్ధిమాత్రజన్యా పాపం కన్యా యథా స్వైరా॥

సద్గురుకృపచేత పొందబడిన ఈవిద్య ధర్మార్థ కామమోక్షములనిచ్చును; స్వబుద్ధిమాత్రముచే గ్రహించిన విద్య తనకన్యనుపొందినంతపాపమునిచ్చును.

ద॥ సం॥ 10అ॥ గురుశిష్యవిధిం దేవి సమ్యగ్వక్ష్యామ్యసంశయం ।**॥ జితేంద్రియో జితక్రోధో బ్రహ్మవిద్యాపరాయణః । బ్రహ్మనిష్ఠః శుచిర్దాంతో దుష్ప్రవృత్తిగ్రహవర్జితః। మేధావీ వీతరాగశ్చ శాంతోదాంతస్సమాహితః। శ్రద్ధావానసూయశ్చ సమ్యగాగమతత్త్వవిత్ । అంతర్యాగపరో నిత్యం న్యాసక్రియవిశోధితః। చిద్విద్యార్థసమాధిస్థః సాంప్రదాయ విచక్షణః॥ 4॥ సమ్యక్సంపుటితజ్ఞానీ సదాచారపరోఋజుః। ప్రత్యగ్బ్రహ్మైక్యనిపుణ శ్చిద్విద్యాకర్మతత్పరః। బాహ్యార్చనపరిత్యాగీ సదాంతర్యాగయోగవిత్ । బాహ్యాంతరాత్మసందృష్టి నిర్ధూతాఖిలకల్మషః। శక్తిమాత్రపరిజ్ఞానీ శక్తితత్త్వార్థవిత్తమః। ఏతాదృశో గురుశ్శ్రేష్ఠో బ్రహ్మవిద్యాపరిగ్రహే॥ 7॥

తా॥ ఈబ్రహ్మవిద్యను అపేక్షించువాడు ఇంద్రియనిగ్రహము, క్రోధనిగ్రహము, బ్రహ్మవిద్యయందు ఆసక్తి, బ్రహ్మ

ధ్యానము, పరిశుద్ధి, మనోనిగ్రహము, దుష్టప్రతిగ్రహము లేక పోవుట, మంచిబుద్ధి, వైరాగ్యము, శమము, దమము, సమాధి శ్రద్ధ, అవమానము లేకపోవుట, ఆగమములను బాగుగా తెలిసికొనుట, అంతర్యాగము, షోఢా, మహాషోఢా, శ్రీచక్ర, న్యాసములను తెలిసియుండుట, చిద్విద్యయొక్క అర్థమును విచారణచేయుట, సాంప్రదాయములు తెలిసియుండుట, యుక్తమగు జ్ఞానము, సదాచారమునందాసక్తి, న్యాయప్రవృత్తి, జీవబ్రహ్మములకు ఐక్యబుద్ధి కలిగియుండుట, చిద్విద్యాకర్మలయందాసక్తి, బాహ్యార్చననువిడిచి సదా అంతర్యాగమునందాసక్తి, సర్వత్ర ఆత్మదృష్టిచేత పాపములు లేకపోవుట, శక్తిసూత్రములనెరిగియుండుట, పరదేవతయొక్క తత్వమును తెలిసియుండుట మొదలగు గుణములుగల గురువును ఆశ్రయింపవలయును.

వరివస్య॥ శ్లో॥ బంధనం యోనిముద్రాయా మంత్రాణాం పీఠ్యయోజనం। గురోర్లక్షణమేతావదాదిమాద్యంతువేదయేత్.

తా॥ యోనిముద్రను కూర్చుటయు, మంత్రములయొక్క తాదాత్మ్యవిమర్శమును, అకార హకార స్వరూపవిమర్శమును తెలిసియుండుటయే గురువుయొక్కలక్షణము॥

కులార్ణవము— ఆనందాద్వైజకవస్తోత్ర ధ్యానహోమార్చనాదిభిః। జ్ఞానోపదేశసామర్థ్యం మంత్రశుద్ధిమపీశ్వరి। బోధకత్వంచ విజ్ఞాయ శిష్యోభూయాన్నచాన్యథా॥

తా॥ ఆనందశాంత్యాదులుగలిగి వానిచేతను, జప, స్తోత్ర, ధ్యాన, హోమార్చనాదులచేతను, జ్ఞానమునుపదేశించు సామర్థ్యమును, మంత్రశుద్ధియును, శిష్యునికిబోధచేయు నేర్పుమగల గురువునే శిష్యుడు ఆశ్రయింపవలసినది.

శ్రీయూసాగరము॥ శ్రీగురుః పరమేశాని శుద్ధవేషో మనోహరః। సర్వలక్షణసంపన్న స్సర్వావయవశోభితః॥ అగ్రగణ్యో గభీరశ్చ పాత్రాపాత్రవిశేషవిత్। శివవిష్ణుస్సమ స్సాధుర్న చ దర్శనదూషకః। నిత్యే నైమిత్తికే స్యేచ రతః కర్మణ్యానిందితే। యదృచ్ఛాలాభసంతుష్టో గుణదోషవిభేదకః। ఇత్యాదిలక్షణోపేతః శ్రీగురుః కరుణావహః॥

తా॥ ఓపార్వతీ దంభవేషములేకుండ మనోహరమయిన ఆకారము, సర్వావయవశోభితుడు, సర్వలక్షణములు, సుస్వభావము గలిగి, అగ్రగణ్యుడు, గంభీరుడు, పాత్రాపాత్రవివేకవిచక్షణుడు, శివవిష్ణుసమభావుడు, సాధువు, అన్యమతమునుదూషించనివాడు, అనిందితనిత్యనైమిత్తికకర్మనిరతుడు, యదృచ్ఛాలాభసంతుష్టుడు, గుణదోషవివేచకుడు నగుగురువు తనకరుణచే శిష్యునుద్ధరింపచేయగలడు.

ఆగమము— శ్విత్రీచైవ గళత్కుష్ఠీ నేత్రరోగీచ వామనః। కునఖీ శ్యావదంతశ్చ స్త్రీజితో హ్యధికాంగకః। హీనాంగః కపటీ రోగి బహ్వాశీ బహుజల్పకః। ఏతైర్దోషైర్విహీనో యః సగురుశ్శిష్యసంమతః॥ ఇతి॥

తా॥ శ్వేతము, కుష్ఠము, నేత్రరోగము, మిగులపొట్టితనము పుప్పిగోళ్ళు, పుప్పిదంతిములు, విశేషకామము, అధికాంగములు, హీనాంగములు, కాపట్యము, రోగము, అతిభోజనము, అతిసంభాషణము మొదలగుదోషములులేని గురువు శిష్యునిచే సేవింపతగినవాడని ఆగమము చెప్పుచున్నది.

పరీక్షాకాలము॥

క్షానేనక్రియయావాపి గురుశ్శిష్యం పరీక్షయేత్। సంవత్స

రం తదర్ధంవా తదర్ధార్ధంవా ప్రయత్నతః। శిష్యోపి లక్షణైరే తైః కుర్యాద్గురుపరీక్షణం ॥ ఇతి ॥

తా॥ గురువు శిష్యునియొక్క తెలివిని, గుణములను, వ్యాపారములను, ఒకసంవత్సరముగాని, ఆఱునెలలుగాని, అధమము మూఁడునెలలుగాని పరీక్షించి వానిని గ్రహింపవలయును. శిష్యుడును గురువుయొక్క జ్ఞానవ్యాపారములను అరసి కనిపెట్టి వానిని ఆశ్రయింపవలయును.

సూ॥ సం॥ ఉత్తమః పంచధాప్రోక్తో గురుర్బ్రహ్మానువేదిభిః బ్రహ్మచారీ గృహస్థశ్చ వానప్రస్థశ్చ భిక్షుకః। అతివర్ణాశ్రమీ చేతి క్రమాచ్ఛ్రేష్ఠో విచక్షణః ॥

తా॥ బ్రహ్మచారి, గృహస్థు, వానప్రస్థు, సంన్యాసి, అవధూత అను వీరైదుగురిలో క్రమముగ మొదటివారికంటె తరువాతివారు శ్రేష్ఠులని బ్రహ్మవేత్తలు చెప్పెదరు.

గురుః గృహస్థప్వైకో నకదాచిద్యతిర్గురుః।
కేవలకామ్యపరోయం నియమః॥

తా॥ గృహస్థే గురువుగాని యతీశ్వరుఁడు గురువుగా నుండ కూడదు అనునిషేధము కామ్యవిషయములోగాని మోక్షవిషయములోగాదు. మోక్షవిషయమందు గురువుగానుండవచ్చునని భావము.

సూ॥ సం॥ రు॥ ఖం॥ 4 అధ్యాయము॥

త్రిచతుర్వత్సరం శిష్యం పరీక్ష్య సతతం పునః। ఈశ్వరాదేశతో దేయో మంత్రోయం మంత్రిసత్తమైః। అపరీక్ష్య ప్రదానేన శీఘ్రం మృత్యుమవాప్నుయాత్। అర్జితః పురుషార్థోపి వృథా భవతి తస్యతు ॥ ఇతి ॥

తా॥ శిష్యుని మూడు నాలుగు సంవత్సరములు నిరంతరము పరీక్షించి ఈశ్వర ప్రేరణమువలన మంత్రము నుపదేశింపవలసినది. పరీక్షింపక నుపదేశించుటచేత శీఘ్రముగా మృత్యువు ప్రాప్తించును. తనపురుషార్థముగూడవ్యర్థమగును. అనగా సంపాదించిన పురుషార్థము చెడుట శీఘ్రమరణము మొదలగు దోషములు గురువునకు తటస్థించును.

సూ॥ సం॥ య॥ ఖం॥ 4 అధ్యాయము॥

ఆచార్యముఖతః ప్రాజ్ఞా స్సిద్ధ్యత్యేవాచిరేణతు ।
ఆచార్యరహితో మంత్రః పుంసోనర్థస్య కారణం ॥

తా॥ గురువుచేతనుపదేశింపబడిన మంత్రము శీఘ్రకాలములోనే సిద్ధించును. గురూపదేశములేకుండగ నభ్యసించిన మంత్రము ఆపదనుపుట్టించును.

పరీక్షలేకపోవుటవలన కలుగు హాని॥

శ్లో॥ గురుశిష్యావుభౌ మోహాదపరీక్ష్య పరస్పరం । ఉపదేశం దదద్గృహ్ణన్ ప్రాప్నుయాత్తాం పిశాచతాం ॥ అశాస్త్రీయోపదేశంతు యోగృహ్ణాతి దదాతిచ । భుంజాతే తావుభౌ ఘోరాన్నరకానేకవింశతిం ॥ అనర్హే మంత్రవిజ్ఞానం నతిష్ఠతి కదాచన । తస్మాత్పరీక్ష్య వక్తవ్యం అన్యథా నిష్ఫలంభవేత్ ॥ యఃస్నేహభయలోభాద్యై రయోగ్యం యదిదీక్షయేత్ । దేవతాశాపమాప్నోతి కృతంచేన్నిష్ఫలం భవేత్ ॥

తా॥ ఒకరినొకరు పరీక్షింపక మోహమువలన గురువుఉపదేశించినను, శిష్యుడుఉపదేశమును పొందినను, ఉభయులు పిశాచరూపమును బొందుదురు. శాస్త్రసమ్మతముకాని యుపదేశము చేసినవారును, పొందినవారును ఉభయులు నిరువదియొక్క నర

కములను బొందుదురు. అయోగ్యునియందు మంత్రశక్తి యున్నను ఉండదు. గనుక పరీక్షించి ఉపదేశింపవలయును. లేని యెడల వ్యర్థమగును. ఎవరైనను స్నేహము, భయము, లోభము మొదలగు కారణములచేత అయోగ్యునకు దీక్ష నిచ్చిన యెడల వారిని దేవతలు శపింతురు. వారు చేసినదియు నిష్ఫలమగును.

గురుదోషములు.

సూ॥ సం॥ శూద్రాణాంచ తథా స్త్రీణాం గురుత్వం న దాచన । ఇతి శివః ॥

తా॥ స్త్రీలుగాని, శూద్రులుగాని, ఉపదేశించుటకు అర్హు [లుకారు.

శ్లో॥ నాస్తికాన్ భిన్నమర్యాదాన్ కృతఘ్నాన్ వేదనిందకాన్ । మంత్రాక్షరోపదేశేతు దూరతః పరివర్జయేత్ ॥
ఇతి సనత్కుమారశ్చ ॥

తా॥ పరలోకము లేదనువారిని, వర్ణాశ్రమమర్యాదకుభిన్నముగా ప్రవర్తించువారిని, ఉపకారమును మరచినవారిని, మంత్రోపదేశమునందు గురువులనుగాఁబొందక మూర్ఖముగా విడువవలయును.

శిష్యలక్షణాని—దత్తాత్రేయసం॥ 10 అ॥

శ్లో॥ నిత్యకర్మరతశ్శాంతో నిర్మలజ్ఞానదీపితః । నిర్ద్వంద్వో నిష్పరిగ్రాహీ ప్రయతశ్శాంతకల్మషః । గురుసేవాపరో నిత్యం గుర్వర్పితధనక్రియః ॥ 11 ॥ చిదైక్యావ్యగ్రచిత్తాత్మా సదా ధ్యానపరాయణః । విద్యావిశుద్ధధీర్నిత్యం సత్సంసర్గపరో మృదుః । పరస్త్రీవిముఖో బ్రహ్మ సమర్పితవిధిక్రియః । గురుపుత్రకళత్రేషు తత్పౌత్రాదిషు సక్తధీః । సమర్పితాత్మనిచయో వేదశాస్త్రవిచక్షణః । బ్రహ్మచారీ గృహస్థో వా వానప్రస్థః

భిక్షుకః । గుణై రేతైర్విశిష్టశ్చేచ్ఛిష్యత్వేతం నియోజయేత్ ॥

తా॥ నిత్యకర్మపరాయణుడు, శాంతుడు, నిర్మలమగు జ్ఞానముకలవాడు, శత్రుమిత్రభావము, సుఖదుఃఖభేదములేనివాడు, పరిగ్రహముచేయనివాడు, నియమముగలవాడు, తనధనవ్యాపారములను గురువునకర్పించెడివాడు, ఆత్మధ్యానమునందే స్థిరచిత్తముగలవాడు, జ్ఞానముకలవాడు, సత్పురుషులతో సహవాసమునపేక్షించువాడు. పరస్త్రీవిముఖుడు, బ్రహ్మార్పణబుద్ధిచే కర్మములుచేయువాడు, గురు పుత్ర పౌత్ర కళత్రాదులయందు భక్తిగలవాడును, తనవిగాభావించెడి చిత్తేంద్రియశరీరవ్యాపారధనాదులను గురుదేవతార్పణముచేయువాడును, వేదశాస్త్రములయొక్క విమర్శగలవాడు నగు బ్రహ్మచారిగాని, గృహస్థుగాని, వానప్రస్థుగాని, సన్యాసిగాని, శిష్యుడుగా గ్రహింపబడదగినవాడు.

ద॥ సం॥ 10అ॥ శ్లో॥ కశయా తాడితోవాపి క్రోధతో భర్త్సితోపివా । మహాప్రసాద ఇత్యేవ గురుం ప్రత్యనుమోదయేత్ । గురుం త్వంకృత్య హుంకృత్య గురుపుత్రాదికానపి । అరణ్యే నిర్జలే ఘోరే భవతి బ్రహ్మరాక్షసః । గుణై రేతైర్విశిష్టంతు శిష్యం సేవాపరాయణం । వర్షత్రయేణ దేవేశి గుణవంతం పరిగ్రహేత్ । చిద్విద్యాలాభమన్విచ్ఛన్ శిష్యో వర్షత్రయం ధనైః । సంపూజయేదథాచార్యం ధనలోభవివర్జితః । పరిచర్యాపరో భూయాత్కామక్రోధ వివర్జితః । యతోజాతస్త్వయం దేహస్తౌ మాతాపితరౌ స్మృతౌ । శతాంశైః పితృతః శ్రేష్ఠా మాతాభరణపోషణైః । శతాంశై ర్మాతృతః శ్రేష్ఠో గురురిత్యేవ కీర్త్యతే ॥

తా॥ గురువు తనను కొరడాతో కొట్టినను, తనమీద కోపము చేసినను, జపింపించినను, శిష్యుడువాటి నన్నిటిని గుర్వనుగ్రహముగానే తలంపవలెను. శిష్యుడు మహాప్రసాదమని అందు కుబ్రీతిగా గురువును సంతోషింపచేయవలెను. గురువునుగాని గురుపుత్రాదులనుగాని నీవునీవుఅని యేకవచనము ప్రయోగింపక బెదిరింపకయుండవలెను. కానిఅట్లుతిరస్కరించు నడలశిష్యుడు ఉదకములేని ఘోరారణ్యమునందు బ్రహ్మరాక్షసుడగును. శిష్యుని మూడుసంవత్సరములు పరీక్షించి గుణవంతుడైన వానినే గ్రహింపవలయును. చిద్విద్యాలాభమును బొందగోరిన శిష్యుడు మూడుసంవత్సరములు ధనముచే నాచార్యునిబూజించుచు ధనలోభమును, కామక్రోధములను విడిచి శుశ్రూష చేయవలెను. దేహమునకు కారణము తల్లితండ్రులు. భరణపోషణములంబట్టి తండ్రికంటె తల్లి నూరురెట్లు అధికురాలు. తల్లికంటె గురువు నూరురెట్లు అధికుడు.

శ్లో॥ గురౌ సన్నిహితే దారపుత్రాదీన్నతథా యజేత్ । అభావే స్వగురోర్దారపుత్రాదీన్గురువద్యజేత్ ॥ గురోస్సకాశాదప్రాప్తం రహస్యం తత్సుతాల్లభేత్ । అసంప్రాప్తౌ గురోరాత్మదీక్షాం తత్సుతతో లభేత్ ॥ ఇతి ద॥ సం॥ 10 అ॥

తా॥ గురుసన్నిధానమందు గురుభార్యను, గురుపుత్రాదులను గురువునువలె పూజింపనక్కరలేదు. గురువులేని కాలమందు గురుభార్యాదులను గురువునువలెనే పూజింపవలెను. గురువువలన ప్రాప్తింపనిరహస్యము గురుపుత్రునివలన తెలిసికొనవలెను. గురువువలన తరువాయిపడ్డ దీక్షను గురుపుత్రునివలన పొందవలెను.

శ్లో॥ నదేయమర్థలుబ్ధాయ పిశునాయాస్థిరాయచ। భక్తి శ్రద్ధావిహీనాయ శుశ్రూషావిముఖాయచ॥ ఇతి అర్ణవే॥

తా॥ ద్రవ్యలుబ్ధుడు, తంత్రములు చెప్పువాడు, స్థిరచిత్తములేనివాడు, భక్తిశ్రద్ధలులేనివాడు, శుశ్రూషను చెయ్యనివాడు నగు శిష్యునకుపదేశింపగూడదు.

శ్లో॥ స్వాహాప్రణవసంయుక్తం మంత్రం శూద్రే దదద్ద్విజః శూద్రశ్చండాలతామేతి విప్రశ్శూద్రత్వమేవహి॥ ఇతి అర్ణవే॥

తా॥ స్వాహాకారము, ఓంకారములతో కలిసిన మంత్రమును శూద్రునికి బ్రాహ్మణుడుపదేశించినయెడల నుభయులకు హాని కలుగును.

శ్లో॥ దాసస్య శివభక్తస్య హితప్రియకరస్యచ। శూద్రస్యాపి ప్రదాతవ్యం నమోంతం ప్రణవంవినా॥ వినా మంత్రైః ప్రణవేన స్త్రీశూద్రాణాం ప్రసాదకః। ప్రణవేనసమాయుక్తః స్త్రయోర్దవి విషోపమః॥ ఇతి ఆగమె॥

తా॥ దాసుడై శివభక్తుడై మంచిబుద్ధిగల శూద్రునకు ఓంకారమునువిడిచి నమశ్శబ్దము అంతమందుంచి మంత్రమునుపదేశింపతగును. శూద్రులకు ఓంకారములేనిమంత్రమే క్షేమమును చేయును. కాని ఓంకారములో కలిసినయెడల విషప్రాయమగును.

శ్లో॥ అమాత్యదోషో రాజానం భార్యాదోషం పతింయథా తథా శిష్యకృతో దోషో గురుం ప్రాప్నోత్యసంశయః॥ తస్మాచ్ఛిష్యం గురుర్నిత్యం పరీక్ష్యైవ పరిగ్రహేత్॥

తా॥ మంత్రిచేసినదోషము రాజును, భార్యచేసిన దోషము భర్తను పొందునటుల శిష్యుడుచేసిన దోషము గురువును

పొందును. కనుక శిష్యునిపరీక్షించి ఉపదేశింపవలయును.

ల॥ స॥ 713 గురుమండలరూపిణీ॥

వ్యా॥ అవిచ్ఛిన్నగురుపరంపర్యాక్రమాగతమిదం రహస్యం నతు పుస్తకే లిఖ్యతఇతి భావః అతఏవోక్తం యోగినీహృదయే॥ కర్ణాత్కర్ణోపదేశేన సంప్రాప్తమవనీతలఇతి॥

తా॥ ఎడతెగని గురుపరంపరాక్రమముచేత నీరహస్యవిద్య సంప్రాప్తమయినది. కాని పుస్తకమునందు లిఖించినదానినిపట్టి కాదు. అని యిందులభావము. అందుచేతనే యోగినీహృదయమునందు ఒకరిచెవినుండి మరియొకరిచెవియందు ఉపదేశించుటచేత భూలోకమునకు సంప్రాప్తమయినదని చెప్పబడినది.

ల॥ స॥ 171 లోభనాశినీ॥ లోభస్సర్వగుణాన్ హంతీతి నిందితం లోభం భక్తానాం నాశయతీతి తథా॥

తంత్రరాజే గురులక్షణకథనదశాయాం॥ అసంశయస్సంశయచ్ఛిన్నిరపేక్షో గురుర్మతఇత్యుక్త్వా తయోర్విశేషణయోర్లక్షణముక్తం॥

తా॥ లోభము సమస్తగుణములను హరించుటచే నిందితమగును. పరమేశ్వరి భక్తులయొక్క అట్టిలోభమును నశింపచేసును.

తంత్రరాజమునందు గురులక్షణప్రస్తావములో తనకు సంశయములేక యితరులసంశయములను పోగొట్టగలిగి దేనియందును అపేక్షలేనిగురువును సేవింపవలయునని గురువుయొక్కవిశేషలక్షణములుగూడ చెప్పబడినవి.

6వ గౌడపాదసూత్రవిద్యారణ్యభాష్యమునందు— యథా ఘటశ్చ కలశః కుంభశ్చైకార్థవాచకః। తథా దేవశ్చ మంత్ర

శ్చగుగ్ముశ్చైకార్థఉచ్యతఇతి సుందరీతాపనీయె॥ తస్మాదీశ్వరఏవ మంత్రిః ఈశ్వరఏవ గురుః సఏవ మంత్రాధిష్ఠానదేవతా। భేదాభావాత్ ఈశ్వరో గురురాత్మేతి వచనాత్ ॥

గుకారస్సదతి ప్రోక్తో రుకారో జ్ఞానవాచకః। సదోబ్రధానందసంజ్ఞోయం గురురిత్యభిధీయతే॥ గుకార స్త్వంధకారస్యాద్రుకార స్తన్నివారకః। అంధకారనివర్తిత్వా ద్గురురిత్యభిధీయతే॥ ఇతి వచనాత్తద్వైవాభేదః॥

తా॥ ఘటము, కలశ, కుంభము అనునవి ఒకేవస్తువును చెప్పునట్లే దేవత, మంత్రము, గురువు అనునవి యొకస్వరూపమే అని సుందరీతాపినీయశ్రుతియందు చెప్పబడినది. కనుక ఈశ్వరుడే మంత్రిస్వరూపుడు. గురుస్వరూపుడు. కనుక నీమూడును భేదముగలవికావు. గుకారము బ్రహ్మమును, రుకారము జ్ఞానమును చెప్పును కనుక గురుశబ్దమునకు బ్రహ్మజ్ఞానమును బోధచేయునదియని యర్థము. మఱియు గుకారమునకు అంధకారమును, రుకారమునకు తన్నివారణయును అర్థము. కనుక గురుశబ్దమునకు అంధకారనివృత్తి చేయునదని అర్థము. కనుక గురుమంత్రిదేవతలకు అభేదము.

11 వ ప్రకరణము

సిద్ధారి (మిత్రశత్రుమంత్ర) వివరణము.

సిద్ధారిచక్రమునుబట్టి కొన్నిమంత్రములు మిత్రవర్గములోను కొన్నిమంత్రములు శత్రువర్గములోను నుండును. అట్టిమంత్రములు పరీక్షించి పొందవలెను. కొన్నిమంత్రములకు సిద్ధారిశోధనమవసరము లేదు. అందులవివరణమేమనగా:—

హ్రీంకారాదులకు సిద్ధారిశోధన మవసరము లేదు.

ద॥ సం॥ 1౧అ॥ ప్రణవత్ర్యక్షరీమాయా వ్యోమబీజాదికో మనుః । ప్రాసాదమంత్రశ్చిద్విద్యా షడిమేస్యుః సమాస్మృతాః॥ సౌరాయే వైష్ణవాయేచ నృసింహస్యచ యేస్మృతాః । ఏతేషు మనవస్సర్వే సిద్ధారిపరివర్జితాః॥ సపిండబీజమంత్రాణాం వారాహస్వప్నలబ్ధయోః । పితృదత్తే మాతృదత్తే గుర్వనుగ్రహలబ్ధకే । నపుంసకాభిధే మంత్రే హంసార్ణమనవా అపి । ఏకద్వి త్ర్యాదిబీజేచ మనౌ పంచాక్షరే మనౌ । ఏకాక్షరేచ మాలాయాం వేదసిద్ధమనుష్వపి । మంత్రే ప్రేమాస్పదేవాపి సిద్ధారీన్ నైవ శోధయేత్ ॥ వైరిమంత్రాశ్చ యేకేచిజ్జప్తామాతృకయా శ్శివే । వింశత్సంఖ్యాయుతశతోపేత సాహస్రవర్ణయా । ద్వ్యత్రిరస్థశతార్ణాఖ్య మంత్రావా కులసుందరి । తే శత్రుభావముత్సృజ్య మిత్రభూతాశ్చ సిద్ధిదాః । శత్రుష్వపిచ మిత్రేష్వమాయాకామశ్రియశ్శివే । నిక్షిప్యవానులోమేన ప్రతిలోమేనవా జపేత్ । వైరిమంత్రాశ్చ సిద్ధ్యర్థఫలదామిత్రభావతః । కేవలేనాపి తారేణ యుక్తస్సర్వఫలప్రదః । యస్య యస్మిన్ భవేద్భక్తిస్సోపి తస్య ఫలప్రదః ॥

తా॥ ఓంకారము, మూడుఅక్షరములుగల బాలామంత్రము మాయాబీజమైన హ్రీంకారమంత్రము, వ్యోమబీజమైన హాకారాదిమంత్రము, ప్రాసాదమంత్రము, చిద్విద్యయను త్రిపుర సుందరీమంత్రము, ఇవియారును సమానములు. వీనికివి సౌర, వైష్ణవ, నృసింహమంత్రములకును, సిద్ధారివిమర్శ మవసరము లేదు. మఱియు సపిండబీజమంత్రములును, వరాహమంత్రమును, స్వప్నలబ్ధమంత్రమును, పితృదత్తము, మాతృదత్తమున

యువమంత్రములును, గురువుయొక్క అనుగ్రహమువలననియ్యబడిన మంత్రమును, నపుంసకమంత్రములును, హంసమంత్రములును, ఒకటి రెండు మూడు బీజములుగల మంత్రములును, పంచాక్షరీమంత్రమును, మాలామంత్రములును, వేదసిద్ధమంత్రములును, శ్రీమాస్పదమగుమంత్రములును. సిద్ధాదిశోధనమవసరములేనివి. శత్రువర్గమందున్న మంత్రములను మాతృకాక్షరములతో మేళనముచేసినను, 112౦గాని 102గాని వర్ణములుగల మాలామంత్రములును జపముచేసినవానికి ఆమంత్రములు మిత్రభావముచే సిద్ధినిచ్చును. శత్రుమంత్రములయందును, మిత్రమంత్రములయందును మాయా కామశ్రీబీజములైన హ్రీం క్లీం శ్రీం అను బీజములనుచేర్చి వానిని అనులోమ విలోమములుగా జపముచేయునెడల శత్రుమంత్రములునుగూడ మిత్రభావమును పొంది సిద్ధినిచ్చును. కేవలము ఓంకారముచేర్చినను అన్నికోర్కెలనిచ్చును. ఎవరికేమంత్రమందు భక్తికలుగునో వారికి అది ఫలమునిచ్చును.

ద॥ సం॥ 6అ॥ చిన్మనా మంత్రరాజేస్మిన్ సపరీక్ష్యా క్వచిత్పరం। మర్త్యదేహమిమం బిభ్రజ్జీవో యోగ్య స్స్వయం భవేత్ ॥ నోపాసీత మహావిద్యాం యది కోన్యః పశుర్వద। వాంఛంతి జన్మమానుష్యం భువి దేవైః శతక్రతుః॥***॥ మానుష్యంజన్మ లబ్ధ్వాపి భువి బ్రహ్మాది దుర్లభం। నోపాస్తే శ్రీశ్రీయోవిద్యాం య స్తతోన్యః క ఆత్మహా॥ ఇత్యాది॥

తా॥ మంత్రరాజమగు ఈచిన్మంత్రమునందు పరీక్ష యెవ్వదును అవసరములేదు. జీవుడు యోగ్యమయిన మనుష్యశరీరమునుపొంది మహావిద్యనుపాసనచేయనియెడల నింతకంటె పశు

త్వమేమున్నది. భూలోకమునందు మనుష్యజన్మము ఇంద్రాదిదేవతలచేతగూడ కోరబడుచున్నది. భూలోకమునందు బ్రహ్మాది దేవతలకును దుర్లభమయిన మనుష్యజన్మమును పొందియు నీవిద్యను ఉపాసన చెయ్యనివానికంటె నాత్మఘాతి యితరుడులేడు.

---

12 వ ప్రకరణము

మానసికవిశేషము.

జపముచేయు విధములు మూడు. నిగదము, అనగ బిగ్గరగ ఉచ్చరించుట ఉపాంశు అనగ తనశ్రోత్రములకుమాత్రము వినబడుట. మానసికము అనగ మనస్సుచేతనే ఉచ్చరించుట. వీనిలో మానసికము అత్యుత్తమము. జప హోమార్చనాదులు మానసికముచే చేయుటవలన అనంతఫలముగలదు. ఎట్లనగా-

వామకేశ్వరతంత్రము పంచమపటలము 39 శ్లో॥

సంయతేంద్రియసంచారం ప్రోచ్చరేన్నాదమాంతరం ।
ఏషఏవ జపః ప్రోక్తో నచ బాహ్యాజపో జపః ॥

వ్యా॥ సంయతః నిరుద్ధఇంద్రియాణాం జ్ఞానకర్మేంద్రియాణాం సంచారః స్వస్వవిషయాభిముఖీ ప్రవృత్తిః యస్మిన్కర్మణి తద్యథా భవతి తథా । ఆంతరం అంతరక్ప్రతిమతయా ప్రసరంతంనాదం అనాహతంప్రోచ్చరేత్ । ఏషఏవజపః సర్వవర్ణప్రకృతిభూతనాదాభ్యాసేన సర్వమంత్రాణాంయుగపదేవసిద్ధిజనకత్వాత్ । బాహ్యస్తు ఖరీ రూపవర్ణాను పూర్వివిశేషోచ్చారణరూపో జపోనజపో నాఖిలమంత్రసిద్ధిదాయకః । తత్తదానుపూర్వీమాత్రసిద్ధిజనకత్వాదితిభావః ॥

తా॥ జ్ఞానేంద్రియములు కర్మేంద్రియములనెడు పదియింద్రియములచేతను కలుగు బాహ్యవ్యాపారమును మఱచి అంతరంగమున సహజముగ ప్రసరించుచున్న అనాహతనాదము ననుభవించుటయే మానసికజపము। ఈనాదము సకలాక్షరములకు మూలము। అక్షరములు సర్వమంత్రములకు మూలము। కావుననాదానుభవమే సకలమంత్రసిద్ధిని గలిగించును। వర్ణములను వెలుపలికి బిగ్గరగా నుచ్చరించు వైఖరీరూపజపమువలననామంత్రమొకటియే సిద్ధించును, కానినాదానుభవము వలె సకలమంత్రసిద్ధికలుగదు.

అరుణోపనిషది— "యదిప్రవిశేత్ మిథోచరిత్వా ప్రవిశేదితి" శ్రీవిద్యోపాసకానాంమార్గేరహస్యంపాద్యైవ ప్రవిశేదితి తదర్థః। మిథోన్యోన్యార్థవిభావనం। ప్రకాశామర్శహస్తాభ్యామవలంబ్యోన్మనీస్రుచా। ధర్మాధర్మకలాస్నేహం పూర్ణవహ్నౌ జుహోమ్యహం॥ ఇతి॥

తా॥ రహస్యమును సంపాదించుమార్గమునందు ప్రవేశించవలయునేని అన్యోన్యార్థములను విమర్శింపవలయును. ప్రకాశవిమర్శలనెడు హస్తములచేత ఉన్మనియను స్రుక్కునుబట్టి ధర్మాధర్మములనే ఆజ్యమును పరిపూర్ణాత్మయనెడు అగ్నియందుహోమమును చేయుచున్నానని ఉపనిషత్తుయందు చెప్పబడెను.

సే॥ బం॥ ౫ప॥ 40శ్లో॥ తావదగ్నౌ నహోతవ్యం తత్త్వం త్రోదితం యథా। యావదాత్మమహావహ్నౌ మనః పూర్ణాహుతిం హునేత్॥

వ్యా॥ సంకల్పవికల్పాత్మకస్య మనఏవ। మనఏవ విశ్వస్యరూపం హవిః। ఆత్మైవ సర్వభక్షకత్వాదగ్నిః। అతఏవ శక్తి

సూత్రం॥ "చిద్వహ్నేరవరోహపదే చ్ఛన్నోఽపి చిన్మాత్రయా మేయేంధనం ప్లుష్యతీతి" తతశ్చ యావదాత్మాగ్నౌ విశ్వస్య పూర్ణాహుతిర్నహుతా తావత్తత్తంత్రోక్తమగ్నౌ హోతవ్యం। తత్తత్ హోతవ్యం నభవతి। హవిషోఽప్రక్షీణత్వాత్। మనస్యాత్మని హుతేతు బాహ్యేహోమేఽపి హోమఏవేత్యర్థః। తదుక్తం॥ "అంతర్నిరంతరనిరింధనమేధమానే మోహాంధకార పరిపంథిని సంవిదగ్నౌ। కస్మింశ్చిదద్భుత మరీచివికాసభూమౌ విశ్వం జుహోమి వసుధాది శివావసానం" ఇతి॥ పూర్ణాహుతి పదేవ విశ్వవిషయకామనోవికల్పావృత్తిరూపా యావంతః తావతాం సర్వేషాం విలాపనముచ్యతే॥ "హోమో విశ్వవికల్పానామాత్మన్యస్తమయోమతః" ఇతి తంత్రరాజోక్తేః॥

తా॥ సంకల్పవికల్పాత్మకమయి ప్రపంచస్వరూపమగు మనస్సేహవిస్సు. సర్వభక్షకమగు ఆత్మస్వరూపమే అగ్ని. ఆత్మయనెడు అగ్నియందు ప్రపంచమును హోమము చేయుటముఖ్యము. ఈహోమము సిద్ధింపకముందు ఆయాతంత్రములయందు చెప్పినరీతిగా అగ్నియందు హోమము చేయవలయును. ప్రపంచస్వరూపమగు హవిస్సు క్షీణింపకపోవుటవలన నది న్యాయ్యమైన హోమముకాదు. ఆత్మయందు మనస్సు హోమముమైనపక్షమందు బాహ్యహోమముకూడ హోమమగును. అంతరంగమున నిరంతరము కట్టెలులేకుండగ వెలుగుచు మోహమనె అంధకారముకు శత్రువయి అద్భుతమయిన కాంతులచేత ప్రకాశించుచున్న చిదగ్నియందు సగుణబ్రహ్మ మొదలుకుని భూమివరకునుండు సమస్తప్రపంచమును హోమము చేయుచున్నాను. పూర్ణాహుతిపదము చేత ప్రపంచసంబంధమయిన

ధరి తుర్యార్థః । పృథివిమహీలకారస్తృతీయ తుర్యాంఘ్రిబోధ
కామాయా ॥ 8 ॥

తా॥ వ్యాఖ్యానమునననుసరించి ఈతాత్పర్యము చెప్పబడుచు
న్నది. గాయత్రియందైన తత్... పదమునకు బ్రహ్మము అర్థ
ము. ఇందుకు "ఓంతత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధస్స్మృతః"
ఓం తత్ సత్ అనెడు మూడువిధములుగ బ్రహ్మమును చెప్పె
నట్టి స్మృతియు, "తదితి బ్రహ్మ శాశ్వతం" అను శ్రుతియు
ప్రమాణములు.

మంత్రమందైన క కారమునకును బ్రహ్మము అర్థము.
"కం బ్రహ్మ" అను శ్రుతిప్రమాణము. కామః కామేశ్వరుడే
బ్రహ్మము.

సవితుః...సవితృశబ్దమునకు ప్రాణులయొక్క ఉత్పత్తికి కారణ
మైన యోని అర్థము. అట్టికారణము ఇతరత్రా వుండదని వరే
ణ్యం (శ్రేష్ఠము) వరేణ్యం అని చెప్పబడినది. సవితుః వరేణ్య
మను రెండుపదములచేత శ్రేష్ఠమైన జగద్యోనిత్వము సిద్ధించి
నది. కనుక కామేశ్వరి అర్థము.

ఏకారమునకును యోని అర్థము. ఏకారము నాగర (సం
స్కృత) లిపియందు మూడుకోణములుగ నుండును. సవితుర్వ
రేణ్యమితిషూఙ్ప్రాణిప్రసవే సవితా ప్రాణినసూతే ఇత్యుపక్రి
మ్య "త్రికోణా శక్తి రేకాకారేణ మహాభాగేన ప్రసూతే తస్మాదే
కారవవ గృహ్యాత" ఇత్యాదిశ్రుతులును "యదేకాదశమాధా
రం బీజం కోణత్రయోద్భవం । బ్రహ్మాండాది కటాహాంతం
జగదద్యాపి దృశ్యతే" అనెడు స్మృతియు ప్రమాణములు.

భర్గోదేవస్యధీ...దేవపదమునకు సర్వాంతర్యామియైయు,

ధీవర్ణమునకు జగదాధారమః యు, భర్గపదమునకు తేజస్సు అని యు అర్థము. కనుక సర్వాంతర్యామియు, సమస్తజగత్తులకా ధారుమనగు శివుడని సిద్ధించినది.

ఈ కారమునకుగూడ ఇదే అర్థము. " భర్గో దేవస్యేత్యాస్య వక్రిమ్య తురీయమక్షరం సర్వాంతర్యాభితం " తస్మాద్భర్గో దేవ స్యధీత్యేవ మీకార " అనెడు శ్రుతి ప్రమాణము. ఈకారము మంత్రమునందు మూడవదైనను మాతృకాక్షరములలో నాల గవది కనుక తురీయమక్షరమని చెప్పబడినది.

మహీ...అను శబ్దమునకు భూమండలమనియు, గొప్పది, కఠినమైనదనియు అర్థము. ఇట్లు పంచమహాభూతములకును సూ చన చేయబడినది.

ల కారమునకు నీయర్థమే. మహీ హాస్యవ్యాఖ్యానం ఇది మొదలు ససాగరం సకాననం ఇత్యాదినా భూమండలం ప్రతీయాత్ । " భూమండలమేవోక్తం లకారేణ " అను శ్రుతి ప్రమాణము.

ధియో యోనః ప్రచోదయాత్...అనుపదములకు నామొద లగువారియొక్క బుద్ధులను నిర్గుణవస్తువిషయమై ప్రేరణచేయు చుపరతత్త్వము విషయముగాగల జ్ఞానముచుపుట్టించునని అర్థము

పరోరజసే సావదోం (గాయత్రియొక్క నాలగవపాదము) పరోరజసే అనుపదమునకు రజోగుణమును మించిన నిర్మలమని గాని, నిర్గుణమనిగాని అర్థము. సావదోం అనుపదమునకు ఓం కారము బ్రహ్మమును చెప్పుటకు శక్యమైనది, శక్యముకానిదియు నవి అర్థము. పరతత్త్వము (బ్రహ్మము) నందు అర్థములను చెప్పు నట్టి ధర్మము లేనందున నది శబ్దములచేతను, అర్థక్రియముచేతను

చెప్పశక్యము కానిది. అయినను సత్యజ్ఞానాదిశబ్దముల కర్థమయి తాదాత్మ్యసంబంధముచేత ప్రకాశించుచున్నది. గనుక లక్షణయా చెప్పబడుచున్నది. "యతో వాచో నివర్తంతే" "వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః" అనెడిశ్రుతులును, "లక్ష్యార్థా లక్షణాగమ్యా" అనుస్మృతియు ప్రమాణములు. పరతత్త్వమును చెప్పునట్టి ఓంకారము అకార ఉకార మకారములచే చెప్పబడు బ్రహ్మ విష్ణు రుద్రుల రూపము.

హ్రీంకారమునకు నీయర్థమే. హృదయమనెడి గృహమునందు హ్రీంకారమున్నది. "హృదయాగారవాసినీ హృల్లేఖా" అనుశ్రుతి ప్రమాణము.

ఫలితార్థమేమనగా:— జగత్సృష్టియందు ఇచ్ఛగలకామేశ్వరుడును, కారణమైన కామేశ్వరియును, సర్వాంతర్యామియు, సమస్తమునకాధారమైనదియు, పంచమహాభూతములు మొదలగు స్వరూపములచేత పరిణమించినదియు, బ్రహ్మమును గురించిన నిర్వికల్పకజ్ఞానమును పుట్టించునదియు, గుణములు లేనిదియు, దోషములు లేనిదియు, వేదములచే లక్షణయా గమ్యమగునదియు, మరియొకవిధమున గమ్యముకానిదియు, బ్రహ్మ, విష్ణు, రుద్రుల రూపమయినదియు నగు బ్రహ్మమే పూర్ణగాయత్రికిని, మంత్రమందలి మొదటికూటమునకును అర్థము. 8

2, 3 కూటములకు అర్థము॥

శ్లో॥ త్రిపదీ త్రివర్ణాబోధ్యా తుర్యస్తదుపరి షడక్షరీ గమకః। అథతార్తీయే వర్ణద్వితయం త్రిపదీ షడక్షరీ గమకం॥9 కూటద్వితయే శేషం పూర్వవదున్నేయమితితు శ్రీవిద్యాయాః। గాయత్ర్యర్థస్త్రిపురోపనిషదికథితస్తథైవ భాగవతే॥ 10 ॥

తా॥ గాయత్రియందలి "తత్ సవితుః వరేణ్యం" అను మూడుపదములకును పైని చెప్పిన అర్థమే ద్వితీయకూటమందలి "హసక" అను మూడుబీజములకు అర్థము. "తత్" అను పదమునకు బ్రహ్మము అర్థము. హకారమునకు పరశివుడు (బ్రహ్మము) అర్థము. తదితి "పరమాత్మేత్యారభ్య హకారాక్షరం శివరూపమిత్యాదినా ఉక్త్వా అంతే తత్పదవ్యాప్తిమాదాయ శక్త్యర్థం దర్శయతి" అను శ్రుతిలో పరమాత్మస్వరూపమును ముందుగా చెప్పి హకారమునకు శివరూపమునే మొదలగు అర్థములను చెప్పి అనంతరము తత్ అనేశబ్దముయొక్క అర్థమును తీసికొనిరి. గనుక హకారమునకు బ్రహ్మము అర్థమని శ్రుతివలన సిద్ధించినది. సవితుః అనేపదమునకుగల అర్థమే సకారమునకును వరేణ్యమునకుగల అర్థమే కకారమునకును, "భర్గోదేవస్యధీ" అనుపదమునకుగల అర్థమే రెండవకూటమందలి నాలగవహకారమునకును అర్థము. "తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీ" అను పదములకుగల అర్థమే మూడవకూటమందలి "సక" అనుబీజములకర్థము. "ల హ్రీం" అను బీజములకుగల అర్థమే ప్రథమకూటమునందు చెప్పినరీతిగా తక్కిన గాయత్రియొక్క అర్థము. ఈప్రకారము ఒక్కొకకూటమునకు ఒకపూర్ణగాయత్రియొక్క అర్థము. గనుక మూడుకూటములకు మూడుమారులు పూర్ణగాయత్రి జపముచేసిన ఫలము కలుగును. ఇట్లు విద్య (మంత్రము) కు గాయత్రియొక్క అర్థమని త్రిపురోపనిషత్తుయందును, దేవీభాగవతమునందును చెప్పబడినది. భగవతీ సంబంధముకలది గనుక భాగవతము. దేవీభాగవతమందు ప్రథమశ్లోకము— 'సర్వచైతన్యరూపాం తాం ఆద్యాం విద్యాం చ

ధీమహి । బుద్ధిం యోనః ప్రచోదయాత్ ॥ అనిమూడుపాదములుగల ఏవిద్యామాయొక్క బుద్ధిని సత్కర్మములయందు ప్రేరణ చేయుచున్నదో అట్టివిద్యను (ప్రసిద్ధమయి సమస్తజ్ఞానస్వరూపమైన మంత్రరాజమును) ఉపాసనచేయుచున్నానని అర్థము. ఈశ్లోకమునందు శ్రీవిద్యకును, గాయత్రి మొదలగు వానికిని విద్యాశబ్దముచేత బ్రహ్మమని చెప్పినఅర్థము ఆశ్లోకవ్యాఖ్యానముచూచువారికి స్పష్టమగును. న్యాయముచేత హయగ్రీవుడుచెప్పిన బ్రహ్మవిద్యయు, వృత్రాసురునియొక్క వధయు, గాయత్రిమంత్రముచేత ప్రారంభమును, ఉన్న గ్రంథమును భాగవతముగా చెప్పినారు. ఈలక్షణములు దేవీభాగవతమందున్నవి కాని 'జన్మాద్యస్య యతః' అనుశ్లోకమాదియందుగల గ్రంథమందు లేనందున నది భాగవతశబ్దమునకర్థముకాదు.

---

14 వ ప్రకరణము

భక్త్యాది విశేషకథనము.

జనులకు భక్తి యెక్కువఅయినకొలది ఉపాస్యదేవతలకు ప్రీతి యెక్కువకలుగును. ఆభక్తి బాహ్యభక్తి, అంతరభక్తి, యని ద్వివిధము. ఈదేవికి అంతరభక్తియే తృప్తికరము.

ఎట్లనగా:— లబ్ధభక్తిసులభా॥ త్రిశతి 192 నామము

శం॥ వ్యా॥ భక్తిః సామాన్యవిశేషాకారేణ ద్వివిధా । తత్రాద్యా ఆర్తజిజ్ఞాస్వర్థార్థిభిః యైర్లబ్ధా । తత్తత్ఫలోద్దేశేన సమయవిశేషే. విచ్ఛిద్య విచ్ఛిద్య ప్రాప్తం తేషాం సులభా ॥ ద్వితీయ

భక్తిస్తు బ్రహ్మసాక్షాత్కారవతా పురుషేణ యోనైకభక్తిత యా లబ్ధా ॥ 'ఏకభక్తిర్విశిష్యతే' ఇతిస్మృతేః ॥ తస్యసులభా 'భక్త్యామామభిజానాతి' ఇతిస్మృతేః ॥

తా॥ సామాన్యభక్తి, విశేషభక్తి, అని భక్తి రెండువిధము లు. రోగనివృత్తిగాని, ఈశ్వరానుగ్రహముగాని, ధనముగాని కోరుచు చేయబడినది సామాన్యభక్తి. భక్తసులభురాలయిన పరమేశ్వరి భక్తులయుద్దేశానుసారముగ ఫలమునిచ్చును.

బ్రహ్మసాక్షాత్కారముగల పురుషుని నిష్కాముడైనట్టు భక్తి విశేషభక్తి. అట్టిభక్తులకే దేవి సులభురాలు.

త్రిశతి 27 ఏకభక్తిమదర్చితా ॥

శం॥వ్యా॥ ఏకస్మిన్నభేదే జీవబ్రహ్మణోః భక్తిః భజనీయత్వ బుద్ధిః తత్పరిజిజ్ఞాసా యేషాం సంతి। తైరర్చితా-పూజితా ఇత్యే తదుపలక్షణం। స్తుతా-ధ్యాతా నమస్కృతేత్యేవమాదీనాం॥

తా॥ జీవబ్రహ్మైక్యానుసంధానము ఉత్తమభక్తి. అట్టిభ క్తిగలవారిచేతనే స్తోత్రము, ధ్యానము, నమస్కారము మొద లగు నుపచారములచేత నర్పింపబడునది పరమేశ్వరి.

ల॥ స॥ 870 అంతర్ముఖసమారాధ్యా ॥

భా॥వ్యా॥ అంతః స్వాత్మప్రవణం ముఖం చిత్తవృత్తిర్యే షాం తేః సమ

తా॥ అంతర్ముఖమగు చిత్తవృత్తులుగలవారిచేత నిర్విఘ్న ముగ ఆరాధింపబడునది.

ల॥ స॥ 871 బహిర్ముఖసుదుర్లభా ॥

భా॥వ్యా॥ బహిః విషయైకప్రవణం ముఖం యేషాం తేషాం సుదుర్లభా । తరలకరణానామసులభేత్యానందలహర్యాం ॥

తా॥ విషయములనే ధ్యానించుచు గురులక్ష్యము లేనివారికి దుర్లభయయినది.

ద॥సం॥ 4౹౹ జ్ఞానీ జిజ్ఞాసురేవేతి స్యాత్తామత్రాధికారిణౌ ।
జ్ఞానినః సిద్ధముక్త్యైచ జీవన్ముక్తిస్మృతో మనుః ॥ అసిద్ధముక్తేర్జిజ్ఞాసోః మోక్షాయైవేరితో మనుః ॥ శేషము మూడవప్రకరణమునందు వ్రాయబడెను.

తా॥ జ్ఞానియనఁగాఁ దెలిసినవాఁడును, జిజ్ఞాసువనగా దెలియగోరువాఁడును,

పంచదశాక్షరీమంత్రముచేత జ్ఞానులకు జీవన్ముక్తియు, జిజ్ఞాసువులకు మోక్షమును లభించును.

యోగినీహృదయము 6 పటలము 2 శ్లో॥ శ్రుణుదేవి మహాగుహ్యం యోగినీహృదయం పరం॥

భా॥వ్యా॥ గుహాయాం భవం గుహ్యం । జీవాత్మపరమాత్మనోరైక్యం । అతిరహస్యత్వాత్ మహాగుహ్యం । బహిర్యాగానుష్ఠానపరంపరయా శుద్ధచిత్తస్యైవాధికారాత్ । దేవ్యుపదేశమంతరేణ జ్ఞాతుమశక్యమితితు ధ్వనితం । యోగిన్యా త్రిపురసుందర్యాహృచ్చిత్తం ప్రత్యయతే గచ్ఛతి ప్రాప్నోతి । దేవి మానోగతమితి యావత్ ॥

తా॥ ఓపార్వతీ యోగినీహృదయమను పరమరహస్యమును వినుము. జీవాత్మపరమాత్మలయొక్క ఐక్యము అతిరహస్యమగుటవలన గోప్యము. దీనికి బహిర్యాగానుష్ఠానపరంపరచేత చిత్తశుద్ధిగలవాఁడే అధికారి. అయినను పరమేశ్వరియొక్క ఉపదేశములేకుంతగ తెలిసికొనుటకు శక్యముకాదు. యోగినీహృదయము అనగ త్రిపురసుందరియొక్క మనస్సునుపొందు రహస్యము.

పూజాధికారః॥

ల॥ స॥ 3అ॥ 57శ్లో॥ భా॥నందు— అస్యాంచపూజాయాం సర్వజాతీయానామధికారః। తదుక్తం స్వతత్వ్రోక్తపత్రిమహాభవిష్యోత్తరపురాణే॥ పూజనీయా జనైర్దేవీ స్థానేస్థానే పురేపురే గృహేగృహే శక్తిపరైర్గ్రామేగ్రామే వనేవనే। స్నాతైః ప్రముదితైః హృష్టైర్బ్రాహ్మణైః క్షత్రియైర్నరైః। వైశ్యైః శూద్రైః భక్తియుక్తైః మ్లేచ్ఛైరన్యైశ్చ మానవైః। స్త్రీభిశ్చకురు శార్దూల తద్విధానమిదం శృణు ఇత్యాది॥ శక్తిపరైః చండీపరాయణైః। మ్లేచ్ఛైః శబర కిరాత పుళిందాదిభిః। అన్యైః అనులోమప్రతిలోమజైః। పరంతు। స్వకులాచారమనురుధ్యైవ పూజయేత్। తదుక్తం ప్రతిఖండే॥ యస్యయస్యహి యాదేవీ కులమార్గేణసంస్థితా। తేనతేనచ సా పూజ్యా బలిగంధానులేపనైః। నైవేద్యైర్వివిధైశ్చైవ పూజయేత్కులమాతరం॥ఇతి॥

తా॥ శివశక్తిసామరస్యరూపమగు దేవీపూజయందు సర్వజాతులకు అధికారము కలదు. ప్రతిపట్టణమునందు, ప్రతిస్థానమునందు, ప్రతిగ్రామమునందు, ప్రతివనమందు, ప్రతిగృహమునందు బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, మ్లేచ్ఛ, శబర, కిరాత, పుళిందాదులు, అన్యములయినఅనులోమ ప్రతిలోమజాతులును, స్నానవ్రతము, మిక్కిలి సంతోషము, ఆసక్తియు, భక్తియుగలిగి వారివారి కులాచారమును అనుసరించి పరదేవతను పూజచేయవలయును. ఇట్లుభవిష్యోత్తరపురాణమునందు చెప్పబడినది. ఏదేవత యేకులముకు కులదేవతగానున్నదో ఆదేవతను ఆకులమువారు ఆమార్గముచేతనే పూజాద్రవ్యములు మొదలగువానిచేత పూజింపవలయును.

ల॥ స॥ 543 పుణ్యాలభ్యా ॥

వ్యా॥ పుణ్యైః ప్రాక్తనైర్లభ్యా। దే॥ భా॥ తృతీయసంధే॥ పశ్యంతి పుణ్యపుంజాయే యేన్వై దాంతా స్తపస్వినః। రాగిణో నైవ పశ్యంతి దేవీం భగవతీం శివాం ॥

తా॥ పరమేశ్వరిని విశేషపుణ్యమును జేసినవారును, జితేంద్రియులయిన తపశ్శాలులును చూచుచున్నారు. విషయాసక్తిగలవారు చూడలేరు.

ల॥ స॥ 777 వీరారాధ్యా ॥

వ్యా॥ అహామః ప్రశయం కుర్వన్నిదమః ప్రతియోగినః। పరాక్రమపరో భుంక్తే। స్వాత్మానమశివాపహం। ఇతి ఉక్తలక్షణా వీరాః॥ తైరారాధ్యా॥

తా॥ బ్రహ్మముకంటె వ్యతిరేకమగు ఇదంశబ్దముచే చెప్పబడు జగద్వ్యాపారమంతయు బ్రహ్మమునందు లయము చేయు పరాక్రమపరులు ఆత్మస్వరూపమునే అనుభవించుచున్నారు. అట్టిలక్షణములు గలవారిచేత ఆరాధింపబడునది పరమేశ్వరి అని తాత్పర్యము.

15 వ ప్రకరణము

అద్వైతవివరణము.

బ్రహ్మము నిర్గుణము, సగుణము అని ద్వివిధము. అందు శుద్ధచైతన్యము నిర్గుణము। స్త్రీపుంరూపము సగుణము। ఇది సృష్టికి బీజము। ఇట్టి బ్రహ్మమును భక్తితో సేవించువారికి ముక్తి సులభము. కాని, నిర్గుణము, నిరాకారమునగుబ్రహ్మమునందు

చిత్తమునిలుపుట కష్టమగుటచేత స్త్రీపుంరూపమగు సగుణో
పాసనము తత్సాధనముగ నున్నది.

హ్రీం త్రిశతి 99 నామము॥

శ॥ భా॥ హృఞ్ హరణే ఇతి ధాతుపాఠాత్ సమస్తవిద్యై
శ్వర్యప్రదానాది శక్త్యారోపాధిష్ఠానత్వే సత్యపవాదావశేషిత
పరమానందరూపముక్తిరిత్యర్థః॥

తా॥ హ్రీంకారవాచ్యమగు పరదేవత సమస్తవిద్యలను,
ఐశ్వర్యములను, పూర్ణముగనిచ్చుటయేకాక ప్రపంచాతీతమ
యిన పరమానందరూపమగు ముక్తినిగూడ నిచ్చును.

త్రిశతి 98 హ్రీంకారచింత్యా॥

శం॥భా॥ హ్రీంబీజస్య పంచప్రణవాంతర్గతత్వేన ఓంకార
భేదే బ్రహ్మప్రతీతత్వావిశేషాత్। ప్రణవే యథా పరాపరబ్ర
హ్మోపాసనహేతుత్వమస్మిన్ వా ప్రతీకే తద్భవతీతి వికల్పః।
యథాభక్తిపార్థక్యేన మంత్రవిశేషేషు భవతీతి యోగవేదమా
ర్గరహస్యం నవాదజల్పాద్యవకాశః। హ్రీంకారే ఉభయవిధ
బ్రహ్మస్వరూపతయా చింతితుం యోగ్యా। ధ్యానస్య సాక్షా
త్కారం ప్రత్యారాదుపకారకత్వేన ధ్యాతవ్యేత్యర్థః॥

తా॥ ఓం ఐం హ్రీం శ్రీం క్లీం అనునయిదును ప్రణవములు
హ్రీంకారము ఓకారమువలెనే బ్రహ్మోపాసనకు సన్నిహితకా
రణము. భక్తివిశేషముచేత మంత్రములయందు ఫలభేదముగ
లదని యోగవేదమార్గరహస్యము. కనుక వాదదోషములకవ
కాశములేదు. సాక్షాత్కారమునుగుఱించి ధ్యానము ప్రధాన
కారణము. కనుక హ్రీంకారమును సగుణముగను నిర్గుణముగ
ను ధ్యానింపవలయును.

త్రిశతి 139 సర్వమాతా॥

శం॥ భా॥ సర్వేణ కార్యేణ మీయతే అనుమీయతేఽభేదే నేతి తథా । తథాహి ఇదంజగత్ బ్రహ్మాభిన్నం తత్సత్తా స్ఫూర్తి నియతసత్తా ప్రకాశజ్ఞానవిషయత్వాత్ । యోయన్నియత సత్తాప్రకాశవాన్ సతదభిన్నః । యథా తంతుకార్యః పటఇతి । సర్వాన్ మినోతి స్వాఽభేదేన జానాతీతి తథా ॥

తా॥ శర్కరసహితమయిన పెసరపప్పునకు గలిగిన తీపు చక్కెరదే కాని పప్పుదికాదు. ఇట్లుసచ్చిదానందరూపబ్రహ్మ ముతోకూడిన జడము, అసత్తు నగు జగత్తునకుగల సత్తాప్రకా శములు బ్రహ్మముదే కాని జగత్తునవి కానేరవు. నూలువలన కలిగిన వస్త్రమందంతటను నూలుకలిగియున్నది కాని నూలులే కుండ యేభాగమయినను లేదు. ఈవిధమున నే బ్రహ్మమువలన బుట్టిన జగత్తునందంతటను బ్రహ్మముకలదు కాని బ్రహ్మము లేనిభాగమేదియునులేదు. అవ్యక్తమగు పరదేవత జగద్రూప మగు కార్యజాతమందంతటకలదని భావించుటచేత నీమె సర్వ మాతయనబడును. కనకమువలన బుట్టిన కంకణములు హారము లుమొదలగు నలంకారములు కనకముకంటె వేఱుకానివిధమున తనవలనగలిగిన ప్రపంచమంతయు తానేయని యెఱుగుటవలన నయినను పరదేవత సర్వమాతయనబడును.

సౌందర్యలహరి శ్లో॥ శంకరాచార్యకృతము॥

మనస్త్వం వ్యోమత్వం మరుదసి మరుత్సారథిరసి త్వమాపస్త్వం భూమిస్త్వయిపరిణతాయాం నహి పరం । త్వమేవ స్వాత్మానం పరిణమయితుం విశ్వవపుషా చిదానందాకారం శివయువతి భావేన బిభృషే ॥

తా॥ తల్లీ నీవు షట్చక్రములందును మనఃపృథివ్యాది రూపముగ పరిణమించుటవలన నీకంటె నన్యమేమియులేదు. చిదానందాత్మకనుగు నీవు మొదట శివశక్తిరూపముగ పరిణమించి తరువాత జగదాకారముగ పరిణమించితివి.

త్రిశతి 294 హ్రీంకారవేదోపనిషదే నమః ॥

శం॥ భా॥ వేద్యంతే జ్ఞాయంతే సర్వేపదార్థా అనేనేతి వేదః హ్రీంకారఏవ వేదః। జ్ఞాపకత్వావిశేషాత్ । తస్య ఉపనిషత్ వేదాంతభాగః । లక్ష్యార్థో వా, తద్ బ్రహ్మోపనిషత్పరమితి శ్రుతేః। కర్మోపాసనా జ్ఞానకాండభేదేన చత్వారోపి వేదాః త్రివిధాకారాః । "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి" ఇతివాక్యేన జ్ఞానసాధనతయా కర్మోపాసనయోః వినియుక్తత్వాత్ । "అంధం తమః ప్రవిశంతి యేఽవిద్యాముపాసతే। తతో భూయఇవ తేతమో య ఉ విద్యాయాం రతాః" ఇతిశ్రుత్యా తదుభయోః సంసారఫలకత్వేన నిందితత్వాచ్చ॥ "ఆత్మానం చేద్విజానీయాదయమస్మీతి పూరుషః। కిమిచ్ఛన్

[illegible]

ప

[illegible]

నిషచ్ఛబ్దవాచ్యస్య మోక్షఫలకత్వేన ఫలప్రతిపాదనాత్తదుభయప్రతిపాదకవేదభాగాపేక్షయా శ్రేష్ఠత్వం। లోకే సాధనాపేక్షయా ఫలస్య శ్రేష్ఠత్వోత్తమత్వప్రసిద్ధేః। తథాచ పూర్వకాండద్వయార్థస్య జన్యతయా తత్ప్రతిపాదకవేదభాగస్యోపనిషచ్ఛేషత్వవత్ హ్రీంకారస్యాపి పరదేవతాప్రకాశకత్వేన తచ్ఛేషత్వాత్తస్యాః ప్రాధాన్యముక్తమితి ద్రష్టవ్యం। వేదాంతేషూపనిషచ్ఛబ్దః తజ్జన్యతాదూపశక్యసంబంధేన ప్రవర్తతే। ముఖ్య

యావృత్త్యాతు బ్రహ్మవిద్యయామేవ। తథాహి। ఉపశబ్దః సమీపదేశార్థకః। బ్రహ్మణ్యధ్యస్తమాయాసమీపదేశకః తత్ప దార్థప్రతిబింబితమవిద్యోపాధిక చైతన్యం జీవశబ్దవాచ్య ముపశబ్దార్థః లక్షణయా ప్రతిపాద్యతే। "ని" శబ్దః షద్ ఇతి పదస్య విశేషణం। సత్ ఇతి పదం సద్ల్ శరణాగత్యవసాదనేషు భవతి। తథాచ। ఉపశబ్దవాచ్యోజీవః అవిద్యాంనిహత్య త్యక్త్వా బ్రహ్మస్వరూపేణ నిషీదతి వర్తతఇతి ఉపనిషదిత్యేకోఽర్థః। జీవఃబ్రహ్మస్వరూపత్వేన విగచ్ఛతి జానాతీత్యన్యోర్థః। జీవః బ్రహ్మస్వరూపేణ అవసీదతి పరిసమాప్నోతీతి తృతీయోర్థః। ఏవముపనిషచ్ఛబ్దస్య బ్రహ్మవిద్యావాచకత్వేన ప్రసిద్ధస్య తద్వాచకవేదభాగే లక్షణవత్త్వేఽప్యుపనిషచ్ఛబ్దవాచ్యో భవతి। తథాచ హ్రీంకారఏవ వేదః తస్య ఉపనిషత్ప్రధానభూతా బ్రహ్మవిద్యేత్యర్థః ॥29

తా॥ సర్వమును తెలియచేయునది వేదము. హ్రీంకారము కూడ వేదమువలె సకలస్వరూపమును చెప్పుటవలన వేదమే. హ్రీంకారమునకు పరదేవత లక్ష్యార్థము. బ్రహ్మముయొక్క స్వరూపము ఉపనిషత్తులచే తెలియబడునని శ్రుతి చెప్పుచున్నది వేదములు నాలుగును కర్మకాండము, ఉపాసనాకాండము, జ్ఞానకాండము ననిమూడువిధములు. "తమేతం=మంత్రి" అనుశ్రుతి కర్మోపాసనలు జ్ఞానమునకు సాధనములని చెప్పినది. అవిద్యను పాసించెడివారు జ్ఞానములేక జననమరణరూపసంసారనిమగ్నులై. కర్మోపాసనలనే చేయుచుందురు అని "అంధంతమః" అను శ్రుతి కర్మోపాసనలను నిరాకరించెను. పురుషుడు తానుబ్రహ్మమేయని తెలిసికొనినయెడల నేదియునుకోరడు. సంతాపమును బొందడు. అట్టివాడు అన్నికోరికలను పొందినవాడే. ఈయుద

లగు శ్రుతులవలన, అద్వైతజ్ఞానమును పుట్టించు "ఉపనిషత్తు" అనే వేదభాగమునకు మోక్షమే ఫలము. కనుక కర్మోపాసనల నుప్రతిపాదించు వేదముకంటె నిది శ్రేష్ఠము. లోకమునందు సాధనముకంటె ఫలము శ్రేష్ఠముగద. కర్మోపాసనలు వేదముచేత చెప్పబడినను వానినిప్రతిపాదించు వేదములకంటె జ్ఞానప్రతిపాదకములగు ఉపనిషత్తులు ఉత్తమములు. ఇట్లు పరదేవతను ప్రతిపాదించు హ్రీంకారముకంటె పరదేవత ప్రధానము. ముఖ్యముగా బ్రహ్మబోధకమగు ఉపనిషచ్ఛబ్దము వేదాంతవాక్యములనుగూడ బోధించును. ఎట్లనగా— ఉపశబ్దమునకు అవిద్యాప్రతిబింబితమయిన జీవచైతన్యమర్థము. 'నిష' శబ్దమునకట్టి జీవరూపమునువిడిచి శుద్ధబ్రహ్మస్వరూపముతో నుండుటయనిగాని, లేక ఆస్వరూపమును తెలిసికొనుటయనిగాని, లేక ఆస్వరూపమును పొందుటయనిగాని మూడుఅర్థములు ఇట్లు ఉపనిషచ్ఛబ్దమునకు శుద్ధబ్రహ్మమే యర్థమయినను ఆబ్రహ్మమును ప్రతిపాదించెడి వేదభాగములుకూడ ఉపనిషత్తులనబడును. కనుక హ్రీంకారస్వరూపవేదవాచ్యమగు పరదేవత ఉపనిషత్ప్రధానమయిన బ్రహ్మవిద్యయే.

వివర్తవాద పరిణామవాదములు॥

వా॥ తం॥ 4ప॥ శ్లో॥ కబలీకృతనిశ్శేష తత్త్వగ్రామస్వరూపిణీ। తస్యాం పరిణతాయాంతు నకశ్చిత్పరఇష్యతే॥ 5॥

భా॥ భా॥ ప్రళయకాలే కబలీకృతాని గీర్ణాని శేషాస్తత్త్వగ్రామాః షట్త్రింశత్తత్త్వసమూహా యేన। తాదృశస్వరూపవతీ। తతశ్చ సూక్ష్మరూపేణ స్వాంతఃస్థితమేవ విశ్వం సృష్టికాలే ప్రకటయతి నాన్యత్। తదుక్తం భగవతా వసిష్ఠేన— 'యథా

ఖాంతర్గతే బ (మ) హ్మసర్వాస్మిదం తథాఽఽత్మని । ఫలవత్రిలతా
పుష్పశాఖావిటపమూలవాన్ వృక్షబీజే యథా వృక్షస్తథేదం
బ్రహ్మణిస్థితం ’ ఇతి । తథాచ ఫలవశేన శశశృంగాదేః సంస్కా
రరూపేణాప్యసత్వకల్పనయా నతదుత్పత్తిప్రసంగ ఇతి భావః ॥
తుశబ్దః పూర్వపక్షవ్యావర్తక ఆవశ్యకత్వవ్యంజకశ్చ । శక్తిప
రిణామకల్పనస్యాఽఽవశ్యకత్వేన తత ఏవోపపత్తేః ప్రత్యగపరశివ
కల్పనమేవ వ్యర్థత్వాన్నేష్యత ఇత్యర్థః । అయం భావః—

ఔపనిషదానాం పక్షస్తు పరస్య చిద్రూపస్య బ్రహ్మణః శక్తి
ర్మాయాఖ్యా । సాచ జడైవ । సైవచ జగతః పరిణామ్యుపా
దానం । పరంబ్రహ్మతు వివర్తోపాదానం । అతఏవ జగతోఽపిమా
యికత్వాజ్జడత్వం మిథ్యాత్వంచ । అద్వైతశ్రుతయస్తు పారమా
ర్థికవ్యక్తికైవేత్యేవం పరాః । సర్వం బ్రహ్మేతి సామానాధిక
రణ్యంతు బాధాయామిత్యాదిః । తాంత్రికాణాంపక్షస్తు పరచిన్ని
ష్ఠాయా చిచ్ఛక్తి రౌపనిషదానామపి సంమతా । సైవానంత
రూపత్వాన్మాయేత్యుచ్యతే । ‘ పరాఽస్యశక్తిర్వివిధైవ శ్రూయ
తే ’ ‘ మాయాచావిద్యాచ స్వయమేవ భవతీత్యాది శ్రుతేః ’
తత్పరిణామఏవ ప్రపంచః । అతఏవ చిద్రూపః । చిద్విలాసః
ప్రపంచోఽయం నఖలు తే దుఃఖదః కథం । కిమిందవారుణీరామ
సితయాకటూకృతా ’ ఇతి జ్ఞానవాసిష్ఠోక్తేః ॥ అతఏవచ సత్యోఽపి
సర్వంబ్రహ్మేతి సామానాధికరణ్యమత్యంతాభేదఏవ స్వార
స్యాత్ । నచాద్వైతశ్రుతివిరోధః । విరోధాపాదకస్యైకస్య భేద
స్యైవ మిథ్యాత్వాంగీకారాదిత్యాదిః । ‘ ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృ
ష్టాంతానుపరోధాత్ ’ ‘ ఆత్మకృతేః పరిణామాత్ ’ తదనన్యత్వ
మారంభణశబ్దాదిభ్య ఇత్యాది వైయాసికసూత్రాణామప్యస్మి

స్నైవార్థే స్వరసఇతి స్పష్టమేవ॥ ఏవంచ పక్షద్వయేపి ప్రపంచ కారణతయా శక్తేరావశ్యకత్వే పరశివఏవాంతర్గతత్వాన్నైవని షద్వైః కల్ప్యః। నహి ఘటంప్రతి పరిణామిమృత్తికాపేక్షయా వివర్తరూపం కించిత్కారణాంతరముపలభామహే॥ అతఏవైక విజ్ఞానేన సర్వవిజ్ఞానం ప్రతిజ్ఞాయ యథాసౌమ్యైకేన మృత్పిండేన విజ్ఞాతేనేత్యాది దృష్టాంతప్రదర్శనం శ్రుతిషూపపద్యతే॥ఇతి॥

తా॥ పరదేవత ప్రళయకాలమునందు షట్త్రింశత్ (36)తత్వ రూప సమస్తప్రపంచమును తనయందుంచుకొని అనంతరము సూక్ష్మరూపముతో తనయందున్న ప్రపంచమునే సృష్టికాలమునందు ప్రకటించును. గాని క్రొత్తదానినిపుట్టింపదు. భగవంతుడైన వసిష్ఠమహర్షి చేతను "బ్రహ్మాండముయొక్క లోపలనున్న జలముపైని సర్వప్రపంచమెట్లున్నదో అట్లే ఆత్మస్వరూపమగు పరదేవతయందును సర్వప్రపంచము లీనమైయున్నదనియు పత్ర, పుష్ప, సహితవృక్షము బీజమందణగియున్నట్లే ఇదంశబ్దముచేత చెప్పబడుప్రపంచము బ్రహ్మమందణగియున్నదనియు" చెప్పబడెను. కుండేటికి క్రొమ్మలెన్నడును లేనందున సృష్టికంటె పూర్వము సంస్కారరూపముతోనయిన నున్నవని చెప్పరాదు. సృష్టికాలమునందు తిరిగి ఆవిర్భవించిన ప్రపంచము శక్తిపరిణామమే. చిద్రూపమగు బ్రహ్మముయొక్క శక్తి మాయయనియు నది జడస్వరూపమనియు నదే జగత్పరిణామమనియు, మిథ్యయనియు చెప్పెడి వేదాంతపక్షమునందు జడమగు ప్రపంచమునకు చిద్రూపమగు బ్రహ్మముతో నభేదము చెప్పనొప్పదు గనుక "సర్వం ఖల్విదం బ్రహ్మ" అను శ్రుతికి సమన్వయము కలుగదు తాంత్రికపక్షమున పరారూపమైన చిద్రూపమందున్న విశ్వ

క్తి ఉపనిషదర్థమునకు సమ్మతమనియు, అట్టిచిచ్ఛక్తియే అనేక రూపములగుటవలన మాయయనియు చెప్పబడును. "పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే" ఇత్యాదిశ్రుతులు పరబ్రహ్మముయొక్క శక్తియే అనేకరూపములయినదనియు, మాయయును, అవిద్యయును తానే అగుచున్నదనియు చెప్పబడుచున్నవి. బ్రహ్మమందున్న చిచ్ఛక్తియొక్క పరిణామమగు ప్రపంచము చిద్రూపమే. జ్ఞానవాసిష్ఠమునందు "చిత్తుయొక్క విలాసరూపమగు ఈప్రపంచమునందు ఓశ్రీరామా నీకు దుఃఖమెట్లుకల్గును. పంచదారతో కలిసిన అమృతము వెగటగునా అని" శ్రీరామమూర్తితో వసిష్ఠమహర్షి చెప్పెను. సర్వము బ్రహ్మమనెడు శ్రుతికభేదమునందే తాత్పర్యముకనుకను ప్రపంచము సత్యస్వరూపమే. ఈపక్షమున జగత్తు చిద్రూపమే. కనుక అద్వైతశ్రుతులకు విరోధము లేదు. విరోధమునుకల్పించు భేదమే మిథ్యయని అంగీకరింపతగినది. "ప్రకృతిశ్చ ప్రతిజ్ఞా" మొదలగు మూడు వ్యాసనూత్రములకు పైనిచెప్పిన పరిణామమందే తాత్పర్యము. ఈప్రకారము రెండుపక్షములయందును ప్రపంచకారణముశక్తియేయగుచున్నది. కనుక ఘటమునుగురించిపరిణామకారణమగు మృత్తుకంటె నన్యమగు వివర్తకారణముయొక్క యపేక్ష లేని విధమున ప్రపంచమునకు పరిణామకారణమగు శక్తికంటె నన్యమగు వివర్తకారణమగు పరశివుని ఉపనిషత్తులచేత కల్పింపబనిలేదు. కనుకనే శ్రుతియందు ఒక్కటగు కారణమును దెలియుటవలన సకలకార్యములు తెలియబడును. కారణమగు మృత్తికను తెలియగా కార్యమగు ఘటము, శరావము (మూకుడు) మొదలగు కార్యములన్నియు మృత్తికయేయని తెలియునుగద

ఇట్లు చిచ్ఛక్తివలన గలిగిన జగత్తంతయు చిద్రూపముగ తెలియ వలయునని శ్రీభాసురానందనాథునిచే చెప్పబడినది.

వి వ ర ణ ము.

శ్రీశంకరులు వ్యాససూత్రములకు భాష్యము చేయుకాలము నందు ద్వైతఖండనము ప్రధానముగాతీసికొని జగత్తు జడశక్తి పరిణామమని చెప్పిరి. అనంతరము వారు శ్రీవిద్యారాధన చేసి సౌందర్యలహరి, దేవివేదపాదస్తవము, త్రిశతీనామభాష్యము, మొదలగునవి రచించిరి. వానియందు చిచ్ఛక్తి బ్రహ్మమనియు జగత్తు చిచ్ఛక్తియొక్క పరిణామమనియు చెప్పినట్లు త్రిశతి139 నామభాష్యము మొదలగువానివలన తెలియగలదు. ఇందువలన ప్రథమమందురచించిన సూత్రభాష్యకాలమందు ద్వైతఖండన ము ప్రధానముగాజేసికొనినందున నివిమర్శను అవసరములేక చేయలేదనియు అనంతరము రచించినగ్రంథములయందు తాము అదివరకు చెప్పినదానికి వ్యతిరేకము కనుపించినను [illegible] చెప్పినట్లును తోచును. జగత్తు జడశక్తియొక్క పరిణామమని మొదటను చిచ్ఛక్తియొక్క పరిణామమని తరువాతను చెప్పిన వాక్యములలో చివరచెప్పినది మొదటచెప్పిన దానినే ఖండిం చును కాని తాను మొదటచెప్పిన దానిచేత ఖండింపబడదు. చిచ్ఛక్తి బ్రహ్మమేయనుటకు గ్రంథవిస్తరభీతిచేత కొన్ని గ్రంథ ములలోని ప్రమాణములుమాత్రమిచట వ్రాయబడెను.

వేదాంతపంచదశీప్రకరణములు రచించిన శ్రీవిద్యారణ్యస్వా మియును, సూతసంహితవ్యాఖ్యానము, జీవన్ముక్తివివేకము మొ దలగునవి రచించి వానియందు చిచ్ఛక్తిబ్రహ్మమనియు జగత్తు చిచ్ఛక్తిపరిణామమనియు చెప్పెను.

ఓంకారముయొక్క ఉపాసనయెట్టిదో హ్రీంకారాద్యుపాసనయు అట్టిదేఅని త్రిశతి 98 నామభాష్యమందును, ఛాందోగ్యోపనిషద్భాష్యము ద్వితీయప్రపాఠకమునందును చెప్పబడెను.

బ్రహ్మోపాసనయు తత్త్వమసి మొదలగుమహావాక్యముల మననమును ఉపాసనాశబ్దములో చేరినవే. త్రిశతి 294 హ్రీంకారవేదోపనిషదే నమః అను నామభాష్యమునందు శ్రీవిద్యోపాసన చిద్విద్యోపాసనయనియు, జ్ఞానకాండమనియు చెప్పబడినది కనుక కర్మోపాసనలు నికృష్టములని శ్రుతియందు చెప్పిన ఉపాసనాశబ్దము ఇతరదేవతోపాస్తిని చెప్పును గాని చిద్విద్యోపాసనను చెప్పదు. అనేకజన్మములయందు చేసిన యితరదేవతారాధనవలన కడపటిజన్మమునందు శ్రీవిద్యోపాసకులయి అందువలనే ముక్తినిబొందుదురని శంకరాచార్యులచే దేవీవేదపాదస్తవమునందు శ్లో॥ దేవతాంతరమంత్రౌఘ జపశ్రీఫలభూతయా। జాపకస్తవదేవ్యంతే విద్యయా విందతేఽమృతం॥ అని చెప్పబడినది

"తదైక్షత బహుస్యాం ప్రజాయేయ" అను తైత్తిరీయ శ్రుతియందు బ్రహ్మము స్వేచ్ఛతో చూచుటవలన జడశక్తి జగత్తును పుట్టించినట్లు చెప్పబడినవి. కాని చూచుటకు నొక శక్తియుండవలయును. ఆశక్తియే చిచ్ఛక్తియనబడును. "మాయాచావిద్యాచ స్వయమేవ భవతి" అనుశ్రుతి చిచ్ఛక్తితానే మాయగను, అవిద్యగను పరిణమించినట్లుచెప్పుటవలన జడములగు మాయాఽవిద్యలయొక్క ప్రకాశము చిచ్ఛక్తివలనకలిగినదే. "త్వం స్త్రీ త్వం పుమాన్" అనుశ్రుతి బ్రహ్మమునకు, చిచ్ఛక్తికి భేదములేదని చెప్పుటవలన జ్ఞానపరమగు ఈచిచ్ఛక్త్యుపాసన బ్రహ్మోపాసనయే ముక్తికారణమగును. కానియితర

దేవతోపాసనలవలె సంసారకారణముకాదు. తత్ అనుశబ్దము
నకు బ్రహ్మమనియు, చిత్తు అనుశబ్దమునకు చిచ్ఛక్తియనియు,
అనేకగ్రంథములయందు చెప్పబడినది. అట్టిరెండును నిర్గుణబ్ర
హ్మమును బోధించును. కనుక బ్రహ్మమువలె చిచ్ఛక్తియు,
వివర్తరూపమనియు, ఆత్మ[illegible]యనియు, ఈశ్వరప్రత్యభిజ్ఞ
సూత్రములలో 16వ సూత్రవ్యాఖ్యానమునందును, దత్తాత్రే
యసంహిత 14అధ్యాయమునందును, గౌడపాదసూత్రములలో
మూడవసూత్రభాష్యమునందును, శంకరాచార్యకృత అపరో
క్షానుభూతి 43-44-45 శ్లోకములందును చెప్పబడినది. 43శ్లో॥
చైతన్యస్యైకరూపత్వాద్భేదో యుక్తో నకర్హిచిత్ । జీవత్వంచ
మృషాజ్ఞేయం రజ్జౌ సర్పగ్రహో యథా॥ తా॥ ఉపాధులకు భేద
మున్నను సకలోపాధులయందుండెడి చైతన్యమునకు భేదము
లేక ఏకరూపముగనుండుటవలన రజ్జువును సర్పము అనిభ్రమి
సినట్లు చైతన్యమును జీవుడనుకొనుటయు భ్రాంతియే. శ్లో॥ రజ్జ్వ
జ్ఞానాత్ క్షణేనైవ యద్వద్రజ్జుర్హి సర్పిణీ । భాతి తద్వచ్చితిః
సాక్షాద్విశ్వాకారేణ కేవలం ॥44॥ తా॥ ఇదిరజ్జువని తెలియనిస
మయముననే త్రాడు సర్పమని తోచును. ఇట్లే అజ్ఞానదశయం
దు ఏకమగుచైతన్యమే జగదాకారముగదోచును. కేవలమనగా
అన్యములేదనుట. భ్రాంతికాలమున జగదాకారముగదోచిన
చైతన్యము ఒక్కటియే. ఇదియె వివర్తకారణమనబడును. వివ
ర్తమనగా నిజస్థితినివిడువక అన్యముగదోచుటయే త్రాడు పాము
నితలచినపుడును త్రాటియొక్క ఆకారము ఎంతమాత్రమును చె
డలేదు. ఇట్లీజగదాకారముగదోచిన చైతన్యముయొక్క స్వరూ
పము ఏకాలమందును చెడనందున నీబ్రహ్మచైతన్యము జగత్తు

నకు నిమిత్తకారణమనబడును. చైతన్యము ఆరంభోపాదానము కాదు. పరిణామోపాదానమును కాదు. వస్త్రమునకు కారణమైననూలు ఆరంభోపాదానము. పెరుగునకు కారణమైన పాలు పరిణామోపాదానము. శ్లో॥ ఉపాదానం ప్రపంచస్య బ్రహ్మణో న్యన్న విద్యతే। తస్మాత్సర్వప్రపంచోఽయం బ్రహ్మైవాస్తి నచేతరత్ ॥ 45 ॥ తా॥ ప్రపంచమునకు బ్రహ్మముకంటె నన్యమగు ఉపాదానము లేనందున జగత్తంతయు బ్రహ్మమేయగును. మఱియు ఆగామి, సంచిత, ప్రారబ్ధములు నశింపగా ముక్తియనియు ఆగామి అనగ ముందు రాబోవునదనియు, సంచితమనగ గతజన్మములయందును జ్ఞానోత్పత్తివరకు ఈజన్మమందును చేసినదనియు, ప్రారబ్ధమనగ వర్తమానశరీరమునకు కారణమగు కర్మమనియు, తత్వజ్ఞానముచేత ఆగామిసంచితములు నశించుననియు భగద్గీత మొదలగు అద్వైతగ్రంథములయందు చెప్పబడినది. కాని ప్రారబ్ధము లేదని అపరోక్షానుభూతి 90శ్లోకమునందు శంకరులచే నిరాకరింపబడినది. 90శ్లో॥ ఉత్పన్నే ప్యాత్మవిజ్ఞానే ప్రారబ్ధం నైవముంచతి। ఇతి యచ్ఛ్రూయతే శాస్త్రే తన్నిరాక్రియతేఽధునా ॥ తా॥ ఆత్మజ్ఞానముకలిగినను ప్రారబ్ధము విడువదని శాస్త్రములందెయ్యది వినబడుచున్నదో అదియిప్పుడు నిరాకరింపబడుచున్నది. సకలవ్యవహారకారణమైన అజ్ఞానము తొలగగా ప్రారబ్ధము లేదనిభావము.

తత్వజ్ఞానమనగ వాసనాక్షయమనోనాశములతో కూడిన జ్ఞానము. బ్రహ్మజ్ఞానమనియు, అదిదృఢముగకలిగినపుడే ప్రకృతదేహానంతరము ముక్తియనియు, అట్లుకలుగనపుడు ముక్తికలుగదనియు, ఆవాసనాక్షయ, మనోనాశములు దృఢమైన ధ్యాన

సమాధులవలననే కలుగుననియు, ఆధ్యానసమాధులు సాక్షాత్కారపర్యంతముచేయు దేవతోపాసనలవలననే కలుగుననియు, జీవన్ముక్తివివేకము, సూతసంహిత, దత్తాత్రేయసంహిత మొదలగుగ్రంథములయందు చెప్పబడినది. భగవద్గీత 4 అ॥ 37 శ్లో॥ యథైధాంసి సమిద్ధోఽగ్ని ర్భస్మసాత్కురుతేఽర్జున । జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా॥ అనుశ్లోకభాష్యమువందు "అతోయుక్తం నిష్క్రియబ్రహ్మాత్మవిజ్ఞానస్య సమాధినాఽప్రతిబద్ధతాం ప్రాపితస్యావిద్యానిఃశేషనిర్మూలకత్వం" తా॥ జ్ఞానమునకు సంశయభావన, విపరీతభావనయనెడు ప్రతిబంధములు గలవు. ఇవి సమాధిచేతనే తొలగును. తరువాత కర్తృత్వాభిమానము లేకపోవుటచేత కర్తవ్యమగు కార్యముకూడనుండదు ఇట్టినిష్క్రియబ్రహ్మాత్మవిజ్ఞానమే అవిద్యను పూర్తిగ తొలగింపగలదు. ఇచ్చట సమాధినా, నిష్క్రియ, అను పదములచేతను జీవన్ముక్తి మొదలగు గ్రంథములలో చెప్పినట్లు వాసనాక్షయ, మనోనాశములు దృఢమయినపుడే వాసనలు, మనస్సు నశించిచేయవలసిన క్రియలులేనివాడై బ్రహ్మాత్మజ్ఞానముచేత ముక్తుడగునని కనబడును. కొందరు వేదాంతశ్రవణము చేయునపుడే వాసనాక్షయ, మనోనాశములనుగురించి తాత్కాలికాభ్యాసము చేసెదరు. ఈజన్మమునందు వానినిగురించి దృఢాభ్యాసము అయినదా లేదా; వాసనలు, మనస్సు నశించినదా లేదా; అనుసంగతి వారిప్రవృత్తి చేత వారికే తెలియవలయును.

జనకుడు జీవన్ముక్తుడై రాజ్యము చేసినను సుఖదుఃఖానుభవకారణమగు దేహాభిమానము లేనందున నభిమానకార్యమగు సుఖదుఃఖసంబంధము అతనికి లేకపోయెను. జనకునివలె దేహాభి

మానము లేనివారికందఱకు ముక్తి సులభమే. కాని లోకములో జనకమహారాజువలె దేహాభిమానము లేనివారే అరుదు. ఈజనకమహారాజు "మిథిలాయాం ప్రదగ్ధాయాం నమే కించనదహ్యతే" మిథిలాపురమంతయు కాలినను నాదేమియు కాలలేదని చెప్పెను. ఈప్రకారము అందరును చెప్పవచ్చునుకాని అతనివలె చేయుటకష్టము. ఎట్లనగా— యాజ్ఞ్యవల్క్యమహర్షి జనకునితో గూడ అనేకమహర్షులకు బ్రహ్మవిద్య నుపదేశించుసమయమున కొందరుమునులు మనగురువుగారికి జనకునిమీద పక్షపాతము మెండు అని చెప్పుకొనుచుండగా ఆయాజ్ఞ్యవల్క్యమహర్షి తన యోగాభ్యాసమువలన నగ్నినికల్పించెను. ఆయోగాగ్నిచే నగరము వెలుపలిభాగమంటుకొనెను. క్రమక్రమమున జ్వాలలధికమయి నగరమంతయు కాలుచుండెను. లోపలిప్రాకారములంటుకొనుచుండెను. సభామంటపముసయితము అంటుకొనెను. వహ్నిజ్వాలలు సమీపించినకొలది అచ్చటమునులు తమదర్భాసనములనువిచ్చుకొని పరుగెత్తుచుండిరి. సింహాసనము అంటుకొనినను జనకమహారాజు దృఢమగుజ్ఞానాభ్యాసమువలన దేహాభిమానము లేనందున నచటనుంచి కదలలేదట. అపుడు గురువుమిగిలిన మునులను పిలిచి జనకునకు, ఆమునులకుగల దేహాభిమానభేదమును వారికి జూపెనట. అపరోక్షానుభూతి 133 శ్లో॥ కుశలా బ్రహ్మవార్తాయాం వృత్తిహీనాః సురాగిణః। తేప్యజ్ఞానతమానూనం పునరాయాంతి యాంతిచ॥ తా॥ విషయములందు వైరాగ్యము లేనివారు బ్రహ్మము సత్యము, జగత్తు మిథ్య అనియితరులకు బోధించినను జ్ఞానము దృఢముకానందున జననమరణరూపసంసారమునే పొందుచుందురు. వానసాక్షయు, మనో

నాశ, తత్వజ్ఞానములుమూడును సమకాలమందు అభ్యసింపవల
యును. లేనియెడల నవి మంచిఫలమునీయజాలవు. వాసిష్ఠము॥
శ్లో॥ వాసనాక్షయవిజ్ఞానమనోనాశామహామతే। సమకాలం చి
రాభ్యస్తా భవంతి ఫలదాఇమే॥ తా॥ ఓరామా వాసనాక్షయ,
తత్వజ్ఞాన, మనోనాశములు మూడును ఏకకాలమునందే చిర
కాలమభ్యసింపబడినచో ఫలమునిచ్చును. శ్లో॥ త్రయఏవసమం
యావన్నస్వభ్యస్తామహామ్మహాః। తావన్న పదసంప్రాప్తిర్భ
వత్యపి సమాశతైః॥ తా॥ ఈమూడింటిని ఏకకాలమందు అభ్య
సింపనియెడల ఎంతకాలము యత్నించినను ముక్తి కలుగదు.
శ్లో॥ ఏకైకశో నిషేవ్యంతే యద్యేతే చిరమప్యలం। తన్న సిద్ధిం
ప్రయచ్ఛంతి మంత్రాః సంకలితాఇవ॥ తా॥ షడంగన్యాసమ్ము
లలో కొన్ని ఒకరోజున మరికొన్ని మఱియొకరోజున చేయుటచే
ఫలము లేనట్లు ఈమూడింటిని వేఱువేఱుకాలములయందభ్య
సించుటచే ఫలము లేదు. శ్లో॥ జన్మాంతరశతాభ్యస్తా రామసం
సారసంస్థితిః। సాచిరాభ్యాసయోగేన వినా నక్షీయతే క్వచిత్॥
తా॥ ఓరామా చిరకాలమునుండి అభ్యసింపబడిన సంసారస్థితి,
పైమూడింటిని చిరకాలము అభ్యసింపక నశింపదు. ఈమూడున్ను
ను అన్యోన్యసంబంధముకలవగుటచేత ఒక్కొకటి వేఱుగాచే
యుటవలన ముక్తిసాధ్యముకాదనియు, శ్లో॥ తత్వజ్ఞానం మనో
నాశో వాసనాక్షయఏవచ। మిథః కారణతాం గత్వా దుస్సా
ధ్యాని స్థితానిహి॥ తా॥ తత్వజ్ఞానమనోనాశవాసనాక్షయమ్ములు
వేఱువేఱుగా చేయుటకు సాధ్యముకావు. శ్లో॥ యావద్విలీనం
నమనో నతావద్వాసనాక్షయః। నక్షీణావాసనాయావచ్చిత్తం
తావన్న శామ్యతి॥ తా॥ మనస్సు నశింపనంతవరకు వాసనలు

క్షీణింపవు. వాసనలు క్షీణింపక చిత్తమునశింపదు. శ్లో॥ యావన్నతత్వవిజ్ఞానం తావచ్చిత్తశమఃకుతః। యావన్నచిత్తోపశమో నతావత్తత్వవేదనం॥ తా॥ తత్వజ్ఞానముకలుగనిది చిత్తమునశింపదు. చిత్తశాంతిలేకుండ తత్వజ్ఞానముకలుగదు. శ్లో॥ యావన్నవాసనానాశ స్తావత్తత్వాగమః కుతః। యావన్న తత్వసంప్రాప్తిర్నతావద్వాసనాక్షయః॥ తా॥ వాసనలు నశింపకుండ తత్వజ్ఞానముకలుగదు. తత్వజ్ఞానముకలుగకుండ వాసనలునశింపవు అని వసిష్ఠుడు రామునకుపదేశించెను. వాసనలు, మనస్సు, క్షీణించుట బహుకష్టము. ఈయర్థమునే, భగవద్గీత॥ చంచలం హి మనః కృష్ణ ప్రమాథిబలవద్దృఢం। తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరం॥ తా॥ వాయువునైనను అరికట్టవచ్చునుగాని చంచలమై, బలిష్ఠమునై బాధించు మనస్సును అరికట్టుట దుర్లభమని శ్రీకృష్ణునితో అర్జునుడుచెప్పెను॥ వాసిష్ఠము॥ పూర్వైర్ధ్యస్తు ప్రయత్నేభ్యో విషమోయంహి సమ్మతః దుఃసాధ్యో వాసనాత్యాగః సుమేరూన్మూలనాదపి॥ తా॥ పూర్వోక్తప్రయత్నములకంటె నదికష్టము. మేరుపర్వతమైనను పెకలింపవచ్చునుకాని వాసనలను క్షీణింపచేయశక్యముకాదు. జనకః శ్లో॥ సహస్రాంకురశాఖాత్మ ఫలపల్లవశాలినః। అస్యసంసారవృక్షస్య మనో మూలమిదంస్థితం॥ తా॥ అనేకములగు శాఖలు ఫలములు చిగుళ్లు మొదలగువానితో కూడిన యీసంసారవృక్షమునకు మనస్సే మొదలుగానున్నది. శ్లో॥ సంకల్పమేవ తన్మన్యే మనోమూలమిదంస్థితం। సంకల్పమేవ తన్మన్యే సంకల్పోపశమేవ తత్॥ తా॥ సంకల్పరూపమయినదే మనస్సు. సంకల్పము లేనపుడు మనస్సులేదు. శ్లో॥ శోషయామి యథాశోషమేతి

సంసారపాదపః। ప్రబుద్ధోఽస్మి ప్రబుద్ధోఽస్మి దృష్టశ్చోరో మయాత్మనః॥ తా॥ సంసారవృక్షమును నశించునట్లుగా మనస్సును నశింపచేసెదను. ఆత్మవస్తువును మరుగుపర్చిన మనస్సనెడి దొంగను జ్ఞానముకలిగి చూచితిని. శ్లో॥ మనోనామనిహన్మ్యేనం మనసాఽస్మి చిరంహతః॥ చిరకాలమునుండి మనస్సనెడిదొంగచేత పీడింపబడితిని అట్టిమనస్సును నశింపచేసెదను. వాసిష్ఠము॥ శ్లో॥ అస్యసంసారవృక్షస్య సర్వోపద్రవదాయినః। ఉపాయఏకఏవాస్తి మనసఃస్వస్యనిగ్రహః॥ తా॥ అనేకకష్టములకు కారణమైన సంసారవృక్షమునశించుటకు మనస్సునుజయించుటయే ముఖ్యసాధనముగనున్నది. మనస్సును జయించుటకు ఉపాయము. శ్లో॥ ద్వౌక్రమౌ చిత్తనాశస్య యోగో జ్ఞానంచ రాఘవ। యోగస్తద్వృత్తిరోధోహి జ్ఞానం సమ్యగవేక్షణం॥ తా॥ ఓరామా మనోనాశముకు యోగమనియు, జ్ఞానమనియు రెండుసాధనములు. వృత్తులుకలుగకుండునటుల మనస్సునునిలుపుటయోగము. ఆత్మవిమర్శము జ్ఞానము. శ్లో॥ అసాధ్యః కస్యచిద్యోగః కస్యచిజ్జ్ఞాననిశ్చయః। ప్రకారౌ ద్వౌ తతో దేవోజగాద పరమేశ్వరః॥ తా॥ కొందరికి జ్ఞానముసాధ్యము. యోగమసాధ్యము. కొందఱికి యోగముసాధ్యము. జ్ఞానమసాధ్యము. కనుక పరమేశ్వరుడు రెండుసాధనములను చెప్పెను. అపరోక్షానుభూతి 144శ్లో॥ పరిపక్వం మనోయేషాం కేవలోఽయంచసిద్ధిదః। గురుదైవతభక్తానాం సర్వేషాం సులభోజవాత్॥ తా॥ పరిపక్వహృదయముకలవారికి కేవలము నీరాజయోగము మోక్షమునొసంగును. ఈరాజయోగము గురువునందును, దైవమునందును భక్తిగల సకలజనులకును, శీఘ్రముగను, సులభము

గను సిద్ధించును. సకలజనులకును అనుటవలన వర్ణాశ్రమధర్మాపేక్ష లేకయే మనుష్యమాత్రులందరకును సిద్ధించునని భావము. మఱియు బ్రహ్మజ్ఞానులనెడి వసిష్ఠ, కశ్యప, వ్యాసాది మహాత్ములుకూడ సంసారబంధమును బోగొట్టుటకు ఉపాయమేదియని నాలుగుప్రశ్నలడిగి దత్తాత్రేయునివలన చిద్విద్యోపాసన ముఖ్యమని తెలిసికొని యాచరించినట్లు దత్తాత్రేయసంహిత మొదలగు గ్రంథములయందు కనబడును. కనుక అద్వైత (నిర్గుణ) మోక్షము ముఖ్యాంగమై ముక్తినిచ్చుటవలన నీచిద్విద్యోపాసనయే నాన నావాసితమగు మనస్సును లయింపజేయుచు మంచిమార్గముగ నున్నది.

ద॥ స॥ 47అ॥ ఈశ్వరఉవాచ॥ ** ॥ శివాదివిద్యా ప్రోక్తేయం శివసాయుజ్యదాయినీ । సర్వపాపక్షయకరీ శివసాక్షాత్కారిణీ॥ విద్యేయం దుర్లభాలోకే సర్వసామ్రాజ్యదాయినీ । సమస్తవిద్యాసామ్రాజ్ఞీ సర్వవిద్యామహేశ్వరీ॥ ధ్యానం తస్యైస్య మంత్రస్య నిర్గుణబ్రహ్మగోచరం । నామరూపాత్మకం విశ్వం సర్వం మాయాప్రకల్పితం । అఖండబోధరూపాత్మే ప్రతీచి పరమాత్మని ॥ 24 ॥ విభావ్యాస్యస్తమేవేతి భోక్తృభోగ్యాత్మకం జగత్ । ఆత్మనో భోక్తృరూపస్య జగతో భోగ్యరూపిణః । మాయయా కల్పితత్వేన తత్సర్వం మాయికం త్వితి । విభావ్యాత్మన్యఖండాత్మే సర్వం విశ్వం పృథాత్మకం॥ సుషుప్తావాత్మని నిర్ద్వైతే సుస్త్యవస్థాత్మసాక్షిణి । అవస్థాత్రయభోక్తృత్వాద్భోగ్యం విశ్వమథాఖిలం ॥27॥ ప్రాగభావయుతం మత్వా నిర్ద్వైతమనుభావయేత్ । విశ్వబీజం యద్ధిసుప్తౌ తదద్వైతే పరాత్మని॥ తురీయేఽఖండచిద్రూపే సతి భామ్న్యత్ర కేవలే । నిర్వికారే చ కూటస్థే

కాలద్వైతాదివర్జితే ॥ 29 ॥ విలాప్య సర్వం సద్వస్తు శ్రీవిద్యార్థం
విచింతయన్ । తన్మాత్రతత్త్వం సమస్తస్య కల్పితస్య చ భావయన్ ॥
అకల్పితం పరానందం భూమానం ద్వైతవర్జితం । సచ్చిదానం
దైకరసం హాదివిద్యార్థమీశ్వరం ॥ భావయేత్పరమాత్మానం
శాంతం నామాదివర్జితం । భావయే ద్ధాదివిద్యాయా అర్థమేవం
నిరంతరం ॥ 32 ॥ సమహాపాతకై ర్ముక్తో భవేత్సాక్షాత్పరశ్శివః ॥

తా॥ ఓపార్వతీ! శివునియొక్క సారూప్య సాయుజ్యముల నిచ్చునదియు, సర్వపాపములను నశింపచేయునదియు, సకలైశ్వర్యములనిచ్చునదియు, సమస్తవిద్యలలోను ఉత్కృష్టమయినదియునగు చిచ్ఛక్తిమంత్రముచే నిర్గుణబ్రహ్మమును ధ్యానించు విధమును వినుము. అని యీశ్వరుడిట్లనియె. నామరూపాత్మకమగు ప్రపంచమంతయును మాయవలన కల్పింపబడినదిగను, అఖండాకారమయిన పరమాత్మయందు భోక్తృభోగ్యరూపమయిన జగత్తు అణగియున్నదిగను భావింపుము. తానుభోక్తృరూపముగను, జగత్తు భోగ్యరూపముగను మాయచే కల్పింపబడుటవలన నదియంతయు మాయామయమే. జాగ్రత్స్వప్నావస్థలయందు భోక్తృభోగ్యరూపమయిన జగత్తు సుషుప్త్యవస్థయందు సాక్షిమాత్రముగనుండి ద్వైతసంబంధములేని ఆత్మస్వరూపమునందు మాయచేత కల్పింపబడినది గనుక లేనిదిగ భావించుచు ఆ ద్వైతమునే అనుభవమందుంచి. సుషుప్తియందు జగదుపాధానముగ మిగిలిన చిచ్ఛక్తిని కాలము, ద్వైతము మొదలగు వికారములులేని తురీయరూపము, అఖండచిద్రూపము నగు పరమాత్మయందు లయము చేసి జగత్తును చిద్బ్రహ్మరూపముగ భావించుచు కల్పింపబడనందున ద్వైతభావన లేక

పరమానందరూపమయి సచ్చిదానందరూపమగు పంచదశి యొక్క అర్థమయిన పరశివుని నామరూపములులేని నిర్మలమయిన పరమాత్మస్వరూపముగను, జగత్తును కల్పింపబడినదిగను నిరంతరము భావనచేయువారు మహాపాతకములవలన విడువబడి సాక్షాత్పరశివరూపులగుదురు.

వరివస్యారహస్యము—మహాతత్త్వార్థము—శ్లో॥ వాగింద్రియైరగమ్యే మహాతత్త్వే౽తిరే। వ్యోమ్నోప్యుపరిస్థితిమతి విశ్వాభిన్నే చిదానందే॥ 54 ॥ బ్రహ్మణిపరే నియోజ్య స్వాత్మా తదభేదం ప్రాప్త్యై। ఏష మహాతత్త్వార్థః శ్రీవిద్యాయాః శివేనోక్తః॥

తా॥ వాక్కులచేతను, ఇంద్రియములచేతను తెలియశక్యము కాక షట్త్రింశత్ (36) తత్త్వములనుమీరి అతిస్థూలము, అతి సూక్ష్మమునై ఆకాశముకంటె పైగనుండి ప్రపంచస్వరూపము నుబొందిన చిదానందబ్రహ్మములో తనకునభేదము సంపాదించుకొనుటకు సేవింపతగిన పరదేవతయే శ్రీవిద్యకు మహాతత్త్వార్థమని శివునిచేత చెప్పబడినది. 54-55.

మహాతత్త్వార్థము సమాప్తము.

వరివస్యారహస్యము—మహావాక్యార్థము—శ్లో॥ విధిహరిశివ వచనా అపి కకారఏకారకోకారః। సృష్టిస్థితిభంగాత్మక తత్తత్ (కృత్య) జనకత్వలాక్షణికాః॥ 86 ॥

తా॥ బ్రహ్మ, విష్ణు, రుద్రులను చెప్పునట్టి కకారఏకారఅకారములు లక్షణచేత వారికార్యములయిన సృష్టి, స్థితి, లయము లనుకూడ చెప్పుచున్నవి. 86.

శ్లో॥ ఈశ్వరవాచీకారో వక్తి దకారస్సదాశివం తాభ్యాం। లక్షణయా తత్తిరోధానానుగ్రహకకృత్యతా గదితా॥ 87 ॥

తా॥ ఈశ్వరసదాశివులనుచెప్పి ఈకార దకారములు లక్షణచేత తిరోధానానుగ్రహములనుగూడ చెప్పుచున్నవి. దకారమునకు లకారమాదేశమని 9వ ప్రకరణమునందు చెప్పబడినది "యతోవాఇమాని" ఇత్యాదిశ్రుతులచేత బ్రహ్మమునకుతటస్థలక్షణము చెప్పబడినది. 87.

ద్వితీయకూటముచే స్వరూపలక్షణమును చెప్పుచున్నారు.

శ్లో॥ హస ఆనందః సత్యం కం హం అనంతంచ । లం జ్ఞానం ఇత్థం బ్రహ్మ తటస్థస్వరూపలక్షణయుగేన నిర్ణీయ (నిష్కృష్టం) తదభేదం జీవగణే వక్తి తృతీయకూటేన । జాగ్రత్స్వప్న సుషుప్త్యాఖ్యకలాత్రితయేన సాహిత్యాత్ ॥ 89॥ సకలం పదం జీవపరం బ్రహ్మపరం శక్తిబీజం స్యాత్ । సామానాధికరణ్యాత్తల్లక్షితశుద్ధయోరభేదార్థః ॥90॥

తా॥ హసశబ్దమునకు ఆనందమును, కశబ్దమునకు సత్యమును, హాశబ్దమునకు అనంతమును, లశబ్దమునకు జ్ఞానమును అర్థము. ఇట్లు బ్రహ్మము తటస్థస్వరూపలక్షణములచేత చెప్పబడెను జాగ్రత్స్వప్నసుషుప్తియను మూడు కళలతో కలిసియుండుట వలన సకలశబ్దమునకు జీవులును, హ్రీంకారమునకు బ్రహ్మమును అర్థము. అట్టిజీవులకు బ్రహ్మముతో నభేదము మూడవకూటముచేత చెప్పబడినది. 88-89-90.

శ్లో॥ అత్యల్పమిదం కథితం యత్సర్వం ఖల్విదం బ్రహ్మ । ఇత్యేవం బోధయితుం సకలపదంవా తృతీయకూటగతం ॥ 91 ॥

తా॥ "సర్వం ఖల్విదం బ్రహ్మ" అను శ్రుతిచేత చెప్పబడు అర్థము స్వల్పాక్షరములైన మూడవకూటమందలి "సకల హ్రీం" అను పదముచేత చెప్పబడినదనియును అర్థము.

శ్లో॥ ఏవమవాంతరవాక్యైర్జీవబ్రహ్మస్వరూప మభిధాయ।
తదభేదో వర్ణిత ఇత్యేవ మహావాక్యార్థః ॥ 92 ॥

తా॥ ఇట్లు జీవబ్రహ్మములకు భేదము లేదని చెప్పుటవలన నిది మహావాక్యార్థము. "తత్త్వమసి" అనుమహావాక్యమునందు తత్పదమునకు బ్రహ్మమును, త్వంపదమునకు జీవుడును అర్థము. ఈరెంటింటికి ఏకవిభక్తి కలుగుటవలన నభేదమే చెప్పబడుచున్నది. అట్టిఅభేదము వాచ్యార్థముచేసంభవింపకపోయినను లక్ష్యార్థముచే సంభవింపకపోదు. వానిలో తత్పదమునకు సృష్టి, స్థితి, లయ, తిరోధానానుగ్రహములనెడి పంచకృత్యములను చేయు ఈశ్వరుడు వాచ్యార్థము. కృత్యములకతీతమయిన నిర్గుణ బ్రహ్మము లక్ష్యార్థము. ఇట్లే త్వంపదమునకు జాగ్రత్స్వప్న సుషుప్తి, తురీయ, తురీయాతీతమను నయిదవస్థలతో కూడిన జీవులు వాచ్యార్థము. అవస్థాపంచకమునతిక్రమించిన నిర్గుణ బ్రహ్మము లక్ష్యార్థము. "యతో వా ఇమాని" అను శ్రుతి జగత్సృష్టికర్తను చెప్పుచున్నది. "సత్యం జ్ఞానం" అను శ్రుతి నిర్గుణ బ్రహ్మమును చెప్పుచున్నది. ఆకాశమునందు డేగ అయినను, గరుడపక్షి అయినను తిరిగితిరిగి అలసి రెక్కలనుముడిచికొని తన వాసస్థానముదగ్గరకు ఏప్రకారమువచ్చునో ఆప్రకారమే జీవులును నివాసముకొరకు వచ్చుచున్నారు. "నదృష్టేర్ద్రష్టారం పశ్యేః" బృ. ఉ. 5-4-2. అన్నిటినిచూచే నేత్రములు ఆత్మను చూడలేవు. ఇత్యాద్యవాంతరవాక్యములచేత వాచ్యార్థ లక్ష్యార్థములు నిర్ణయింపబడినందున మహావాక్యమునందు లక్ష్యార్థములకభేదజ్ఞానము చెప్పబడినది. అయినను శ్రుతులయందు ఈశ్వరునకు పంచకృత్యములనియు, జీవునకు మూడవ

స్థలనియు చెప్పబడినను తంత్రములయందు వీనికిని పంచకృత్య ములనియు, అయిదవస్థలనియు చెప్పబడెను. ఈప్రకారము మూడవకూటమందలి సకల పదము చేత కళలతోను, అవస్థల తోను కూడినట్లు వాచ్యార్థము చెప్పినప్పటికి లక్ష్యార్థము చెప్పకపోవుటచే న్యూనతకలుగుచున్నందున మొదటిరెండుకూ టములే ఆవృత్తి చేత "త్వంపదమునకు" వాచ్యార్థలక్ష్యార్థ ములని చెప్పతగియున్నది. లేక తంత్రప్రధానమతమునందు వా చ్యార్థములకుకూడ అభేదమును శాంభవానందకల్పలతాకా రాదులు చెప్పియున్నందున ఒకటి రెండు కూటములకు సృష్టి కర్తృత్వము మొదలగు ధర్మములతో కూడికొనిన యీశ్వరు డును, అయిదవస్థలతో కూడికొనిన వాచ్యార్థమయిన జీవులు ను అర్థము. మూడవకూటమునకు అట్టిజీవేశ్వరుల కభేదమని కాని, పూర్ణజగత్తుతో బ్రహ్మమునకభేదమనికాని అర్థము. ఇక్కడ నెంతచెప్పతగినదో అంతమాత్రమే చెప్పబడెను. సమ స్తము చెప్పనెడల వేదాంతశాస్త్రమంతయు వ్రాయవలసియుం డును. హ్రీంకారపరసౌఖ్యదా। త్రిశతి 300 నామము॥

శం॥ భా॥ హ్రీంకారపరాః హ్రీంకారమంత్రజపపరాః హ్రీంకారఘటితశ్రీవిద్యాజపపరావా। తేషాం సౌఖ్యం చతు ర్విధపురుషార్థప్రాప్తిజన్యానందః తద్దదాతీతి తథా। హ్రీం కారాణాం వ్యష్టివేషేణ వాచ్యార్థానాం త్రిమూర్తీనాం పరం సౌఖ్యం పామరస్యాసుఖం ఏకీభావానందం దదాతీత్యర్థః। "యత్రనాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి సభూ మా। యత్రాన్యత్పశ్యత్యన్యచ్ఛృణోత్యన్యద్విజానాతితదల్పం॥ "నాల్పే సుఖమస్తి" ఇతి। "ఆనందం బ్రహ్మణోవిద్వాన్ నబి

భేతి కుతశ్చన ” ఇతి । “ యదాహ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం విందతే । అథ సోఽభయంగతో భవతి ” “ విజ్ఞానమానందం బ్రహ్మరాతిర్దాతుఃపరాయణం ” ఇత్యాది బహుశ్రుతిభ్యః అఖండసచ్చిదానందబ్రహ్మస్వరూపతయా సైవఫలం భవతి। అన్యజ్ఞానాదస్య ఫలప్రాప్తేరయోగాత్ । “ బ్రహ్మవేద బ్రహ్మైవభవతి ” “ తరతి శోకమాత్మవిత్ ” ‘ యేన మాముపయాంతి తే । తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ ’ ‘ బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి ’ ఇత్యాది శ్రుతిస్మృతిశతేభ్యః స్వస్వరూపప్రాప్తేరేవ పురుషార్థస్య ప్రదాతృత్వం సిద్ధం ॥

టీ॥ పరదేవత హ్రీంకారమునుగాని, హ్రీంకారముతో కూడిన శ్రీవిద్యామంత్రమునుగాని జపముచేయువారికి చతుర్విధపురుషార్థములనిచ్చును. లేక బ్రహ్మ, విష్ణు, రుద్రులయొక్క సామరస్యరూపమగు సుఖమునిచ్చును. ‘ యత్ర నాన్యత్ పశ్యతి ’ మొదలగు శ్రుతులచేత ఈమె అఖండసచ్చిదానంద బ్రహ్మమగుటచేత నట్టిఫలముకలుగుచున్నది. అన్యమైనజ్ఞానము వలన అల్పఫలముకలుగును. కాని ఇట్టిమహాఫలము కలుగదు. ‘ బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి ’ మొదలగు శ్రుతియు, స్మృతులును బ్రహ్మవేత్తకు స్వరూపప్రాప్తియను పరమపురుషార్థమునే చెప్పుచున్నవి.

వామకేశ్వరతంత్రము 5 ప॥ 41 శ్లో॥ న్యసంది త్రిపురాదేవి లౌహిత్యం తద్విమర్శనం । పాశాంకుశౌ తదీయౌతు రాగద్వేషాత్మకౌ స్మృతౌ ॥ 41 ॥ శబ్దస్పర్శాదయో బాణా మనస్తస్యాభవద్ధనుః । విశ్వప్రతీతిజనికాశ్శక్తయశ్చ క్రమేణహి ॥ 42 ॥

భా॥ వ్యా॥ స్వసంవిత్ స్వాత్మైవ త్రిపురాదేవీ। త్రిపుటీతః పూర్వకాలీనత్వాద్ద్యోతమానత్వాచ్చ। స్వాత్మనో విమర్శనమితరావిషయకత్వే సతి తదేకవిషయకమనుసంధానం। తచ్చ స్వాత్మన్యనురాగరూపమేవేతి లౌహిత్యముచ్యతే। ఉక్తంచతంత్రరాజే-** స్వాత్మైవ దేవతా ప్రోక్తా లలితా విశ్వవిగ్రహా। లౌహిత్యం తద్విమర్శఃస్యాదుపాస్తిరితి భావనా॥ ఇతి॥ షట్త్రింశత్తత్త్వేషు రాగాత్మకం తత్వం పాశస్య సూక్ష్మంరూపం। అంకుశస్య వాసనాత్మకం రూపం ద్వేషః క్రోధః। శబ్దస్పర్శాదయ ఇత్యాదిపదేన రూపరసగంధాః। ఏతే పంచతత్వాత్మకా విషయా బాణాః పుష్పసాయకాత్మకాః। సుఖే సురూపత్వే సతి పరిణామే విరుపత్వాత్। తస్య స్వాత్మనో ధనురిక్షుకోదండం తు మనస్తత్వం। విశ్వవిషయస్ఫూర్తిజనికా యా మనోవృత్తయస్తా ఏవ క్రమేణ చతురస్రాది బిందుచక్రాంతక్రమేణ విద్యమానాః శక్తయో జ్ఞేయాః॥ ఇతి॥

తా॥ జ్ఞాత, జ్ఞానము, జ్ఞేయము అను నీమూడు త్రిపుటియనబడును. ఈత్రిపుటికంటె పూర్వము స్వయంప్రకాశముగనున్న చిచ్ఛక్తియే లలితాదేవి. ఈచిచ్ఛక్తియే తనస్వరూపము. ఇట్టివిమర్శమువలన ఈలలితాదేవియే కల్పితమగు చరాచరప్రపంచముగ పరిణమించెనని భావించవలయును. బాహ్యవిషయములను ధ్యానింపకుండుటయే ఆత్మానుసంధానమనబడును. ఆత్మయందలి ప్రేమరూపమగు ఈఅనుసంధానమే తంత్రరాజమందు లౌహిత్యము ఉపాసన అనిచెప్పబడును. షట్త్రింశత్తత్వములలో అనురాగము సూక్ష్మరూపమగు పాశమని, క్రోధము సూక్ష్మరూపమగు అంకుశమని, శబ్దస్పర్శరూపాదివిషయ

ములు సూక్ష్మరూపములగు బాణములని భావింపవలయును. శబ్దస్పర్శాది విషయములను బాధించే స్వభావముగల బాణములని చెప్పవచ్చునా? అనిశంకింపవలదు. ఈవిషయములు మొదట సేవించుకాలమున రమ్యములయినను తరువాత విషప్రాయములై బాధించుటవలన నీవిషయములు బాణములనదగును. మనస్సే ధనుస్సు. ప్రపంచమునుధ్యానించెడి మనోవృత్తులే చతురస్రము మొదలు బిందుచక్రమువరకు నుండెడి శక్తులు. ఇవియన్నియు చిచ్ఛక్తియొక్క పరివారమని ఆశక్తియే ఇట్లుజగదాకారముగ పరిణమించెనని, ఈచిచ్ఛక్తియే సర్వస్వరూపమని భావించుట ఆత్మానుసంధానమని భావము.

ద॥సం॥ 26అ॥ * ద్వివిధా శ్రుతిషూద్దిష్టా వ్యష్టిస్తత్వం ప్రకాశయ। యస్యాత్మనః పరంతారాదన్యద్వస్తు నభాతిహి ॥137 శాస్త్రనిశ్చయయుక్తస్య బుద్ధిస్సస్య ప్రతిష్ఠితా। పరమార్థాత్మచైతన్యాదన్యస్యాభానతశ్శివే ॥138॥ చైతన్యైకరసంబ్రహ్మ పూర్ణమిత్యనుశాసనం। యస్య ప్రమాణతో భాతి సపరః పురుషోత్తమః ॥139॥ విశ్వం నతస్య భాత్యేవ విశ్వభావేన మత్ప్రియే భాతిచేద్బ్రహ్మభావేన విశ్వం బ్రహ్మాత్మనా స్ఫురేత్ ॥ 140 ॥ యథాదర్పస్థితం విశ్వం నాస్తి భాంతమపి స్వతః। అంతర్బహిశ్చాదర్శస్య విద్యమానతయా తథా ॥ 141 ॥ ఏవమాత్మన్యఖండార్థే భోక్తృభోగ్యమయం జగత్। భాతమప్యస్తి నోభాతి భూమాత్మైవాస్తి సర్వతః ॥ 142 ॥ ఏవం విజానతః సర్వవ్యవహారమతీత్యచ। పుంసోహి వర్తమానస్య వాసనానాశసిద్ధయే॥ తంత్రజాలం ప్రవృత్తంహి గుహ్యామేతన్నిబోధమే। అతివర్ణాశ్రమీ యోహి సహజాశ్రమనిరాకారభాక్ ॥ 144 ॥ స్వాశ్రితాకారమ

జానానః ప్రవృత్తస్తంత్రే వర్త్మని। అజ్ఞశ్చాత్మనిష్ఠస్సన్ రౌరవం యాతి సాన్వయః ॥ 145 ॥ జడదృష్ట్యాహ్యఖిలో భావో బ్రహ్మాత్మచిత్తతఃపరః । మిథ్యాభూతః కల్పితోऽస్య నిశ్చయః కల్పితార్థభాక్ ॥ 146 ॥ అజ్ఞదృష్ట్యాఖిలం ద్వైతం సత్యమిత్యస్య నిశ్చయః । అజ్ఞానస్యాధ్వస్తితోऽస్య దృష్టిమాశ్రిత్య కేవలం ॥147 ॥ మార్గభేదాదికం శాస్త్రం నిర్మమే శృణు పార్వతి । యావదజ్ఞానవిధ్వస్తిః పురుషస్య నజాయతే। రుద్రయామళముఖ్యానినావర్త్యాని తత్తతః । అతిస్సమస్తదేవానాం మాతా త్రిపురసుందరీ ॥ 149॥ యస్తస్యా విధినాశశ్వద్గురుభక్తేన సర్వదా । ఆరాధితా పరాదేవీ భుక్తిం ముక్తిం ప్రయచ్ఛతి ॥ 150 ॥ ఇత్యాది ॥

తా॥ శ్రుతులయందు జీవులు వ్యష్టియనియు, ఆత్మసమష్టియనియు రెండువిధములుగ చెప్పబడినది. పరమార్థముచేత ఆత్మవస్తువుకంటె నన్యమయినది అభానవలన కనబడును. గాని నిశ్చయమైనది కాదు అనుజ్ఞానముతో ఆత్మవస్తువునే చూచువారు జ్ఞానులు. చైతన్యమాత్రస్వరూపమగు బ్రహ్మము పరిపూర్ణమని ప్రమాణములచే నెరిగినవారే పురుషులలో నుత్తములు. అట్టివానికి ప్రపంచము బ్రహ్మముగానే భాసించును కాని వేఱుగా భాసింపదు. అద్దమునందు ప్రపంచము వేఱుగాకనబడినను వాస్తవముగ లేనట్లే ఆత్మయందు కల్పింపబడిన భోక్తృభోగ్యరూపమయిన జగత్తు వేఱుగాకనబడినను వేఱుకాదు. సచ్చిదాత్మ అంతటనిండియున్నది అని తెలిసి వ్యవహరించుపురుషుడు వర్తమానవ్యాపారము నశించుకొరకును, అతిరహస్యమగు ఈబ్రహ్మస్వరూపమును తెలిసికొనుటకొరకును తంత్రమార్గమునవలంబింపవలయును. అవఘాతమైనవారే యీతంత్రి

మార్గమునకర్హులు. జ్ఞానము, ఆత్మనిష్ఠయు. అర్హతయులేకుం డగ తంత్రమార్గమునందు ప్రవేశించినవారు వంశపరంపరగనర కమును బొందుదురు. బ్రహ్మమనెడి చిత్తునందు సమస్తపదార్థ ములు కల్పింపబడినవి కనుక జ్ఞానదృష్టిచేత ప్రపంచము మిథ్య యని నిశ్చయము. అజ్ఞానదృష్టిచేత సమస్తప్రపంచము సత్య ముగదోచును. ఓపార్వతీ నరులయజ్ఞానమును తొలగించుటకు శాస్త్రములందు వైదిక తంత్రమార్గములు అధికారిభేదమున వర్ణింపబడినవి. అజ్ఞానముతొలగక రుద్రయామళాదికము నభ్య సింపరాదు. కాని వేదమాతయగు త్రిపురసుందరిని సద్గురూక్త ప్రకారము భక్తితో నెల్లపుడును ఆరాధింపవలయును. భక్తితో సేవింపబడిన పరదేవత భక్తులనుపేక్షింపక వీరికి భుక్తిముక్తుల నిచ్చును అని ఈశ్వరుడు చెప్పెను.

(1సూ॥) శ్రీగౌడపాదాచార్యకృత మంత్రరత్నసూత్రములు—

అథ శాక్తమంత్రాగమాభిజిజ్ఞాసా ॥

వి॥ వ్యా॥ ససూత్రార్థో వర్ణ్యతే మయా। ప్రసాదేన తస్యాః అల్పాక్షరమసందిగ్ధం సారవద్విశ్వతోముఖం। అస్తోభమనవ ద్యంచ సూత్రం సూత్రవిదో విదురితి సూత్రలక్షణం॥ వేదాంత సంబంధాభిధేయస్య శాస్త్రస్య అధోచితకర్మకృతధర్మసంపాదనా నంతరంవా। సాధనచతుష్టయసంపత్త్యనంతరంవా। నద్వితీయః। బ్రహ్మణి జిజ్ఞాసా కర్తవ్యా। అథాతో బ్రహ్మజిజ్ఞాసేతిసూత్రేణ చరితార్థత్వాత్। తస్మాత్సాధనచతుష్టయ సంపత్త్యనంతరమితి తదయుక్తం। కింతు ధర్మజిజ్ఞాసోత్తరం ధర్మసంపాదనానంతర మిత్యథశబ్దస్యార్థః। అథ అర్థిత్వ సమర్థత్వ విద్వత్వ సంపాదనా నంతరమిత్యంగీకారే అథాతో ధర్మజిజ్ఞాసేతి। సహస్రాధికరణీ

యపూర్వమీమాంసాశాస్త్రేణ చరితార్థత్వాత్తదత్రాసంగతం
సిద్ధాంతస్తు॥ సాధనచతుష్టయసంపత్యసంతరగం బ్రహ్మజిజ్ఞాసా
కర్తవ్యా। తథాపి ప్రబలప్రారబ్ధతయా ప్రతిబంధకనివృత్తిద్వా
రా శాక్తమంత్రాణామాగమస్యచ జిజ్ఞాసా కర్తవ్యా। లోకే
తావచ్ఛైవ వైష్ణవ ప్రభృతి మంత్రాః బహవో వర్తంతే।
శాక్తమంత్రాణా మాగమస్యచ జిజ్ఞాసయైవ కింప్రయోజనం।
సత్యం। శక్తిసంబంధావచ్ఛిన్నతయా సర్వస్య శాక్తత్వాత్సర్వం
శక్తిమయం జగదితి ప్రసిద్ధత్వాత్। తస్మాత్సర్వేషాం మంత్రా
ణాం తదంతఃపాతిత్వం యుక్తం। మకారో మననం ప్రాహుస్త్ర
కారస్త్రాణఉచ్యతే। మననత్రాణసంయుక్తో మంత్రఇత్యభిధీయత
ఇతి। కేషాంచిత్పక్షః। మకారో జీవసంజ్ఞస్స్యాత్త్రకారస్త్వాత్మ
సంజ్ఞకః। జీవాత్మసంజ్ఞయోరైక్యం మంత్రఇత్యభిధీయతే। మ
కారో మానసం ప్రోక్తస్త్రకారో బుద్ధిలక్షణః। మనోబుద్ధ్యాది
సంజ్ఞేయం మంత్రఇత్యభిధీయతే॥ మంత్రస్య కింవా లక్షణం।
మంత్రాభావప్రతియోగిత్వం। ఋషిశ్ఛందశ్చ బీజంచ కీలకం
శక్తిరేవచ। అంగన్యాసస్తతో ధ్యానం మంత్రాంగానాంచసప్త
కం॥ ఋకారః సృష్టిసంజ్ఞస్స్యాత్ షికారః స్థితిసంజ్ఞకః। సృష్టి
స్థితిభ్యాంసంజ్ఞేయం ఋషిరిత్యభిధీయతే। ఛకారః పదసంజ్ఞస్స్యా
ద్దకారశ్చాభిలాషకః। పదాభిలాషసంజ్ఞం తచ్ఛంద స్సద్భిరుదా
హృతం। బీజం కారణమర్థానాం జగన్నిర్మాణరూపకం॥ ఇతి
సుందరీతాపనీయే। సర్వకారణమిత్యర్థః॥ నన్వనేకేషాంమంత్రా
ణాం మధ్యే వాగ్భవ కామరాజ తార్తీయమిత్యాదీనాం తేషాం
బీజసంజ్ఞత్వాత్సర్వకారణత్వంకథం। సత్యం ముఖ్యత్వగౌణత్వా
భిప్రాయేణ తత్రాప్యస్తు నామ। "బీజత్వావచ్ఛిన్నబీజస్యశక్తిస్సా

బలముచ్యత » ఇతిసుందరీతాపనీయే ॥ " వీర్యం తేజో బలం ఖా
త్రిం సర్వం తచ్ఛక్తిరుచ్యతే" ఇతి త్రిపురాసిద్ధాంతే ॥ రథాంగ
నేమీతి కీలకం । నియతే సమ్యగనేనేతి న్యాసః। "త్వగసృఙ్మజ్జారక్త
యుక్తం తచ్ఛరీరమపవిత్రకం । న్యాసేనావ శుద్ధ్యర్థమజస్రం
న్యాసమాచరేత్ » ఇతి లక్ష్మీరత్నకోశే॥ అజస్రంనామ ఉద
యాద్యస్తమానపర్యంతంవా, నిత్యం కదాచిదపివా। ఆద్యపక్షే
శ్చేద్దేవతాధ్యానాదికృత్యస్య కాలో నవిద్యతే। ద్వితీయేన్యాస
మాత్రేణాలంవా । పూర్వోక్తసప్తాంగవిశిష్టక మంత్రోపాసనా
కర్తవ్యా। సత్యం, నిత్యం కదాచిదపీతి, అనేన దేవతాధ్యానాది
కృత్యస్య కాలోవిద్యతే। నతు న్యాసమాత్రేణ చరితార్థత్వాత్
ఏతావతా పూర్వోక్తమంత్రాంగసప్తకవిశిష్టమంత్రోపాసనైవ
కర్తవ్యా। నన్వేకదివససంబంధిత్వాద్యవచ్ఛిన్నన్యాసేన పవిత్రప్రి
యోజకత్వాదజస్రన్యాసేన కింప్రయోజనం। సత్యం. ప్రాతరధీ
యానో రాత్రికృతం పాపంనాశయతి। సాయమధీయానో దివస
కృతం పాపం నాశయతి। యదహ్నాత్కురుతే పాపం తదహ్నా
త్ప్రతిముచ్యతే ఇత్యుక్తత్వాదజ్ఞానసంబంధత్వావచ్ఛిన్నవిశిష్టత
యాచ అంగన్యాసేన పరిశుద్ధస్య దూరీకృత దురితస్యాంతర
త్వాత్ । అతోఆవశ్యకత్వాన్నిత్యమేవావశ్యం న్యాసః కార్యః॥
తస్మాన్మంత్రాంగసప్తకవిశిష్టమంత్రోపాసనైవ కర్తవ్యేత్యుక్తం
ఆగమశబ్దస్యానేకత్వం। మంత్రాణామనేకత్వమిత్యర్థః। నను
సర్వం ఖల్విదంబ్రహ్మేతి శ్రుత్యా బ్రహ్మవ్యతిరిక్తం కిమపినా
స్తీతి వేదాంతైర్నిరుక్తం। తస్మాదేకస్మిన్ బ్రహ్మణి మంత్రాణా
మనేకత్వం కథం। సత్యం। ఏకస్య బ్రహ్మణః యాస్వరూపభూ
తా వక్ష్యమాణా చిత్ జగన్నిర్మాణశక్తిరూపిణ్యైకా । యదా

అనేకరూపేణోత్పన్నా తదీయసంబంధత్వావచ్ఛిన్నమంత్రాశ్చో త్పన్నాః। ఏతేన బ్రహ్మణః కాహానిః। బ్రహ్మణశ్చిన్మాత్రయావశా త్ప్రంచభూతాత్మకం యథా జగదుత్పన్నం తద్వదత్రాపి। జ్ఞాతు మిచ్ఛా జిజ్ఞాసా। నను మంత్రాణామనేకత్వస్య జ్ఞాతుమిచ్ఛయై వాలం। ఉపాసనాయాః వైయర్థ్యంస్యాత్। సత్యం। జ్ఞాతుమి చ్ఛయా అవ్యవహితతత్క్షణావచ్ఛిన్నేన జ్ఞాత్వానుష్ఠానేన ఉపాస్యో పాసకభావత్వావచ్ఛిన్నేన మంత్రసిద్ధిః। తద్వారా తదధిష్ఠానదేవ తాయా అనుగ్రహార్థత్వాన్న తస్యాః విరోధః ॥ 1 ॥

తా॥ ప్రశ్నము—అథశబ్దము సమర్థవిద్వాంసుడు చేసినయాగా దికర్మములతరువాతననే యర్థమును చెప్పునా? లేక నిత్యానిత్యవి వేకము, ఇహపరలోకభోగవైరాగ్యము, శమదమతితిక్షాదులు, ముముక్షుత్వము నను సాధనములుకలిగినతరువాతనసే యర్థ మును చెప్పునా?

ఉత్తరము—మొదటి కర్మానంతర్యము పూర్వమీమాంసా ప్రారంభమును, రెండవసాధనచతుష్టయసంపత్త్యనంతరము ఉత్త రమీమాంసా వేదాంతప్రారంభమును చెప్పుచున్నవి. కావుననివి రెండు నిచట చెల్లవు.

ప్ర॥ ఈశాస్త్రమునందు అథశబ్దమునకేమియర్థము?

ఉ॥ సాధనచతుష్టయసంపన్నుడు బ్రహ్మవిచారముచేయబూ నినపుడు ప్రబలమగు ప్రారబ్ధము విషయవాసనలచే బ్రహ్మవిచా రమునకాటంకమును గలిగించుచుండును. గనుక ఆప్రతిబంధక మును నివారించుటకై శాక్తమంత్రాగమవిమర్శనము చేయవల యునని బోధించుటచేత సాధనచతుష్టయసంపత్త్యనంతర మేయని పర్యవసానము.

ప్ర॥ లోకములో శైవ వైష్ణవాది మంత్రముల నేకములుండ గా శాక్త మంత్రములయు, ఆగమములయు, విమర్శము నేయేల చేయవలెను?

ఉ॥ సర్వం శక్తిమయం జగత్ అనుప్రసిద్ధినిబట్టి శక్తి సంబంధము లేనిది యేదియు లేనందున నీశాక్త విమర్శనము చేయతగినదే. కనుకనే సర్వమంత్రములు శక్త్యధీనములు. ఎంతవారును శక్తి లేనిదే యేపనిని చేయలేరు. నీవేల చేయలేవనిన నాకుశక్తి లేదనియే చెప్పుదురు.

ఇందలిమంత్రశబ్దమునకు మకారము మననమును, త్రికారము రక్షణను చెప్పుటవలన మననము చేయువారిని రక్షించునని యర్థము. కొందరిపక్షమున మకారమునకు జీవుడర్థము. త్రికారమునకు ఆత్మయర్థము. కనుక అట్టిజీవాత్మలయైక్యమే మంత్రమనియు, మఱియొకపక్షమున మకారము మనస్సనియు, త్రికారము బుద్ధియనియు, మనోబుద్ధులసంయోగమే మంత్రమనియు చెప్పబడుచున్నది. మంత్రమునకు ఋషి, ఛందస్సు, బీజము, కీలకము, శక్తి, అంగన్యాసము, ధ్యానము నను ఏడంగములు, ఋషియనుదానిలో ఋకారము సృష్టిని, షికారము స్థితిని బోధించును. గనుక ఋషిశబ్దము చేత సృష్టిస్థితులు చెప్పబడుచున్నవి. ఛందః అనుదానిలో ఛకారమునకు పరమపదమనియు, దకారమునకు అభిలాషయను నర్థము. పదాభిలాషసంబంధము ఛందస్సు అనబడును. బీజము పురుషార్థములకు కారణమనియు, జగన్నిర్మాణరూపమనియు, సుందరీతాపనీఉపనిషత్తుయందు చెప్పబడినందున బీజమునకు సర్వకారణమర్థము.

ప్ర॥ అన్ని మంత్రములలోనున్న యక్షరములకును బీజసంజ్ఞ

యుండగా వాగ్భవము, కామరాజము, తార్తీయము మొదలగు వానికే సర్వకారణత్వమెట్లు?

ముఖ్యార్థముచేత జగత్కారణము కాజాలని బీజములును, గౌణార్థముచేత జగత్కారణముకావచ్చును. బీజములనే యక్షరములకు శక్తియనియర్థము. రథచక్రమునకు ముఖ్యము కీలకము (సీల) వలెనే మంత్రమునకు ముఖ్యము కీలకము. చర్మము మెదడు, రక్తము వీనితోకూడిన శరీరము పవిత్రముకానిదికనుక శుద్ధికొరకు న్యాసము సర్వదా చేయవలయునని లక్ష్మీరత్నకోశమునందు చెప్పబడినది.

ప్ర॥ సర్వదా అనుటకు ఉదయము మొదలు సాయంత్రమువరకా? నిత్యము నొకానొకప్పుడా? మొదటిపక్షమయితే దేవతయొక్క ధ్యానాదులకు కాలము లేదు. రెండవపక్షమైతే న్యాసమాత్రముచాలునా? లేకపూర్వమందు చెప్పిన సప్తాంగములతో కూడిన మంత్రోపాసన చేయుతగినదా?

ఉ॥ నిత్యము, ఒకానొకప్పుడనుటచేత దేవతయొక్క ధ్యానాదులకు కాలముండును. న్యాసమాత్రముచాలదు. సప్తాంగములతోకూడిన మంత్రోపాసననే చేయనలయును.

ప్ర॥ ఒకదినమందు జేసిన న్యాసముచేత పవిత్రతకలుగుచుండగా సర్వదాన్యాసము చేయుటచేత ప్రయోజనమేమి?

ఉ॥ ప్రాతఃకాలమునందు చేయుటచేత రాత్రియందైన పాపమును, సాయంకాలమునందు చేయుటచేత పగటియందైన పాపమును, నశింపచేయును. ఎప్పుడుచేసినపాపమప్పుడే పోగొట్టవలసినదని (ప్రాతరధీయానో=ప్రతిముచ్యతే) అనుశ్రుతి చెప్పుటవలనను, అజ్ఞానసంబంధమైన పాపములనన్నిటిని పోగొట్టునదిగను

కను పరిశుద్ధికొఱకు న్యాసమవశ్యము చేయవలయును. అంగము లేకింటితో కూడిన మంత్రమునే ఉపాసనచేయతగినది. ఆగమములు అనేకములు గనుక మంత్రములును అనేకములు.

ప్ర॥ "సర్వం ఖల్విదం బ్రహ్మ" అనుశ్రుతిచేత బ్రహ్మవ్యతిరిక్తమైనదేదియు లేదని బ్రహ్మమునకు ఏకత్వము వేదాంతమునందు చెప్పబడియుండగా నట్టి బ్రహ్మమం దనేకమంత్రము లెట్లుండును?

ఉ॥ శుద్ధబ్రహ్మస్వరూపమగు చిత్తొకటియయ్యును జగన్నిర్మాణశక్తితో ననేకములయినట్లు బహుమంత్రరూపమయినది దీనిచేత బ్రహ్మైకత్వమునకు హానియేమియు లేదు. బ్రహ్మము నుండి చిన్మాయావశమున జగత్తుకలిగినట్లు బహుమంత్రములును గలిగినవి.

ప్ర॥ మంత్రములను తెలిసికొనెడి యిచ్ఛమాత్రము కోరిన ఫలమునీయజాలియుండగా నుపాసనవలన నేమిప్రయోజనము.

తెలిసికొనవలెనను కోరికపుట్టినక్షణమందే తెలిసి శ్రద్ధతో చేసినయనుష్ఠానముచేతను మంత్రముసిద్ధించును. మంత్రాధిష్ఠానదేవతకనుగ్రహము కలుగును. గనుక ఉపాసనవ్యర్థముకాదు ఔషధమును సేవింపక దాని పేరుచెప్పినమాత్రాన రోగముతగ్గునా.

నను ఏకస్మిన్బ్రహ్మణి శక్తిత్వం కథం। కించప్రయోజనమనుద్దిశ్య నమందోపి ప్రవర్తతఇతి న్యాయాత్తస్యాః ప్రయోజనం కిం। తస్యబ్రహ్మణః అవాప్తసకలకర్మనిమిత్తత్వాత్।కించ వస్తైవ చిత్ప్రకాశాశక్తిః కేనోపాయేన అనేకవిధం తత్సర్వం వక్తవ్యమితి శంకాకారే ప్రాప్తేసతి। ఆత్మైవాఖండాకారఇత్యాది సూత్రైస్సింహావలోకనన్యాయేన పరిహారతి॥

"ఆత్మైవాఖండాకారః" 2.

"ఆత్మావారె ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః" ఇతి శ్రుతేః॥ ఆత్మైవాఖండాకార ఇత్యత్ర జీవాత్మనః అఖండాకారత్వంవా, పరమాత్మనో వేతివిశయః। ద్రష్టృత్వ శ్రోతృత్వాదికం జీవాత్మనో యుక్తం నతు పరమాత్మనః తస్య నిర్విశేషత్వాత్। "అస్థూలమనణ్విత్యాది శ్రుతేః" కథం అఖండాకారత్వం జీవస్యేతిచేత్। ఘటమహం జానామి। పటమహం జానామీత్యాది సర్వద్రష్టృతయా। తస్మాత్సర్వనియంతా జీవ ఇతి పూర్వపక్షః॥ సిద్ధాంతస్తు॥ ద్రష్టృత్వ శ్రోతృత్వాదికత్వం పరమాత్మనఏవ। కథం అంతఃకరణావఛిన్నస్య ప్రాదేశికస్య। స్వర్గనరకాది సంచారిణో జీవస్య ద్రష్టృత్వాదికం యుక్తం। ఘటమహం జానామీత్యనేన చిదాభాసస్య యత్కించిద్ద్రష్టృత్వాదికం వర్తతే। నతు సర్వపదార్థావభాసకత్వం। కింతు జానామీత్యేతావత్తయాఖండాకారత్వమప్రసిద్ధం। ఖండాకారత్వం ప్రసిద్ధం। ఏకోదేవస్సర్వభూతేషు గూఢస్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మేత్యఖండాకారత్వం పరమాత్మనో యుక్తం। నను అఖండాకారఇత్యాకారవత్వం పరమాత్మనో నయుక్తం। తస్య అసంగోదాసీనత్వాత్। యత్రాకారవత్వం తత్ర పరిచ్ఛిన్నత్వమనిత్యత్వంచ దుర్వారం స్యాత్। ఉచ్యతే। అఖండత్వమేవాకారః అఖండాకారః। నైతావతా సోపాధికత్వమాకారత్వం। కింతు నిరుపాధికత్వమేవ। "అదృష్టం ద్రష్టృ। అశ్రుతం శ్రోతృ" ఇత్యాది శ్రుతేః॥ తస్మాదఖండాకారత్వం పరమాత్మనఏవ। నను భవన్మతే పరమాత్మాతిరిక్తతయా నహి వస్త్వంతరం అత్రోక్తం। స్వర్గనరకాదిసంచారిణో జీవాత్మనో ద్రష్టృత్వాది

కత్వమయుక్తం । పరమాత్మనస్తు యుక్తమేవేత్యేతేన అద్వైత హానిరితి చేన్న । "తత్సృష్ట్వా తదేవానుప్రావిశదితి" పరమాత్మనో జీవరూపేణ ప్రవిష్టత్వాత్ । ఏవంచేత్తర్హి జీవాత్మనోప్యఖండా కారత్వం యుక్తం । సత్యం । జీవాత్మనస్త్వఖండాకారత్వం భ్రాంతితయా వ్యవహృతం । జీవత్వవిచారే యథా భ్రాంతిః తద్వత్ । తత్సృష్ట్వైత్యాత్మనఏవ జీవత్వోక్త్యర్థం భ్రాంతిరితి చేన్న । జీవత్వస్య అనిత్యత్వమేవ వేదాంతే ప్రసిద్ధత్వాత్తత్రైవ విచారణీయం ॥ 2 ॥

అవతారిక॥ అద్వితీయబ్రహ్మమందు శక్తి యేలకలిగెను. అందుకుఫలమేమి. ఫలాపేక్షలేకుండ మూఢుడైనను ప్రవర్తింపడు । పరిపూర్ణబ్రహ్మమునకు ఫలాపేక్షకలదని చెప్పరాదు । మఱియు చిచ్ఛక్తి బహుప్రకారమగుటకు కారణమేమి । అను శంకలకుత్తరముగా నీరెండవసూత్రము చెప్పబడినది ॥

తా॥ ఆత్మ యఖండాకారమయినదే చూడతగినది, వినతగినవి, మననము చేయతగినది, ధ్యానింపతగినదియు నాత్మస్వరూపమేయని(ఆత్మావారే=ఽదిధ్యాసితవ్యః)అనుశ్రుతి చెప్పుచున్నది

ప్ర॥ అఖండాకారత్వము జీవునికా? పరమాత్మకా? చూచుట, వినుట మొదలైనవి జీవునికియుక్తము. కాని నిర్విశేషమగు పరమాత్మకు అదియుక్తముకాదు. బ్రహ్మము స్థూలముకాదు. అణువుకాదు. అని (అస్థూలమనణ్విత్యాది) శ్రుతిచెప్పుచున్నది జీవునకు అఖండాకారమెట్లుఅందువేని (ఘటమహంజానామి) ఘటమునెరుగుదును పటమునెరుగుదు ననుటచే సర్వమును చూచువాడును, సర్వనియంతయును జీవుడేగద ॥

ఉ॥ చూచుట, వినుట మొదలైనవి పరమాత్మకుయుక్తము

కాని స్వర్గనరకములకు సంచరించు పరిచ్ఛిన్నుడైన జీవునకుయు క్తముకాదు. ఘటముయెరుగుదుననినంతమాత్రముచేత చిదాభాసుడైన జీవునకు యత్కించిత్ ద్రష్టృత్వాదికముసంభవించును కాని సమస్తపదార్థద్రష్టృత్వాదికము సంభవింపదు. జానామి (ఎరుగుదును) అనుమాటచేత అఖండాకారమయిన పరమాత్మ చెప్పబడదు. ఏలననగా జ్ఞాతృజ్ఞానజ్ఞేయాత్మకత్రిపుటి పరిచ్ఛిన్నుడగు జీవునికేగాని పరిపూర్ణమగు బ్రహ్మమునకు సంభవింపదు. (ఏకోదేవః=సర్వభూతాంతరాత్మా) అనుశ్రుతిచేత సర్వభూతములయందును ప్రవేశించి సర్వవ్యాపకుడును, సర్వభూతములకు అంతరాత్ముడునగువాడు పరమాత్ముడె. అతనికే యఖండాకారత్వము యుక్తము.

ప్ర॥ పరమాత్ముడు అసంగుడు, ఉదాసీనుడు అని శ్రుతిచెప్పుచుండగా అఖండాకారమని ఆకారముచెప్పుట యుక్తమా, ఆకారముగలవాడు పరిచ్ఛిన్నుడును, అనిత్యుడునుగద॥

ఉ॥ ఇక్కడ అఖండత్వమే యాకారము. కాని ఉపాధితో కూడిన యాకారముకాదు. పరమాత్మ నిరాకారము. నిరుపాధికమే. (అదృష్టం ద్రష్టృ=) అనుశ్రుతి చూడబడునది వినబడునది ఆత్మకాదనియు, చూచునది వినునది యాత్మయనియుచెప్పుచున్నది, చూడబడునది రూపము. ఇదియే ఆత్మకు ఉపాధి. ఇది వ్యవహారదశయందు కల్పితము. పరమార్థదశయందురూపము లేదు. కావున నిరాకారము, నిరుపాధికము, అఖండాకారము, బ్రహ్మమనుటకు బాధకములేదు.

ప్ర॥ పరమాత్మకంటె నన్యవస్తువులేదు అనిపైవాక్యమందు చెప్పబడెను. ఇపుడు స్వర్గనరకాదులకు బోవువాడు జీవుడేకాని

పరమాత్మ కాడని చెప్పబడెను. ఈరెండువాక్యములకు పరస్పర విరోధమువలన అద్వైతమునకు హానికలుగదా?

ఉ॥ తత్సృష్ట్వా అనుశ్రుతి పరమాత్మ జగత్తును సృజించి తాను ప్రతిబింబమువలె వ్యవహారతత్త్వముకొరకు దానియందు ప్రవేశించెను. అనిచెప్పుటవలనను, ప్రతిబింబములు బింబవస్తువులుకంటె నన్యములు కాకపోవుటవలనను అద్వైతమునకు హానిలేదు.

ప్ర॥ జీవాత్మ పరమాత్మకంటె నన్యముకాదుగద। పరమాత్మకుగల అఖండాకారత్వము జీవాత్మకేలకలుగదు?

ఉ॥ పరమాత్మ చిద్రూపుడు. జీవాత్మ చిదాభాసుడు. ఆభాసమనగా ఉన్నట్టుతోచినను విమర్శించునపుడు లేకపోవుట. ఆభాస భ్రాంతివలన కలుగును. జీవవ్యవహారము భ్రాంతికల్పితమయినపుడు జీవునకు అఖండాకారత్వమును భ్రాంతికల్పితమే కాని వాస్తవముకాదు.

ప్ర॥ (తత్సృష్ట్వా=) అనుశ్రుతి పరమాత్మయే జీవుడై ప్రవేశించునని చెప్పుచుండగా నిది భ్రాంతియనవచ్చునా?

ఉ॥ అంతఃకరణమందు ప్రతిబింబించినపుడు జీవసంజ్ఞకలిగెను ప్రతిబింబము నిత్యముకానందున జీవత్వము నిత్యముకాదు. దీనినిగురించి అధికముగ తెలిసికొనవలయునని తలంపుకలిగిన యెడల వేదాంతశాస్త్రమందే చర్చింపవలెను.

ప్రకృతే కిమాయాతమిత్యాతఆహ—

"చైతన్యస్వరూపా చిచ్ఛక్తిః" 3॥

చైతన్యస్య బ్రహ్మణః స్వరూపా చిత్ శక్తిస్సామర్థ్యం। "సైషానందస్య మీమాంసా భవతి" ఆనందస్య బ్రహ్మణః

సైషా స్వరూపాచిత్ మీమాగ్ంసా తేజోమయస్వరూపత్వేన శక్తిత్వేన విచారితా భవతీతి వాక్యస్యాభిప్రాయః। అత్ర సైషా చిత్ శక్తిత్వేన ప్రకారాంతరతయా విచారితావా। చిదేవశక్తిత్వేన విచారితావా। నతావద్ద్వితీయపక్షః॥ చిదేవ శక్తిత్వేన విచారితాచేత్ శక్తిత్వంనామ సర్వజ్ఞ సర్వకారణకర్తృత్వం। చితో నిర్వికారావయవత్వాదసంగోదాసీనత్వాత్ । కించయత్ర తేజస్త్వం తత్ర శక్తిత్వం। అనేన సర్వరూపత్వముక్తం। చితః స్వరూపత్వాభావాత్ । తస్మాత్సైషా చిత్ శక్తిత్వేన ప్రకారాంతరతయా విచారితేతి వక్తవ్యమితి పూర్వపక్షః॥ కిముత్పాద్యోత్పాదకత్వేన ప్రకారాంతరతయా వక్తవ్యంవా। పరిణామిత్వేనవా। నతావదాద్యపక్షః। లోకే తావత్సావయవానాం సత్వపరిచ్ఛిన్నపదార్థానాం తత్వం నిరవయవస్య చైతన్యస్య నోత్పాదకత్వం వక్తవ్యం। పరిణామిత్వంచ తథైవ। క్షీరస్య దధ్యాత్మనా పరిణామిత్వేన అనిత్యత్వం। యథా మాయా ప్రతిబింబతయా ఈశ్వరత్వం తథా బింబప్రతిబింబపక్షమపి వక్తవ్యం। తస్మాత్ శైవశాక్తపురాణేషు వేదేషు వేదాంతేషుచ చిదేవ శక్తిరితి గృహ్యతే। నను చైతన్యస్వరూపేత్యత్ర చైతన్యస్యేతి షష్ఠ్యా భేదత్వం ప్రతీయతేచేత్। సత్యం। చంద్రికాచంద్రయోరవ్యవచ్ఛేదస్తథైవ। నను శూన్యం తత్ప్రకృతిర్మాయా బ్రహ్మవిజ్ఞానమిత్యపి। శివః పురుష ఈశానో నిత్యమాత్మేతి కథ్యత ఇతి పర్యాయతాయాః చైతన్యస్య నిర్విశేషబ్రహ్మణశ్చ। భేదత్వం తదవశ్యమితిచేన్న। దృష్టాంతేపిచ చంద్రంవినా చంద్రికాభావాత్। శిష్యస్య బోధనార్థం చైతన్యస్య స్వరూపేత్యుక్తం।వస్తుత్వేన బ్రహ్మణశ్చైతన్యస్యచ స్వరూపాయాః

నిత్యయోః పరప్రకాశసహితాయోః అభేదత్వాత్ । "నిత్యో నిత్యానామితి శ్రుతేః" "నతస్య కార్యం కరణంచ విద్యతే । నతత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే । పరాస్యశక్తిర్వివిధైవ శ్రూయతే । స్వాభావికీజ్ఞానబలక్రియాచ" శక్తిరిత్యభిన్నత్వే ననం దేహః ॥ [illegible]

తా॥ అ॥ పూర్వసూత్రమందు చెప్పిన ఆత్మవిచారణవలన శక్తివాదమునకేమిలాభము. అనగా మూడవసూత్రము చెప్పబడెను.

తా॥ శుద్ధబ్రహ్మస్వరూపమే చిత్తు । శక్తియనగ సామర్థ్యము. "బ్రహ్మస్వరూపమగుచిత్తు ప్రకాశరూపముతోను, శక్తి రూపముతోనున్నదని (సైషానందస్య మీమాంసా భవతి) అనుశ్రుతి చెప్పుచున్నది. పైశ్రుతిలో చెప్పిన శక్తి చిద్రూపమా? లేక అన్యమా? సర్వజ్ఞము, సర్వకారణమగునది శక్తి. సంగము, అవయవములు, వికారములు లేకుండగ ఉదాసీనమగునది చిత్తు. మఱియును ఎచటతేజస్సుండునో అచటనే శక్తి యుండును. తేజస్సనునది రూపమే. చిత్తునకు రూపములేదు కనుక చిత్తే శక్తియను రెండవపక్షము చెప్ప నొప్పదు. కనుక శక్తి మఱియొకప్రకారమని చెప్పవలసియున్నది. ఆప్రకారాంతరము కార్యకారణభావమా, లేక పరిణామమా లోకములో కొంచెము సత్త్వముగలిగి సావయవములగు పదార్థములు నిరవయవాఖండచైతన్యమువలన పుట్టినవని చెప్పకూడదు. కనుక కార్యకారణభావమనరాదు. పెరుగుగమారినపుడు క్షీరస్వరూపము నశించునట్లు సావయవముగ మారినపుడు నిరవయవాత్మ నశింపవలసియుండును. గనుక పరిణామమనుసయితము చెప్పరాదు

అద్వితీయబ్రహ్మము మాయయందు ప్రతిబింబించుటవలన నీశ్వరసంజ్ఞనుబొందినట్లు బింబప్రతిబింబభావముచేత చిత్తేశక్తి యనవలయును. శైవ శాక్త పురాణములు, వేదములు, వేదాంతములు నిట్లేబోధించుచున్నవి.

ప్ర॥ చిచ్ఛక్తి బ్రహ్మముయొక్క స్వరూపమని వస్తుతత్స్వరుపగా చెప్పనెడల భేదము కలుగుచున్నదిగద.

ఉ॥ చంద్రునియొక్క వెన్నెలయని లోకవ్యవహారముండినను వెన్నెల చంద్రునివిడిచి వేరుగా నుండనట్లు బ్రహ్మముయొక్కశక్తియనినప్పటికి ఈశక్తి బ్రహ్మముకంటె వేరుకాదు.

ప్ర॥ నిత్యమయిన ఆత్మకు "శూన్యము, బ్రహ్మము, ప్రకృతి, మాయ, బ్రహ్మవిజ్ఞానము, శివుడు, పురుషుడు, ఈశానుడు," అనునామములు చెప్పబడినవి. కనుక నవశ్యము భేదము చెప్పవలసియున్నదిగద.

ఉ॥ చంద్రుడు, చంద్రిక (వెన్నెల) యనఁ పదద్వయమున్నను చంద్రచంద్రికలకు భేదములేదని చెప్పబడెను. ఇట్లే బ్రహ్మము, శక్తి యనుపదద్వయమున్నను శక్తిబ్రహ్మములకు భేదములేశములేదు. శిష్యబోధకొరకు బ్రహ్మముయొక్క స్వరూపము చిచ్ఛక్తియని చెప్పబడెను. వాస్తవముగ చిచ్ఛక్తి బ్రహ్మమువలె నిత్యము, పరప్రకాశము, బ్రహ్మముకంటె వేఱుకానిదియు నైయున్నది. "నిత్యోనిత్యానాం" అనుశ్రుతి బ్రహ్మమువలెనే బ్రహ్మముకంటె భేదములేని శక్తియు నిత్యమేయని చెప్పుచున్నది. బ్రహ్మముకు చేయతగినకార్యములేదు. చేయుటకు సాధనములులేవు. బ్రహ్మముతో సమమయినదిలేదు. అధికమైనదిలేదు. బ్రహ్మముయొక్క ఉత్కృష్టమయి స్వభావ

సిద్ధమైన బ్రహ్మశక్తియే ఇచ్ఛా, జ్ఞాన, క్రియాదిరూపములుగ నున్నవని (ఏతస్య కార్యం=క్రియాచ) అనుశ్రుతి చెప్పుచున్నది. కనుక చిచ్ఛక్తి బ్రహ్మముకంటె నభిన్నముకాదనుటకు సందేహములేదు.

« సైవేయం అనామాఖ్యా శ్రీవిద్యేతి » 4 ॥

సా తేజఃపుంజాకృతిశ్శక్తిరేవ అనామాఖ్యా శ్రీవిద్యా । « ఇయమేవ సా యా ప్రథమా వ్యౌచ్ఛదంతరస్యాం చరతి ప్రవిష్టా » ఇతిశ్రుతేః । అస్యార్థః ॥ యా ఇయం ఇయమేవచిత్ సా అనామాఖ్యా ప్రథమా విద్యా వ్యౌచ్ఛత్। స్వచ్ఛా- నిర్మలా । ఏతావతా మాయా తత్కార్యసంబంధరహితా । అంతరస్యాం ప్రవిష్టాసతీ చరతి। అంతరస్యామంతరస్మిన్నత్యనేన చిదాకాశేవా—స్థూలశరీరవిశిష్టలింగశరీరేషువా—నద్వితీయః । చిత్తాకాశం చిదాకాశం ఆకాశంచ తృతీయకం । ద్వాభ్యాం శూన్యతరం విద్ధి చిదాకాశం వరాననే । చిదాకాశస్య అంతరత్వాభావాత్ । «ఆత్మన ఆకాశస్సంభూతః» ఇతిశ్రుత్యా పంచభూతాత్మక ప్రపంచస్యాధారత్వాత్ప్రపంచమూలత్వాత్ చిదాకాశస్యాంతరస్మిన్ చరతీతి యుక్తం । లింగశరీరేషు తదయుక్తం । లింగశరీరేష్విత్యనేన ప్రాదేశికత్వసంభవాత్ । కించ । తథైవోక్తంచేజ్జీవస్య యథా అనిత్యత్వం తద్వదస్య చిదాకాశస్య ప్రపంచమూలత్వాదంతరత్వం నవక్తవ్యమితి భవద్భిర్యదుక్తం తదప్యసంగతం ప్రపంచమూలత్వాత్తస్య అంతరత్వాత్ । ఏతావతైవ అనామాఖ్యవిద్యాయా అపరిచ్ఛిన్నత్వం సర్వకారణత్వముక్తం ॥

తా॥ ఫలితమేమనగా:— తేజఃపుంజరూపయగు చిచ్ఛక్తియే అనామాఖ్య (నిర్గుణ) యను శ్రీవిద్య । ఈశక్తియెచిత్తు। అనా

మాఖ్యయను నామొదటివిద్య నిర్మలమయినది అనగా మాయ తోను మాయాకార్యములతోను సంబంధము లేనిది. ఇది అంతరమందు ప్రవేశించి ప్రకాశించుచున్నది అని (ఇయమేవ సా=ప్రవిష్టా) యనుశ్రుతి చెప్పుచున్నది.

ప్ర॥ అంతరమనునది చిదాకాశాంతరమా, లేక స్థూలశరీర విశిష్టలింగశరీరాంతరమా?

ఉ॥ లింగశరీరాంతరముకాదు. ఏలయనగా, చిత్తాకాశము, చిదాకాశము, ఆకాశము నను నీమూడింటిలో అతిసూక్ష్మమగు చిదాకాశము శ్రేష్ఠమని శివుడు పార్వతితో చెప్పెను. ఈశక్తి ప్రపంచమునకు మూలమయి భూతాకాశమునకు ఆధారమును సర్వాంతరమునగు చిదాకాశముయొక్క అంతరమందు ప్రవేశించి చరించుచున్నదని చెప్పవలెను. లింగశరీరమగు చిత్తాకాశమందు ప్రవేశించి చరించునని చెప్పినపక్షమున శక్తికూడ పరిచ్ఛిన్నము, అనిత్యత్వము కావలయును. కావున చిదాకాశమందే ప్రవేశించి చరించునని చెప్పవలయును.

ప్ర॥ అట్లు చెప్పునెడల జీవుడు నిత్యముకానట్లే ప్రపంచమునకు మూలకారణమయిన చిదాకాశమును నిత్యము కాకపోవలయును. గనుక చిదాకాశము అంతరముఅని చెప్పకూడదుగద॥

ఉ॥ చిదాకాశము ప్రపంచమునకు మూలము. అది అంతరమునగుటవలనను, రెండవసూత్రభాష్యమునందు జీవుడు అనిత్యుడనియు, చిదాకాశము నిత్యమనియు చెప్పుటవలనను, నీవు చెప్పినది సరికాదు. కనుక పరమార్థముచేత అనామాఖ్యవిద్య (శ్రీవిద్య) పరిచ్ఛిన్నముకానిది, సర్వకారణమయినది, యని సిద్ధాంతము.

శుభమస్తు.

శ్రీసద్గురుచరణారవిందాభ్యాం నమః॥

ఈశ్వరప్రత్యభిజ్ఞసూత్రములు

అనగా శక్తిసూత్రములు.

శ్లో॥ నమశ్శివాయ సతతం పంచకృత్యవిధాయినే । చిదానం
దఘనస్వాత్మపరమార్థావభాసినే । శంకరోపనిషత్సార ప్రత్యభి
జ్ఞామహోదధేః । ఉద్ధరామ్యామృతం సారం సంసారవిషశాంతి
దం ॥ ఇహ యే కోమలమతయ స్తర్కశాస్త్రపరిశ్రమాః శక్తి
పాతవశోన్మిషత్పారమేశ్వరసమావేశాభిలాషితాః కతిచిద్భక్తి
భాజః । తేషాం ఈశ్వరప్రత్యభిజ్ఞోపనిషత్తత్వం మనాగున్మీల్య
తే । తత్ర స్వాత్మదేవతాయావవ సర్వకారణత్వం సుఖోపాయ
ప్రాప్యత్వం చాభివ్యక్తమాహ ॥ శ్రీం ॥

చితిస్స్వతంత్రా విశ్వసిద్ధిహేతుః॥ (1సూ॥)

విశ్వస్య సదసదాదేర్భూమ్యంతస్య సిద్ధా నిష్పత్తౌ ప్రకాశనే
స్థిత్యాత్మని । పరప్రమాతృవిశ్రాంత్యాత్మని సంహారే పరాశక్తి
రూపా । చిదిరేవ భగవతీ స్వతంత్రా । అనుత్తరవిమర్శమయీ
శివభట్టారికా విభిన్నా । హేతుః కారణం । అస్యాం ప్రసృతా
యాం జగదున్మిషతి । వ్యవతిష్టతేచ । నివృత్తప్రసరాయాంచ
నిమిషతీతి । విమర్శమయస్వభావసత్తానుభవపవాత్రిసాక్షీ । అ
న్యస్యతు మాయాప్రకృత్యాదేః చిత్ప్రకాశాద్భిన్నస్యాఽప్రకా
శకత్వేన నక్వచిదపి హేతుత్వం । తస్య ప్రకాశమానత్వేతు ప్ర
కాశైకాత్మ్యాత్ । ప్రకాశరూపా చితిరేవ హేతుః । నత్వసౌ
కశ్చిత్ । అతఏవ దేశకాలాకారఏవ । " తత్సృష్ట్వా తదేవాను

ప్రావిశదితి ” నతత్స్వరూపం వక్తుమలమితి। వ్యాపకః నిత్యో దితపరిపూర్ణస్వరూపోయమిత్యర్థలభ్యమేవైతత్ । నను జగదపి చితోఽభిన్నం కించిత్ । అభేదే కథం హేతుహేతుమద్భావః— ఉచ్యతే—చితిరేవ భగవతీ స్వతంత్రరూపా । తత్తదనుజగదాత్మనా స్ఫురతీత్యేతావాన్ పరమార్థోయం కార్యకారణభావః యతశ్చేయమేవ ప్రమాతృ ప్రమాణ ప్రమేయస్య విశ్వస్యసిద్ధౌ ప్రకాశనే హేతుః తతోఽస్యాః స్వతంత్రా పరిచ్ఛిన్నస్వప్రకాశ రూపాయాః సిద్ధౌ అభినవార్థప్రకాశరూపం । న ప్రమాణవతక ముపయుక్తముపపన్నంవా సంభవతి। ప్రత్యుత ఏతత్సిద్ధ్యధీనా ప్రమాణాది విశ్వవస్తుసిద్ధిః। తదుక్తం శ్రీతంత్రాలోకే అస్మద్గురుభిః। “ ప్రమాణాన్యపి వస్తూనాం జీవితం యాని తన్వతే । తేషామపి పరోజీవః స ఏవ పరమేశ్వరః” ఇతి। తంత్రసద్భావే। “స్వపదా స్వశిరచ్ఛాయాం యద్వల్లంఘితుమీహతే । పాదోద్దేశే శిరో నస్యాత్తథేయం బైందవీకలేతి ” యతఇయమేవ విశ్వస్యసిద్ధౌ పరమాద్వయసామరస్యాపాదనాదాత్మనిచ సంహారే హేతుః। అతఏవ స్వతంత్రా । ప్రత్యభిజ్ఞాతా। స్వాతంత్ర్యాదపి భోగమోక్షరూపాణాం విశ్వసిద్ధీనాం హేతురితి వ్యాఖ్యేయం ॥ అపి చ మాయాపదేః విశ్వస్యోన్మీలనసుఖదుఃఖమహాదాది ప్రమాణాదికతయా సిద్ధిః ప్రమాణావరోహక్రమేణ విమర్శమయప్రమాతృవేశః । సైవ హేతుః । తత్పరిజ్ఞానే ఉపాయో యస్యాః అనేనైవ సంబంధోపాయత్వముక్తం॥ తదుక్తం శ్రీవిజ్ఞానభైరవభట్టారకే—“గ్రాహ్యగ్రాహకసంవిత్తిః సామాన్యా సర్వదేహినాం। యోగినాంతు విశేషోయం సంబంధే సావధానతేతి ” “ఉదేతి శక్తిచక్రవిభవప్రభవమితి” శక్తిచక్రస్య రశ్మిపుంజస్య

యోవిభవః అంతర్ముఖో వికాసః తతఃప్రభవః । ఉదయోభివ్య క్తిర్యస్యేతి బహుప్రిహితాంతర్ముఖతస్వరూపనిపాతనాత్ । అయత్నేన పరమేశ్వరస్వరూపం ప్రత్యభిజ్ఞాతం భవతీత్యర్థః। చితిరిత్యేకవచనం దేశకాలాద్యనవచ్ఛిన్నమభిదధత్ సమస్తభేద వాదానాం అవాస్తవతాం వ్యనక్తి । స్వతంత్రశబ్దో బ్రహ్మదేః వైలక్షణ్యమాచక్షాణో అస్యాశ్చితే ర్మాహైశ్వర్యసారతాం బ్రూతే। విశ్వేత్యాదిపదం అశేషశక్తిత్వ మహాకారణత్వ సుఖోపాయ ప్రాప్యత్వ మహాఫలప్రాప్యత్వం బ్రవీతి ॥

తా॥ కార్యమైన జగత్తు ప్రకాశవిమర్శాత్మకమై కారణమగుచిత్తువలననే పుట్టి దానియందే లయమగుచున్నది. కాని శుద్ధపరమాత్మయందు విశ్రాంతిరూపమగు ముక్తి సర్వోత్తమమగు చిచ్ఛక్తివలననే కలుగుననియు, ఈచిచ్ఛక్తి బ్రహ్మముకంటె వేఱుకాదనియు, తెలియుటకు విమర్శరూపసాక్షాత్కారమే నిదర్శనము. జడమగు మాయాప్రకృత్యాదికము చిచ్ఛక్తి సహాయమువలననే ప్రకాశించుచు జగత్తునకు కారణమగును. కనుక నాచిచ్ఛక్తియే కార్యకారణరూపముగ పరిణమించును. ఈచిచ్ఛక్తి జగత్తును సృజించి జడమగు నీప్రపంచము ఏపనినిం జేయజాలదని దయతో తానందుప్రవేశించెనని "తత్సృష్ట్వాతదేవానుప్రావిశత్" అనుశ్రుతి చెప్పుచున్నది. జగత్తుయొక్క సృష్టిలయములకు సాక్షియగు చిచ్ఛక్తి నిత్యము, పరిపూర్ణమునైయున్నది. జగత్తు తనకుకారణమగు చిత్తుకంటె వేఱుకాదు. ఒకవస్తువునే కార్యమని కారణమని యెట్లుచెప్పవచ్చుననగా ప్రమాత, ప్రమాణము, ప్రమేయము అను త్రిపుటికలుగుటకును, స్ఫురించుటకును ఈచితియేకారణము గనుక మాత్రికఘ

టాకారముగ పరిణమించినట్లు చితియే జగదాకారముగ పరిణమించును. ఘటము మృత్తుకంటె వేఱుకాక మృత్తేకద. ఒక్కకుండనే ఘటాత్మనాకార్యమనియు, మృదాత్మనా కారణమనియు, విమర్శించునపుడు చెప్పదగును. ఇట్లెవిమర్శింపగా జగదాత్మనా కార్యమనియు, చిదాత్మనా కారణమనియు చెప్పకతప్పదు. కావున స్వతంత్రము, స్వప్రకాశము, దేశకాలవస్తునియమములేక యన్నిచోట్ల నెల్లకాలమున నన్నివస్తువులయందు వ్యాపించియున్న చిచ్ఛక్తియే, సకలజగత్తునందున్న ప్రకాశము కాని జగత్తునకన్యప్రకాశములేదు. ఈచిత్తువలననే ప్రమాతృ, ప్రమాణ, ప్రమేయములు సిద్ధించినవి. ప్రమేయములగు సకల పదార్థములును ప్రత్యక్షము, అనుమానము మొదలగు ప్రమాణములచేత తెలిసికొనుచు ప్రమాతలనబడు జీవులకంటె నుత్తమమగు పరదేవతయొకటిగలదని తంత్రాలోకమను గ్రంథమున చెప్పబడెను. తననీడయందున్న తలను తనకాలినీడచే మీఱిపోవుట యెంతఅసాధ్యమో సకలమునకు కారణమగు నీచిచ్ఛక్తిని కార్యవర్గములోనేదియు మీఱుట అంతఅసాధ్యమనితంత్రసద్భావమునందు చెప్పబడెను. విశ్వసిద్ధికిని, పరమాత్మైక్యసంపాదనమునకును, చిచ్ఛక్తియే ముఖ్యకారణము. ఈచిచ్ఛక్తివలననే భక్తులకు నిరతిశయానందరూపముక్తియు, సకలభోగములును, సకలసిద్ధులు నొకజన్మముననే మిగులసులభమగును. సకలజనులు బహిర్వృత్తులచే బాహ్యమును తెలిసికొనునట్లు యోగులు అంతర్ముఖమగు ధీవృత్తిచేత నీనిరతిశయజ్ఞానమునుపొందుదురు ఈచిచ్ఛక్తి దేశకాలవస్తుకృతపరిచ్ఛేదములేక పరిపూర్ణ (అఖండాకార) ముగ నున్నదనేయర్థమును బోధించెడి "చితిః" అను

ఏకవచనముచేత భేదవాదములు కల్పితములే కాని వాస్తవము లుకావని స్పష్టపఱుచున్నది. సృష్ట్యాది కార్యములందు నీచిచ్ఛక్తి బ్రహ్మాదులను నియమించునదియు, తాను ఇతరులచేత నియమింపబడనిదియు, సకలశక్తులుగలిగి మహాకారణమయిన దియు, సులభోపాయముగ మహాఫలములనిచ్చునదియు, స్వతంత్రియు నగుటచే విశ్వసిద్ధికి హేతువని చెప్పబడెను. 1.

అ॥ నను యదివిశ్వసిద్ధౌ చితిర్హేతుః తదస్యా ఉపాదానాద్య పేక్షాయాం అభేదవాదపరిత్యాగస్స్యాదిత్యాశంక్యాహ—

స్వేచ్ఛయా స్వభిత్తౌ విశ్వమున్మీలయతి ॥ 2 ॥

వ్యా॥ స్వేచ్ఛయా నతు బ్రహ్మాదివదన్యేచ్ఛయా। తయైవ చ నతూపాదానాద్యపేక్షయా। ఏవంహి ప్రాగుక్తస్వాతంత్ర్య హాన్యాదిక మేవ నఘటతే। స్వభిత్తౌ నత్వన్యత్ర క్వాపి ప్రాక్నిరూపితం విశ్వం దర్పణనగరవదభిన్నమపి భిన్నమివోన్మీలయతి। అవభాస యతి। ఉన్మీలనంచ అవస్థితస్యైవ ప్రకటీకరణమిత్యనేన జగతః ప్రకాశైక్యాత్మ్యేన అవస్థానముక్తం ॥

తా॥ ఆ॥ విశ్వసిద్ధికి చిద్రూపము కారణమనునెడల నుపాదానాదికారణముల నపేక్షించుటచేత నద్వైతమునకు భంగము కలుగునందువా వినుము.

చిచ్ఛక్తి స్వేచ్ఛచేత పూర్వముతనయందు బీజరూపముగ నున్న ప్రపంచమునే సృష్టిమూలముగ ప్రకటనచేయుచున్నది. కాని బ్రహ్మాదులవలె అన్యులయొక్క యిచ్ఛచేతగాని, యితర కారణములచేతగాని సృజించుటలేదు. కనుక పూర్వసూత్రము నందు చిచ్ఛక్తి స్వతంత్రమయినదని చెప్పినదానికి బాధలేదు. అద్దమునందు కనబడు పట్టణము వేఱుకాకున్నను వేఱుగాకనబ

చునటుల చిచ్ఛక్తియందున్న ప్రపంచము చిచ్ఛక్తికంటె వేఱు కాకున్నను వేఱుగానున్నటుల కనుపించుచున్నది.

అ॥ అథ విశ్వస్వరూపం విజ్ఞానేన ప్రతిపాదయితుమాహ—

తన్నానారూపం గ్రాహ్యగ్రాహకభేదాత్ ॥ 3 ॥

వ్యా॥ తద్విశ్వం నానా అనేకరూపాణాం పరమేశ్వరాచిత్యే నావస్థితానాం గ్రాహ్యాణాం గ్రాహకాణాంచ భేదాద్వైచిత్ర్యాత్। తథాచ। శ్రీసదాశివతత్త్వే॥ అహంతాఛాదితాంతస్ఫుటేదంతాహంతామయం యాదృశం పరాపరరూపం విశ్వం గ్రాహ్యం। తాదృగేవ శ్రీసదాశివభట్టారికాధిష్ఠితో మంత్రమహేశ్వరాఖ్యః ప్రమాతృవర్గః। పరమేశ్వరేణ కల్పితావస్థానం ఈశ్వరతత్త్వే స్ఫుటేదంతాహంతా సామానాధికరణ్యాత్మతయా యాదృశం విశ్వం గ్రాహ్యం। తథావిధపరమేశ్వరభట్టారకాధిష్ఠితో మంత్రేశ్వరవర్గో విద్యాపదే శ్రీమదనంతభట్టారకాధిష్ఠితబహుశాఖాంతరభేదభిన్నః॥ యథాభూతమంత్రాః ప్రమాతారః తథా భూతమేవ భేదైకసారం విశ్వం ప్రమేయం। తత్రాపి సకలప్రళయకాలాత్మకపూర్వావస్థోపరిలిన మిహాం ప్రమేయం। మాయాయాం శూన్యమాత్రశూణాం ప్రళయకాలీనాం ప్రాచీనతంత్రలీనకల్పం ప్రమేయం। సకలస్య మాయాహేతుతయా యాదృక్ శాబ్దవిజ్ఞానకలాకర్తృత్వశూన్యశుద్ధబోధాత్మా తాదృగేవ శివాది క్షిత్యంతసకలతత్త్వకలితం స్వాత్యంతాభేదసారం ప్రమేయం ఉత్తీర్ణం। శివభట్టారకస్య ప్రకాశైకవపుషః ప్రకాశైకరూపాణాం అభేదాత్। నచ వస్తుతః స్వాన్యద్గ్రాహ్యం గ్రాహకంవా॥ అపితు పరమశివభట్టారకఏకఏవ సిద్ధం। నానా వైచిత్ర్యసహస్రైరనేకైః స్ఫురతీత్యభిప్రాయః। యథాభగవాన్

విశ్వశరీరః తథా చితిస్సంకోచాత్మనా సంకుచితవిశ్వమయః।
శ్రీమత్పరమశివః స్వాత్మైక్యేన స్థితం విశ్వం శ్రీసదాశివాద్యం
చితేన రూపేణావభాసయిష్యతి। పూర్వం చిదైక్యఖ్యాతిమా
శ్రిత్య శివపర్యాయశూన్యాతిశూన్యాత్మతయా ప్రకాశాభేదేన
ప్రకాశమానతయా స్ఫురతి। తతశ్చిద్రసాశ్యానతారూపాశే
షతత్త్వభువనభావాత్। ప్రమాత్రాద్యాత్మకతయాపి ప్రథతే।
తథాచైవం భగవత్సిద్ధాంతవచనం॥ "విగ్రహోఽవిగ్రహశ్చైవ
సర్వవిగ్రహవిగ్రహీ" ఇతి। త్రిశిరోమతేపి— "సర్వదేవమయః
కాయః తచ్చేదానీం శ్రుణుప్రియే। పృథివీకఠినత్వేనద్రవత్వేంభః
ప్రకీర్తితః॥ ఇత్యుపక్రమ్య త్రిశిరో భైరవస్సాక్షాద్వ్యాప్య
విశ్వం వ్యవస్థితః" ఇత్యంతేన గ్రంథేన గ్రాహకస్య సంకుచిత
విశ్వమయత్వమేవ వ్యాహరతి। అయంచాత్రాశయః। గ్రాహ
కోప్యేవం ప్రకాశైకాత్మ్యేన ఉక్తాగమయుక్త్యా విశ్వశరీరశివైక
రూపఏవ। కేవలం తన్మాయాశక్త్యా అభివ్యక్తస్వరూపత్వాత్
సంకుచితఇవ భాతి। సంకోచేపి విచార్యమాణశ్చిదైకాత్మ్యేన
ప్రథానత్వాచ్చిన్మయఏవ। అన్యథా నకించిత్। సర్వో గ్రాహ
కోపి విశ్వశరీరశివభట్టారకఏవ। తదుక్తం మయైవ। "అఖ్యాతి
ర్యది నఖ్యాతిః ఖ్యాతిరేవావశిష్యతే" ఇతి। అనేనైవాశయేన
శ్రీమత్స్పందశాస్త్రే॥ "యస్మాత్సర్వమయోజీవ ఇత్యుపక్రమ్య
తస్మాత్సర్వసముద్భవః। తత్సంవేదనరూపేణ తాదాత్మ్యప్రతిపత్తి
తః। తత్వం శబ్దార్థచింతాసు సావస్థానతయాశివః" ఇత్యంతేన
గ్రంథేన శివజీవయోరభేదఏవోక్తః। ఏతత్తత్త్వవిజ్ఞానమేవ జీవ
న్ముక్తిః। ఏతత్తత్త్వాఽపరిజ్ఞానమేవ బంధఇతి భవిష్యత్యేతత్॥

తా॥ అ॥ ప్రపంచస్వరూపము నిరూపింపబడుచున్నది.

పరదేవతావిలాసమువలన గలిగిన యీప్రపంచము దేవతిర్యఙ్మనుష్యాది భేదమువలన బహురూపముగమన్నది. సృష్టికాలమునందు స్థూలమయిన ప్రపంచము పూర్వము బ్రహ్మమునందు బీజరూపముగ అణగియుండి కారణముగను, తరువాత కార్యప్రపంచముగను చూడబడునట్లే సదాశివాది పురుషబోధకమయిన మంత్రములును, పంచదశ్యాది శ్రీవిద్యలును, చతుర్దశవిద్యలును, చతుఃషష్టివిద్యలును, శాఖాభేదముచేత భిన్నములయినను పరదేవతాబోధకములగుటచేత పరదేవతాస్వరూపములే యనియు, ప్రమేయ (తెలియబడునది) మగు ప్రపంచమును ప్రమాత (తెలిసికొనెడి) లగు జీవులును ప్రళయకాలమున సర్వకారణమగు బ్రహ్మమునందణగియుండి తిరిగి సృష్టికాలమందు బ్రహ్మాది స్థావరాంతప్రపంచము పూర్వప్రకారమే కలుగుచుండుననియు, ప్రకాశ్య (ప్రకాశింపచేయబడునది)మగు ప్రపంచము ప్రకాశ(ప్రకాశింపజేయు)మగు ఆత్మకంటె నన్యము కానందున ప్రపంచమంతయు పరదేవతాస్వరూపమేయనియు, ఇవి ప్రమేయములు (గ్రహింపబడునవి) వీరు ప్రమాతులు (గ్రహించువారు) అను వ్యవహారభేదము కల్పితముకాని వాస్తవముకాదనియు, అతిస్ఫుటమగు ప్రపంచమునందు భగవంతుడంతర్యామిగ నుండునట్లు సకలోపాధులయందును చిత్తు నాత్మరూపముగ నుండుననియు, సృష్టికిపూర్వము చిదాకారము, అఖండాకారము నగు పరశివుడు సృష్టికాలమందు సదాశివాది నామములుగలిగి తనకంటె నన్యముకాని ప్రపంచమును ప్రకాశింపజేయుననియు, సదాశివతత్వమందు చెప్పబడెను. ఇట్లే భక్తానుగ్రహముకొరకు లలితాకారయగు పరదేవత నిర్గుణావస్థ

యందు రూపములేనిదియయినను సగుణావస్థయందు జగద్రూపముచేతనే రూపముగలదియై ప్రకాశించునని భగవత్సిద్ధాంతవచనము. స్థూలాకారముగల భూమియందు కాఠిన్యాంశముగను, స్థూలజలమందు ద్రవాంశముగను ఇట్లే తనమాయాశక్తిచేత కల్పింపబడిన సకలస్థూలప్రపంచమునందును బ్రహ్మమునూత్మ రూపముగ వ్యాపించియున్నందున విమర్శించునపుడు ప్రపంచము చిన్మయమేకాని వేఱుకాదని త్రిశిరోమతగ్రంథమునందు చెప్పబడెను. చెప్పబడెడి జీవుఁడు స్వనామమునువిడిచి బ్రహ్మమే యగునని యీసూత్రభాష్యకర్తచేత చెప్పబడెను. ఈఅభిప్రాయముచేతనే బంధశాస్త్రమునందు "జీవేశ్వరులకు అభేదము చెప్పబడినది. ఇట్లు తత్వమును విమర్శించుటయే జీవన్ముక్తి. విమర్శించి తెలిసికొనకపోవుటయే సంసారబంధము." ॥

అ॥ నను గ్రాహకోఽయం వికల్పమయః వికల్పనంచ చిత్తహేతుకం సతి చిత్తే కథమస్య శివాత్మకత్వమితి శంకిత్వా చిత్తమేవ నిర్ణేతుమాహ—

సూ॥ చితిరేవ చేతనపదాదవరూఢా చేత్య
సంకోచే న చిత్తం ॥ 4 ॥

వ్యా॥ నచిత్తం సామాన్యాత్కించిత్। అపితు సైవ భగవతీ తథాహి యా యదా స్వరూపం గృహిత్వా సంకోచం గృహ్ణాతి తదా స్యాద్వయీగతిం కదాచిదుల్లసితమపి సంకోచం గుణీకృత్య చిత్ప్రాధాన్యేన స్ఫురతి। కదాచిత్సంకోచప్రధానతయా చిత్తప్రాధాన్యాపేతయా చిత్తప్రధానమాతా। తతాపి క్రమేణ సంకోచాంశప్రధానతయా ఈశసదాశివాద్యాశ్రితరూపతా సమాధిప్రయత్నోపార్జితే చిత్ప్రాధాన్యే శుద్ధాత్మప్రమా

తృతా । క్రిమాత్కర్మపరిగ్రహవతి సంకోచాంశప్రాధాన్యే శూన్యాది ప్రమాతృతా । ఏవంస్థితే చితిరేవ సంకుచితగ్రాహకరూపా చేతనపదాధిరూఢా । అర్థగ్రహణోన్ముఖే సతి చైత్యే నీలసుఖాదిజ్ఞానే సంకోచేన ఉభయసంకోచాసంకుచితత్వే హ చిత్తం । తథాచ స్వాంగరూపేషు భావేష్వపి ఇచ్ఛా, జ్ఞాన, క్రియాచ, యా మాయా తా ఏవ పశోస్సత్వరజస్తమః ఇత్యాదినా స్ఫురతి స్వాతంత్ర్యాచ్చితిరేవ భగవతీచ్ఛాజ్ఞానక్రియా మాయా శక్తిరూపా । పశుదశాయాం సంకోచపరిగ్రహాత్ సత్వరజస్తమస్స్వభావచిత్తాత్మతయా స్ఫురతీతి శ్రీమదీశ్వరప్రత్యభిజ్ఞాయాముక్తం అతఏవ శ్రీతత్వగర్భే "వికల్పదశాయామపి తాత్వికస్వరూపసద్భావాత్" మదనుసరణాభిప్రాయేణోక్తం । అతఏవ యే కేచిదపరమార్థానుసారిణః తేషామేవ స్వరూపస్య స్వజ్యోతిష్ట్వం నవిద్యతే। ఇదమేవమాయాప్రమాతృస్వరూపమిత్యాహ॥

అ॥ జీవుడు వికల్పమయుడును, వికల్పమునకు చిత్తము కారణమును గద. చిత్తముండగా జీవునకు బ్రహ్మత్వమెట్లు కలుగు నందువా— వినుము.

తా॥ చిత్తమనునది చిచ్ఛక్తిరూపమే కాని వేఱుకాదు. అఖండాకారము, కారణము నగు చిచ్ఛక్తి ప్రపంచాకారముగ పరిణమించునపుడు ఆయాయుపాధులయందు సూక్ష్మరూపముగ నుండినను విమర్శించునపుడు ఈశసదాశివాదులచేతనుకూడ సేవింపబడుచుండును. కాని బహిర్వృత్తులులేకుండ నిరంతరమగు సమాధియందు చిచ్ఛక్తియే ప్రధానమగుటవలన శుద్ధాత్మరూపముగ స్ఫురించును. జీవరూపముతో శబ్దాదివిషయములను గ్రహించుచు సుఖదుఃఖాదిజ్ఞానములయందు తాను సూక్ష్మ

రూపముగ నుండుటచే కార్యకారణముల రెండింటియందును చిద్రూపముగానే యున్నదికాని చిత్తరూపముగ నుండలేదు. జీవాది ఉపాధులనుబట్టి ఖండాకారము వచ్చినదేకాని వాస్తవముకాదు. స్వతంత్రియగు చిచ్ఛక్తి ఇచ్ఛాజ్ఞానక్రియాస్వరూప మాయయై తాను సృజించిన జీవరాసులయందు సత్త్వరజస్తమోగుణస్వభావక చిత్తరూపముగ స్ఫురించునని ఈశ్వరప్రత్యభిజ్ఞాసూత్రములందును, వివిధజగదాకారముగనున్నపుడును చిద్రూపభావనయుండుటచే చిచ్ఛక్తికి లోపములేదని శ్రీతత్త్వగర్భమను గ్రంథమందును చెప్పబడినది. కాని మాయాశక్తిచేత మోహితులగువారు పరమార్థదృష్టిలేకపోవుటచే నీచిద్రూపమును కానలేరు.

సూ॥ తన్మయో మాయా ప్రమాతా ॥ 5 ॥

వ్యా॥ దేహప్రాణపదం యావత్ తావత్ చిత్తప్రధానమేవ। శూన్యభూమిరపి చిత్తసంస్కారమేవ। అన్యథా తతో వ్యుత్థితస్య స్వకర్తృకానుభావనాఽభావస్స్యాదితి। చిత్తమయఏవ మాయామయః ప్రమాతా। అనేనైవాశయేన శ్రీశివసూత్రేషు॥ “ వస్తువృత్త్యనుసారేణ చిత్తాత్మేత్యభిసంధాయ ప్రమాతృలక్షణావసరే పునశ్చిత్తమాత్మేత్యుక్తం అస్యైవ సమ్యక్స్వరూపజ్ఞానం సర్వతో ముక్తిః। అసమ్యక్త్వేతు సంసారః ” ॥ 5॥

తా॥ నాదేహము, నాప్రాణముననెడి భావన యుండునంతవరకు చిత్తరూపమే ప్రధానము. శూన్యభూమి (సుషుప్త్యాది) యందును చిత్తసంస్కారమే లీనమైయుండును. అట్లుకానియెడల సుషుప్తినుండిగాని, సమాధినుండిగాని లేచినవానికి పూర్వస్మృతి కలుగకపోవును. మాయామయుడగు జీవుడు చిత్తస్వ

రూపుడే. వ్యవహారదశయందు చిత్తప్రధానులగు జీవుల సమాధియందు చిత్తలయమువలన చిద్రూపబ్రహ్మమే యగుదురు అని శివసూత్రములందును చెప్పబడెను ఈవిమర్శమునకే ముక్తియనిపేరు. ఈజ్ఞానములేకపోవుట సంసారకారణము

అ॥ తతఏతత్స్వరూపత్వం నిర్వక్తుమాహ—

సూ॥ సచైకో ద్విరూప స్త్రిరూపః ।
చతురాత్మా సప్తపంచస్వభావః ॥ 6 ॥

వ్యా॥ నిర్ణీతదశాయాం చిదాత్మా, శివభట్టారక, ఏకఏవాత్మా । నాన్యః కశ్చిత్ । ప్రకాశస్య కాలాదిభిర్భేదాయోగాత్ । జడస్య గ్రాహకానుపపత్తేః । ప్రకాశఏకఏవచ । యతస్స్వాతంత్ర్యాద్గృహీతప్రాణాది సంకోచ సంకుచితార్థగ్రాహకతామశ్నుతే। తతోఽసౌ ప్రకాశరూపసంకోచభావనత్వే ద్విరూపః । ఆణవ మాయిక, కార్మికమలావృతత్వాత్త్రిరూపః । విశ్వ, శూన్య, ప్రాణ, పుర్యష్టకశరీరస్వభావత్వాచ్చతురాత్మా । సప్తపంచక ఇతి । శివాది పృథ్వ్యంతాని పంచత్రింశత్తత్త్వాని తత్స్వభావమయః । తథాచ శివాది కళాంతప్రమాతృస్వభావత్వేన సప్తకభావః । చిదానందేచ్ఛాజ్ఞానక్రియాశక్తిరూపత్వేఖ్యాతివశాత్ విద్యా, రాగ, కాల, నియతి, పురుష, కంచుకవలితత్వాత్ పంచకస్వభావః। ఏవంచ శివైకత్వేన, పంచత్రింశత్తత్త్వమయత్వేన, చిదాదిశక్తిపంచకస్వభావత్వేన, ప్రమాతృసప్తకభావత్వేన, చాయం ప్రత్యభిజ్ఞాతస్సర్వముక్తిదః । అన్యథా సంసారహేతుః ॥ 6 ॥

తా॥ ప్రకాశస్వరూపమునకు కాలాదికృతభేదములేదు. జడవస్తువునకు స్వతఃప్రకాశములేదు. కావున నన్నికాలములందు

ను స్వయంప్రకాశమగు చిదాత్మయొకటియే. పరిపూర్ణము, స్వతంత్రము, నిర్గుణము నగు నిచిచ్ఛక్తి సత్త్వరజస్తమోగుణముల ను గ్రహించి సగుణమయి ప్రాణాదులను, దేహాదులను దాల్చుటచే ద్విరూపయు, ఆణవ, మాయిక, కార్మికమలముల సంబంధముచే త్రిరూపయు, విశ్వ, శూన్య, ప్రాణ, పుర్యష్టకములనెడి యుపాధులచేత చతురాత్మయు, సగుణబ్రహ్మ మొదలుకొని పృథివివరకుగల 35 తత్త్వరూపములను బొందుటచే పంచత్రింశదాత్మకయు, శివ, శక్తి, సదాశివ, ఈశ్వర, శుద్ధవిద్య మాయ, కల యనెడి తత్త్వరూపములచే సప్తాత్మయు, చిత్తు, ఆనందము, ఇచ్ఛ, జ్ఞానము, క్రియ అనురూపములతో విద్య, రాగము, కాలము, నియతి, పురుషుడు ననుపంచకవచములను దాల్చుటచే పంచాత్మకయు నగును. ఈవిమర్శమునకే ముక్తి యనిపేరు. ఈజ్ఞానములేకపోవుటయే సంసారకారణము.

ఏవంచ— సూ॥ తద్భూమికాస్సర్వదర్శనస్థితయః ॥ 7 ॥

వ్యా॥ సర్వేషాం చార్వాకాది దర్శనానాం యాః స్థితయః సిద్ధాంతాః। తస్యైవాత్మనో సత్త్వస్యైవ। స్వేచ్ఛాగృహీతాః కృత్రిమభూమయః। యథా ; చైతన్యవిశిష్టశరీరమాత్మేతి చార్వాకాః। నైయ్యాయికాదయో జ్ఞానాది గుణగణాశ్రయం బుద్ధితత్త్వప్రాయమేవ ఆత్మానం సంసృతౌ మన్యంతే। అపవర్గే తు తదుచ్ఛేదశూన్య ప్రాయమేవేతి। అహం ప్రత్యయవేద్యః సద్దైవ సుఖాద్యుపాధితిరస్కృతఆత్మేతి మీమాంసకాః। బంధాదేవ నిమిషాః। జ్ఞానసంతానమేవ తత్త్వమితి సౌగతాః బుద్ధివృత్తిష్వేవ పర్యవసితః। ప్రాణఏవాత్మేతి శ్రుత్యంతరవిదః కేచిత్। అసదేవేదమగ్రఆసీదితి అభావబ్రహ్మవాదినః, శూన్య

మేవ గృహీత్వా స్థితాః। మాధ్యమికా అద్వైతమేవ। పరా ప్రకృతిర్భగవాన్ వాసుదేవః తద్విస్ఫులింగప్రాయాః సర్వేజీవా ఇతి పాంచరాత్రాః। పరస్యాః పరిణామాభ్యుపగమాదవ్యక్త ఏవాభినివిష్టాః। సాంఖ్యాదయస్తు విజ్ఞానకలికాభూమిమవలంబన్తే। "సదేవ సోమ్యేదమగ్రఆసీత్" ఇతి ఈశ్వరతత్త్వమాశ్రితాః అపరే శ్రుత్యంతవిదః శబ్దబ్రహ్మమయం మహాపశ్యంతీమయం ఆత్మతత్త్వమితి వైయాకరణాః శ్రీసదాశివపదమధ్యాసితాః। ఏవమన్యదప్యనుసర్తవ్యమితి। అతశ్చాగమేషు విశ్వమయమితి కులామ్నాయనివిష్టాః। విశ్వోత్తీర్ణవిశ్వమయమితి శ్రీకలాదిదర్శనం। ఏవం ఏకస్య చిదాత్మనో భగవతస్స్వాతంత్ర్యాదవభాసితా। సర్వాఇమాభూమికా అస్వాతంత్ర్యాత్ ప్రచ్ఛాదనోన్మీలనతారతమ్యేన తత్రవ్యాప్తిసారతాన్వితాయాం అవ్యక్తరూపాం మహావ్యాప్తిం పరాశక్తిపాతెంవినా నలభంతే। తథోక్తం—వైష్ణవాద్యాస్తు యే కేచిత్ విద్యారాగేణ రంజితాః। నవిందంతి పరందేవం శివం పరమకారణం। భ్రమయత్యేవతం మాయా వ్యామోహాం మోక్షలిప్సయా। ఏతే చోపాసకాస్సర్వే నగచ్ఛంతి పరంపదం॥ అపిచ సర్వేషాం దర్శనానాం సమస్తానాం నీలసుఖాది జ్ఞానానాం స్థితయోంతర్విశ్రాంతిస్థానభూమికాః। చిదానందఘనస్వాత్మరూపాభివ్యక్త్యుపాయాః। తథాహి, యథాయథా బహిర్మ్ముఖం స్వస్వరూపే విశ్రామ్యతి తథాతథా బాహ్యప్రపంచోపసంహారః। అంతఃప్రశాంతిపథివ్యవస్థితిః తదుద్దేశ్య సంవిత్తత్త్వసూత్రేణ సృష్టిస్థితిసంహారరూపేయం తురీయసంవిద్భట్టారికా తత్ర సృష్ట్యాదిభేదాన్ ఉద్వమతి। తదా పూర్ణాచ కృశాచ భవతీత్యేషాభట్టారికా క్రమాత్మకమను

శీల్యమానా స్వాత్మపాత్కారోతీత్యేవ భక్తిభాజః ॥ 7 ॥

తా॥ చార్వాకాది సర్వమతసిద్ధాంతములును ఆత్మరూపమే కాని వేఱుకాదు. ఆసిద్ధాంతములు స్వేచ్ఛగా గ్రహింపబడిన కృత్రిమభూమికలు. చైతన్యముతో కూడిన శరీరము ఆత్మయని చార్వాకులును, జ్ఞానాదిగుణములతో కూడి బుద్ధితత్వరూపమయిన ఆత్మయే సంసారకారణమనియు, ఆట్టిగుణాభావమే ముక్తియనియు. తార్కికులును, అహం అనుజ్ఞానము చేత తెలియబడుచు సర్వదా సుఖాద్యుపాధులచే తిరస్కరింపబడునదే ఆత్మయని మీమాంసకులును, బంధత్యాగమే ఆత్మయని క్షణికులును, జ్ఞానపరంపరయే ఆత్మయని సౌగతులును, ప్రాణమే ఆత్మయని కొందఱువైదికులును, "అసదేవ ఇదమగ్రఆసీత్" అను శ్రుతి వలన నీజగత్తు సృష్టికిపూర్వము శూన్యబ్రహ్మమని అభావవాదులును, శూన్యమాత్రమే......మాధ్యమికలును, సమస్తజీవులు పరాప్రకృతిస్వరూపమగు భగవంతుడైన వాసుదేవుని యొక్క కిరణములని పాంచరాత్రులును, పరిణామమువలన అభివ్యక్తమయినను పూర్వము అవ్యక్తమగు పరాశక్తియే ఆత్మయని సాంఖ్యులును, "సదేవ సోమ్యేదమగ్రఆసీత్" అనుశ్రుతి వలన నీజగత్తు సృష్టికిపూర్వము సద్రూపముగానున్నదని అద్వైతులును, సదాశివపదమును విడిచిపెట్టి శబ్దబ్రహ్మమయము, మహావశ్యంతీమయము అనునదే ఆత్మతత్వమని వైయాకరణులును, ఆగమములచే విశ్వమయమని కులామ్నాయులును, విశ్వము తనంతటతానేపుట్టినదనియు, విశ్వమయమనియు త్రికలాదులును చెప్పుదురు. ఇట్లనేకమతములు చిదాత్మయగు భగవంతుని స్వాతంత్ర్యమువలన ననేకవిధములుగభాసించుచున్నది

ఈభూమికలేవియు స్వతంత్రములు కానివియు, అవ్యక్తరూప ము మహావ్యాప్తిరూపము నగు పరాశక్తియొక్క ఆరాధనవల ననే పొందబడును. నైష్ఠవాదులు కొందరు మాయచేత మోహపడి తమమతమందనురాగము చేత మోక్షకారణమైనబ్రహ్మ మును తెలిసికొనలేరు. సమస్తమతసిద్ధాంతములు బాహ్యసుఖ దుఃఖములను ఉపేక్షించి అంతర్ముఖుడై విశ్రమించుటకును, చిదానందస్వాత్మరూపమును తెలిసికొనుటకును, ఉపాయములుగ నున్నవి. బహిర్ముఖమగు బుద్ధిని ఆత్మరూపమందు విశ్రమింప చేయుటచే బాహ్యప్రపంచవృత్తులు నశించును. కనుక శాంతి మార్గముకొఱకు సృష్టిస్థితిసంహారరూపయగు చిచ్ఛక్తిని తెలి పెడి యీసూత్రములు చెప్పబడినవి. తురీయసంవిద్భట్ట తురీ యాతీత చిచ్ఛక్తియె సృష్టిమొదలగువానిని చేయుచు పూర్ణ బ్రహ్మముగానున్నది. ఈపరదేవత భక్తిధ్యానాదులచే క్రమ క్రమముగవిమర్శింపబడినదై భక్తులకుఆత్మైక్యసుఖమునిచ్చును.

అ॥ నను యద్యేవం భూతస్యాత్మనో విభూతిః తత్కథం మాయామలాన్వితో అణుఃకలాదికలితః సంసారీభవతి, అభిధి య్యత ఇత్యాహ

సూ॥ శక్తిసంకోచమలావృతస్సంసారీ యదా
చిదాత్మా పరమేశ్వరః ॥ 8 ॥

వ్యా॥ యదా స్వాతంత్ర్యాదివ్యాప్తినిమజ్జనేన భేదవ్యాప్తి మవలంబతే। తదానీం యా ఇచ్ఛాదిశక్తయః సర్వజ్ఞత్వాద యో ఽసంకుచితా అపి సంకోచవత్యో భవంతి। తథాచాపరిత హతస్వాతంత్ర్యరూపేచ్ఛాశక్తిః సంకుచిత సత్యపూర్ణమన్యతమ రూపం ఆణవమలం। జ్ఞానశక్తిః క్రమేణ సంకోచపతీ సర్వజ్ఞత్వ

కించిజ్జత్వాంతఃకరణబుద్ధీంద్రియతాపత్తిపూర్వక మర్థసంకుచిత గ్రహణే భిన్నం చేత్యప్రిధానరూపం మాయికమలం । క్రియాశక్తిః క్రమేణ సంకోచవతీ సర్వకర్తృత్వ, పూర్ణత్వ, నిత్యత్వ, వ్యాపకత్వశక్తయః అసంకోచగ్రహణే యదా క్రమాత్ విద్యా రాగ కాలనియతి రూపతయా భవంతి తదా కార్మికం । ఏవంవిధశ్చాయం శక్తిమాన్ సంసారీత్యుచ్యతే। స్వశక్తివికాసే శివఏవ ॥ 8 ॥

తా॥ చిదాత్మకు ప్రపంచరూపోపాధిసంబంధమువలన పరిచ్ఛేదముకలుగగా ఇచ్ఛాజ్ఞాన క్రియాశక్తులు సంకుచితములై యాణవాదిమలములుగ మారును. ఎట్లనగా:—

1 పరమేశ్వరుని ఇచ్ఛాశక్తి పరిపూర్ణము, స్వతంత్రము, దేనిచేతను నివారింపబడుటకు శక్యముకానిదిగనున్నను, ఉపాధిసంబంధముచేత పరిచ్ఛేదము, పరతంత్రము, నివారణీయము నగుటయే ఆణవమలము.

2 సర్వజ్ఞమగు పరమేశ్వరుని జ్ఞానశక్తి బుద్ధీంద్రియాద్యంతఃకరణసంబంధమువలన సంకుచితమై కించిద్జ్ఞము (కొంచెము నెరుగుట) అగుటయే మాయికమలము.

3 సర్వకర్త, పూర్ణము, నిత్యము, వ్యాపకము నగు పరమేశ్వరుని క్రియాశక్తి సంకుచితమై విద్యా, రాగ, కాల, నియతి, రూపముగ మారుటయే కార్మికమలము. ఆణవాది మలావృతుడై ఉపాధులయందుండు జీవుడే చిచ్ఛక్తివికాసమువలన శివుడగును.

అ॥ నను సంసారవ్యవస్థాయాం అస్యకించిత్ శివోచితమభిజ్ఞానమస్తి। ఏకశివఏవ తథావస్థిత ఇత్యదూష్యం చేత్యాహ—

సూ॥ తథాపి తద్వత్పంచవిధకృత్యాని కరోతి ॥ 9 ॥

వ్యా॥ శుద్ధేశ్వరాధ్యేయ దర్శనస్య బ్రహ్మవాదాదిభ్యోఽయమేవ విశేషః ॥ శ్లో॥ యత్సృష్టిసంహారకరం విలయస్థితి కారకం అనుగ్రహకరం దేవి ప్రణతార్తివినాశనం ॥ ఇతి స్వఛందాదిశాసనరీత్యా సదా పంచవిధకృత్యకారిత్వం భగవతః చిదాత్మనః యథా భగవాన్ శుద్ధేశ్వరాధ్వానుసారక్రమేణ వికాసస్వరూపాణి కృత్వా సృష్ట్యాదీని కరోతి । తథా సంకుచితశక్తితయా సంసారభూమికాయామపి పంచవిధకృత్యాని విధత్తే । తదేవ వ్యవహారే ప్రభుర్దేహాది మాదర్శభాంశమేవాంతరత్వమిచ్ఛయా భాసయతి । శ్రీమదీశ్వరప్రత్యభిజ్ఞాదిషు ఉక్తరీత్యా దేహప్రాణాదికం విశన్ చిద్రూపో మహేశ్వరో బహిర్ముఖభావావసరే నీలాదిమర్థంనియత దేశకాలాదితయా, యథావభాసయతి; తథా నియతదేశకాలాద్యాభాసాంశేన స్రష్టృతాం । తథా తత్ర స్థాపయితృత్వం । నీలాద్యాభాసాంశేన సంహర్తృత్వం । భేదనాభాసాంశేన విలయకారిత్వం । ప్రకాశైకాత్మనా అనుగ్రహిత్వం అవభాసయతి । తథాచ భగవతః పంచవిధకృత్యకారిత్వం । తథా త్రివిధతత్త్వమయాశ్రయత్వం । స్వఛందసంగ్రహేనిర్ణీతం । ఏవం ఆత్మీయక పంచవిధకృత్యకారిత్వం సదా దృఢప్రతిపత్త్యా పరిశీల్యమానం మాహేశ్వర్యసారమున్మీలయత్యేవ భక్తిభాజాం॥ అత ఏవ సదా తత్పరిశీలయంతి । తత్స్వరూపయంతి । విశ్వం జానానాఅపి జీవన్ముక్తాః । ఇత్యామ్నాతాః । యేతు తథా సర్వతో భిన్నమివ జాతం పశ్యంతి తే బద్ధాత్మానః । అయమేవ పంచవిధకృత్యకారిత్వప్రకారః ॥ 9 ॥

అ॥ శివుడొక్కడే ఉపాధిభేదముచేత సంసారి (జీవుడు) అన బడును. శివలక్షణములు జీవునకును గలిగేయుండును. ఎట్లనిన:—

తా॥ సంపూర్ణశక్తిగల పరమాత్మ సృష్టి స్థితి లయ తిరోధానానుగ్రహములనెడి పంచకృత్యములను దేశకాలనియమముతో చేయునట్లు శక్తిసంకోచమువలన పరిచ్ఛిన్నుడగు జీవుడును సృష్ట్యాది పంచకృత్యములను దేశకాలనియమములేక చేయుచుండునని స్వచ్ఛందసంగ్రహమనే గ్రంథమందు చెప్పబడెను. సంకుచితమై దేశకాలనియమములేని జీవునియందున్న పంచకృత్యశక్తి విమర్శింపగా సవికాసమై దేశకాలనియమముగల పరశక్తియేయనియు ఈరెండును చిచ్ఛక్తియేయనియు దృఢనిశ్చయముగలవారే ముక్తులు.

అ॥ యావదన్యోపి కశ్చిద్రహస్యరూపోప్యాహ—

సూ॥ ఆభాసన, శక్తివిమర్శన, బీజావస్థాపన, విలాపన, తస్తాని ॥ 10 ॥

వ్యా॥ పూర్ణత్వమస్య మాహేశ్వరస్య చిద్రూపస్య పంచవిధకృత్యకారిత్వమపి సంబధ్యతే। శ్రీమన్మహార్థదృష్ట్యా దృగాదేరేవ సరణిక్రమేణ యద్యథాభాతి తత్తథాసృజ్యతే తదాసృష్టిః తత్ర యదా ప్రకాశాంశనిమేషః కించిత్కాలం రజ్యతి తదా స్థితిః। చమత్కారపరాఽపరవిమర్శనమయేతు సంహ్రియతే తదా సంహృతిః। యథోక్తం శ్రీరామేణ॥ “సమాధివజ్రేణాప్యన్యైరభేద్యోభేదభూధరః। పరామృష్టశ్చ నష్టశ్చ త్వద్భక్తిబలశాలిభిః” ఇతి। యదాతు సంహ్రియమాణమేవాహం పరాక్రమేణాలం గ్రాసయుక్త్యా చిదగ్నిసద్భావమాపద్యతే। తదా పూర్ణతాపాదనేన గృహ్యతే। ఏవమీదృశం పంచవిధకృత్యకా

దిత్వం సర్వస్య సదా సన్నిహితమపి సద్గురూపదేశంవినా నతద్జ్ఞా
నంనాస్తి। తస్యాచ్ఛాదితస్వభావస్య స్వస్వరూపావిభిన్నజాతిభి
శ్చశక్తిభిర్వ్యామోహితత్వాత్। స్వాతంత్ర్యాత్తస్య సదాసంభవః
పంచవిధకృత్యకారిత్వస్య పరిజ్ఞానే శక్తిపాతహేతుః। స్వబలో
న్మీలనభావాది ప్రకాశనే స్వాభిశ్శక్తిభిర్వ్యామోహిత వివిధభా
తికశాస్త్రీయశంకాకలితత్వం యదిదమేవ సంసారిత్వం। తదు
క్తం సర్వవీరభట్టారకే॥ "అజ్ఞానాచ్ఛంకతే లోకః తతస్సృష్టిశ్చ
సంహృతిః। మంత్రాః శివాత్మకాస్సర్వే సర్వేవర్ణాః శివాత్మ
కాః" ఇతి॥ తథాహి చిత్ప్రకాశాదవ్యతిరిక్తా నిత్యోదితమహా
మంత్రరూపా పూర్ణాహంతా పరామర్శమయీ యేయం
పరావాక్ఛక్తిః ఆదిక్షాంతాశేషశక్తిచక్రగర్భిణీ। సాతు పశ్యం
తీ, మధ్యమాదిక్రమేణ గ్రాహకభూమికాయా మాభాసయతి।
తత్రచ పరారూపత్వేన స్వరూపం ప్రథయంతీ మాయాప్రమా
తుః స్థూలధారణార్థం భాసరూపాం ప్రతిక్షణం నవనవాం విక
ల్పక్రియాముల్లాసయతి। శుద్ధామపి వికల్పభూమిం తథాచ్ఛాది
తామివ దర్శయతి। తత్ర బ్రాహ్మ్యాది దేవతాధిష్ఠితకకారాది
విచిత్రశక్తివ్యామోహితాః దేహప్రాణాదికమేవ పరిమితమా
త్మానం మన్యంతే మూఢజనాః బ్రాహ్మ్యాదికాఏవ పశుదశా
యాం భేదవిషయసంసారం ప్రథయంత్యః పరిమితపాత్రతామేవ
సంపాదయంతి। పతిదశాయాంతు సంసారం అభేదేన వర్గస్థితిం
ప్రథయంత్యః క్రమాత్క్రమం వికల్పనిర్హ్రాణాదేవ శ్రీమద్భైరవ
భట్టారికానుప్రవేశమయీం మహతీమవికల్పభూమిమేవోన్మీల
యంత్యః సర్వోత్తమోయం విభవశత్యాదిరూపాం చిదానంద
లేశసారాం శుద్ధామవికల్పశక్తిముల్లాసయంతి॥ 10॥

అ॥ మఱియొకరహస్యము.

తా॥ చిద్రూపుడును, పూర్ణుడునగు పరమేశ్వరుడు సృష్ట్యాది పంచకృత్యముల నెట్లు చేయుననగా:—

1 వెనుకటిసృష్టియందు ఏయేజంతువునకేయేయవయవము లున్నవో యిప్పుడును ఆయాజంతువుల కాయాయవయవము లు గలిగించుట సృష్టిక్రమము.

2 సృజించినభూతములను ప్రకాశాంశతో కొంతకాలము పాలించుట స్థితిక్రమము.

3 పునరుత్పత్తిసమేతలయ మొకటిగను, గురుభక్తితో సమాధిపరుడై పరాశక్తిని విమర్శించుటవలన గలిగెడి పరబ్రహ్మైక్యమందె సంహారరూపాత్యంతికలయము మఱియొకటిగను సంహారక్రమము నేను నీవు వాడు నను భేదబుద్ధియందఱకును పర్వతమువలె దృఢమయి చలింపకయుండును. అట్టిభేదబుద్ధిని భక్తియుక్తమగు సమాధి దేవేంద్రునివజ్రాయుధము పర్వతమును వలె పగులగొట్టి నిర్విఘ్నముగ పరబ్రహ్మైక్యమును గలిగించు నని శ్రీరామమూర్తి చెప్పెను. [టతిరోధానక్రమము.

4 నీవు నేను అనేభేదబుద్ధిచేత చిద్రూపము స్ఫురింపకుండు

5 గురుభక్తియుక్తమయిన సమాధిచేత ప్రపంచము భేదబుద్ధిరూపముగ భాసింపక చిద్రూపముగ భాసింపచేయుట అనుగ్రహక్రమము.

సద్గురూపదేశముచేత జీవునకు ఈపంచకృత్యశక్తి కలదని తెలియఁజేయబడును. బ్రహ్మమునందుగల ఆపంచకృత్యశక్తి స్వతంత్రమగుటచే గురూపదేశమును అపేక్షింపదు. కాని అట్టి అపేక్ష జీవునికిగలదు. బ్రహ్మాభిన్నమగు మాయాశక్తిచేతమో

హితులయినవారికీయర్థము దుర్లభము. చిచ్ఛక్తియే వ్యక్తమ
యిన ప్రపంచముయొక్క తత్త్వమును ఇచ్ఛాది మోహశక్తుల
చేనావరించి వివిధశాస్త్రముల చేత సందేహావర్చును. ఈసందే
హరూపమగు మలములవలననే బ్రహ్మమునకు సంసారావస్థ.
లోకము అజ్ఞానముచే మోహమునుపొంది జననమరణాత్మక
సంసారమునందు మునుగుననియు, మంత్రములన్నియు శివస్వ
రూపములనియు, బీజములన్నియు శక్తిస్వరూపములనియు,
సర్వవీరభట్టారకగ్రంథమున చెప్పబడెను. చిత్ప్రకాశకంబు నభి
న్నము, మహామంత్రరూపము, పూర్ణాహంతాపరామర్శము,
అకారాది క్షకారాంతము నగు వాక్ఛక్తి బిందురూపముగ పర
యని, నాదరూపముగ పశ్యంతి యని, అవ్యక్తమగు మధ్యమ
యని, స్ఫుటముగ వైఖరి యని వ్యవహరింపబడును. ఈవాక్ఛ
క్తి బ్రహ్మమును ఆవరించినట్లుండును. మూఢజనులు బ్రాహ్మ్యా
దిదేవతలను చెప్పు కకారముమొదలగు విచిత్రవర్ణశక్తిచే వ్యా
మోహమునుపొంది పరిమితమైన దేహప్రాణాదులనే ఆత్మరూప
ముగ తలచుచున్నారు. అజ్ఞానదశయందు మూఢజనులకు బ్రా
హ్మ్యాదిశక్తులచేత బ్రహ్మము స్ఫురింపక భేదప్రధానమయిన
సంసారావస్థయు, పరిమితదేహాదులును స్ఫురించును. జ్ఞానదశ
యందు సంసారావస్థలేకుండ అద్వితీయము స్ఫురించుటచేత
వికల్పభూమికలు క్రమముగ నశించి మహత్తరమయిన బ్రహ్మ
భూమికను పొందును. ఇదియె "సర్వోత్తమము, శుద్ధము, చి
దానందలేశసారము, వికల్పరహితము, నగు" చిచ్ఛక్తి. ॥ 10॥

సూ॥ తదపరిజ్ఞానే స్వశక్తివ్యామోహితతా,
సంసారిత్వం ॥ 11 ॥

వ్యా। కించ చితిరేవ భగవతీ విశ్వవమనాత్సంసారవామ
త్వాచ్చ వామేశ్వరాఖ్యాసతీ, ఖేచరీ, గోచరీ, దిక్చరీ, భూచరీ
రూపైరశేషైః ప్రమాత్రంతఃకరణబహిష్కరణభావైః స్ఫురతి
అభేదేన సర్వాత్మకత్వే పారమార్థికస్వరూపేణ స్ఫురతి। సర్వత్ర
వ్యవచ్ఛిన్నాపి పశుభూమికాయాం శూన్యవాదవిశ్రితకించిత్క
ర్తృత్వాద్యాత్మకలాదిశక్త్యాత్మనా ఖేచరీచక్రేణ గోపితపార
మార్థికచిద్గగనచారిత్వరూపేణ చకాస్తి। భేదనిశ్చయాభిమాన
వికల్పనక్రియా ప్రధానాంతఃకరణదేవీరూపేణ గోచరీచక్రేణ
భేదాలోచనాది ప్రధానబహిష్కరణదేవతాత్మనా చకాస్తి।
దిక్చరీచక్రేణ గోపితాఽభేదప్రధానాత్మికపారమార్థికస్వరూపేణ
భాతి। భూచరీచక్రేణ పశుహృదయవ్యామోహినీ భాతి। పతి
భూమికాయాంచ సర్వకర్తృత్వ చిదాత్మనా చిద్గగనచారిత్వేన
ఖేచరీత్వేన, అభేదనిశ్చయాత్మనా గోచరీత్వేన, అభేదాలోచ
నాత్మనా దిక్చరీత్వేన, సాంగకల్పప్రథాపరిసారపరిమేయాత్మనా
భూచరీత్వేన, పతిహృదయవికాసినా స్ఫురతి। ఏవంచ స్వశక్తి
వ్యామోహితత్వైవ సంసారిత్వం। అపిచ చిదాత్మనః పరమేశ్వ
రస్యానపాయిన్యైకైవ స్ఫురత్తా। అసారకర్తృతైశ్వర్యమో
హితత్వైవ సంసారిత్వం। యథా మాయయోల్లాసముదానశక్తిం
విశ్వవ్యాప్తిసారాంచ వ్యానశక్తిం, తురీయదశాయాం తురీ
యశక్తిం, తుర్యాతీతరూపాంచ, చిదానందసారా మున్మీలయతి
తథా దేహాద్యవస్థాయామపి పతిదశాత్మా జీవన్ముక్తిః। ఏవం
త్రివిధా స్వశక్తిప్రాణాదిభిర్వ్యామోహితా వ్యాఖ్యాతా। చిదితి
సూత్రే చిత్ప్రకాశో గృహీతశక్తిసంకోచః సంసార్యుక్తః। ఇహ
తు స్వశక్తివ్యామోహితత్వేనాస్య సంసారిత్వం భవతి। భంగ్యం

శరేణ ప్రతిపాదితం। ఏవంచ సంకుచితశక్తిః ప్రాణాదిమానపి యథా స్వశక్తివ్యామోహో నభవతి। తథా మాయాశరీరకర మేశ్వరవవేత్యాన్యాయస్థిత్యా శివభట్టారక శ్చాయమేవేతి భంగ్యా నిరూపితం భవతి। యథాగమః॥ "మనుష్యరూపధనోపి స్యాత్ మాహేశ్వరః" ఇత్యుక్తంచ॥ శ్రీమదీశ్వరప్రత్యభిజ్ఞాయాం॥ "యథా శరీరమేవ యే షట్త్రింశత్తత్త్వమయం శివ రూపం పశ్యంతి అర్చయంతిచ సిధ్యంతి। ఘటాదికమపి తథా నిశ్చిత్య పశ్యంతి। నచాస్త్యత్ర వివాదః" ఇతి॥

తా॥ సర్వము చిద్రూపమే యను జ్ఞానము లేనికాలమందు ఇచ్ఛాదిశక్తులచేకలుగు వ్యామోహమే సంసారము.

చిచ్ఛక్తి తనయందు బీజరూపముగ లీనమైనప్రపంచమును వెల్లడించుటవలన వామేశ్వరి యను నామముకలిగి ఖేచరి, గోచరి, దిక్చరి, భూచరి యనుశక్తులతో జగదాధారముగ స్ఫురించును. ఇచ్ఛా జ్ఞాన క్రియాశక్తులమూడింటిలోను చిచ్ఛక్తి భేదములేకుండ వాని పారమార్థికస్వరూపముగ స్ఫురించును. అజ్ఞానదశయందు చిచ్ఛక్తి లీనమై తనదగు ఇచ్ఛా జ్ఞానక్రియాశక్తులతో ఖేచరీచక్రముచేత గోప్యమయిన చిదాకాశరూపముగనుండును. భేదము, వికల్పము, ప్రధానమగు అంతఃకరణశక్తిరూపము చేత గోచరీచక్రముగనుండును. బహిర్వృత్తులు ప్రధానముగాగల యింద్రియరూపమగు దిక్చరీచక్రముగనుండును. అజ్ఞానులను మోహపెట్టుచు భూచరీచక్రముగనుండును. మాయాశక్తిచే మోహపడుటయే సంసారము. మఱియు ప్రకాశవిమర్శములొకదానినొకటి యెప్పుడును విడిచియుండవు. కనుక సకల ప్రపంచము ప్రకాశవిమర్శరూపమై యుండగానే నీయసారమగు

జగత్తును పుట్టించిదితనే కర్తృత్వాభిమానమే సంసారము. ప్రకాశము శివస్వరూపమనియు, విమర్శము శక్తిస్వరూపమని యు చెప్పబడెను. మాయచేత ప్రకాశించు సుషుప్తిరూపమగు ఉదానశక్తిని, ప్రపంచమునంతను వ్యాపించెడి వ్యానశక్తిని, తురీయదశయందైన జ్ఞానశక్తిని, తురీయాతీతదశయందైన చిదానందసారశక్తియందు లయముచేయుటచే భక్తులకు దేహాద్యవస్థలున్నను జీవన్ముక్తికలుగును. చితి అను సూత్రమునందు చిచ్ఛక్తి సూక్ష్మరూపములో జగద్రూపమును పొందుటచేత సంసార్యవస్థ చెప్పబడెను. ఇక్కడ చిచ్ఛక్తి వ్యామోహముచేత బ్రహ్మమునకు సంసారిత్వము కలిగెనని మఱియొకతెరగ ప్రతిపాదింపబడినది. చిచ్ఛక్తి సూక్ష్మరూపమై జగద్రూపముచేత ప్రాణాదులను పొందినను తనచిత్స్వరూపమెట్లు మరువకయుండునో అట్లే మాయచేత శరీరము (సగుణము) ను బొందిన పరమేశ్వరుడును వ్యామోహమును పొందడని ఆమ్నాయస్థితిచేత నిరూపింపబడినది. “ మనుష్యరూపమందు మహేశ్వరుండంతర్యామిగ నుండెనని ఆగమములు చెప్పుచున్నవి. ఈశ్వరప్రత్యభిజ్ఞయందు “ శరీరమే షట్త్రింశత్ (౩౬) తత్త్వస్వరూపమగు బ్రహ్మమని చూచుచు అట్లే ఘటాదులయందును నిశ్చయించి చూచుచు సర్చనచేయువానికి చిదూపప్రాప్తియందు సందేహములేదు. ॥ 11 ॥

అ॥ ఉక్తార్థంప్రతి దార్ఢ్యేన తత్త్వదృష్టిం దర్శయితుమాహ–

సూ॥ తత్పరిజ్ఞానే చిత్తమేవాంతర్ముఖీభావేన

చేతనపదాధ్యారోహాచ్చితిః ॥ 12 ॥

వ్యా॥ తస్యాత్మీయస్య పంచవిధకృత్యకారిత్వస్య పరిజ్ఞానే సతి

అపరిజ్ఞానలక్షణకారణాపగమాత్ । స్వశక్తివ్యామోహితతా
నివృత్తౌ స్వాతంత్ర్యలాభాత్ప్రాగాఖ్యాతం యచ్చిత్తం తదేవ
సంకోచినీం బహిర్ముఖతాం జహదంతర్ముఖభావేన చేతనపదా
ధ్యారోహాత్ । గ్రాహకభూమ్యాక్రమక్రమేణ సంకోచకలా
యాఅపి విగళనేన స్వరూపతాపచ్చితిర్భవతి । సా చిన్మయీం
భూమికామావిశతీత్యర్థః ॥ 12 ॥

తా॥ పంచవిధకృత్యములు ఆత్మవేకాని యితరముది కాదని
జ్ఞానముకలుగుచుండగా మాయాశక్తిచేకలుగు వ్యామోహము
వశించి చిచ్ఛక్తియొక్క స్వరూపజ్ఞానముకలుగుటవలన పూర్వ
ము చెప్పబడిన స్థూలరూపచిత్తము సూక్ష్మరూపమై బహిర్వృ
త్తులనువిడిచి అంతర్ముఖమగుటచేత జీవశబ్దమువశించి జ్ఞానభూ
మికయందు క్రమముగా సూక్ష్మకళగనుండి అదియును లీనమ
గుటచేత చిత్తుఅయి చిన్మయభూమికను పొందును. ॥ 12 ॥

అ॥ నను యదిపారమార్థికం చిచ్ఛక్తిపదం సకలభేదకబళన
స్వభావం తదస్య మాయాపదేపి తథారూపేణభవితవ్యం యథా
జలాద్యాచ్ఛాదితస్యాపి భావో ర్భానావభాసకత్వ మిత్యాశం
క్యాహ—

సూ॥ చిద్వహ్నిరవరోహపదే ఛన్నోఽపి చిన్మా
త్రయా మేయేంధనం ప్లుష్యతి ॥ 13 ॥

వ్యా॥ అవరోహపదే మాత్రయా ప్రవర్తతే । స్వాతంత్ర్యా
ఆచ్ఛాదితస్వభావోఽపి భూతిభూతిచ్ఛన్నోఽగ్నిరివ మాత్రయా
అంశేన నీలపీతాదిం ప్లుష్యతి స్వాత్మసాత్కరోతి । మాత్రా
పదస్యేద మాకూతం యత్కబళయన్నపి న సార్వాత్మ్యేన
గ్రసతే । అపిత్వంశేన సంస్కారాత్మనా అంతఃస్థాపయతి । గ్రా

సకలత్వంచ సర్వప్రమాతౄణామనుభవసిద్ధం—యథోక్తం శ్రీమ
దుత్పలదళపాదైః నిజస్తోత్రే॥ "వర్తంతే జంతవో శేషా అపి
బ్రహ్మేంద్రవిష్ణవః । గ్రసమానాస్తతో వందే దేవం విశ్వభ
వం లయం" ఇతి॥ 13॥

సూ॥ తా॥ చిదగ్ని జీవులయందు కప్పబడినను జ్ఞానమనెడి
కట్టెలచేత క్రమముగా వృద్ధిపొందుచున్నది.

వ్యా॥ తా॥ భస్మముచేత కప్పబడిన అగ్నివలెనే జీవులయం
దుకప్పబడిన చిదగ్ని అంశా (సూక్ష్మ) రూపముతో నుండును.
చిదగ్ని స్వాతంత్ర్యముచే కప్పబడిన స్వభావముకలదైనను అం
శరూపముచేత క్రమక్రమముగ సుఖదుఃఖాదులను నశింపుచే
యుచు సంస్కారరూపముతో లోపలనుంచుకొని ఆత్మ సాక్షా
త్కారము చేయుచున్నది. అట్లులీనమగుట సర్వజీవులకు సుషు
ప్తియందు) అనుభవసిద్ధము. పద్మపాదులచేత పద్మపాదస్తవ
మునందు "హరిబ్రహ్మేంద్రాదులతోకూడిన జీవులు ఎవనిచేత
సృష్టిలయములు పొందింపబడుచున్నవో అట్టిబ్రహ్మమును నమ
స్కరించుచున్నానని చెప్పబడినది. ॥ 13 ॥

అ॥ యదా పునః కరణేశ్వరీప్రసరసంకోచం సంపాద్య తదా
సర్గసంహారక్రమేణ పరిశీలనయుక్తమాహ—

సూ॥ బలలాభే విశ్వమాత్మసాత్కరోతి ॥ 14 ॥

వ్యా॥ స్వస్వరూపాభేదేన నిర్భాసయతి । యథోక్తంపూర్వ
గురుభిః స్వభాషామయేషు క్రమసూత్రేషు "యథా వహ్ని
రుద్బోధితో దాహ్యం దహతి తథా విషయపాశాన్ భక్షయే
దితి॥ నచైవం వక్తవ్యం విశ్వాత్మసాత్కారరూపసమావేశ
భూః కాదాచిత్క ఏవేతి కథముపాదేయం స్యాదితి। దేహాద్యాత్మ

జనవశేన తస్యాః కాదాచిత్కత్వమేవాభాతి। వస్తుతస్తు। చితిః స్వాతంత్ర్యాదవభాసితదేహాద్యుక్తజన్మాద్యేవ కాదాచిత్కత్వం। ఏషాతు సదైవ ప్రకాశమానా భగవతీ। అన్యథా దేహాదిషు నప్రకాశేత్। అతఏవ దేహాది ప్రమాతృతా నిమజ్జనాభ్యాసః కార్యః। సచ ప్రధానతో సారపరిమాతృతా ప్రాప్త్యర్థమితి శ్రీమదీశ్వరప్రత్యభిజ్ఞాకారః ॥ 14 ॥

అ॥ స్థూలరూపచిత్తము సూక్ష్మరూపమగునపుడు ప్రపంచ రూపము లయమయి బ్రహ్మరూపమగుననుటయందు యుక్తిని చెప్పుచున్నారు.

తా॥ చిద్రూపసిద్ధికలిగినకాలమందు ప్రపంచము చిద్రూపముతో నభేదముగ స్ఫురించుచున్నది. "అగ్ని వృద్ధిపొంది వస్తువులను దహించునట్లు చిదగ్ని వృద్ధిబొంది మాయా సంబంధమగు విషయపాశములను దహించునని" క్రమసూత్రములయందు చెప్పబడినది. ప్రపంచముఒకానొకప్పుడు ఆత్మరూపముగ సాక్షాత్కారమయినందువలన నేమిప్రయోజనమనియన కూడదు. చిద్రూపము దేహాదులయందు కప్పబడియుండుటచే తనే ఒకానొకప్పుడుస్ఫురించుచున్నది. వాస్తవమువలనచిచ్ఛక్తి స్వాతంత్ర్యముచేపొందిన దేహాదులలో భక్తిధ్యానాదులుగల జనులకే ఒకానొకప్పుడు స్ఫురించును. ఈచిచ్ఛక్తి యెప్పుడును (దేహాదులయందున్నను) ప్రకాశస్వరూపముకలదె. చిచ్ఛక్తివలననే దేహాదులకు ప్రకాశముకలిగెను. కాని లేనియెడల జడములగు దేహాదులకు ప్రకాశము లేకయేపోవును. కనుక తాను జడములగు దేహాదులు కానవియు, చిమాత్రపురుషుననియు, నిరంతరమభ్యసింపవలయును. అట్టిఅభ్యాసమువలనముఖ్యసారమగు

చిద్రూపప్రాప్తి కలుగువని ఈశ్వరసిద్ధాంతము. 14॥

సూ॥ చిదానందలాభే దేహప్రాణాదిష్వవభాన
మానేష్వపి చిదైకాత్మ్యప్రతిపత్తిదార్ఢ్యం
జీవన్ముక్తిః ॥ 15 ॥

వ్యా॥ విశ్వాత్మసాక్షాత్కారాత్మని సమావేశరూపేచిదానందే లబ్ధేపతి వ్యుత్థానదశాయాం కల్పిత దేహ ప్రాణ నీల సుఖాదిషు భాసమానేష్వపి తత్సమావేశసంస్కారబలా త్ప్రతిపాదయిష్యమాణయుక్తిక్రమోపబృంహితాచ్చిదైకాత్మ్యప్రతిపత్తిదార్ఢ్యం అవిచలా యా చిదేకత్వప్రథానైవ జీవన్ముక్తిః। జీవతః ధనం పుష్యతి ప్రాణానపి ధారయతో ముక్తిః। ప్రత్యభిజ్ఞాత స్వస్వరూపవిద్రావితాశేషపాపరాశిత్వాత్ । యథోక్తం శ్రీస్పందశాస్త్రే॥ “ఇతి (యది) వా యస్య సంవిత్తిః క్రీడత్వే నాఖిలం జగత్ । సపశ్యన్ సతతం యుక్తో జీవన్ముక్తో నసంశయః” ఇతి॥

తా॥ చిద్రూపత్వప్రాప్తి కలిగినకాలమందు దేహప్రాణాదులు భాసించినను అవి చిద్రూపములే కాని వేఱుకావనెడి దృఢభావన వలన జీవన్ముక్తి కలుగును.

ప్రపంచము సాక్షాత్తు ఆత్మరూపమను నిశ్చయముతో చిద్రూపానుభవముకలిగియుండగా సమాధ్యనంతరము (జాగ్రావస్థయందు) కల్పితమయిన దేహ ప్రాణ సుఖ దుఃఖాదులు స్ఫురించినను పూర్వసంస్కార (సమాధి) బలముచేత సర్వము చిద్రూపమని యేకాగ్రవృత్తికలుగుటవలన జీవన్ముక్తిసిద్ధించును. సమస్తజగత్తు కల్పితమని జ్ఞానముకలిగి అట్లే సర్వదాచూచువాడు జీవన్ముక్తుడనియు, సంశయములేదనియు స్పందశాస్త్రమందు చెప్పబడినది. ॥ 15 ॥

అ॥ కథంచిదానందలాభో భవతీత్యత ఆహ—

సూ॥ మధ్యవికాసాచ్చిదానందలాభః ॥ 16 ॥

వ్యా॥ సర్వాంతరతమత్వేన వర్తమానత్వా త్తద్భిత్తిలగ్నతాంవినా చకస్య చిద్రూపానుపపత్తేః। సంవిదేవ భగవతీ మధ్యమా। సాతు మాయాదశాయాం తథాభూతాపి స్వరూపం గోపయిత్వా ప్రాక్ ప్రాణే పరిణతేతిరీత్యా ప్రాణాదిభిత్తిభ్రమం స్వీకృత్య అవరోహక్రమేణ బాధదేహాది భువమతిశయానా నానానాడీప్రసారమనుసృతా। తత్రాపి పలాశపత్రమధ్యాద్య శాఖా న్యాయేన బ్రహ్మాది రుద్రపర్యంతం ప్రాణ బ్రహ్మ శ్రయ మాయాయా బ్రహ్మనాడీరూపతయా ప్రాధాన్యేన స్థితాః అతఏవ సర్వశక్తీనా ముదయాత్తత్రైవ విశ్రమాదేవం భూతాప్యేషా పశూనామున్మీలనరూపైవస్థితా—యదా త్రింశక యుక్తిక్రమేణ సర్వాంతరతమత్వేన బ్రహ్మభూతా సంవిద్భగవతీ వక్ష్యమాణక్రమేణ మధ్యమా బ్రహ్మనాడీరూపతయా వికసతి। తదాంతర్వికాసాచ్చిదానందస్య శక్తిరూపస్య లాభఃప్రాప్తిర్భవేదితి। తతశ్చ ప్రాగుక్తజీవన్ముక్తిః। మధ్యమవికాసే వికల్పక్షయః ఉపాయః। ప్రాగుక్తపదిప్రపంచకృత్యకారిత్వాద్యనుసరణేన సర్వమధ్యభూతాయాః సంవిదో వికాసో జాయతఇత్యభిప్రాయః। ఉపాయాంతరముచ్యతే। ప్రాణాయామముద్రాబంధాది సమస్తయంత్రేణ త్రోటనేన సుఖోపాయమేవ హృదయనిహితచిత్తవృత్తిం క్రమేణ స్వస్తిబంధకం వికల్పాన్ఉశించిత్వత్త్వేన పరిశమయ్య అవికల్పపరామర్శత్వేన దేహాద్యాక్త పుర్యష్టకస్య చిత్ప్రమాతృతా నిషాలనప్రవణోచితాం తదేవోన్మిషద్వికాసాం తురీయాతీతసమావేశదశా మావేశయతి।

యథోక్తం “ వికల్పహానేనైకాగ్ర్యాత్క్రమేణేశ్వరతాభవేత్ ”
ఇతి శ్రీప్రత్యభిజ్ఞాయాం॥ శ్రీస్పందశాస్త్రేపి॥ “ యదా క్షోభః
ప్రలీయేత తదాస్యాత్పరమం పదం ” విజ్ఞానగర్భస్తోత్రే॥ “విహా
య సకలాఃక్రియాః జనని మానసే సర్వతోవిముక్తికరణక్రియా
నుసృతిపారతంత్ర్యోజ్జ్వలైః । స్థితైస్త్వదనుభావతః సపది చాప్య
తే సాపరా । దశాన్యభిరతేంద్రియా సముసుఖామ్యతస్యందినీతి ।
అయంచోపాయమూర్ధన్యత్వాత్ ప్రత్యభిజ్ఞాయాంచ ప్రతిపాది
తత్వాదాదావుక్తః । “ప్రత్యగాత్మానమైక్షత । తదా వృత్తచ
క్షురమృతత్వమిచ్ఛన్నితి “ శ్రుతిః ॥ ప్రసృతాయామపి శక్తేః
సంకోచవతీఘానసమయే హృత్పద్మదేశవచ్చ సర్వతోవివర్తనం
యథోక్తం॥ “తపోధృతే నిత్యోదితే స్థితిరితి” శక్తేర్వికాసోంతః
నిరూఢ్యా క్రమేవ సర్వకరణస్ఫారేణ... “అంతర్లక్ష్యం బహి
ర్దృష్టిర్నిమేషోన్మేషవర్జితః ” ఇతి । భైరవముద్రానుప్రవేశయు
క్త్యా బహిస్సరణం । ఇత్యాది ॥ ఏకాగ్రేహి బహిర్వృత్తినివృ
త్తః తత్వమీక్షతే । దృష్టతత్వస్తు నపునః కర్మజాలే నబధ్యతే॥

అ॥ చిద్రూపప్రాప్త్యుపాయము—

తా॥ చిచ్ఛక్తి అన్నిజంతువులయందును అతిసూక్ష్మముగను
అంతర్వ్యాపిగనుండును. జడమగు బ్రహ్మాండచక్రము చిద్రూప
సంబంధములేకుండ ప్రకాశింపనేరదు. చిన్మాత్రమే మధ్యము
(సుషుమ్న) యను పరదేవతాస్వరూపము. ఆచిచ్ఛక్తి మాయా
దశయందు తనవిమర్శమును మరుగుపర్చుకొని బంధకమగు
దేహప్రాణాదులతోను, అనేకసహస్రనాడులతోనున్న స్థూలప్రపం
చమునందును, బ్రహ్మ, విష్ణు, రుద్రాద్యుత్తమదేహములందును
“ పలాశపత్రమధ్యాన్య శాఖా న్యాయముచున ” తామరాకునకు

మొదటనున్న యేక రేఖ అనంతరము అనేక రేఖలుగనున్నను మొదటి రేఖకంటె వేఱుకానివిధమున మొదటిదగు తనచిద్రూపమును విడువకయుండును. సర్వశక్తులకు చిచ్ఛక్తియందే సృష్టి సంహారములు కలుగుటవలన సమస్తజీవులయందును సూక్ష్మరూపయగు చిచ్ఛక్తి మధ్యమయనెడి బ్రహ్మనాడీరూపముగ స్ఫురించును. గాని విమర్శించునవుడు చిచ్ఛక్తి కాకపోదు. ఈవిమర్శమువలననే జీవన్ముక్తి కలుగును. మధ్యమవికాసమునకుజీవునియందుగలవికల్పములు నశించుటఒకయుపాయము. ఈచిద్రూపము పూర్వోక్తపంచవిధకృత్యసంబంధము తమకునుగలదనిభావించు జీవులకు సకలనాడులయొక్క మధ్యవర్తియగు మధ్యమ (సుషుమ్నా) నాడిగుండా వికసించును. ప్రాణాయామము, భైరవాదిముద్రలు, స్వస్తికాద్యాసనములు, మొదలగువానినివిమర్శించుట మఱియొకయుపాయము. అందు స్వస్తికాసనవిమర్శముచేత చిత్తవృత్తులు శాంతించి దేహాదులయందు చెప్పబడిన పుర్యష్టకమునకు చిత్సంబంధము దృఢమగును. ఈశ్వరప్రత్యభిజ్ఞయందు "ఏకాగ్రతచేతక్రమముగా వికల్పములు నశించినతోలది ఈశ్వరతత్వము స్ఫురించుననియు, స్పందశాస్త్రమునందు "చిత్తవృత్తులన్నియు నశించినవుడే ముక్తియనియు" విజ్ఞానగర్భస్తోత్రమునందు "ఓతల్లీ నీయనుగ్రహమువలననే మనస్సునందలి సమస్త వికల్పములనువిడిచి ముక్తిసాధనముల ననుసరించిన భక్తులు నిత్యసుఖస్వరూపమగు మోక్షము నపుడే పొందుదురనియు, నిది శ్రేష్ఠోపాయమనియు చెప్పబడినది. " "ఈశ్వరసిద్ధాంతమందును ఇట్లే చెప్పబడినది." "ప్రత్యగాత్మానమైక్షత తవాన్నృత్తచక్షు రమృతత్వమిచ్ఛన్ "అనెడి శ్రుతియు బ్రహ్మము

యొక్క ధ్యానమువలనని మోక్షముకలుగునని చెప్పుచున్నది. చిచ్ఛక్తి ప్రపంచరూపమయినపుడు జీవాదుల వ్యాప్తదశ యందు సూక్ష్మరూపముగ నున్నటుల అంతటను వివర్తరూపముగనుండును. కనుక ధ్యానోపాసనసమాధులు చిద్రూపసిద్ధికి ముఖ్యసాధనములు." అంతః (లోపలకు) లక్ష్యమును, బహిః (వెలుపలకు) దృష్టియును, కలిగి ఉన్మేషనిమేషములులేకుండగ నుండుట భైరవముద్రియనబడును. లక్ష్యమందు ఏకాగ్రతచేత బాహ్యవృత్తులను లయము చేయుటయే చిద్రూపతాప్రాప్తికి ముఖ్యోపాయము. తత్వజ్ఞానికి ముక్తి సిద్ధము. ॥ 16 ॥

అ॥ సమాధిస్థస్య నిత్యోదితత్వే యుక్తిమాహ—

సూ॥ సమాధిసంస్కారాదుత్థితస్యాపి భూయోభూయశ్చిదై
కాత్మ్యావమర్శనాన్నిత్యోదితసమాధిలాభః ॥ 17 ॥

వ్యా॥ ఆస్వాదితసమావేశో యోగివరో వ్యుత్థానదశాయామపి సమాధిజయసంస్కారేణ క్షీబఇవ సదానందపూర్ణః మనోభావరాశిం శరదభ్రమివ చిద్గగనలీయమానం పశ్యన్ భూయోభూయోంతర్ముఖతామేవ సమవలంబ్య నిమీలనసమాధిక్రమేణ బహిర్ముఖతాం జహచ్చిదైక్యమేవ విమృశన్ వ్యుత్థానాభిమతావసరే సమాధ్యేకరసఏవ భవతి। యథోక్తంక్రమసూత్రేషు—"క్రమముద్రాంతస్స్వరూపాయాం ముదసమావేశో భవతి। సాధక బాహ్యాదంతఃప్రవేశః అభ్యంతరాచ్చ బహిస్స్వరూపానుప్రవేశో జాయతఇతి బాహ్యాభ్యంతరోయం ముద్రాక్రమఇత్యర్థాయమర్థః॥" సృష్టి స్థితి సంహృతి సంవిచ్చక్రాత్మకం క్రమముద్రయా స్వోదితమాత్మసాత్కరోతి। యేయంతురీయాతితశక్తిః। తథా క్రమముద్రయా అంతఃపూర్ణాహంతాస్వరూ

వశయా బహిర్ముఖవిషయేషు వ్యావృత్తో౽పి సమాధినిష్ఠ సాక్షా
త్కృతపరాశక్తిస్ఫారసాధకః పరమయోగీ భవతి। తత్రచ
బాహ్యద్రవ్యమానాత్ విషయగ్రామాదంతఃపరస్యాంచిద్భూ
మౌ గ్రసనక్రమేణైవ ప్రవేశసమావేశో భవతి। అభ్యంతరా
ద్వాసితముక్తిస్వరూపతస్సాక్షాత్కృత సమావేశసామర్థ్యాదేవ
బాహ్యస్వరూపేదంతా నిఖాల్యే విషయగ్రామే వమనయుక్త్యా
ప్రవేశక్షిద్రిపాత్ ప్రధానాత్మసమావేశో జాయతే। సబాహ్యా
భ్యంతరో౽యం నిత్యోదితసమావేశాత్మా । ముదో హర్షస్య
వితరణాత్పరమానందరూపత్వాత్పాశద్రావణాచ్చ విశ్వస్యాంత
స్థసత్తాయాం ముద్రాణాంచ ముద్రాక్రమో౽పి సృష్ట్యాది క్రమా
భాసకత్వాచ్చ క్రమమిత్యభిధీయతే ॥ 17 ॥

తా॥ సమాధియందు తరుచుగ చిద్రూపములో నైక్యవిమర్శకలిగిన యోగివరుడు సమాధినివిడిచిన కాలమునను సమాధిచేకలిగిన సంస్కారబలమున చిత్తవృత్తులు శరత్కాలమేఘములువలె నిష్ఫలములై చిదాకాశమందు లీనమయినట్లుచూచుచు అంతర్ముఖుడై సర్వదా చిద్రూపములో నైక్యమునే విమర్శించుచు పూర్ణానందస్వరూపుడుగ నేయుండును. క్రమసూత్రములయందు క్రమముద్రనుపొందిన అనంతరముకూడ బ్రహ్మసంపముకలుగునని చెప్పబడినది. క్రమముద్రయనగా—సాధకుడు బాహ్యవృత్తులను చిత్తునందే లయింపుచు అంతరవృత్తులను బాహ్యమునకు పోకుండచేయుటయే. సృష్టి స్థితి సంహారములను చిద్రూపముగ విమర్శించు జ్ఞానచక్రముకూడ క్రమముద్రయే. ఇట్లుతెలియుటవలన తురీయాతీతజ్ఞానమనెడి ఆత్మసాక్షాత్కారము కలుగును. సాధకుడు బాహ్యమునందు వ్యవహరిం

చుచున్నను ఈక్రమముద్రచేత పూర్ణాహంతా (బ్రహ్మ) స్వరూపుడై సమాధియందు కలిగిన పరాశక్తిసాక్షాత్కారబలము చేతనే బాహ్యప్రపంచమును చిద్రూపముగచూచుచు చిత్సాక్షాత్కారబలమువలన విడిచిన చిత్తవృత్తులను వాంతాశనము (ముఖమునుండివిడిచిన అన్నము) వలె తిరిగి గ్రహింపక దృశ్యప్రపంచమును చిద్రూపముగనే భావించుచుండును. మఱియు సృష్ట్యాదులు ఆభాసములనిభావించుటయు క్రమముద్రయే. 17॥

అ॥ సమాధిలాభస్య ఫలమాహ—

తతః ప్రకాశానందసారమహామంత్రాత్మక పూర్ణా
హంతావేశాత్సదా సర్వసర్గసంహారాది సంవిద్దేవ
తాచక్రేశ్వరత్వప్రాప్తిర్భవతీతి శివం ॥ 18॥

వ్యా॥ తదానీం యది తే సమాధౌ లబ్ధే సతి ప్రకాశానందసారాచిదాత్మైకఘనా మహత్యనవచ్ఛిన్నా మంత్రవీర్యాత్మికా సర్వమంత్రాణాం జీవభూతా॥ పూర్ణా పరాభట్టారికారూపా యేయం అహంతా। అకృత్రిమస్వాంతచమత్కారాత్। తత్రావేశాత్ సదాశివాది ధరణ్యంతస్య విశ్వస్య యాసర్గసంహారావిచిత్రా సృష్టిప్రక్రియా సంవిద్దేవతాచక్రం తదీశ్వరత్వప్రాప్తి సాధనం భవతి॥ ఇత్యాది॥ ఇతి శ్రీపూర్ణానందమునికృతభాష్యం॥

తా॥ నిరంతరసమాధియందు సమస్తమంత్రసారము, పూర్ణము, ప్రకాశానందరూపము, పరాభట్టారికయునగు చిద్రూపమే స్ఫురించును. ఆస్ఫూర్తిచే సమాధ్యనంతరముకూడసృష్టిప్రక్రియాప్రపంచము కల్పితమని దృఢబోధకలిగి సంశయవిపర్యదోషములు లేకుండ చిద్రూపుడగును.

శ్రీబాలాత్రిపురసుందరీదేవతార్పణమస్తు.

శుద్ధపత్రికా.

పుట	వంక్తి	తప్పు	ఒప్పు
2	6	ఫావ్యము	భావ్యము
	22	ములకును	ములకును
6	11	చిష్ట్వీశ	విష్ణ్వీశ
	12	మూమనగు	మానమగు
	19	దేవ్వ్యావ	దేవ్వ్యాప
14	12	ఈర్వరుడు	ఈశ్వరుడు
17	8	రెండిటిం	రెండింటి
19	20	శివవాపకము	శివవాచకము
20	7	తఆతి	తఇతి
	13	చ్త్రైతన్య	చైతన్య
21	19	హాహారు	హరిహారు
22	7	వైష్ణః	వైష్ణవః
	21	శస్తుక్తి	శక్తిస్తుతి
23	4	శివస్నా	శివస్నా
25	24	స్త్రైషా	సైషా
33	25	గాని	గాని నేను ఉపాసన చేయుచున్నానని ద్వైతబుద్ధిచేతగాని

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
34	20	లి॥ స॥	913 లి॥ స॥
36	3	లి॥ స॥	990 లి॥ స॥
46	2	ప్రియచ్ఛ అను• క్రియకు	మహ్యాం మేధాం, ప్రజ్ఞాం ప్రయచ్ఛ యను శబ్దములకు
	15	ర్పం	ర్ప్రం
47	3	ముకు	ముక్తు
50	9	లి॥ స॥	235 లి॥ స॥
51	13	నెరు	నెవరు
	17	లి॥ స॥	742 లి॥ స॥
	23	లోదివి	లోనివి
60	9	మన్నవి	నున్నవి
61	2	దేవతలసు	దేవతలను
62	1	ఒకజన్మ	ఒకజన్మ
64	21	చిద్యైద్యా	చిద్విద్యా
74	8	జపించిస	జపించిన
77	16	కోడు	కోరు
85	2	హాహర	హరిహర
89	4	ప్రతిమ	ప్రతిమ
96	6	నాశ క్తి:	నాశశక్తి:
97	11	మనవ ర్తతె	మనసివ ర తె

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
108	11	ఎలుగును	కలుగును
	18	దలియు	దనియు
110	17	రెను	రెండు
111	22	భ శేత్	భ వేత్
117	8	ద్వ్యధవిం	ద్వివిధం
119	2	ఆముక	అముక
122	4	న్న కోధ	న్న శోధ
123	15	లీనితో	వీనితో
124	12	పడా	పదా
126	1	అమశు	అమశ్రు
132	24	రూము	రూపము
133	11	తులను	తులకు
	9	ప్రిభాకర	ప్రభాకర
135	14	ఖండిచి	ఖండించి
136	2	కలిపూయాం	కలిపూజాయాం
141	13	వంహింత	సంహిత
166	2	శ్భావవ	భావన
169	4	విది	నది
	22	మత్రి	మంత్రి
174	17	అర్శ	అర్థ
177	4	శవ	శివ

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
	9	2 అం॥ భావార్థము	———
179	2	ప్రకారము	ప్రకారము
	8	వ్యాన	వ్యాన
180	16	స్పర్శ	సస్పర్శ
	24	విశేదత	విశేదతః
190	17	ద్వారశ	ద్వాదశ
205	22	నామ	సామ
215	4	వెష్ణవా	వైష్ణవా
220	23	ట్లుమొక్క్వ	ట్లొక్క్వ
222	13	ఇతరత్రావుం	ఇతరత్రిఉండ
	16	శ్వం	శ్వరి
224	17	గమ్యము, కా,	తెలియరా
230	4	జతెం	జితెం
231	12	ప్రతీలత్వా	ప్రతీకత్వా
	19	ఓకార	ఓంకార
243	5	యద్పైంధాసి	యథ్పైంధాసి
246	20	మొదలను	మొదలగు
257	4	వావ	నావ
296	19	తురీయదీ	తురీయద